# సదా సమర్థం ఆలోచించండి మరియు వర్ణన చేయండి ...... 12-1-84

సర్వ సమర్థుడైన శివబాబా శక్తి స్వరూప శ్రేష్ఠ ఆత్మలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు ధ్వనికి అతీతంగా ఉండే బాబా ధ్వని ప్రపంచంలోకి వచ్చారు. పిల్లలందరినీ ధ్వనికి అతీతంగా తీసుకువెళ్ళడానికి. ఎందుకంటే ధ్వనికి అతీతం అయిన స్థితిలో చాలా సుఖం మరియు శాంతి యొక్క అనుభూతి అవుతుంది. ధ్వనికి అతీతంగా శ్రేష్ఠస్థితిలో స్థితులైతే సదా స్వయాన్ని బాప్ సమాన స్థితిలో అనుభవం చేసుకోగలరు. ఈనాటి మానవులు ధ్వనికి అతీతంగా సత్యమైన శాంతి కోసం అనేరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. ఎన్ని సాధనాలు అవలంభిస్తున్నారు. కానీ మీరందరూ శాంతి సాగరుని యొక్క పిల్లలు శాంతి స్వరూపాలు .... మాస్టర్ శాంతి సాగరులు. సెకనులో మీ శాంతి స్వరూప స్థితిలో స్థితులు అవుతున్నారు. అటువంటి అనుభవీలే కదా. సెకనులో ధ్వనిలోకి రావటం మరియు సెకనులో ధ్వనికి అతీతంగా స్వధర్మంలో స్థితులవ్వటం ఈ అభ్యాసం ఉందా? ఈ కర్మేంద్రియాలకు యజమానులు కదా. ఎప్పుడు కావాలంటే అప్పుడు కర్మలోకి రండి మరలా ఎప్పుడు కావాలంటే అప్పుడు కర్మకి అతీతంగా కర్మాతీతస్థితిలో స్థితులైపోండి. దీనినే అంటారు ఇప్పుడిప్పుడే అతీతం మరియు ఇప్పుడిప్పుడే కర్మ ద్వారా సర్వులకి ప్రియం. ఇటువంటి కంట్రోలింగ్ పవర్ మరియు రూలింగ్‌పవర్ రెండూ అనుభవం అవుతున్నాయి కదా. ఏ విషయాలను అయితే ప్రపంచలోని వారు కష్టం అని అంటారో ఆ విషయాలు శ్రేష్ఠాత్మలైన మీకు కేవలం సహజమేకాదు కానీ అతి సహజం. ఎందుకంటే మాస్టర్ సర్వశక్తివంతులు. ప్రపంచంలోని మానవులు అనుకుంటున్నారు ఇది ఎలా అవుతుంది? అని. ఈ అలజడిలోనే బుద్ధి ద్వారా, శరీరం ద్వారా భ్రమిస్తూ ఉన్నారు. కానీ మీరు ఏమంటారు? ఎలా అవుతుంది అనే సంకల్పం ఎప్పుడైనా వస్తుందా? ఎలా అంటే ప్రశ్నార్థకం. అందువలన ఎలా అనే దానికి బదులు ఇలా అనే శబ్దం వస్తుంది. ఇలా అంటే బిందువు. ప్రశ్నార్థకాన్ని మార్చి బిందువు పెట్టారు కదా. నిన్న ఏమిటి మరియు ఈ రోజు ఏమిటి? చాలా తేడా ఉంది కదా. చాలా తేడా వచ్చింది అని భావిస్తున్నారు. నిన్న అనేవారు ఓ భగవంతుడా అని. ఈరోజు ఓ అనే శబ్దానికి బదులుగా ఓహో అంటున్నారు. ఓహో మధురమైన బాబా, భగవంతుడు కాదు కానీ బాబా దూరం నుండి సమీపంగా తండ్రి లభించారు.

మీరు బాబాని వెతికారు. బాబా కూడా పిల్లలైన మిమ్మల్ని కోనకోనల నుండి వెతికారు. కానీ బాబాకి శ్రమ చేయవల్సిన పని లేదు. మీరు చాలా శ్రమ చేయవలసివచ్చింది. ఎందుకంటే బాబాకి పరిచయం ఉంది కానీ మీకు పరిచయం లేదు మీరందరూ కూడా స్నేహం యొక్క పాటలు పాడతారు కదా. బాప్‌దాదా కూడా పిల్లల యొక్క స్నేహ గీతాలు పాడతారు. అన్నింటికంటే ఉన్నతోన్నతమైన స్నేహగీతం బాప్‌దాదా పాడతారు. ఈ గీతాన్ని విని అందరి మనసు సంతోషంలో నాట్యం చేస్తూ ఉంటుంది. రోజూ పాట పాడతారు అందువలనే స్మృతిచిహ్నా రూపంలో కూడా పాటలకి శ్రేష్ఠమహత్వం ఉంచుతారు, బాబా యొక్క గీతానికి స్మృతిచిహ్నాంగా గీతను తయారు చేశారు. పిల్లలు పాట విని సంతోషంలో ఆనందంలో, సుఖంలో రకరకాల అనుభవాలకి స్మృతిచిహ్నాంగా భాగవతం తయారుచేశారు. అంటే రెండింటికి స్మృతి చిహ్నాలు ఉన్నాయి కదా. శ్రేష్ఠ భాగ్యవంతులుగా భావిస్తున్నారు లేదా అనుభవం చేసుకుంటున్నారు. భావించే వారు చాలా

Created by Universal Document Converter

మంది కానీ అనుభవం చేసుకునేవారు కోట్లలో కొద్దిమంది అనుభవీమూర్తులు బాబా సమానంగా సంపన్న అనుభవీమూర్తులు ప్రతీ మాట, ప్రతీ సంబంధం అనుభవం చేసుకోవాలి. సంబంధం ద్వారా రకరకాల ప్రాప్తుల యొక్క అనుభవం చేసుకోవాలి. ప్రతీ శక్తిని అనుభవం చేసుకోవాలి. ప్రతీ గుణాన్ని అనుభవం చేసుకోవాలి. ఎప్పుడు కావాలంటే అప్పుడు గుణాల యొక్క నగలను ధరించగలుగుతున్నారు. ఈ గుణాలన్నీ వైరైటీ జ్యూయలరీ.ఎటువంటి సమయమో, స్థానమో అటువంటి గుణాలు యొక్క నగలతో స్వయాన్ని అలంకరించుకోగల్గుతున్నారా. కేవలం స్వయానికే కాదు ఇతరులకు కూడా గుణదానం ఇవ్వగలుగుతున్నారా జ్ఞానదానంతో పాటూ గుణదానానికి కూడా చాలా గొప్పతనం ఉంది. గుణాల యొక్క మహాదాని ఆత్మ ఎప్పుడూ ఎవరి యొక్క అవగుణాలను చూసి ధారణ చేయదు. ఎవరి యొక్క అవగుణాల సాంగత్యదోషంలోకి రాదు. ఇంకా గుణదానం ద్వారా ఇతరుల యొక్క అవగుణాలను గుణాలలోకి పరవర్తన చేస్తుంది. ఎలాగైతే ధనం యొక్క బికారీలకు ధనం ఇచ్చి సంపన్నంగా చేస్తారో అలాగే అవగుణాలు కల్గిన వారికి గుణాల యొక్క దానం ఇచ్చి గుణవంతులుగా తయారు చేయండి. ఎలాగైతే యోగదానం, శక్తుల దానం, సేవా దానం, ప్రసిద్ధమో అలాగే గుణదానం కూడా విశేష దానం. గుణదానం ద్వారా ఆత్మలో ఉత్సాహ ఉల్లాసాల యొక్క మెరుపుని అనుభవం చేయించగలం ఈ విధంగా సర్వ మహాదానిమూర్తిగా అంటే అనుభవీమూర్తిగా అయ్యారు కదా!

ఈరోజు డబల్ విదేశీ పిల్లలతో కలుసుకోవటానికి వచ్చాను. డబల్ విదేశీ పిల్లల యొక్క విశేషత అయితే బాప్‌దాదా విన్పించారు. అయినా కానీ బాప్‌దాదా డబల్ విదేశీ పిల్లలను దూరదేశీ బుద్ధి గల పిల్లలు అని అంటారు దూరం అయినా కానీ బుద్ధి ద్వారా బాబాని గ్రహించే అధికారిగా అయిపోయారు ఇటువంటి దూరదేశీ బుద్ధి గల పిల్లల పై విశేషత ప్రమాణంగా బాప్‌దాదాకి విశేష స్నేహం ఉంటుంది. అందరూ దీపపు పురుగులుగా అయ్యి తమ తమ దేశాల నుండి ఎగురుతూ, ఎగురుతూ దీపం దగ్గరకి చేరుకున్నారు కదా. అందరూ పక్కా దీపపు పురుగులు కదా. దీపంలో కాలిపోయేవారే కదా లేక కొంతమంది చక్రాలు తిరిగే వారు కూడా ఉన్నారా. కాలిపోవటం అంటే సమానంగా అవ్వటం. కాలిపోయేవారా లేక చక్రం తిరిగే వారా? ఏ సంఖ్య ఎక్కువగా ఉంది? ఎవరు ఎలా ఉన్నా కానీ బాప్‌దాదాకి ప్రియమైనవారు. అయినా కానీ ఎంత శ్రమ చేసి చేరుకున్నారు. అందువలన సదా నేను బాబా వాడిని సదా బాబా వాడిగానే ఉంటాను అని భావించండి. ఈ ధృఢసంకల్పం సదా ముందుకు తీసుకుని వెళ్తుంది. ఎక్కువగా బలహీనతలు గురించి ఆలోచించకండి. బలహీనతలు గురించి ఆలోచించి, ఆలోచించి బలహీనంగా అయిపోతారు. నేను రోగిని. రోగిని అని అనుకోవటం ద్వారా డబల్ రోగిగా అయిపోతారు. నేను అంత శక్తిశాలి కాదు, నా యోగం అంత మంచిది కాదు, నా సేవ అంత మంచిది కాదు. నేను బాబాకి ప్రియమో కాదో, ముందుకు వెళ్ళగలనో లేదో తెలియదు ఈ ఆలోచన కూడా ఎక్కువ బలహీనం చేసేస్తుంది. మొదట మాయ తేలికైన రూపంలో ప్రయత్నం చేస్తుంది కానీ మీరు దానిని పెద్దదిగా చేసేసుకుంటూ మాయకి అవకాశం లభిస్తుంది. తన తోడుగా చేసేసుకుంటుంది. అది కేవలం ప్రయత్నం చేస్తుంది దాని ప్రయత్నాన్ని తెలుసుకోకుండా " నేను అలాగే ఉన్నాను" అని అనుకుంటున్నారు అందువలన అది తోడు అయిపోతుంది. బలహీనతలకి తోడు మాయ. ఎప్పుడూ కూడా బలహీన సంకల్పాలకు మాటిమాటికి వర్ణన చేయకండి ఆలోచించకండి. మాటిమాటికి

Created by Universal Document Converter

ఆలోచిస్తే అదే స్వరూపంగా అయిపోతుంది. నేను బాబా వాడినా కాకపోతే ఎవరు అవుతారు అని భావించండి. నేను అయ్యాను, నేనే అవుతున్నాను మరియు నేను అవుతాను. కల్పకల్పం నేనే అవుతాను అనే సంకల్పం ఆరోగ్యంగా, మాయాజీత్‌లుగా తయారు చేస్తుంది. బలహీనత వెనుక వస్తుంది. మొదట మాయ మోహిని రూపం వ్యర్ధసంకల్పాలు రూపంలో వస్తుంది. మీరు దానిని గ్రహించకుండా సత్యంగా భావిస్తున్నారు మాయ తన వారిగా చేసేసుకుంటుంది. సీత యొక్క డ్రామా చూపిస్తారు కదా. బికారి కాదు కానీ సీత బికారీగా భావిస్తుంది. రావణుడు అయితే కేవలం ప్రయత్నించడానికి వస్తాడు. కానీ సీత సత్యంగా భావిస్తుంది. అందువలన రావణుడు సీత అమాయకత్వం చూసి తనదానిగా చేసుకున్నాడు. అలాగే వ్యర్ధ సంకల్పాలు, బలహీన సంకల్పాలు మాయ యొక్క రూపంగా అయ్యి వస్తాయి ప్రయత్నించడానికి. కానీ అమాయకులుగా అయిపోతున్నారు అందువలన మాయ తనవారిగా చేసేసుకుంటుంది. నేనే ఇలా ఉన్నాను అలా చేస్తూ చేస్తూ మాయ తన స్థానాన్ని తయారు చేసేసుకుంటుంది. ఇలా బలహీనం అవ్వవద్దు. సమర్ధంగా ఉండండి. మాస్టర్ సర్వశక్తివంతులుగా ఉండండి. బాప్‌దాదా ఎన్నుకున్న వారిలో కోట్లలో కొద్దిమంది అటువంటి వారు ఎలా బలహీనం అయిపోతారు. ఇలా ఆలోచించటమే మాయకి స్థానం ఇవ్వటం. స్థానం ఇచ్చిన మరలా తొలగించండి అంటున్నారు. అసలు స్థానం ఎందుకు ఇస్తున్నారు. ఏ బలహీనత ఉండకూడదు. అందరు మాస్టర్ కదా!

ఇదే శ్రేష్ట సంకల్పం ఉంచుకోండి. సదా బాబాకి తోడు బాబా తోడుగా ఉంటే మాయ తోడుగా చేసుకోలేదు. మధువనానికి ఎందుకు వచ్చారు? (మాయని వదలడానికి) మధువనం మహాయజ్ఞం కదా. యజ్ఞంలో స్వాహా చేయిటానికి వచ్చారా. కానీ బాప్‌దాదా చెప్తున్నారు అందరూ తమ విజయష్టమి జరుపుకోవడానికి వచ్చారు. విజయీ తిలకం ధరించే కార్యక్రమం జరుపుకోవడానికి వచ్చారు. విజయీగా అయ్యి విజయీ తిలకం ధరించే కార్యక్రమాన్ని జరుపుకోవటానికి వచ్చారు కదా! అలాగే అని కాపీ చేయటంలో అందరూ తెలివైనవారే. ఇది కూడా ఒక గుణం. ఇది కూడా బాబాని కాపీ చేయటం. అనుసరించటం అంటే కాపీ చేయటం. ఇది అయితే సహజమే కదా మీరు మీ దేశాన్ని వదులుకుని వస్తున్నారు. బాప్‌దాదా కూడా తన దేశాన్ని వదులుకుని వస్తున్నారు. బాప్‌దాదాకి ప్రవృత్తి లేదా? మొత్తం విశ్వం యొక్క కార్యాన్ని వదిలి ఇక్కడికి వస్తున్నారు. విశ్వం యొక్క ప్రవృత్తియే బాబా యొక్క ప్రవృత్తి కదా! బాబాకి అయితే అందరూ పిల్లలే. సహాయం అయితే అందరికి ఇవ్వాలి. కానీ వారసత్వం ఇవ్వరు కదా సహాయం అయితే ఇస్తారు కదా! సర్వశ్రేష్ట అధికారి బాప్ సమాన సదా మహాదానీలకు, వరదానీ ఆత్మలకు, సదా మహా తేడా ద్వారా స్వయాన్ని అనుభవం చేసుకునేవారికి, సదా మాయని పరిశీలించి మాయాజీత్‌గా అయ్యేవారికి, సర్వశక్తి స్వరూప శ్రేష్టాత్మలకు, నలువైపుల దేశ విదేశాల యొక్క సంలగ్నలతలో నిమగ్నం అయ్యేవారికి, బాబాతో ఆత్మిక సంబాషణ చేసేవారికి, బాబాతో కలయిక జరుపుకునేవారికి, ప్రియస్మృతులు ఉత్తరాల ద్వారా పంపించేవారికి, కొంచెం మధురాతి మధురమైన సమాచారం మరియు సర్వుల స్నేహం యొక్క పురుషార్ధం యొక్క సమాచారం ఇచ్చే పిల్లలందరికీ బాప్‌దాదా ఎదురుగా చూస్తూ ప్రియస్మృతులు ఇస్తున్నారు మరియు దీపపు పురుగులుగా అయ్యి దీపంలో కాలిపోయేవారికి అంటే ప్రతీ అడుగులో బాబా సమానంగా అయ్యే పిల్లలకు బాప్‌దాదా యొక్క స్నేహ సంపన్న ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter

# రెండు రకాలైన సేవాధారులు స్వతహాగానే మాయాజీత్‌లు .... 14-1-84

మాయాజీత్, జగత్‌జీత్‌గా తయారు చేసేవారు సర్వ సమర్ధమైన బాప్‌దాదా మాట్లాడుచున్నారు :-

ఈ రోజు మనోభిరాముడైన బాబా తన సింహాసనాధికారి పిల్లలతో లేదా తన స్నేహి, సహయోగి పిల్లలతో మనసుని ఇచ్చిపుచ్చుకోవటానికి వచ్చారు. బాబా మనసులో ఏమి ఉంటుంది మరియు పిల్లల మనసులో ఏమి ఉంటుంది అని ఈరోజు అందరి మనసుల యొక్క సమాచారం తీసుకోవటానికి వచ్చారు. విశేషంగా దూరదేశీ డబల్ విదేశీయులతో మనసు ఇచ్చిపుచ్చుకోవటానికి వచ్చారు. మురళీ అయితే వింటూ ఉన్నారు కానీ ఈరోజు ఆత్మిక సంభాషణ చేయటానికి వచ్చారు. పిల్లలందరూ సహజంగా, సరళ రూపంలో ముందుకు వెళ్తున్నారా? నడవటంలో కష్టం, శ్రమ అనిపించటం లేదు కదా! అలసిపోవటం లేదు కదా? చిన్న పెద్ద విషయాలలో అయోమయం అవ్వటం లేదు కదా? ఏదో ఒక ఈశ్వరీయ మర్యాద లేదా శ్రీమతాన్ని సంకల్పంతో, వాణిలో మరియు కర్మలో ఉల్లంఘన చేసినప్పుడే అయోమయం అవుతారు. లేకపోతే చాలా చాలా సంతోషం, శాంతి, సుఖం, విశ్రాంతిగా బాబాతో పాటూ నడవటంలో ఏ కష్టం ఉండదు. ఏ అలసట ఉండదు. ఏ అలజడి ఉండదు. ఏ రకమైన బలహీనత ఉన్నా కానీ అది సహజాన్ని కష్టంగా చేసేస్తుంది. బాప్‌దాదా పిల్లలను చూసి ఆత్మిక సంభాషణ చేస్తున్నారు ఇంత గారాభమైన ప్రియమైన పిల్లలు, శ్రేష్ఠ ఆత్మలు, విశేషాత్మలు, పుణ్య ఆత్మలు సర్వశ్రేష్ఠ పావన ఆత్మలు, విశ్వానికి ఆధారమూర్తి ఆత్మలకి ఎలా కష్టం అనిపిస్తుంది? అలజడిలోకి ఎలా వస్తారు? ఎవరితో నడుస్తున్నారు? బాప్‌దాదా స్నేహం మరియు సహయోగం అనే బాహువులలో పెట్టుకుని తనతో పాటూ తీసుకువెళ్తున్నారు. స్నేహం, సహయోగం అనే బాహువుల మాల సదా కంఠంలో ఉంటుంది. ఈ మాలలో గ్రుచ్చబడిన పిల్లలు మరియు అలజడిలోకి ఎలా వస్తారు? సదా సంతోషం అనే ఊయలలో ఊగేవారు, సదా బాబా స్మృతిలో ఉండేవారు శ్రమ లేదా అలజడిలోకి ఎలా రాగలరు. ఇప్పటి వరకు అలజడిని, శ్రమను అనుభవం చేసుకుంటారు? బాబా యొక్క పాలన అనే ఛత్రచ్ఛాయలో ఉండేవారు అలజడిలోకి ఎలా రాగలరు? బాబా వారిగా అయిన తర్వాత, శక్తిశాలి ఆత్మగా అయిన తర్వాత, మాయని తెలుసుకున్న తర్వాత, సర్వశక్తులకి సర్వ ఖజానాలకి అధికారిగా అయ్యిన తర్వాత మాయ లేదా విఘ్నాలు కదిలించగలవా! (లేవు) చాలా నెమ్మది నెమ్మదిగా చెబుతున్నారు. సదాకాలికంగా కదిలించలేదు,అని చెప్పండి చూస్తాను. అందరి ఫోటో తీయబడుతుంది. మాటలు కేసెట్‌లో రికార్డు అయిపోయినవి. అక్కడకి వెళ్ళి మరలా మారిపోరు కదా! ఇప్పటి నుండి కేవలం స్నేహం యొక్క సేవ యొక్క ఎగిరేకళ యొక్క విశేష అనుభవాల సమాచారం ఇస్తారు కదా! మాయ వచ్చింది నడిపోయాము, అలజడి అయిపోయాము, అలసిపోయాము, భయపడిపోయాము అనే ఉత్తరాలు వ్రాయరు కదా! ఎలాగయితే ఈనాటి ప్రపంచంలో వార్తాపత్రికలో ఏమి వార్తలు వస్తున్నాయి.

కానీ మీ వార్తాపత్రికలలో ఏమి ఉంటాయి. సదా సంతోషం యొక్క వార్తలు ఉంటాయి కదా! సంతోషం యొక్క అనుభవం అంటే నేను ఈ రోజు ఈ విశేష అనుభవం చేసుకున్నాను. ఈ విశేష సేవ చేసాను. ఈ మనసా సేవ యొక్క అనుభవం చేసుకున్నాను, మానసికంగా బలహీనంగా

Created by Universal Document Converter

ఉన్న వారిని మనస్సు బలమైన వారిగా చేసాను, క్రిందపడిపోయిన వారిని పైకి లేపాను. అలాంటి ఉత్తరాలు వ్రాస్తారు కదా! ఎందుకంటే 63 జన్మలు అలజడి అయ్యారు. పడిపోయారు. దెబ్బలు కూడా తిన్నారు. అన్నీ చేసేసారు. కానీ 63 జన్మల తర్వాత ఈ ఒక్క శ్రేష్టజన్మ పరివర్తన యొక్క జన్మ వృద్ధికళ కంటే ఉన్నతంగా ఎగిరేకళ యొక్క జన్మ లభించింది. దీనిలో కూడా అలజడి అవ్వటం. వడిపోవటం, అలసిపోవటం బుద్ధి ద్వారా భ్రమించడం ఇది బాప్‌దాదా చూడలేకపోతున్నారు. ఎందుకంటే స్నేహి పిల్లలు కదా! అందువలన స్నేహి పిల్లల యొక్క ఈ కొంచెం దు:ఖం యొక్క సమయాన్ని సుఖదాత బాబా చూడలేకపోతున్నారు అర్థమయ్యిందా! ఇప్పుడు సదాకాలికంగా జరిగిపోయిందేదో జరిగిపోయింది. అని భావించండి. ఏ సమయంలోనైనా ఎవరైనా పిల్లవాడు అలజడిలోకి వచ్చి మాయావిఘ్నాలకి వశమయిపోయి బలహీనం అయిపోతారో ఆ సమయంలో బాప్‌దాదా ఎదురుగా ఆ పిల్లవాని యొక్క ముఖం ఎలా కనిపిస్తుందో తెలుసా! అద్దాల ఆటలా కనిపిస్తుంది. (మిక్కీమౌస్) ఒకొక్కసారి మాయ యొక్క భారంతో లావుగా అయిపోతున్నారు. ఒకొక్కసారి వురుషార్థం యొక్క ధైర్యహీనులుగా అయిపోయి పొట్టిగా అయిపోతున్నారు. అద్దాల ఆటలో కూడా కొన్ని అద్దాలలో లావుగా, కొన్ని అద్దాలలో పొట్టిగా కనిపిస్తారు కదా! అలాంటి వారుగా అవ్వరు కదా! బాప్‌దాదా ఈ ఆటని చూసి నవ్వుకుంటున్నారు. ఒకొక్కసారి ఫరిస్తా రూపంగా, ఒకొక్కసారి మహాదాని రూపంగా, ఒకొక్కసారి సర్వుల స్నేహి రూపంగా, ఒకొక్కసారి డబల్‌లైట్ మరియు ఒకొక్కసారి అద్దాల ఆటలా కూడా ఆడుతున్నారు. ఏ రూపం బావుంటుంది. పొట్టింగా అవ్వటం లావుగా అవ్వటం బాగుండదు కదా! బాప్‌దాదా చూస్తున్నారు. పిల్లలు ఇప్పుడు ఎన్ని కార్యాలు చేయాలి. ఇప్పుడు చేసింది చేయవలసిన దాని ముందు చాలా తక్కువ ఇప్పుడు ఎంతమందికి సందేశం ఇచ్చారు లక్షా, లక్షన్నర తయారుయ్యారు కదా! తక్కువలో తక్కువ సత్యయుగం యొక్క మొదటి ప్రజలు 9 లక్షల మందిని తయారు చేయండి. తయారు చేయవలసింది ఎక్కువ మందిని కానీ 9 లక్షల మందితో చూస్తే ఇప్పుడు తయారయినవారు ఎంత శాతంలో ఉన్నారు. బాప్‌దాదా చూస్తున్నారు. ఎంత సేవ ఇప్పుడు చేయాలి. ఎవరి పైన ఇంత సేవా భాధ్యత ఉంది. మీరు ఎంత బిజీగా ఉంటారు. వాళ్ళకి ఇంకేదయినా ఆలోచించడానికి ఖాళీ ఉంటుందా! ఎవరయితే బిజీగా ఉంటారో వారు సహజంగా మాయజీత్‌లుగా ఉంటారు. దేనిలో బిజీగా ఉండాలి. దృష్టి ద్వారా మనస్సు ద్వారా, వాణీ ద్వారా, కర్మ ద్వారా, సంపర్కం ద్వారా నాలుగు రకాలుగా సేవలో బిజీగా ఉండాలి. కర్మ చేస్తూ నోటితో మాట్లాడుతూ డబల్‌లైట్‌గా, డబల్ కిరీటధారులుగా, డబల్ పూజ్యులుగా, డబల్ వారసత్వాన్ని పొందుతున్నారు. అందువలన సేవ కూడా డబల్‌గా ఉండాలి. కేవలం మనసు ద్వారా లేదా వాణీ ద్వారా కాదు మనసుతో పాటూ వెనువెంట వాణీ ఉండాలి మనసుతో పాటూ వెనువెంట కర్మ కూడా ఉండాలి. అటువంటి వారిని డబల్ సేవాధారి అంటారు. ఇటువంటి డబల్ సేవాధారులు స్వతహాగానే మాయాజీత్‌లుగా ఉంటారు. అర్థమైందా సింగిల్ సేవ చేస్తున్నారు. కేవలం వాణీలో లేదా కేవలం కర్మలోకి వస్తున్నారు అందువలన మాయకి తోడుగా చేసుకునే అవకాశం లభిస్తుంది. మనసు అంటే స్మృతి. స్మృతి అంటే బాబా తోడు ఎక్కడ డబల్ ఉంటుందో బాబా తోడుగా ఉంటారో అక్కడ మాయ తోడుగా కాలేదు. సింగిల్‌గా ఉంటే మాయ తోడుగా అయిపోతుంది. అప్పుడు అంటున్నారు చాలా సేవ చేశాం. సంతోషం ఉంటుంది కానీ సేవ మధ్యలో మాయ వచ్చింది అని. కారణం


Created by Universal Document Converter

ఏమిటి? సింగిల్ సేవ చేస్తున్నారు. డబల్ సేవాధారిగా కాలేదు ఇప్పుడు ఈ సంవత్సరం డబల్ విదేశీయులు ఏ విషయంలో బహుమతి తీసుకుంటారు? బహుమతి తీసుకోవాలి కదా! ఏ సేవాకేంద్రం అయితే 84 వ సం॥రం సేవలో, స్వస్థితిలో నిర్విఘ్నంగా ఉంటూ నిర్విఘ్నంగా చేసే వాతావరణం వ్యాపింపచేస్తారో మరియు మొత్తం సంవత్సరం ఏ విఘ్నానికి వశం అవ్వకుండా ఉంటారో అటువంటి సేవ మరియు స్థితిలో ఉండే సేవాకేంద్రంగా ఉదాహరణ అవుతుందో వారికి మొదటి నెంబర్ బహుమతి లభిస్తుంది. అటువంటి బహుమతి తీసుకుంటారు కదా. ఎన్ని సెంటర్స్ అయినా తీసుకోవచ్చు దేశంలో అయినా, విదేశంలో అయినా, కానీ సంవత్సరం మొత్తంలో నిర్విఘ్నంగా ఉండాలి. ఇలా సెంటర్ యొక్క లెక్కాచారానికి చార్ట్ పెట్టుకోవాలి. ఎలాగైతే మిగిలిన లెక్కాచారాలు అన్నీ ఉంచుకుంటారు. ఎన్ని ప్రదర్శినీలు పెట్టాం, ఎంతమంది వచ్చారు అని. అలాగే ఈ ఖాతా కూడా ప్రతీ నెల పెట్టుకోవాలి. ఈ నెల క్లాసుకి వచ్చే బ్రాహ్మణ పరివారం అందరూ నిర్విఘ్నంగా ఉన్నారా? మాయ రాకూడదు అనే విషయం లేదు. మాయ రాకూడదు అని కాదు మాయ వస్తుంది కానీ మాయకి వశం అవ్వకూడదు. మాయ పని రావటం మరియు మీ పని మాయని జయించటం. దాని ప్రభావంలోకి రాకూడదు. మీ ప్రభావంతో మాయను పారద్రోలాలి కానీ మాయా ప్రభావంలోకి రాకూడదు. అర్ధమైందా! ఏమి బహుమతి తీసుకోవాలి? ఒక్క విఘ్నం వచ్చినా కానీ బహుమతి రాదు ఎందుకంటే ఇంకా సాతీలు ఉన్నారు కదా! అందరూ ఒకరికొకరు తోడు ఇచ్చుకుంటూ మీ ఇంటికి వెళ్ళాలి. అందువలన సదా సేవాకేంద్రం యొక్క వాతావరణం ఎంత శక్తిశాలిగా ఉండాలంటే వాతావరణం కూడా సర్వాత్మలకి సదా సహయోగిగా అవ్వాలి. శక్తిశాలి వాతావరణం బలహీనులను కూడా శక్తిశాలిగా చేయటంలో సహయోగిగా అవుతుంది. రాజ్యానికి కోట కడతారు కదా ఎందుకు ఆ కోటలో ప్రజలు రక్షణగా ఉండాలి అని. కేవలం రాజు కోసమే చిన్న గది తయారు చెయ్యారు. కోట తయారు చేస్తారు. మీరందరూ కూడా స్వయం కోసం మరియు సహయోగుల కోసం. ఇతరాత్మల కోసం జ్వాలా యొక్క కోటని కట్టండి స్మృతి శక్తి యొక్క జ్వాలా ఉండాలి. ఇప్పుడు చూస్తాను ఎవరు బహుమతి తీసుకుంటారో? 84 అంతిమంలో క్రొత్త సంవత్సరం జరుపుకుంటారు కదా అప్పుడు ఎవరు విజయీగా అవుతారో వారికి విశేష ఆహ్వానం ఇచ్చి పిలిపిస్తారు. ఒంటరిగా విజయీ అవ్వటం కాదు సెంటర్ అంతా విజయీ అవ్వాలి. ఆ సెంటర్ యొక్క కార్యక్రమం చేస్తారు. అప్పుడు విదేశం ముందు వస్తుందో భారతదేశం ముందు వస్తుందో చూస్తాను. మంచిది. దీనిలో ఏమీ కష్టం లేదు మాయ యొక్క ఏ రూపం గొడవ చేయటం లేదు కదా. స్మృతిచిహ్నంలో కథ విన్పిస్తారు కదా. సూర్పణక గొడవ చేయటానికి వస్తే ఏమి చేశాడు? మాయ యొక్క ముక్కు కోయటం రావటం లేదా? ఇవి అన్నీ సహజమైనవి కానీ వారికి ఆసక్తి కలిగేలా పెద్దకథగా చేసేశారు. మాయపై ఒకేసారి యుద్ధం చేయాలి అంతే మాయకి ఏమి శక్తి లేదు. బలహీనంగా ఉంది కేవలం బాహ్యరూపం పెద్దదిగా చేసుకుని వస్తుంది కదా. కానీ లోపల బలహీనం. చనిపోయి ఉంది. కొద్దిగా మిగిలిపోయిన శ్వాస ఆడుతుంది. దానిని సమాప్తి చేయాలి మరియు విజయీగా అవ్వాలి. ఎందుకంటే అంతిమ సమయానికి చేరుకున్నారు కదా. కేవలం విజయీగా అయ్యి దాని ద్వారా రాజభాగ్యం పొందాలి. అందువలన ఈ అంతిమ శ్వాసలో నిమిత్త మాత్రంగా విజయీగా అవ్వాలి మాయాజీత్, జగత్‌జీత్‌లు కదా! విజయం పొందిన దానికి ఫలం రాజ్యభాగ్యం అందువలన నిమిత్త మాత్రంగా మాయాతో

Created by Universal Document Converter

ఆట కానీ యుద్ధం కాదు. ఆట అర్థమైందా! ఈరోజు నుండి అద్దాల ఆట ఆడే వారిగా అవ్వకూడదు. మంచిది.

**సత్యయుగం స్థాపన గురించి కొన్ని వివరాలు :-**

కల్పపూర్వంలో ఇమిడి ఉన్న స్వర్గం యొక్క సంస్కారాలను బయటికి తీసుకురండి. స్వయమే సత్యయుగీ రాకుమారీ, కుమారులుగా అనుభవం చేసుకుంటారు. ఏ సమయంలో ఆ సత్య సంస్కారాలను బయటికి తీసుకువస్తారో ఆ సత్యయుగం యొక్క ఆచారవ్యవహారాలు అన్నీ నిన్నటి విషయాలుగా స్పష్టంగా బయటికి వస్తాయి. నిన్న ఇలా ఉండే వాళ్ళం అని అనుభవం చేసుకోగలరు సత్యయుగం అంటే అర్థమే ప్రకృతి సుఖంగా, ఆత్మ సుఖంగా, బుద్ధి సుఖంగా, మనసు సుఖంగా, సంబంధాలు సుఖంగా ఉంటాయి. ఏ సుఖాలు ఉంటాయో అవి అన్నీ హాజరుగా ఉంటాయి. ఇప్పుడు ప్రకృతి యొక్క సుఖం ఏమిటి. మనసు యొక్క సుఖం ఏమిటి, సంబంధాలు యొక్క సుఖం ఏమిటి అని బయటికి తీయండి. ఏవైతే ఈ ప్రపంచంలో మంచి మంచిగా కనిపిస్తాయో ఆ వస్తువులన్నీ అక్కడ స్వచ్ఛరూపంలో, సంపన్న రూపంలో, సుఖదాయి రూపంలో ఉంటాయి. ధనం అయినా, తనువు అయినా, మనసు అయినా, వాతావరణం అయినా అన్ని ప్రాప్తులు శ్రేష్ఠాతి శ్రేష్ఠంగా ఉంటాయి దానినే సత్యయుగం అని అంటారు. చాలా మంచి మంచి సుఖ, సంపన్న కుటుంబం ఉంటుంది. అక్కడ రాజు, ప్రజలు సమానంగా ఒకే కుటుంబంగా నడుస్తారు. వీరు దాసదాసీలు అని అనరు. నెంబర్ ఉంటుంది సేవ చేస్తారు కానీ దాసీ అనే భావన ఉండదు. పరివారంలో అందరు సంతోషంగా, సుఖీగా, సమర్థంగా, శ్రేష్ఠతలు అన్నీ ఉంటాయి. దుకాణలలో కూడా తీసుకుంటారు కానీ లెక్కలు ఉండవు. కుటుంబంలో ఇచ్చిపుచ్చుకోవటంలా కొంచెం ఇస్తారు కొంచె తీసుకుంటారు. కానుకగా భావించండి. పరివారంలో నియమం ఉంటుంది కదా ఎవరి దగ్గర ఏదైనా ఎక్కువగా ఉంటే అందరికీ పంచి పెడతారు కదా. లెక్కలు ఉండవు. వ్యవహారం నడిపించడానికి కొంతమందికి కొన్ని భాధ్యతులు కొద్దిమందికి కొన్ని ఉంటాయి. ఎలాగైతే, మధువనంలో కొంతమంది బట్టలు ఉతుకుతారు, కొంతమంది ధాన్యాన్ని సంభాళిస్తారు కానీ ఎవరూ డబ్బులు ఇవ్వటం లేదు కదా. కానీ విభాగాల వారు ఉంటారు. అలాగే అక్కడ కూడా ఉంటారు. అన్ని వస్తువులు తరగకుండా ఉంటాయి అందువలన ఎప్పుడూ హాజరుగా ఉంటాయి. లోటు అనేది ఉండనే ఉండదు. ఎంత కావాలంటే ఎలా కావాలంటే అలా తీసుకోవచ్చు కానీ బిజీగా ఉండటానికి ఇది ఒక సాధనం. అది కూడా ఒక ఆట లెక్కలు ఎవరికీ చూపించవలసిన పని లేదు. ఇది సంగమయుగం కదా. సంగమయుగం అంటే పొదుపు సత్యయుగం అంటే తినండి, త్రాగండి, ఎగిరింప చేయండి. ఇచ్ఛామాత్రం అవిధ్యాగా ఉంటారు. ఎక్కడ కోరిక ఉంటుందో అక్కడ లెక్కలు ఉంటాయి. కోరిక కారణంగానే అలజడి అవుతారు. అక్కడ కోరిక ఉండదు, లోటూ ఉండదు. సర్వప్రాప్తులూ ఉంటాయి. సంపన్నత కూడా ఉంటుంది. కానీ ఇంకా ఏమి కావాలి. మంచి వస్తువు అని ఎక్కువగా తీసుకోవటం అనేది ఉండదు. నిండుగా ఉంటారు. మనసు నిండుగా ఉంటుంది. సత్యయుగంలోకి వెళ్ళవలసిందే కదా! ప్రకృతి అంతా సేవ చేస్తుంది. (సత్యయుగంలో బాబా ఉండరు కదా) బ్రహ్మాబాబా అయితే తోడుగానే ఉంటారు కదా ( శివబాబా పైన ఉండి ఏమి చేస్తారు) పిల్లల ఆట చూస్తూ ఉంటారు. సాక్షిగా ఉంటారు. అతీతుడు కాబట్టి అతీతంగా ఉంటారు. ప్రియంగా ఉంటారు కానీ అతీతంగా ఉంటూ ప్రియంగా ఉంటారు. ప్రేమ యొక్క ఆట ఇప్పుడు

Created by Universal Document Converter

ఆడుతున్నారు కదా. సత్యయుగంలో అతీత స్థితియే మంచిది లేకపోతే మీరందరూ పడిపోయినప్పుడు ఎవరు లేవదీస్తారు సత్యయుగంలోకి రావటం అంటే చక్రంలోకి రావటం మంచిది సత్యయుగంలో మీరు జన్మ తీసుకున్నప్పుడు నాకు ఆహ్వానం ఇవ్వండి. సంకల్పం చేస్తే వచ్చేస్తారు. సత్యయుగంలోకి రావటం అంటే చక్రంలోకి రావటం బాప్‌దాదాని కూడా స్వర్గపు విషయాలలో మీరు ఆకర్షణ చేస్తున్నారు. మంచిది. ఇన్నీ వైభవాలు అయితే ఉంటాయి. అవి అన్నీ తినలేరు కేవలం చూస్తూ ఉంటారు మంచిది.

ఈ విధంగా సదా సర్వ సమ ఆత్మలకు, సదా మాయజీత్‌లకు, జగత్‌జీత్ ఆత్మలకు, సదా సహజయోగి భవ అనే వరదాని పిల్లలకు, డబల్ సేవాధారులకు, డబల్ కిరీటధారులకు, డబల్‌లైట్ పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## స్వరాజ్యం మీ యొక్క జన్మసిద్ధ అధికారం .......16-1-84

కదలని, అఖండ, అచంచల స్థితిలో స్థితులు చేసేవారు స్వరాజ్య అధికారి పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా రాజ్యఅధికారి సభను చూస్తున్నారు మొత్తం కల్పంలో ఉన్నతోన్నత రాజ్యాధికారి సభ ఈ సంగమయుగంలోనే జరుగుతుంది. బాప్‌దాదా మొత్తం విశ్వం యొక్క బ్రాహ్మణ పిల్లలను సభను చూస్తున్నారు. రాజ్యఅధికారులు అందరూ నెంబర్‌వారీగా తమ సంపూర్ణ స్థితి యొక్క ఆసనంపై స్థితులై ఉన్నారు. స్వరాజ్యం యొక్క ఆత్మిక నషాలో నిశ్చింతా చక్రవర్తులై కూర్చున్నారు. ప్రతీ ఒక్కరి మస్తకం మధ్యలో మణి మెరుస్తూ ఎంత సుందరగా అలకంరించబడి ఉంది అని అందరి తలపై నెంబర్ వారీగా మెరుస్తున్న ప్రకాశ కిరీటాన్ని చూస్తున్నారు. అందరూ కిరీటధారులే కానీ నెంబర్‌వారీగా అందరి నయనాలలో బాప్‌దాదా యొక్క స్మృతి నిండి ఉన్న కారణంగా నయనాలలో స్మృతి యొక్క ప్రకాశం నలువైపులకి వ్యాపిస్తుంది. ఇలా అలంకరించబడిన సభను చూసి బాప్‌దాదా హర్షిస్తున్నారు. ఓహో నా రాజ్య అధికారి పిల్లలు అని. ఈ స్వరాజ్యం మాయాజీత్ యొక్క రాజ్యం అందరికీ జన్మ సిద్ధ అధికారం రూపంలో లభించింది. విశ్వరచయితకి పిల్లలు స్వతహాగానే స్వరాజ్యధికారులు స్వరాజ్యం అనేక సార్లు మీ యొక్క జన్మ సిద్ధ అధికారం. ఇప్పుడు కాదు కానీ చాలా చాలా పాతది అనేక సార్లు లభించిన అధికారం జ్ఞాపకం ఉందా! జ్ఞాపకం ఉంది కదా! అనేకసార్లు స్వరాజ్యం ద్వారా విశ్వ రాజ్యం పొందారు. డబల్ రాజ్యాధికారులు కదా! స్వరాజ్యం మరియు విశ్వరాజ్యం స్వరాజ్యం సదాకాలికంగా రాజయోగి నుండి రాజ్యాధికారిగా చేస్తుంది. స్వరాజ్యం తినేత్రి, త్రికాలదర్శి, మూడు లోకాల జ్ఞానసాగరులుగా అంటే త్రిలోకనాథులుగా తయారు చేస్తుంది. స్వరాజ్యం మొత్తం విశ్వంలో కోట్లలో కొద్దిమంది కొద్దిమందిలో కొద్దిమందిని విశేషాత్మలుగా తయారుచేస్తుంది. స్వరాజ్యం బాబా యొక్క కంఠహారంగా తయారు చేస్తుంది. భక్తులు స్మరణ చేసే మాలగా తయారుచేస్తుంది. స్వరాజ్యం బాబా యొక్క హృదయ సింహాసనాధికారిగా తయారుచేస్తుంది. స్వరాజ్యం సర్వప్రాప్తుల యొక్క ఖజానాకి యజమానులుగా తయారు చేస్తుంది. కదలని, అచంచలం, అఖండ సర్వ అధికారాలను ఇస్తుంది. అటువంటి

Created by Universal Document Converter

స్వరాజ్యధికారి శ్రేష్ట ఆత్మలే కదా! నేనెవరు? అనేది మొదట మంచిగా తెలుసుకున్నారు కదా నేనెవరు అనే బిరుదుల మాల ఎంత పెద్దది స్మృతి చేస్తూ వెళ్ళండి మరియు ఒకొక్క మణిని త్రిప్పుడూ వెళ్ళండి. ఎంత సంతోషం ఉంటుంది. మీ మాలను స్మృతిలోకి తీసుకురండి ఎంత నషా ఉంటుంది. అటువంటి నషా ఉంటుందా? డబల్ విదేశీయులకి డబల్ నషా ఉంటుంది కదా. అవినాశి నషా కదా. ఈ నషాని ఎవరైనా తక్కువ చేయగలరా సర్వశక్తివంతుడి ముందు ఏ శక్తి పని చేస్తుంది. సోమరితనం అనే గాఢ నిద్రలోకి వెళ్ళిపోతే మీ అధికారం అనే తాళం చెవి మాయ దొంగిలించేస్తుంది. కొంతమంది వాళ్ళకి తెలియకుండానే నిద్రలోకి వెళ్ళిపోతున్నారు. ఈ సోమరితనం యొక్క నిద్ర అప్పుడప్పుడూ మోసం కూడా చేస్తుంది. మరలా అనుభవం చెప్తున్నారు. నేను నిద్రపోలేదు మేల్కొని ఉన్నారు కానీ దొంగతనం జరిగిపోతుంది అది తెలియటం లేదు అని. జాగృతి జ్యోతులు సర్వశక్తివంతుల ముందు ఏ శక్తి ఉండదు, కదవలేదు. అటువంటి రాజ్యాధికారులేనా. మంచిది.

ఈరోజు కలయిక య్యొ సభలోకి వచ్చారు. ఎలాగైతే పిల్లలు తాము కలుసుకునే సమయం వరకు నేచి ఉంటారు. అలాగే బాబా కూడా పిల్లలతో కలుసుకోవటానికి ఆహ్వానం చేస్తారు. బాబాకి అన్నింటికంటే ప్రియాతి ప్రియమైన పని ఏమిటంటే పిల్లలని కలుసుకోవటం. వారిని అలంకరించి పాలించి, సమానంగా చేసి విశ్వం ముందు నిమిత్తంగా చేయటం ఇదే పని. దీనిలోనే బిజీగా ఉంటున్నారు. విజ్ఞానం వారికి ప్రేరణ ఇస్తారు అది కూడా పిల్లల కోసమే. భక్తులకి భావన యొక్క ఫలం ఇస్తారు కానీ పిల్లలనే ముందుంచుతారు. బిందువుని అయితే తెలుసుకోలేరు కదా దేవీదేవతలే తెలుసు. భక్తుల ముందు కూడా పిల్లలనే ప్రత్యక్షం చేస్తారు. అందరినీ ముక్తిలోకి తీసుకువెళ్ళిపోయేది కూడా పిల్లలైన మీకు సుఖ,శాంతిమయ రాజ్యం ఇవ్వటం కోసం. మంచిది.

ఈవిధంగా సదా స్వరాజ్య అధికారులకి, సదా కదలని అఖండ, అచంచలస్థితిలో ఉండే వారికి, సదా నషాలో అవినాశిగా ఉండేవారికి, డబల్ రాజ్యాధికారులకి బాప్‌దాదా యొక్క నయనాలలో నిండి ఉండే కంటిరత్నాలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## జనవరి 18 స్మృతి దివసం యొక్క గొప్పతనం ....... 18-1-84

మనోభిరాముడైన శివబాబా తన మనోహరమైన పిల్లలతో మాట్లాడుచున్నారు :-

ఈరోజు మధువనం యొక్క బాబా మధువనంలో పిల్లలను కలుసుకోవటానికి వచ్చారు.

1. ఈ రోజు అమృతవేళ నుండి స్నేహి పిల్లల స్నేహం యొక్క పాట, సమానపిల్లల కలయిక యొక్క పాట, సంపర్కంలో ఉండే పిల్లల ఉత్సాహంలోకి వచ్చే ఉత్సాహంతో నిండిన ధ్వని, బంధనాలలో ఉండే పిల్లల స్నేహంతో నిండిన మధురమైన నిందలు, కొంతమంది పిల్లల స్నేహమనే పుష్పాలు బాప్‌దాదా వద్దకు చేరుకున్నాయి.దేశ,విదేశీ పిల్లల సమర్థసంకల్పాల యొక్క శ్రేష్ట ప్రతిజ్ఞలు అన్నీ బాప్‌దాదాకి సమీపంగా చేరుకున్నాయి. బాప్‌దాదా పిల్లలందరికీ స్నేహం యొక్క సంకల్పాలకు మరియు సమర్థసంకల్పాలకు జవాబు ఇస్తున్నారు.సదా బాప్‌దాదా యొక్క స్నేహిభవ, సదా సమర్థ,సమాన భవ, సదా ఉత్సాహ, ఉల్లాసాలతో సమీపభవ, సంలగ్నత యొక్క


Created by Universal Document Converter

అగ్ని ద్వారా బంధనముక్త, స్వతంత్ర ఆత్మభవ అని.పిల్లలకు బంధన్ముక్తులుగా అయ్యే రోజు రానే వచ్చింది. పిల్లల సత్యమైన, స్నేహమనే మనస్సు యొక్క ధ్వని కుంభకర్ణులైన ఆత్మలను తప్పక మేల్కొల్పుతుంది. ఈ బంధన వేసేవారే స్వయం ప్రభు యొక్క బంధనలో బంధించబడతారు. బాప్‌దాదా విశేషంగా బంధనాలలో ఉండే పిల్లలకు శుభమైన రోజు వచ్చే మాట ఇస్తున్నారు ఎందుకంటే

2. ఈ విశేషమైన రోజున విశేషంగా స్నేహమనే ముత్యాలు బాప్‌దాదా దగ్గరికి చేరుకుంటున్నాయి. ఈ స్నేహముత్యాలే శ్రేష్ఠమైన వజ్రాలుగా తయారుచేస్తున్నాయి.

3. ఈరోజు సమర్థదినోత్సవం.

4. ఈరోజు సమాన పిల్లలకు తతత్వం యొక్క వరదానం ఇచ్చే రోజు.

5. ఈరోజు బాప్‌దాదా శక్తిసేనకు సర్వశక్తులు అర్పణ చేస్తున్నారు మరియు ఆత్మికశక్తిని ఇస్తున్నారు.

6. ఈరోజు బాబా వెన్నెముకగా అయ్యి పిల్లలను విశ్వమనే మైదానంలో ముందు పెట్టే రోజు. బాబా గుప్తంగా ఉంటారు మరియు పిల్లలు ప్రత్యక్షం అవుతారు.

7. ఈరోజు బ్రహ్మాబాబా కర్మాతీతంగా అయిన రోజు.

8. తీవ్రగతితో విశ్వకల్యాణం,విశ్వపరిక్రమణ యొక్క కార్యం ప్రారంభమయిన రోజు.

9. ఈరోజు పిల్లల యొక్క దర్పణం ద్వారా బాప్‌దాదా ప్రఖ్యాతి అయ్యే రోజు.

10. జగత్తులో పిల్లలందరికీ జగత్‌పిత యొక్క పరిచయం ఇచ్చే రోజు.

11. పిల్లలందరికీ స్థితి యొక్క, జ్ఞానం యొక్క, శక్తి యొక్క స్థంభంగా అంటే స్థంభం సమానంగా అచంచలంగా మరియు అఢోల్‌గా అయ్యే ప్రేరణ ఇచ్చే రోజు. బాబాకి స్మృతిచిహ్నం శాంతిస్థంభం. ఇక్కడైతే స్థూలమైన శాంతిస్థంభాన్ని తయారుచేసారు కానీ చైతన్యంగా పిల్లలందరు బాబా స్మృతిలో ఉండే స్మృతి స్థంభాలు. బాప్‌దాదా చైతన్య స్థంభాలైన పిల్లల పరిక్రమణ చేస్తున్నారు. ఎలా అయితే మీరు శాంతిస్థంభం వద్ద నిలబడతారో అదేవిధంగా బాప్‌దాదా స్మృతిలో ఉండే స్థంభాలైన మీ అందరి ముందు నిలబడతారు.

12. ఈరోజు విశేషంగా బాబా గదిలోకి వెళ్తున్నారు అలాగే బాప్‌దాదా కూడా ప్రతి బిడ్డ యొక్క మనస్సు యొక్క గదిలోకి వెళ్ళి పిల్లలతో మనస్సు యొక్క విషయాలు మాట్లాడుతున్నారు. మరియు మనోభిరాముడు మరియు మనోహరమైన పిల్లల స్మృతిచిహ్నం. మనోహరమైన పిల్లలతో మనోభిరాముడైన బాబా విశేషంగా కలుసుకుంటున్నారు.బాప్‌దాదా కూడా మనోహరమైన పిల్లల రకరకాలైన పాటలను వింటూ ఉంటారు.కొంతమంది స్నేహమనే తాళంతో పాడుతున్నారు, కొంతమంది శక్తి అనే తాళంతో పాడుతున్నారు, కొంతమంది ఆనందమనే తాళంతో పాడుతున్నారు, కొంతమంది ప్రేమ అనే తాళంతో పాడుతున్నారు. రకరకాలైన తాళాలతో పాటలను వింటున్నారు. బాప్‌దాదా కూడా మీ అందరితో కలిసి చక్రం తిరుగుతూ ఉంటారు. కనుక ఈరోజు యొక్క గొప్పతనం అర్థమైందా!

14. ఈరోజు కేవలం స్మృతిదినోత్సవమే కాదు, స్మృతిదినోత్సవం నుండి సమర్థ దినోత్సవం.

15. ఈరోజు వియోగం లేదా వైరాగ్యం యొక్క రోజు కాదు కానీ సేవాబాధ్యత యొక్క మహోత్సవం యొక్క రోజు.


Created by Universal Document Converter

16. సమర్థత అనే స్మృతి యొక్క తిలకం పెట్టుకునే రోజు.
17. పిల్లలు ముందు, వెనుక తండ్రి అనే ఈ సంకల్పం సాకారం అయ్యే రోజు.
18. ఈరోజు బ్రహ్మాబాబా విశేషంగా డబల్‌విదేశీ పిల్లలను, బాబా యొక్క సంకల్పం మరియు ఆహ్వానానికి సాకారరూపం ఇచ్చే స్నేహి పిల్లలను చూసి హర్షిస్తున్నారు. స్నేహం ద్వారా బాబా దగ్గరికి ఎలా చేరుకున్నారు! బ్రహ్మాబాబా యొక్క ఆహ్వానానికి ప్రత్యక్షఫల స్వరూపంగా, ఇలా సర్వశక్తుల రసంతో నిండిన శ్రేష్టఫలాలను చూసి బాబా పిల్లలకు విశేషంగా అభినందనలు మరియు వరదానం ఇస్తున్నారు.సదా సహజవిధి ద్వారా వృద్ధిని పొందుతూ ఉండండి. ఎలా అయితే పిల్లలు ప్రతి అడుగులో బాబా యొక్క అద్భుతం అనే పాట పాడుతున్నారో అదేవిధంగా బాప్‌దాదా కూడా పిల్లల అద్భుతం అని అంటున్నారు. దూరదేశీ, దూరధర్మం వారైనా కానీ ఎంత సమీపంగా వచ్చారు! ఆబూలో సమీపంగా ఉండేవారు దూరం అయిపోయారు. సాగరం ఒడ్డున ఉండేవారు దాహంతో ఉండిపోయారు కానీ డబల్‌విదేశీ పిల్లలు ఇతరుల దాహాన్ని తీర్చే జ్ఞానగంగలుగా అయిపోయారు.పిల్లల అద్భుతం కదా! అందువలనే ఇటువంటి అదృష్టవంతమైన పిల్లలను చూసి బాప్‌దాదా కూడా సంతోషిస్తారు. మీరందరూ కూడా డబల్ సంతోషంగా ఉన్నారు కదా! మంచిది. ఈవిధంగా సమానంగా అవ్వాలనే శ్రేష్టసంకల్పధారులకు, సర్వశక్తుల యొక్క అర్పణ ద్వారా ఆత్మికశక్తిలో ఉండేవారికి, సదా మనోభిరాముని యొక్క మనోహరపిల్లలుగా అయ్యి రకరకాలైన పాటలను వినిపించేవారికి, సదా స్థంభం సమానంగా అచంచలంగా మరియు అఢోల్‌గా ఉండే వారికి, సదా సహజవిధి ద్వారా వృద్ధిని పొందేవారికి, సదా మధురకలయికను జరుపుకునే దేశ, విదేశాల యొక్క అన్ని రకాలైన పిల్లలకు పుష్పాల వర్షంతో బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## మహాదానిగా అవ్వండి - వరదానిగా అవ్వండి ...... 20-1-84

ఇచ్ఛామాత్రం అవిద్యాగా తయారుచేసే సర్వసమర్థ బాప్‌దాదా మాట్లాడుతున్నారు.

ఈరోజు బాప్‌దాదా పిల్లలందరి యొక్క పవిత్రత యొక్క వ్యక్తిత్వం, ఆత్మిక స్వరూపం యొక్క ఠీవి, సర్వ ప్రాప్తి స్వరూపం యొక్క రాయల్టీని చూస్తున్నారు. పిల్లలందరూ పవిత్రత యొక్క వ్యక్తిత్వంలో మెరుస్తున్న ప్రకాశ కిరీటధారులను చూస్తున్నారు. ఒకవైపు సర్వప్రాప్తి స్వరూప పిల్లల సంగఠన చూస్తున్నారు. రెండవ వైపు విశ్వంలోని అప్రాప్తి ఆత్మలు సదా అల్పకాలిక ప్రాప్తి పొందుతున్నా కానీ ప్రాప్తి స్వరూపులుకాదు. సంతుష్టత లేదు. సదా ఏదో ఒకటి పొందాలి అనే కోరిక ఉంటుంది. సదా ఇది కావాలి, అది కావాలి అనే దానిలో ఉంటారు. దాని వెనుక పరుగెడుతూ ఉంటారు. దప్పిక గలవారిగా అయ్యి తనువు ద్వారా, మనస్సు ద్వారా, ధనం ద్వారా, జనం ద్వారా, ఏదో ఒకటి పొందాలి అనే కోరికతో భ్రమిస్తున్నారు. విశేషంగా మూడు విషయాలపై కోరిక ఉంచుకుని అనేక రకాలుగా ప్రయత్నం చేస్తున్నారు. 1. శక్తి కావాలి - తనువు యొక్క, ధనం యొక్క, పదవి యొక్క, బుద్ధి యొక్క శక్తి కావాలి అని. 2. భక్తి కావాలి - రెండు సెకనులు సత్యమైన హృదయంతో భక్తి చేయాలి అని భక్తి యొక్క కోరిక కూడా భక్తాత్మలు ఉంచుకుంటారు.


Created by Universal Document Converter

3. అనేకాత్మలు ద్వాపరయుగం నుండి దు:ఖీ మరియు ఈ ప్రపంచాన్ని చూసి చూసి దు:ఖం మరియు అశాంతి కారణంగా అల్పకాలిక ప్రాప్తులను ఎండమావులుగా భావించి దు:ఖం యొక్క ప్రపంచం నుండి, ఈ వికారీ దు:ఖాల బంధనాల నుండి ముక్తి కావాలనుకుంటున్నారు. భక్తులు భక్తిని, వేరే కొంతమంది శక్తిని, కొంతమంది ముక్తిని కావాలనుకుంటున్నారు. ఇటువంటి అసంతుష్ట ఆత్మలకు సుఖం మరియు శాంతి, పవిత్రత, జ్ఞానం యొక్క సహాయం ఇచ్చేవారు లేదా ప్రాప్తి చేయించే సంతుష్ట మణులు ఎవరు? మీరేనా? దయాహృదయుడైన బాబా యొక్క పిల్లలు. బాబాకి దయ వస్తుంది. దాత యొక్క పిల్లలు అయ్యిండీ అల్పకాలిక ప్రాప్తి కోసం కావాలి, కావాలి అనే నినాదం పెట్టుకుంటున్నారు. ఇలా మాష్టర్ దాత, ప్రాప్తి స్వరూపులైన మీకు విశ్వంలోని ఆత్మల పట్ల దయ వస్తుందా? లేక మా సోదరులు అల్పకాలిక కోరికలలో ఎంతగా భ్రమిస్తున్నారు అని ఉల్లాసం వస్తుందా? దాత యొక్క పిల్లలైన మీరు మీ సోదరులపై దయ మరియు జాలి యొక్క దృష్టి వేయండి. మహాదానిగా అవ్వండి. వరదానిగా అవ్వండి. మెరిసే సంతుష్టమణులుగా అయ్యి సర్వులకి సంతుష్టత ఇవ్వండి. ఈ రోజులలో సంతోషీమాతను ఎక్కువగా పిలుస్తున్నారు. ఎందుకంటే సంతుష్టత లేదా సంతోషం సర్వప్రాప్తులకీ ఆధారస్వరూపం. ఎక్కడ సంతుష్టత ఉంటుందో అక్కడ అప్రాప్తి ఉండదు. సంతుష్టత ద్వారా స్థూలధనంలో కూడా నిండుగా అనుభవం చేసుకుంటారు. సంతుష్టత గలవారి ధనం రెండు రూపాయలయినా కానీ రెండు లక్షలతో సమానం. కోటీశ్వరులు అయినా కానీ సంతుష్టత లేకపోతే ఆ కోట్లు కూడా కోట్లు కావు. కోరికలతో బికారీలు. కోరిక అంటే అలజడి ఎప్పుడూ మంచిగా తయారుచేయదు. ఎందుకంటే ఒక వినాశీ కోరిక పూర్తి అయిన వెంటనే అది అనేక కోరికలను జన్మనిస్తుంది అందువలన కోరికల చక్రంలో సాలెగూడు సమానంగా చిక్కుకుపోతున్నారు. పరిశీలించుకోవాలనుకున్నా వదలటం లేదు. అందువలన ఇటువంటి జాలంలో చిక్కుకుని పోయిన మీ సోదరులను ఇచ్ఛామాత్రం అవిద్యాగా తయారు చేయండి. అలజడి అంటే మన స్వమానంలో లేకపోవటం. మనందరం ఈశ్వరీయ సంతానం. దాత యొక్క సంతానం. కనుక సర్వప్రాప్తులు మన జన్మ సిద్ధాధికారం. ఈ స్వమానంలో లేని కారణంగా అలజడి అయిపోతున్నారు. అటువంటి ఆత్మలకి తమ శ్రేష్ఠ స్వమానం చెప్పండి. అర్థమయ్యిందా ఏమి చేయాలో? డబల్ విదేశీయులు తమ తమ స్థానాలకు వెళ్తున్నారు కదా? వెళ్ళి ఏమి చేస్తారు? మహాదాని, వరదానిగా అయ్యి సర్వాత్మలకు సుఖ,శాంతి యొక్క ప్రాప్తుల ద్వారా జోలెను నింపాలి. ఈ సంకల్పంతోనే వెళ్తున్నారు కదా? బాప్‌దాదా పిల్లల యొక్క ధైర్యం మరియు స్నేహాన్ని చూసి పిల్లలకు స్నేహానికి బదులుగా కోటిరెట్ల స్నేహాన్ని ఇస్తున్నారు. దూరదేశంలోని వారు గ్రహించి ప్రాప్తితో సమీపంగా అయిపోయారు. కానీ అనేక దేశాలవారు గ్రహింపు మరియు ప్రాప్తితో దూరంగా ఉండిపోయారు. అందువలన సదా డబల్ విదేశీయులు ప్రాప్తి స్వరూపం యొక్క దృఢత మరియు సంతుష్టత యొక్క ఉల్లాసంలో ముందుకు వెళ్ళండి. భాగ్యవిదాత సర్వప్రాప్తుల దాత సదా మీ తోడుగా ఉంటారు. మంచిది.

ఈ విధంగా దయాహృదయుడైన బాబా యొక్క దయాహృదయులైన పిల్లలకి, సర్వులనీ సంతుష్టత యొక్క ఖజానాతో సంపన్నంగా చేసే సంతుష్ట మణులకి, సదా ప్రాప్తి స్వరూపులుగా అయ్యి సర్వులకీ ప్రాప్తులను ఇవ్వాలి అనే శుభ భావనలో శుభచింతకులుగా అయ్యేవారికి, సర్వవినాశీ కోరికల నుండి ఇచ్ఛామాత్రం అవిద్యాగా తయారుచేసేవారికి సర్వ సమర్థ పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter

# ప్రసిద్ధమైన సేవాధారిగా అయ్యే విధి.......22-1-84

జ్ఞానసాగరుడు, శివబాబా, తన యొక్క కులదీపకులైన పిల్లలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు బాప్‌దాదా స్థిరంగా వెలుగుతూ ఉండే దీపాల యొక్క దీపమాలను చూస్తున్నారు. ప్రతి ఒక దీపం ఎలా అచంచలంగా, నిర్విఘ్నంగా, తమ జ్యోతితో విశ్వానికి వెలుగునిస్తుంది! అని. ఈ దీపాల వెలుగు ఆత్మను మేల్కొల్పే వెలుగు. విశ్వం యొక్క సర్వాత్మల ముందు ఏదైతే అజ్ఞానం ఆవరించి ఉందో, దానిని తొలగించేటందుకు స్వయం మేల్కొని మరియు ఇతరులను మేల్కొల్పుతున్నారు, అంధకారం కారణంగా అనేకరకాలైన ఎదురుదెబ్బలు తినేవారు వెలుగుతున్న మీ దీపాల వైపు చాలా ప్రేమగా చూస్తున్నారు. వెలుగు యొక్క కోరికతో, అవసరంతో దీపాలైన మీ వైపు చూస్తున్నారు.ఇలా అంధకారంలో భ్రమించే ఆత్మలకు జ్ఞానమనే వెలుగునివ్వండి. ఇంటి, ఇంటిలో దీపం వెలగాలి. (క్రొవ్వొత్తి ఆరిపోయింది) ఇప్పుడు కూడా చూడండి, చీకటి ఇష్టమనిపిస్తుందా? వెలుగే ఇష్టమనిపిస్తుంది కదా! ఇలా బాబాతో సంబంధం జోడింపచేయండి, సంబంధం జోడించే జ్ఞానం ఇవ్వండి.

డబల్‌విదేశీయులందరు రిఫ్రెష్ అయ్యి అంటే శక్తిశాలి అయ్యి, లైట్‌హౌస్, మైట్‌హౌస్ అయ్యి జ్ఞానస్వరూపంగా, శక్తిశాలిగా అయ్యి విజయవంతంగా అయ్యి మరలా వచ్చేటందుకు సేవాస్థానాలకు వెళ్తున్నారు.వెళ్ళటం అంటే సఫలతాస్వరూపం యొక్క పాత్రను అభినయించి ఒకరి నుండి అనేకులుగా అయ్యి రావాలి. మీ పరివారం యొక్క ఇతరాత్మలను బాబా ఇంటికి తీసుకువచ్చేటందుకు వెళ్తున్నారు.ఎలా అయితే హద్దులో యుద్ధం చేసే వీరులు బాహుబలం, విజ్ఞానబలం కలిగిన వీరులు సర్వ శస్త్రాలతో అలంకరించుకుని యుద్ధమైదానంలోకి విజయీ మెడల్ తీసుకునేటందుకు వెళ్తారో అదేవిధంగా ఆత్మికవీరులైన మీరందరూ విజయీజెండా ఎగరవేసేటందుకు సేవామైదానంలోకి వెళ్తున్నారు.ఎంతెంత విజయీగా అవుతారో అంతంతగా బాబా ద్వారా స్నేహం, సహయోగం, సమీపత, సంపూర్ణత యొక్క విజయీ మెడల్స్ పొందుతారు.ఇప్పటి వరకు ఎన్ని మెడల్స్ లభించాయి అనేది పరిశీలన చేసుకోండి.ఏవైతే విశేషతలు లేదా బిరుదులు ఇస్తున్నారో ఆ మెడల్స్ ఎన్ని ధారణ చేసారు అని పరిశీలన చేసుకోండి. విశేషమైన బిరుదుల యొక్క జాబితా తీసారు కదా! ఆ జాబితాను ఎదురుగా ఉంచుకుని ఈ అన్ని మెడల్స్ నేను పొందానా? అని పరిశీలన చేసుకోండి.ఇప్పుడైతే ఇవి కొద్దిగానే తీసారు కానీ తక్కువలో తక్కువ 108 బిరుదులు ఉండాలి. మీ యొక్క ఇన్ని మెడల్స్‌ను చూసి నషాలో ఉండండి. ఎన్ని మెడల్స్‌తో అలంకరించబడి ఉన్నారు! వెళ్ళటం అంటే విశేషకార్యం చేసి క్రొత్త క్రొత్త మెడల్స్ తీసుకుంటూ ఉండాలి. ఏవిధమైన కార్యమో ఆవిధమైన మెడల్స్ లభిస్తాయి. కనుక ఈ సంవత్సరం సేవకు నిమిత్తమైన ప్రతి ఒక బిడ్డ ఈ లక్ష్యం పెట్టుకోవాలి - ఏదోక క్రొత్తదనం యొక్క విశేషకార్యం అంటే అది ఇప్పటి వరకు డ్రామాలో దాగిఉన్న మరియు నిర్ణయమైన ఆ కార్యాన్ని ప్రత్యక్షం చేయాలి. లౌకిక కార్యంలో కూడా ఎవరైనా విశేషకార్యం చేస్తే వారు ప్రసిద్ధమైనవారిగా అవుతారు. నలువైపుల విశేషతతో పాటు విశేషాత్మ యొక్క పేరు ప్రసిద్ధమౌతుంది. నేను విశేషమైనకార్యం చేయాలి అని ప్రతి ఒక్కరు భావించండి. విజయం యొక్క మెడల్ తీసుకోవాలి. బ్రాహ్మణపరివారం మధ్యలో విశేష సేవాధారుల జాబితాలో ప్రసిద్ధమైనవారిగా అవ్వాలి. ఆత్మికనషాలో ఉండాలి.

Created by Universal Document Converter

పేరు యొక్క నషాలో కాదు. ఆత్మికసేవ యొక్క నషాలో నిమిత్తం మరియు నిర్మాణం యొక్క సర్టిఫికెట్‌తో ప్రసిద్ధమైనవారిగా అవ్వాలి.

ఈరోజు డబల్‌విదేశీ గ్రూప్ విజయీ అయ్యి విజయీ స్థలానికి వెళ్ళేటందుకు శుభాకాంక్షల యొక్క సమారోహం. ఎవరైనా విజయీ స్థలానికి వెళ్తున్నప్పుడు చాలా అట్టహాసంగా సంతోషం యొక్క బాజాల గర్జనతో విజయీ తిలకం పెట్టి అభినందనలు తెలుపుతారు. వీడ్కోలు చెప్పటంకాదు, అభినందనలు తెలుపుతారు. ఎందుకంటే బాప్‌దాదాకి మరియు పరివారానికి తెలుసు, అటువంటి సేవాధారులకు విజయం నిశ్చితమై ఉంది అని. అందువలనే అభినందనల సమారోహం జరుపుతారు. విజయం లభించే ఉంది కదా! కేవలం నిమిత్తంగా అయ్యి పునరావృత్తం చేయాలి ఎందుకంటే నిమిత్తంగా అయ్యి చేయటం ద్వారా పొందుతారు. ఎవరైతే నిమిత్తంగా కర్మ చేస్తారో వారికి ప్రత్యక్షఫలం నిశ్చితమై ఉంటుంది. ఈ నిశ్చయం యొక్క ఉత్సాహ,ఉల్లాసాలతో వెళ్తున్నారు, ఎందుకంటే ఇతరులను అధికారిగా తయారుచేసి తీసుకువచ్చేటందుకు. అధికారమనే లెక్కలేనంత ఖజానాను మహాదాని అయ్యి దాన,పుణ్యాలు చేసేటందుకు వెళ్తున్నారు. ఇప్పుడు పాండవులు ముందు వెళ్తారో, శక్తులు ముందు వెళ్తారో చూస్తాను. విశేషంగా క్రొత్త కార్యం ఎవరు చేస్తారు! అని. వారికే మెడల్ లభిస్తుంది. విశేషసేవకు నిమిత్తఆత్మలను తయారుచేయండి లేదా సేవాస్థానాన్ని ఇంకా వృద్ధి చేయండి లేదా నలువైపుల పేరు ప్రసిద్ధి చేయటానికి విశేషకార్యం చేసి చూపించండి లేదా పెద్ద గ్రూప్‌ని తయారుచేసి బాప్‌దాదా ఎదురుగా తీసుకురండి ఇలా ఏ రకమైన విశేషసేవ చేసినా విజయం యొక్క మెడల్ లభిస్తుంది. 84లోనే లభిస్తుంది. ఎందుకంటే డిశంబర్‌లో క్రొత్త సంవత్సరం జరుపుకునేటందుకు అందరు వస్తారు కదా! స్వయం రాకపోయినా కానీ సమాచారం వస్తుంది. ఇలా విశేషకార్యం చేసేవారికి అందరి సహయోగం కూడా లభిస్తుంది. వారే స్వయంగా టికెట్ కూడా ఇస్తారు. ఆదిలో మీరు సేవకి వెళ్ళినప్పుడు సేవ చేసి వచ్చేటప్పుడు ఫస్ట్‌క్లాస్‌లో ప్రయాణం చేసి వచ్చేవారు మరియు ఇప్పుడు టికెట్ కూడా తీసుకుంటున్నారు మరియు రెండవ,మూడవ తరగతిలోకి వెళ్ళిపోతున్నారు. అలా ఏదోక సహయోగుల సేవ చేయండి, అన్నీ జరుగుతాయి. సేవాధారులకు సాధనాలు కూడా లభిస్తాయి. అర్థమైందా! అందరు సంతుష్టం అయ్యి విజయీగా అయ్యి వెళ్తున్నారు కదా! ఏవిధమైన బలహీనతను మీ వెంట తీసుకువెళ్ళటం లేదు కదా! బలహీనతలను స్వాహా చేసి శక్తిశాలి ఆత్మలుగా అయ్యి వెళ్తున్నారు కదా! ఏ బలహీనత ఉండిపోలేదు కదా! ఒకవేళ ఏదైనా బలహీనత ఉండిపోతే విశేష సమయం తీసి సమాప్తి చేసుకుని వెళ్ళాలి.

ఇలా సదా అచంచలంగా, వెలిగే దీపంగా అయ్యి సదా జ్ఞానమనే వెలుగు ద్వారా అంధకారాన్ని తొలగించే వారికి, ప్రతి సమయం సేవ యొక్క విశేషతలో విశేషపాత్ర అభినయించేవారికి, బాబా ద్వారా లభించిన మెడల్స్‌ను ధారణ చేసేవారికి, సదా విజయం నిశ్చితం అనే నిశ్చయంలో ఉండేవారికి, ఇలా అవినాశి తిలకధారులకు, సదా సర్వప్రాప్తి సంపన్నులకు, సంతుష్ట ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter

# సమ్మేళనం తర్వాత మెడిటేషన్ హాల్‌లో డబల్‌విదేశీ అక్కయ్యలు మరియు అన్నయ్యలతో మరియు విశిష్ట వ్యక్తులతో బాప్‌దాదా యొక్క సంభాషణ......13-2-84

ఈరోజు ప్రేమసాగరుడు, శాంతిసాగరుడైన బాబా తన యొక్క శాంతిప్రియ, ప్రేమస్వరూప పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు.బాప్‌దాదా మొత్తం విశ్వాత్మలకు శాంతి మరియు సత్యమైన ప్రేమ కావాలి అనే ఆశ చూసి పిల్లలందరి ఈ ఆశను పూర్తి చేసుకునేటందుకు సహజవిధి చెప్పడానికి పిల్లల దగ్గరికి చేరుకున్నారు. చాలా సమయం నుండి రకరకాల రూపాలతో ఈ ఆశను పూర్తి చేసుకునేటందుకు ఏదైతే ప్రయత్నం చేసారో అది చూసి దయాహృదయుడైన బాబాకి పిల్లలపై దయ వస్తుంది, దాత పిల్లలై ఒక ఘడియ లేదా కొద్ది సయం శాంతిని ఇవ్వండి అని అడుగుతున్నారు.అధికారి పిల్లలు బికారీగా అయ్యి శాంతి మరియు స్నేహం కొరకు భ్రమిస్తున్నారు. భ్రమిస్తూ, భ్రమిస్తూ కొంతమంది పిల్లలు దు:ఖీగా అయిపోయారు. విశ్వంలో అవినాశి శాంతి వస్తుందా? అనే ప్రశ్న వస్తుంది. సర్వాత్మలలో నిస్వార్ధమైన, సత్యమైన స్నేహం ఉంటుందా? అని.

పిల్లల యొక్క ఈ ప్రశ్నకు జవాబు చెప్పడానికి బాబా స్వయం రావల్సి వచ్చింది. బాబా పిల్లలకు ఇదే శుభవార్త చెప్పడానికి వచ్చారు - నా పిల్లలైన మీరే రేపు వచ్చే శాంతి మరియు సుఖమయ ప్రపంచానికి యజమానులు , సర్వాత్మలు సత్యమైన స్నేహం యొక్క సూత్రంలో బంధించబడి ఉండేవారు, శాంతి మరియు ప్రేమ మీ జీవితంలో విశేషంగా ఉండేవి, ప్రియమైన ప్రపంచం, సుఖమయ ప్రపంచం, జీవన్ముక్తి ప్రపంచం ఇలా ఏదైతే ఆశ పెట్టుకుంటున్నారో, ఇలా ఉండాలి అని ఏదైతే ఆలోచిస్తున్నారో ఆ ప్రపంచానికి మీరే రేపు యజమానులు అని. ఈరోజు ఆ ప్రపంచాన్ని తయారుచేసుకుంటున్నారు మరియు రేపు మరలా ఆ ప్రపంచంలోనే ఉంటారు. రేపటి విషయమే. మీ యొక్క ఈ భూమియే రేపు స్వర్గభూమిగా అవుతుంది మర్చిపోయారా? మీ రాజ్యం సుఖ, సంపన్న రాజ్యంగా ఉంటుంది, అక్కడ దు:ఖం, అశాంతి అనేవి నామమాత్రంగా కూడా ఉండవు, అప్రాప్తి అనేది ఉండదు. అప్రాప్తియే అశాంతికి కారణం మరియు అప్రాప్తికి కారణం అపవిత్రత. ఎక్కడ అపవిత్రత ఉండదో అక్కడ అప్రాప్తి ఎలా ఉంటుంది? ఏదైతే కోరిక ఉందో, ఏవైతే ప్లాన్స్ ఆలోచిస్తున్నారో అవి ప్రత్యక్షంలోకి వస్తాయి. ఈ డ్రామా యొక్క నిర్ణయం అనేది స్థిరంగా, అచంచలంగా ఉంటుంది. దీనిని ఎవరూ మార్చలేరు. తయారైపోయి ఉంది. బాబా ద్వారా క్రొత్తరచన అయిపోయి ఉంది. మీరందరు ఎవరు? క్రొత్తరచనకు పునాదిరాయి మీరే. మిమ్మల్ని మీరు అటువంటి పునాదిరాళ్ళుగా భావిస్తున్నారు కనుకనే ఇక్కడికి వచ్చారు కదా! బ్రాహ్మణులు అంటే క్రొత్త ప్రపంచానికి ఆధారమూర్తులు. బాప్‌దాదా ఈవిధమైన ఆధారమూర్తి పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. బాప్‌దాదా కూడా ఓహో నా గారాభమైన, ప్రియమైన, మధురాతి,మధురమైన పిల్లలు అని పాట పాడుతున్నారు.మీరు కూడా పాట పాడుతున్నారు కదా! మీరు నీవు మావాడివి అంటారు మరియు బాబా కూడా మీరు నావారు అని అంటున్నారు. చిన్నతనంలో ఈ పాటలు చాలా పాడేవారు కదా! (ఇద్దరు, ముగ్గురు అక్కయ్యలు ఈ పాట పాడారు మరియు బాప్‌దాదా దానికి బదులు ఇస్తున్నారు).


Created by Universal Document Converter

బాప్‌దాదా అయితే మనస్సు యొక్క ధ్వని వింటారు. కంఠ ధ్వని ఎలా ఉన్నా మనస్సు యొక్క ధ్వనిని చూస్తారు. బాబా అయితే పాట తయారుచేసారు మరియు పిల్లలు పాడారు. మంచిది. ( కొంతమంది అక్కయ్యలు, అన్నయ్యలు క్రింద హాల్‌లో మరియు ఓంశాంతి భవనంలో మురళి వింటున్నారు ) క్రింద కూడా చాలా మంది పిల్లలు కూర్చున్నారు. స్నేహమయి ముఖాలు మరియు మధురాతి,మధురమైన నిందలు బాప్‌దాదా వింటున్నారు.పిల్లలందరూ మనస్సుతో లేదా ప్రాణంతో, దయ లేదా ప్రేమతో విశ్వసేవా పాత్రను అభినయించారు. బాప్‌దాదా అందరి సంలగ్నతననుసరించి, స్నేహం యొక్క ఊయలలో ఊపుతూ శుభాకాంక్షలు ఇస్తున్నారు. జీవిస్తూ ఉండండి, ముందుకు వెళ్తూ ఉండండి, ఎగురుతూ ఉండండి, సదా సఫలంగా ఉండండి అని. అందరి స్నేహం యొక్క సహయోగం విశ్వకార్యాన్ని సఫలం చేసింది. ఒకొక్క పిల్లవాని ప్రేమతో నిండిన శ్రమను బాప్‌దాదా రాత్రి పగలు వర్ణన చేస్తూ ఉన్నా కానీ తక్కువ అయిపోతుంది.ఎలా అయితే బాబా యొక్క మహిమ అపరమపారమైనదో అదేవిధంగా బాబా యొక్క సేవాధారి పిల్లల యొక్క మహిమ కూడా అపరమపారమైనది. ఒకే సంలగ్నత, ఒకే ఉత్సాహం, ఒకే ధృఢసంకల్పం ఉంది - మేము విశ్వం యొక్క సర్వాత్మలకు శాంతి యొక్క సందేశం తప్పకుండా ఇవ్వాలి అని. ఈ సంలగ్నతకు ప్రత్యక్షస్వరూపంగా సఫలత లభిస్తుంది మరియు సదా లభిస్తూనే ఉంటుంది. దూరంగా ఉన్నవారు కూడా సమీపంగానే ఉన్నారు. క్రింద కూర్చోలేదు కానీ బాప్‌దాదా యొక్క నయనాలలో ఉన్నారు. కొంతమంది ట్రైన్‌లో, కొంతమంది బస్సులో వెళ్తున్నారు కానీ అందరు బాబాకి జ్ఞాపకం ఉన్నారు. వారి మనస్సు యొక్క సంకల్పం కూడా బాప్‌దాదా దగ్గరికి చేరుకుంటుంది. మంచిది.

బాబా ఇంటికి అతిధిగా అయ్యి రాలేదు కానీ మహానాత్మగా అయ్యేటందుకు వచ్చారు. బాప్‌దాదా అందరిని ఐ.పిగా మరియు వి.ఐ.పిగా చూడటంలేదు కానీ ప్రియమైన పిల్లలుగా చూస్తున్నారు. వి.ఐ.పిలైతే వస్తారు మరియు కొద్ది సమయం చూసి, విని వెళ్ళిపోతారు కానీ పిల్లలు సదా హృదయంలో ఉంటారు. ఎక్కడికి వెళ్ళినా కానీ ఉండేది హృదయంలోనే. మీ ఇంటికి లేదా బాబా ఇంటికి వచ్చినందుకు శుభాకాంక్షలు. బాప్‌దాదా పిల్లలందరినీ మధువనం అంటే తమ ఇంటికి శృంగారం అని భావిస్తారు. పిల్లలు ఇంటికి శృంగారం. మీరందరు ఎవరు? శృంగారం కదా! మంచిది.

ఈవిధంగా సదా ధృఢసంకల్పధారులకు, సఫలతా సితారలకు, సదా హృదయసింహాసనాధికారులకు, సదా స్మృతి మరియు సేవ యొక్క సంలగ్నతలో ఉండేవారికి, క్రొత్త రచనకు ఆధారమూర్తులైన వారికి, విశ్వానికి సదాకాలికంగా క్రొత్త వెలుగుని, క్రొత్త జీవితాన్ని ఇచ్చేవారికి, సర్వులకు సత్యమైన స్నేహాన్ని అనుభవం చేయించేవారికి, స్నేహి, సహయోగి, నిరంతర సాతీ పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter

# బ్రాహ్మణజన్మ - అమూల్యజన్మ......18-2-84

తన సాంగత్యమనే రంగుతో రంగరింపచేసే సర్వశ్రేష్ఠ బాప్‌దాదా తన యొక్క ప్రియమైన పిల్లలతో మాట్లాడుతున్నారు –

ఈరోజు సదా స్నేహంలో లీనమై ఉండే స్నేహి పిల్లలతో స్నేహసాగరుడు కలుసుకునేటందుకు వచ్చారు. ఎలా అయితే పిల్లలు స్నేహంతో బాబాని స్మృతి చేస్తున్నారో అదేవిధంగా బాబా కూడా స్నేహి పిల్లలకు కోటానుకోట్ల బదులు ఇచ్చేటందుకు సాకారసృష్టిలోకి కలుసుకునేటందుకు వస్తున్నారు. బాబా పిల్లలను తన సమానంగా అశరీరీగా, నిరాకారిగా చేస్తున్నారు మరియు పిల్లలు స్నేహంతో నిరాకారి మరియు ఆకారి బాబాని తమ సమానంగా సాకారిగా చేస్తున్నారు. ఇదే పిల్లల స్నేహం యొక్క అద్భుతం. ఇటువంటి స్నేహి పిల్లల అద్భుతం చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. పిల్లల గుణాల యొక్క పాట పాడుతున్నారు, సదా బాబా సాంగత్యమనే రంగుతో బాబా సమానంగా అవుతున్నారు అని. ఇలా తండ్రిని అనుసరించే పిల్లలను బాప్‌దాదా ఆజ్ఞాకారి, నమ్మకదారి, సత్యమైన అమూల్యరత్నాలు అని అంటారు. పిల్లలైన మీ ముందు ఈ స్థూలమైన వజ్రాల యొక్క నగలు కూడా మట్టితో సమానం. ఇంత అమూల్యమైనవారు. నేను బాప్‌దాదా యొక్క కంఠహారంలో విజయీమాల యొక్క అమూల్యరత్నాన్ని అని మిమ్మల్ని మీరు అనుభవం చేసుకుంటున్నారా! ఈవిధమైన స్వమానం ఉంటుందా?

డబల్‌విదేశీ పిల్లలకైతే ఈ నషా మరియు సంతోషం ఉంటుంది – మమ్మల్ని బాప్‌దాదా ఇంత దూరంగా ఉన్నప్పటికీ కూడా దూరదేశం నుండి ఎన్నుకుని తనవారిగా చేసుకున్నారు అని. ప్రపంచం బాబా కోసం వెతుకుతుంది మరియు బాబా మమ్మల్ని వెతికారు అని. ఇలా మిమ్మల్ని మీరు భావిస్తున్నారా! ప్రపంచం రా అని బాబా కోసం పిలుస్తుంది మరియు మీరందరు నెంబర్‌వారీగా ఏ పాట పాడుతున్నారు? నీతోనే కూర్చుంటాను, నీతోనే తింటాను, సదా నీ వెంటే ఉంటాను అని. పిలవటం ఎక్కడ మరియు సదా వెంట ఉండటం ఎక్కడ! రాత్రికి, పగలుకి ఉన్న తేడా ఉంది కదా! ఒక సెకను సత్యమైన అవినాశి ప్రాప్తి యొక్క దాహంతో ఉన్న ఆత్మలు ఎక్కడ మరియు ప్రాప్తిస్వరూప ఆత్మలైన మీరెక్కడ! వారు మహిమ చేసేవారు మరియు మీరందరు బాబా ఒడిలో కూర్చునేవారు. వారు అరిచేవారు మరియు మీరు ప్రతి అడుగు ఆయన మతంపై నడిచేవారు. వారు దర్శనం కొరకు దాహంతో ఉన్నారు మరియు మీరు బాబా ద్వారా స్వయం దర్శనీయమూర్తిగా అయ్యారు. ఇప్పుడిక కొద్దిగా దు:ఖం, బాధ యొక్క అనుభవం ఇంకా పెరగనివ్వండి అప్పుడు చూడండి, మీ సెకను దర్శనం కొరకు, దృష్టి కొరకు ఎంతగా దాహంతో మీ ఎదురుగా వస్తారో!

ఇప్పుడు మీరు ఆహ్వానిస్తున్నారు, పిలుస్తున్నారు. మరలా మిమ్మల్ని ఒక సెకను కలుసుకోవడానికి మమ్మల్ని కలుసుకోనివ్వండి అని చాలా శ్రమ చేస్తారు. అటువంటి సాక్షాత్ సాక్షాత్కార స్వరూపం మీ అందరికీ ఉంటుంది. అటువంటి సమయంలో మీ శ్రేష్ఠజీవితం మరియు శ్రేష్ఠప్రాప్తి యొక్క గొప్పతనం పిల్లలైన మీ కంటే ఎక్కువగా ఆ సమయంలో వారు గ్రహిస్తారు. ఇప్పుడు నిర్లక్ష్యం మరియు సాధారణత కారణంగా మీ యొక్క శ్రేష్ఠత మరియు విశేషతను మర్చిపోతున్నారు. కానీ ఎప్పుడైతే అప్రాప్తి ఆత్మలు మీ ఎదురుగా వస్తారో అప్పుడు ఎక్కువగా మనం ఎవరు, వీరు ఎవరు అనేది అనుభవం చేసుకుంటారు. ఇప్పుడు బాప్‌దాదా ద్వారా సహజంగా

Created by Universal Document Converter

మరియు చాలా ఖజానాలు లభిస్తున్న కారణంగా అప్పుడప్పుడు స్వయం యొక్క మరియు ఖజానాల యొక్క విలువను సాధారణంగా భావిస్తున్నారు కానీ ఒక్కొక్క మహావాక్యం, ఒక్కొక్క సెకను, ఒక్కొక్క బ్రాహ్మణజీవితం యొక్క శ్వాస ఎంత శ్రేష్ఠమైనది అనేది ఇక ముందు చాలా అనుభవం చేసుకుంటారు. బ్రాహ్మణజీవితం యొక్క ఒక సెకను ఒక జన్మకు కాదు కానీ జన్మజన్మల ప్రాలబ్ధాన్ని తయారుచేసేది. సెకను వెళ్ళిపోయింది అంటే అనేక జన్మల ప్రాలబ్ధం పోయినట్లే. ఇటువంటి అమూల్యజీవితం కలిగిన శ్రేష్ఠాత్మలు.ఇటువంటి శ్రేష్ఠఅదృష్టం కలిగిన విశేషాత్మలు. మీరెవరో అర్ధమైందా? ఈవిధమైన శ్రేష్ఠమైన పిల్లలను కలుసుకునేటందుకు బాబా వచ్చారు. డబల్‌విదేశీ పిల్లలకు ఇది సదా స్మృతి ఉంటుంది కదా! లేదా అప్పుడప్పుడు మర్చిపోవటం, అప్పుడప్పుడు స్మృతి చేయటం చేస్తున్నారా? స్మృతిస్వరూపంగా అయ్యారు కదా! స్వరూపంగా అయిన దానిని ఎప్పుడు మర్చిపోరు. స్మృతి చేసేవారిగా కాదు కానీ స్మృతిస్వరూపంగా అవ్వాలి.

ఇలా సదా కలయిక జరుపుకునేవారికి, సదా బాబా సాంగత్యమనే రంగులో ఉండేవారికి, సదా స్వయం యొక్క, సమయం యొక్క , సర్వప్రాప్తుల యొక్క గొప్పతనాన్ని తెలుసుకునేవారికి, సదా ప్రతి అడుగులో తండ్రిని అనుసరించేవారికి, ఇలా ప్రియమైన, సుపుత్రులకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## ఒక సర్వశ్రేష్ఠ, మహాన్ మరియు స్వర్ణిమ ఘడియ.......20-2-84

విశ్వపరివర్తనకు నిమిత్తంగా తయారుచేసే బాప్‌దాదా తన యొక్క దేశ,విదేశీ పిల్లలతో మాట్లాడుతున్నారు –

ఈరోజు భాగ్యం తయారుచేసే బాబా శ్రేష్ఠభాగ్యవాన్ పిల్లలందరినీ చూసి సంతోషిస్తున్నారు. ప్రతి ఒక బిడ్డ కల్పపూర్వం వలె అదృష్టాన్ని ఏవిధంగా మేల్కొల్పుకుని వచ్చారు అని. అదృష్టాన్ని మేల్కొల్పుకుని వచ్చారు. గ్రహించడం అంటే అదృష్టాన్ని మేల్కొల్పుకోవటం. విశేషంగా వరదాన భూమిలో డబల్‌విదేశీ పిల్లల సంఘటన జరుగుతుంది. ఈ సంఘటన అదృష్టవంతమైన పిల్లల యొక్క సంఘటన. అన్నింటికంటే మొదటి అదృష్టం తెరుచుకునే శ్రేష్ఠసమయం లేదా శ్రేష్ఠఘడియ ఇదే, ఎప్పుడైతే పిల్లలు బాబాని తెలుసుకున్నారో అంటే నా బాబా అని అంగీకరించారో అదే శ్రేష్ఠఘడియ. ఆ ఘడియయే మొత్తం కల్పంలో శ్రేష్ఠమైన మరియు స్వర్ణిమఘడియ. అందరికీ ఆ ఘడియ యొక్క స్మృతి ఇప్పుడు కూడా వస్తుంది కదా! తయార్వటం, కలుసుకోవటం, అధికారం పొందటం ఇదైతే మొత్తం సంగమయుగం అంతా అనుభవం చేసుకుంటూ ఉంటారు కానీ ఏ ఘడియలో అయితే అనాధనల నుండి సనాధులుగా అయ్యారో, ఎలా ఉన్నవారు ఎలా తయారయ్యారు, విడిపోయినవారు మరలా కలుసుకున్నారో, అప్రాప్తి ఆత్మ ప్రాప్తినిచ్చే దాత వారిగా అయ్యిందో ఆ అదృష్టం యొక్క ఘడియ ఎంత శ్రేష్ఠమైనది! ఎప్పుడైతే బాబా వారిగా అయ్యారో ఆ మొదటి ఘడియ స్వర్గజీవితం కంటే గొప్పది. నాది అనే దాని నుండి నీది అనేవారిగా అయ్యారు. నీది అంటే డబల్‌లైట్‌గా అయ్యారు. నాది అనే బరువు నుండి తేలికగా అయిపోయారు. సంతోషం యొక్క రెక్కలు వచ్చాయి. రాయి నుండి సత్యమైన వజ్రంగా అయ్యారు. అనేక చక్రాల నుండి


Created by Universal Document Converter

విడిపించుకుని స్వదర్శనచక్రధారిగా అయ్యారు. ఆ ఘడియ స్మృతి ఉందా? ఈ బృహస్పతి దశ యొక్క ఘడియ దానిలో తనువు, మనస్సు, ధనం, జనం అన్ని ప్రాప్తుల యొక్క అదృష్టం నిండి ఉంది. అటువంటి దిశ, అటువంటి రేఖ కలిగిన శ్రేష్టఅదృష్టవంతులుగా అయ్యారు. మూడవనేత్రం తెరుచుకుంది మరియు బాబాని చూసారు. అందరూ అనుభవీలే కదా! మనస్సులో పాట పాడుతున్నారు కదా! ఆ శ్రేష్టఘడియయే అద్భుతం చేసింది కదా! బాప్‌దాదా ఈవిధమైన మహాన్‌వేళలో, అదృష్టవంతమైన వేళలో వచ్చిన పిల్లలను చూసి సంతోషిస్తున్నారు.

బ్రహ్మాబాబా కూడా అంటున్నారు, ఓహో నా యొక్క ఆదిదేవ ఆదికాలం యొక్క రాజ్యభాగ్య అధికారి పిల్లలు అని. శివబాబా అన్నారు, ఓహో నా యొక్క అనాదికాలం యొక్క అనాది, అవినాశి అధికారాన్ని పొందే పిల్లలు అని. బాబా మరియు దాదా ఇద్దరి యొక్క అధికారి ప్రియమైన స్నేహి, సాతీ పిల్లలు.బాప్‌దాదాకి అయితే నషాగా ఉంది. విశ్వంలో ఆత్మలందరూ జీవిత సహయోగుల గురించి, సత్యమైన తోడు యొక్క ప్రీతి యొక్క రీతిని నిలుపుకునే సహయోగుల గురించి చాలా వెతికిన తర్వాత దొరుకుతున్నారు అయినప్పటికీ సంతుష్టత ఉండటంలేదు. ఒకరు కూడా ఈవిధమైన సాతీ లభించటంలేదు. మరియు బాప్‌దాదాకి అయితే ఎంతమంది జీవితసహయోగులు లభించారు! మరియు ఒకొక్కరు ఒకరి కంటే ఒకరు గొప్పవారు. సత్యమైన సహయోగులు కదా! ఎటువంటి సత్యమైన సాతీలంటే ప్రాణం పోయినా కానీ ప్రీతి యొక్క రీతి పోదు.ఇటువంటి సత్యమైన జీవిత సహయోగులు.

బాప్‌దాదా యొక్క జీవితం ఏమిటో తెలుసా? విశ్వసేవయే బాప్‌దాదా యొక్క జీవితం. మీరందరు అటువంటి జీవిత సహయోగులు కదా! ఇలా సత్యమైన జీవితం యొక్క తోడు నిలుపుకునే పిల్లలు బాప్‌దాదాకి ఎంతమంది ఉన్నారు! రాత్రి, పగలు దేనిలో బిజీగా ఉంటున్నారు? తోడు నిలుపుకోవటంలో కదా! జీవిత సహయోగులైన పిల్లలందరిలో ఏ సంకల్పం ఉంటుంది? సేవ యొక్క నాగాధా మ్రోగించాలి అని. ఇప్పుడు కూడా అందరు ప్రేమలో నిమగ్నమై ఉన్నారు. సేవకి సహయోగులుగా అయ్యి సేవ యొక్క ప్రత్యక్షత తీసుకువచ్చారు కదా! లక్ష్యానుసరించి సఫలతను పొందుతూ వెళ్తున్నారు. ఎంత చేసారో అది డ్రామానుసారంగా చాలా మంచిగా చేసారు. ఇప్పుడింకా ముందుకి వెళ్ళాలి కదా! ఈ సంవత్సరం ధ్వనినైతే ప్రతిధ్వనింపచేసారు కానీ ఇప్పుడు కొన్ని కొన్ని వైపుల నుండి మైక్ తీసుకువచ్చారు. నలువైపుల నుండి మైక్ రాలేదు. అందువలన ధ్వని అయితే వ్యాపింపచేసారు కానీ నలువైపుల నుండి ధ్వనిని వ్యాపింపచేయదానికి నిమిత్తమైన పెద్ద మైక్ లేదా సేవకు నిమిత్తమైన ఆత్మలు అనండి వారు ఇక్కడికి రావాలి మరియు ప్రతి ఒక్కరు తమని తాము తమవైపు యొక్క సందేశవాహకులుగా భావించి వెళ్ళాలి. ఏ వైపు నుండి వచ్చారో ఆవైపుకి సందేశవాహకులుగా అవ్వాలి. కానీ నలువైపుల నుండి మైక్ రావాలి మరియు సందేశవాహకులుగా అయ్యి వెళ్ళాలి. నలువైపుల ప్రతి కోన నుండి ఈ సందేశం అందరికీ లభిస్తే ఒకే సమయంలో నలువైపుల ధ్వని వ్యాపిస్తుంది. దీనినే పెద్దగా నగాధా మ్రోగించడం అంటారు. నలువైపుల ఒకటే అనే ఒకే నగాధా మ్రోగాలి అప్పుడే ప్రత్యక్షతా నగాధా మ్రోగింది అని అంటారు.

ఇప్పుడు ప్రతి ఒక దేశం యొక్క బ్యాండ్ మ్రోగింది. ఇప్పుడు నగాధా మ్రోగించాలి. బ్యాండ్ బాగా మ్రోగించారు అందువలనే బాప్‌దాదా రకరకాల దేశాలకు నిమిత్తమైన ఆత్మల ద్వారా రకరకాలైన బ్యాండ్ విని మరియు చూసి సంతోషిస్తున్నారు. భారతదేశం యొక్క బ్యాండ్

Created by Universal Document Converter

కూడా విన్నారు. బ్యాండ్ యొక్క ధ్వనిలో మరియు నగాడా యొక్క ధ్వనిలో కూడా తేడా ఉంటుంది. మందిరాలలో బ్యాండ్‌కి బదులు నగాధా ప్రయోగిస్తారు. ఇప్పుడు ఇక ముందు ఏమి చేయాలో అర్థమైందా? సంగటనా రూపం యొక్క ధ్వని, ధ్వనిని ప్రతిధ్వనింపచేస్తుంది. ఇప్పుడు కేవలం ఒకరు అలాగే అనటానికి మరియు అందరు కలిసి అలాగే అనటంలో తేడా ఉంటుంది కదా! ఒకటే, ఒకరే, ఇది ఒకటే ఈ ధ్వని నలువైపుల నుండి ఒకే సమయంలో రావాలి. టి.విలో చూసినా, రేడియోలో చూసినా, పేపర్లో చూసినా, మరియు నోటి ద్వారా కూడా ఈ ఒక ధ్వనియే ప్రతిధ్వనించాలి. అంతర్జాతీయంగా ధ్వని రావాలి. బాప్‌దాదా తన యొక్క జీవిత సహయోగులను చూసి సంతోషిస్తున్నారు. ఎవరికైతే ఇంతమంది జీవితసహయోగులు మరియు ఇలా ఒకొక్కరు మహాన్‌గా ఉంటే సర్వకార్యాలు జరిగే ఉంటాయి. కేవలం బాబా నిమిత్తంగా అయ్యి శ్రేష్ఠ కర్మలకు ప్రాలబ్ధాన్ని తయారుచేస్తున్నారు. మంచిది, ఇప్పుడు కలుసుకునే సమయం. అందరికంటే చిన్నవారు మరియు ప్రియమైనవారు పోలెండ్ పిల్లలు. చిన్న పిల్లలు సదా ప్రియంగా ఉంటారు. పోలెండ్ వారికి మేము అందరికంటే ఎక్కువ ప్రియమైనవారము అనే నషా ఉంది కదా! సర్వ సమస్యలు దాటి చేరుకున్నారు కదా! దీనినే సంలగ్నత అని అంటారు. సంలగ్నత విఘ్నాన్ని సమాప్తి చేస్తుంది. బాప్‌దాదాకి మరియు పరివారానికి కూడా ప్రియమైనవారు. పోలెండ్ మరియు పోర్చుగీస్ రెండు దేశాల వారు సంలగ్నత కలిగినవారు. భాషను చూడలేదు, ధనాన్ని చూడలేదు కానీ సంలగ్నత అనేది ఎగిరింపచేసింది. ఎక్కడ స్నేహం ఉంటుందో అక్కడ సహయోగం తప్పకుండా ప్రాప్తిస్తుంది. అసంభవం సంభవం అవుతుంది. బాప్‌దాదా ఈవిధమైన మధురమైన పిల్లల యొక్క స్నేహాన్ని చూసి సంతోషిస్తున్నారు. మరియు సంలగ్నతతో సేవకు నిమిత్తమైన పిల్లలకు కూడా అవకాశం ఇస్తున్నారు. మంచిగానే ప్రేమతో శ్రమ చేసారు.

ఈ సంవత్సరం అందరు మంచి గ్రూప్‌ని తీసుకువచ్చారు. కానీ ఈ దేశాలకు కూడా విశేషత ఉంది. అందువలనే బాప్‌దాదా విశేషంగా చూస్తున్నారు. అందరు తమ,తమ స్థానాలలో మంచి వృద్ధిని పొందారు. అందువలనే స్థానాల యొక్క పేర్లు చెప్పటంలేదు. కానీ ప్రతి స్థానానికి దేని విశేషత దానికి ఉంది. మధువనం వరకు చేర్చటమనేది సేవ యొక్క విశేషత. నలువైపుల నిమిత్తమైన పిల్లలు ఎవరైతే ఉన్నారో వారికి విశేషంగా బాప్‌దాదా స్నేహం యొక్క పుష్పాలను అర్పిస్తున్నారు. నలువైపుల పొదుపులో కొద్దిగా పైకి, క్రిందికి అయినప్పటికీ ఇంతమంది ఆత్మలను ఎగిరింపచేసి తీసుకువచ్చారు. ఇదే ప్రేమతో పాటు శ్రమకు గుర్తు. ఇదే సఫలతకు గుర్తు. అందువలనే ప్రతి ఒక్కరు పేరుపేరున స్నేహం యొక్క పుష్పాలు స్వీకరించండి. ఎవరైతే రాలేదో వారి యొక్క స్మృతిపత్రాలు కూడా చాలా మాలలు తీసుకువచ్చారు. బాప్‌దాదా ఆకారరూపంతో రాని పిల్లలకు కూడా స్నేహంతో నిండిన ప్రియస్మృతులు ఇస్తున్నారు. నలువైపుల నుండి వచ్చిన పిల్లలకు ప్రియస్మృతులకు బదులు ఇస్తున్నారు. అందరు స్నేహీలే. బాప్‌దాదా యొక్క జీవిత సహయోగులు. సదా తోడును నిలుపుకునే సమీపరత్నాలు. అందువలనే అందరి యొక్క స్మృతి పత్రాలు సందేశవాహకుల కంటే ముందుగానే బాప్‌దాదా దగ్గరికి చేరుకున్నాయి మరియు చేరుతూ ఉంటాయి. పిల్లలందరు ఇప్పుడు ఇదే సేవ యొక్క పొగను వ్యాపింపచేయండి. బాబా ద్వారా లభించిన శాంతి మరియు సంతోషం యొక్క ఖజానాను సర్వాత్మలకు పంచండి. సర్వాత్మలకు ఇదే అవసరం. సత్యమైన సంతోషం మరియు సత్యమైన శాంతి యొక్క అవసరం ఉంది. సంతోషం కొరకు

Created by Universal Document Converter

ఎంత సమయం, ధనం మరియు శారీరకశక్తిని కూడా సమాప్తి చేసుకుంటున్నారు, నిరాశగా అయిపోతున్నారు. వారిని ఇప్పుడు సంతోషంగా చేయండి. సర్వుల అవసరాలను పూర్తి చేసే అన్నపూర్ణ బండారీగా అవ్వండి. ఇదే సందేశం విదేశీ పిల్లలందరికీ పంపించాలి. పిల్లలందరికీ సందేశం ఇస్తున్నాను. కొంతమంది పిల్లలు ఎలా ఉన్నారంటే, నడుస్తూ,నడుస్తూ కొద్దిగా సోమరితనం కారణంగా తీవ్రపురుషార్థి నుండి బలహీనపురుషార్థిగా అయిపోతున్నారు. మరియు కొంతమంది కొద్ది సమయం మాయా చక్రంలోకి కూడా వచ్చేస్తున్నారు. మరలా ఎప్పుడైతే దానిలో చిక్కుకుపోతున్నారో అప్పుడు పశ్చాత్తాపంలోకి వస్తున్నారు. మొదట మాయ యొక్క ఆకర్షణ కారణంగా అది చక్రంగా అనిపించటంలేదు కానీ విశ్రాంతిగా అనిపిస్తుంది. మరలా ఎప్పుడైతే చక్రంలో చిక్కుకుంటున్నారో అప్పుడు తెలివిలోకి వస్తున్నారు మరియు ఎప్పుడైతే తెలివిలోకి వస్తున్నారో అప్పుడు బాబా,బాబా ఏం చేయము అంటున్నారు. ఇలా చక్రానికి వశమైన పిల్లల యొక్క ఉత్తరాలు కూడా చాలా వస్తున్నాయి. అటువంటి పిల్లలకు కూడా బాప్‌దాదా ప్రియస్మృతులు ఇస్తున్నారు. మరియు మరలా ఇదే స్మృతి ఇప్పిస్తున్నారు. ఎలా అయితే భారతంలో చెప్తారు కదా, రాత్రి ఏదైనా పొరపాటు జరిగినా మరలా ఒకవేళ పగలు ఇంటికి వచ్చేస్తే దానిని పొరపాటు అనరు అని అలాగే మరలా జాగృతి కనుక వస్తే జరిగిపోయిందేదో జరిగిపోయింది అని మరలా క్రొత్త ఉత్సాహ, ఉల్లాసాలు క్రొత్త జీవితాన్ని అనుభవం చేయించి ముందుకు తీసుకువెళ్తాయి.

బాప్‌దాదా కూడా మూడు సార్లు క్షమిస్తున్నారు. మూడు సార్లు అవకాశం ఇస్తున్నారు. అందువలన ఏమీ ఆలోచించకండి. సంకోచాన్ని వదిలి స్నేహంలోకి వస్తే మరలా మీ ఉన్నతిని చేసుకోగలరు.అటువంటి పిల్లలకు కూడా విశేషంగా ఈ సందేశం ఇవ్వండి. కొంతమంది పరిస్థితుల కారణంగా రాలేకపోయారు మరియు వారు చాలా తపనతో స్మృతి చేస్తున్నారు. బాప్‌దాదా కూడా పిల్లలందరి సత్యమైన మనస్సు గురించి తెలుసుకుంటారు. ఎక్కడైతే సత్యమైన మనస్సు ఉంటుందో అక్కడ ఈరోజు కాకపోతే రేపైనా సఫలత లభిస్తుంది. మంచిది.

ఎదురుగా డబల్‌విదేశీయులు ఉన్నారు. వారి సీజన్ కదా! సీజన్ వారికి మొదట తినిపిస్తారు. దేశీయులు అంటే భాగ్యవాన్ ఆత్మలకు ఈ నషా కూడా ఉంటుంది, మేము బాబా యొక్క అవతరిత భూమి వారము అని. ఇలా సేవ యొక్క భారతభూమి, బాబా యొక్క అవతరణభూమి మరియు భవిష్యత్తు యొక్క రాజ్యభూమి పిల్లలకు బాప్‌దాదా విశేషంగా ప్రియస్మృతులు ఇస్తున్నారు. ఎందుకంటే అందరు తమ,తమ సంలగ్నతతో, ఉత్సాహ, ఉల్లాసాలతో సేవ చేసారు. మరియు సేవ ద్వారా అనేకాత్మలను బాబాకి సమీపంగా తీసుకువచ్చారు. అందువలనే సేవకు బదులుగా బాప్‌దాదా పిల్లలందరికీ స్నేహ పుష్పాల యొక్క పుష్పగుచ్ఛం ఇస్తున్నారు. స్వాగతం చేస్తున్నారు. మీరు కూడా అందరికీ పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం చేస్తారు కదా! అలాగే బాబా పిల్లలందరికీ పుష్పగుచ్ఛం కూడా ఇస్తున్నారు మరియు సఫలత యొక్క బ్యాడ్జి కూడా పెడుతున్నారు. ప్రతి ఒక బిడ్డ తమ తమ పేరుతో బాప్‌దాదా ద్వారా లభించిన బ్యాడ్జి మరియు పుష్పగుచ్ఛాన్ని స్వీకరించండి. మంచిది.

జోన్‌లలో ఉండే దాదీలే చైర్‌మెన్. చైర్‌మెన్ అంటే సదా సీట్‌పై సెట్ అయ్యి ఉండేవారు. ఎవరైతే సదా సీట్‌పై సెట్ అయ్యి ఉంటారో వారినే చైర్‌మెన్ అని అంటారు. సదా కుర్చీపై కూర్చోవటంతో పాటు సమీపంగా కూడా ఉంటారు. అందువలనే ఆది నుండి అంతిమం వరకు ప్రతి అడుగులో బాబాకి సహయోగులు. బాబా యొక్క అడుగు మరియు వారి అడుగు సదా

Created by Universal Document Converter

ఒకటిగానే ఉంటుంది. అడుగుపై అడుగు వేసేవారు. అందువలనే ఇలా సదా ప్రతి అడుగులో తోడుగా ఉండే సహయోగులకు బాప్‌దాదా కోటానుకోట్ల, కోటానుకోట్ల, కోటానుకోట్ల రెట్లు ప్రియస్మృతులు ఇస్తున్నారు. మరియు చాలా సుందరమైన వ్రజం యొక్క పద్మ పుష్పం బాబా ద్వారా స్వీకరించండి. మహారథీలలో అన్నయ్యలు కూడా వచ్చారు. పాండవులు సదా శక్తులకు తోడు. పాండవులకు ఇదే సంతోషం ఉంది, శక్తిసేన మరియు పాండవులు ఇద్దరు కలిసి బాబా నిమిత్తంగా చేసే కార్యాన్ని సఫలం చేసే సఫలతామూర్తులం అని. అందువలనే పాండవులు కూడా తక్కువేమీ కాదు. పాండవులు కూడా మహాన్. ప్రతి ఒక పాండవుని విశేషత ఎవరిది వారిదే. విశేషసేవ చేస్తున్నారు. మరియు ఆ విశేషత ఆధారంగానే బాబా మరియు పరివారం ముందు విశేషాత్మలుగా అవుతున్నారు. అందువలనే అటువంటి సేవకు నిమిత్తమైన విశేషాత్మలకు విశేషరూపంతో బాప్‌దాదా విజయం యొక్క తిలకంతో స్వాగతం చేస్తున్నారు. మంచిది.

మీ అందరికీ అన్నీ లభించాయి కదా! కమలం, తిలకం, పుష్పగుచ్ఛం, బ్యాడ్జి అన్నీ లభించాయి కదా! డబల్ విదేశీయులకు ఎన్ని రకాలుగా స్వాగతం జరిగింది! ప్రియస్మృతులైతే అందరికీ లభించాయి. అయినప్పటికీ డబల్‌విదేశీ మరియు స్వదేశీ పిల్లలందరూ సదా ఉన్నతిని పొందుతూ ఉండండి, విశ్వాన్ని పరివర్తన చేసి సదాకాలికంగా సుఖీగా మరియు శాంతిగా తయారుచేస్తూ ఉండండి, అందరికీ శుభవార్త వినిపిస్తూ ఉండండి, సంతోషం యొక్క ఊయలలో ఊగుతూ ఉండండి. ఇలా విశేషమైన సేవాధారి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సంగమయుగంలో నాలుగు కంబైండ్ స్వరూపాల యొక్క అనుభవం ...... 22-2-84

సిద్ధి స్వరూపం యొక్క అనుభవం చేయించేవారు వరదాత బాబా తన విజయీ పిల్లలతో మాట్లాడుతున్నారు.

ఈ రోజు బాప్‌దాదా పిల్లలందరి యొక్క కంబైండ్ రూపాన్ని చూస్తున్నారు. పిల్లలందరికీ కూడా మీ కంబైండ్ రూపం గురించి బాగా తెలుసు కదా!

1. శ్రేష్ఠాత్మలు, ఈ అంతిమ పాత శరీరం. కానీ ఎంతో అమూల్యంగా తయారు చేసే శరీరంతో కంబైండ్ రూపం. శ్రేష్ఠాత్మలైన మీరు ఈ పాత శరీరం ద్వారానే శ్రేష్ఠ కార్యం చేస్తున్నారు. మరియు బాప్‌దాదాతో కలయికను అనుభవం చేసుకుంటున్నారు. ఇది పాత శరీరం. కానీ అంతిమ శరీరంతోనే బలిహారం అయ్యారు. శ్రేష్ఠాత్మ దీని ఆధారంగానే అలౌకిక అనుభవం చేసుకుంటుంది. అంటే ఆత్మ మరియు శరీరం యొక్క కంబైండ్ రూపం. పాత శరీరం అనే భ్రాంతిలోకి రాకూడదు. కానీ యజమానిగా అయ్యి దీని ద్వారా కార్యం చేయించాలి. అందువలన ఆత్మాభిమానిగా కర్మయోగిగా అయ్యి కర్మేంద్రియాల ద్వారా కర్మ చేయించాలి.

2. అలౌకిక విచిత్ర కంబైండ్ రూపం. మొత్తం కల్పంలో కేవలం ఈ సమయంలోనే ఈ కంబైండ్ రూపం యొక్క అనుభవం చేసుకోగలరు. అది మీరు మరియు బాబా. ఈ కంబైండ్

Created by Universal Document Converter

రూపం యొక్క అనుభవం సదా మాస్టర్ సర్వశక్తివాన్‌గా, సదా విజయీగా, సదా సర్వ విఘ్న వినాశకులుగా, సదా శుభ భావన, శుభ కామన, శ్రేష్ఠ వాక్కు, శ్రేష్ఠ దృష్టి, శ్రేష్ఠ కర్మ ద్వారా విశ్వకళ్యాణకారి స్వరూపం యొక్క అనుభవం చేయిస్తుంది. సెకనులో సర్వ సమస్యలను సమాధాన స్వరూపంగా తయారుచేస్తుంది. స్వయం పట్ల లేదా సర్వుల పట్ల దాత మరియు మాస్టర్ వరదాతగా తయారుచేస్తుంది. కేవలం ఈ కంబైండ్ స్వరూపంలో సదా స్థితులవ్వండి. సహజంగానే స్మృతి మరియు సేవ యొక్క సిద్ధి స్వరూపులుగా అవ్వండి. విధి నిమిత్తమాత్రంగా ఉంటుంది. కానీ సిద్ధి సదా మీ వెంట ఉంటుంది. ఇప్పుడు విధిలో ఎక్కువ సమయం పడుతుంది. సిద్ధి శక్తిననుసరించి అనుభవం అవుతుంది. కానీ ఎంతగా ఈ అలౌకిక శక్తిశాలి కంబైండ్ రూపంలో సదా ఉంటారో అంతగా విధి కంటే ఎక్కువ సిద్ధి అనుభవం అవుతుంది. పురుషార్థం కంటే ప్రాప్తి ఎక్కువగా అనుభవం అవుతుంది. సిద్ధి స్వరూపం అంటే ప్రతీ కార్యంలో సిద్ధి లభించే ఉంటుంది. ఇది ప్రత్యక్షంగా అనుభవం కదా?

3. మనమే బ్రాహ్మణులం మరియు మనమే బ్రాహ్మణుల నుండి ఫరిస్తాలుగా అవుతాము. అంటే బ్రాహ్మణరూపం మరియు అంతిమ కర్మాతీత ఫరిస్తా అనే స్మృతి విశ్వం ముందు సాక్షాత్కారమూర్తిగా చేస్తుంది. బ్రాహ్మణుల నుండి ఫరిస్తా స్మృతి ద్వారా నడుస్తూ తిరుగుతూ స్వయాన్ని వ్యక్త శరీరం, వ్యక్త దేశంలో పాత్రను అభినయిస్తూ కూడా బ్రహ్మాబాబాకి తోడుగా అవ్యక్త వతన ఫరిస్తాగా అయ్యి విశ్వ సేవ కోసం దేశం మరియు దేహంలోకి వచ్చాను అని వ్యక్త భావానికి అతీతంగా, అవ్యక్తరూపధారిగా అనుభవం చేసుకుంటారు. ఈ అవ్యక్తభావం అంటే ఫరిస్తాభావం స్వతహాగానే అవ్యక్తంగా అంటే వ్యక్త నడవడిక భావం యొక్క స్వభావాల సంస్కారాలను సహజంగానే పరివర్తన చేస్తుంది. భావం మారిపోతే అన్నీ మారిపోతాయి కదా! ఇలా అవ్యక్తభావాన్ని సదా స్వరూపంలోకి తీసుకురండి. మేము బ్రాహ్మణుల నుండి ఫరిస్తాలము అనే స్మృతి ఉంది కానీ ఇప్పుడు ఆ స్మృతిని స్వరూపంలోకి తీసుకురండి. స్వరూపం అనేది నిరంతరం స్వతహాగా మరియు సహజంగా ఉంటుంది. స్వరూపంలోకి తీసుకురావటం అంటే సదా అవ్యక్త ఫరిస్తాగా ఉండటం. ఒక్కొక్కసారి మరిచిపోవటం, ఒక్కొక్కసారి స్మృతిలోకి రావటం అనేది మొదటి స్థితి. స్వరూపంగా అయిపోవాలి. ఇది శ్రేష్ఠ స్థితి.

4. భవిష్య చతుర్భుజ స్వరూపం. లక్ష్మి మరియు నారాయణుడు యొక్క కంబైండ్ రూపం. ఎందుకంటే ఈ సమయంలోనే ఆత్మ లక్ష్మి మరియు నారాయణుడు ఇద్దరిగా తయారయ్యే సంస్కారం నిండుతుంది. ఒకసారి లక్ష్మిగా అవుతారు. ఒకసారి నారాయణుడుగా అవుతారు. భవిష్య ప్రాలబ్ధం యొక్క ఈ కంబైండ్ స్వరూపం. ఇంత స్పష్టంగా ఈ రోజు ఫరిస్తా, రేపు దేవత. ఇప్పుడిప్పుడే ఫరిస్తా, ఇప్పుడిప్పుడే దేవత. మీ రాజ్యం, రాజ్య స్వరూపం దాకా వచ్చింది. తయారయ్యే ఉంది. ఇలా సంకల్పం స్పష్టంగా మరియు శక్తిశాలిగా ఉండాలి. అంటే మీ యొక్క ఈ స్పష్టమైన సమర్థ సంకల్పం యొక్క ప్రత్యక్షరూపంలోనే మీ రాజ్యం సమీపంగా వస్తుంది. మీ యొక్క ప్రత్యక్ష సంకల్పం క్రొత్త సృష్టిని రచిస్తుంది. అంటే సృష్టిని పైకి తీసుకువస్తుంది. మీ సంకల్పం లోపల ఉంటే క్రొత్త సృష్టి కూడా బయటకి రాదు. బ్రహ్మాతోపాటూ బ్రాహ్మణుల యొక్క ఈ సంకల్పం ద్వారా క్రొత్త సృష్టి ఈ భూమిపై ప్రత్యక్షం అవుతుంది. బ్రహ్మాబాబా కూడా క్రొత్త సృష్టిలో మొదటి క్రొత్త పాత్ర అభినయించటం కోసం బ్రాహ్మణ పిల్లల కోసం మీ వెంటే నడుస్తాను అనే ప్రతిజ్ఞ కారణంగా మీ


Created by Universal Document Converter

కోసం ఎదురు చూస్తున్నారు. ఒంటరిగా బ్రహ్మ నుండి కృష్ణుడిగా అయిపోతే ఒంటరిగా ఏమి చేస్తారు? తనతో పాటూ చదువుకునే వారు కావాలి కదా! అందువలన బ్రహ్మాబాబా బ్రాహ్మణ పిల్లలకు చెపుతున్నారు అవ్యక్త రూపధారి బాబా సమానంగా అవ్యక్త రూపధారిగా అవ్యక్త స్థితి గల ఫరిస్తారూపంగా అవ్వండి అని. ఫరిస్తా నుండి దేవతగా అవుతారు. అర్థమయ్యిందా? ఈ అన్ని కంబైండ్ రూపాల యొక్క అనుభవం గల ఆత్మ శ్రేష్టాత్మ. సదా ఈ కంబైండ్ స్వరూపంలో స్థితులవ్వటం ద్వారా సంపన్నంగా మరియు సంపూర్ణంగా అవుతారు. బాబా సమానంగా అయ్యి సహజంగానే కర్మలో సిద్ధి యొక్క అనుభవం చేసుకుంటారు.

డబల్ విదేశీ పిల్లలకి బాప్‌దాదాతో ఆత్మిక సంభాషణ చేయాలి లేదా కలయిక జరుపుకోవాలనే కోరిక తీవ్రంగా ఉంది. అందరు అనుకుంటున్నారు మేమే ఈ రోజు కలుసుకోవాలని. కానీ సాకార ప్రపంచంలో అన్నీ చూసుకోవాలి. సూర్యచంద్రుల యొక్క ప్రపంచం కదా! వాటికి అతీతమైన ప్రపంచంలోకి రండి. మొత్తం సమయం కూర్చోండి. బాప్‌దాదాకు కూడా ప్రతీ పిల్లవాడు తమ తమ విశేషతలతో ప్రియం అనిపిస్తారు. కొంతమంది అనుకుంటారు వీరంటే ఎక్కువ ఇష్టం, నేనంటే తక్కువ ఇష్టం అని. కానీ అలాంటిది లేదు. మహారథీ తమ విశేషతలలో ప్రియం మరియు బాబా ముందు తమ తమ రూపాలతో అందరూ మహారథీలే. మహాన్ ఆత్మలు. అందువల్ల మహారథీలు కేవలం కార్యం చేయటానికి కొంతమందిని స్నేహంతో నిమిత్తంగా చేయవలసి ఉంటుంది. కార్యార్థం ఎవరి స్థానాలు వారికి లభించినవి. అందరూ దాదీలైపోతే పని జరుగు తుందా? నిమిత్తంగా చేయవలసి ఉంటుంది కదా! కానీ మీ అందరూ దాదీలే! అందరినీ దాదీ, దీదీ అంటారు కదా! కానీ మీరందరూ కలిసి ఒకరిని నిమిత్తంగా చేసారు. అందరూ తయారుచేసారా లేక బాబాయే చేసారా? కేవలం కార్యం కోసం, తమ తమ కార్యాల అనుసారంగా నిమిత్తంగా అవ్వవలసి ఉంటుంది. అంతే. కానీ మీరు మహారథీ కాదు అని అర్థంకాదు. మీరు కూడా మహారథీలే, మహావీరులే. మాయకి ప్రతిజ్ఞ చేసినవారు. మహారథీలు కాక ఏమవుతారు?

బాప్‌దాదాకైతే ఏడు రోజుల కోర్సు చెప్పేవారు కూడా మహారథీలే. ఎందుకంటే ఏడు రోజుల కోర్సు కూడా వీరి శ్రేష్ట జీవితం తయారుచేయాలి అని భావన ఉన్నప్పుడే చెపుతారు. ప్రతిజ్ఞ చేసారు అంటే మహారథీగా, మహావీర్‌గా అయినట్లు. బాప్‌దాదా సదా ఒక్క స్లోగన్ పిల్లలకి కార్యంలోకి తీసుకురావటానికి స్మృతి ఇప్పిస్తున్నారు. 1. మీ స్వస్థితిలో ఉండాలి. 2. కార్య వ్యవహారంలోకి రావాలి. స్వస్థితిలో అందరూ పెద్దవారే. ఎవరూ చిన్నవారు కాదు. కార్యం చేయటానికి నిమిత్తంగా అవ్వవలసిందే. అందువలన కార్యం సఫలంగా అవ్వటానికి గౌరవం ఇవ్వాలి. గౌరవం తీసుకోవాలి. ఇతరులకి గౌరవం ఇవ్వటమే, స్వయం గౌరవం తీసుకోవటం. ఇవ్వటంలోనే తీసుకోవటం నిండి ఉంది. గౌరవం అనేది ఎప్పుడూ కూడా ప్రయత్నం చేయటం ద్వారా అడగటం ద్వారా లభించదు. గౌరవం ఇచ్చినప్పుడు గౌరవం లభిస్తుంది. గౌరవం తీసుకోవటానికి సాధనం గౌరవం ఇవ్వటం. మీరు గౌరవం ఇవ్వండి అప్పుడు మీకు లభించకపోవటమనేది ఉండదు. కానీ మానస్ఫూర్వకంగా ఇవ్వండి. కేవలం పైకి కాదు. చూపించటానికి గౌరవం ఇస్తే చూపించటానికే లభిస్తుంది. పైకి గౌరవం ఇస్తే, పైకే లభిస్తుంది. సదా మనస్సుతో ఇవ్వండి మరియు మనస్సుతో తీసుకోండి. ఈ సూక్తి ద్వారా సదా నిర్విఘ్నంగా, నిస్సంకల్పంగా, నిశ్చింతగా ఉంటారు నాది ఏమయిపోతుంది అనే చింత ఉండదు. నాది తయారయ్యే


Created by Universal Document Converter

ఉంది అని నిశ్చింతగా ఉంటారు. ఇటువంటి శ్రేష్టాత్మ యొక్క శ్రేష్ట ప్రాలబ్ధం వర్తమానంలో మరియు భవిష్యత్తులో కూడా నిశ్చితం అయిపోయింది. ఎవరూ దీనిని మార్చలేరు. ఎవరూ ఎవరి సీటుని తీసుకోలేరు. నిశ్చితం అయిపోయింది. నిశ్చింతగా ఉండండి, నిశ్చితం అయిపోయింది. వీరినే అంటారు బాబా సమానంగా ఫాలో ఫాదర్ చేసేవారు అని. అర్థమయ్యిందా?

డబల్ విదేశీ పిల్లలపై విశేష స్నేహం ఉంది. పైపైకి కాదు. మనస్సు యొక్క స్నేహం ఉంది. బాప్‌దాదా వినిపించారు కదా! ఒక పాత పాట ఉంది. చాలా ఎత్తైన గోడలు అని. సముద్రాన్ని దాటుతూ, ధర్మం, దేశం, భాష, ఎత్తైన గోడలన్నీ దాటి బాబా వారిగా అయ్యారు. అందువలన బాబాకి ప్రియమైనవారు. భారతవాసీయులు దేవతలకు పూజారులు. వారు ఎత్తైన గోడలు దాటలేదు. కానీ డబల్ విదేశీయులైన మీరు ఎత్తైన గోడలు ఎంత సహజంగా దాటారు. అందువలన బాప్‌దాదా మనస్సుతో పిల్లల యొక్క ఈ విశేషతను పాడుతున్నారు. అర్థమయ్యిందా? కేవలం సంతోష పరచటానికి చెప్పటం లేదు. కొంతమంది పిల్లలు చాలా రమణీయంగా అంటున్నారు. బాప్‌దాదా అందరినీ సంతోషపెడుతున్నారు అని. కానీ అర్థంతో సంతోషపెడుతున్నారు. మిమ్మల్ని మీరు అడగండి. బాప్‌దాదా అలా చెప్తున్నారా లేక నిజమా అని. ఎత్తైన గోడలు దాటుకు వచ్చారు కదా? ఎంత శ్రమతో టికెట్ తీసుకుంటారు? ఇక్కడ నుండి వెళ్ళగానే డబ్బులు ప్రోగుచేసుకుంటారు. బాప్‌దాదా పిల్లల యొక్క స్నేహం చూసినప్పుడు స్నేహంతో రావటానికి ఎన్ని సాధనాలతో ఏ పద్ధతిలో చేరుకుంటున్నారు అని. బాప్‌దాదా స్నేహీ ఆత్మల యొక్క స్నేహసాధనాలు చూసి సంలగ్నత చూసి సంతోషిస్తున్నారు. దూరంలో వారిని అడగండి ఎలా వస్తున్నారు అని. శ్రమ చేసినా కానీ చేరుకుంటున్నారు కదా!

సదా కంబైండ్ స్వరూపంలో స్థితులయ్యేవారికి, సదా బాబా సమానంగా అవ్యక్తభావంలో స్థితులయ్యేవారికి, సదా సిద్ధి స్వరూపం యొక్క అనుభవం చేసుకునేవారికి, తమ సమర్థస్వరూపం ద్వారా సాక్షాత్కారం చేయించేవారికి, సదా నిశ్చింతగా సదా నిశ్చిత విజయీ పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## బ్రాహ్మణజన్మ - అవతరితజన్మ......24-2-84

అవ్యక్తవతననివాసి బాప్‌దాదా తన యొక్క అవతరిత పిల్లలతో మాట్లాడుతున్నారు -

బాప్‌దాదా ధ్వనిలోకి ఎందుకు వస్తున్నారంటే అందరినీ ధ్వనికి అతీతమైన స్థితికి తీసుకువెళ్ళటందుకు. వ్యక్తదేశంలోకి వ్యక్తశరీరంలోకి ఎందుకు ప్రవేశిస్తున్నారంటే అవ్యక్తంగా తయారుచేయటానికి. సదా మిమ్మల్ని మీరు అవ్యక్తస్థితి కలిగిన సూక్ష్మఫరిస్తాగా భావించి వ్యక్తదేహంలో అవతరిస్తున్నారా? అందరూ అవతరించే అవతారాలు. ఈ స్మృతితో ప్రతి కర్మ చేస్తూ, కర్మబంధనాల నుండి ముక్తి కర్మాతీత అవతారాలు. అవతారం అంటే పై నుండి శ్రేష్టకర్మ చేసేటందుకు క్రిందికి వస్తారు. మీరందరూ కూడా ఉన్నతమైన పై స్థితి నుండి క్రిందికి అంటే దేహాన్ని ఆధారంగా తీసుకుని సేవ కోసం కర్మ చేసేటందుకు పాతదేహంలోకి, పాత ప్రపంచంలోకి వస్తున్నారు. కానీ స్థితి ఉన్నతంగానే ఉంటుంది అందువలనే అవతారాలు. అవతారం సదా పరమాత్మ సందేశాన్ని

Created by Universal Document Converter

తీసుకువస్తుంది. సంగమయుగీ శ్రేష్ఠాత్మలైన మీరందరూ కూడా పరమాత్మ సందేశం ఇచ్చేటందుకు, పరమాత్మ కలయిక చేయించేటందుకు అవతరించారు. ఈ దేహం ఇప్పుడు మీ దేహం కాదు. దేహాన్ని కూడా బాబాకి ఇచ్చేసారు. అన్నీ నీవే అని అన్నారంటే నాది అనేది ఏమీ లేదు. ఈ దేహాన్ని సేవ కోసం బాబా అద్దెకు ఇచ్చారు. అద్దెకు లభించిన వస్తువుపై నాది అనే అధికారం ఉండదు. ఎప్పుడైతే దేహమే నాది కాదు అనుకున్నప్పుడు దేహాభిమానం ఎలా వస్తుంది! ఆత్మ కూడా బాబాదిగా అయిపోయింది. దేహం కూడా బాబాదిగా అయిపోయింది ఇక నేను మరియు నాది అనే అల్పస్థితి ఎక్కడి నుండి వచ్చింది! కేవలం బేహద్‌నాది అనేదే ఉంది. నేను బాబా వాడిని, బాబా ఎలా ఉంటారో అలా నేను మాస్టర్‌ని ఇది బేహద్ నాది అనే భావన. హద్దు యొక్క నాది అనే భావన విఘ్నాలను తీసుకువస్తుంది కానీ బేహద్ నాది అనేది నిర్విఘ్నంగా, విఘ్నవినాశకులుగా తయారుచేస్తుంది. అలాగే హద్దు యొక్క నాది-నాది అనేది చక్రంలోతకి తీసుకువస్తుంది మరియు బేహద్ నాది అనేది అనేక జన్మల యొక్క చక్రాల నుండి విడిపిస్తుంది.

బేహద్ నాది అంటే నా బాబా అంటే హద్దు తొలగిపోయింది కదా! అవతారంగా అయ్యి దేహాన్ని ఆధారంగా తీసుకుని కర్మలోకి రండి. బాబా అద్దెకు అంటే తాకట్టుగా సేవ కొరకు ఇచ్చారు. ఇక ఏ ఇతర వ్యర్థ కార్యాలలో ఉపయోగించకూడదు. లేకపోతే కనుక తాకట్టులో కల్తీ యొక్క ఖాతా తయారైపోతుంది. అవతారాలు వ్యర్థఖాతాను తయారుచేసుకోరు. వస్తారు, సందేశం ఇస్తారు, వెళ్ళిపోతారు. మీరందరూ కూడా సేవార్థం, సందేశం ఇచ్చేటందుకు బ్రాహ్మణజన్మలోకి వచ్చారు. బ్రాహ్మణజన్మ అంటే అవతరిత జన్మ. సాధారణజన్మ కాదు. సదా మిమ్మల్ని మీరు అవతరించిన విశ్వకళ్యాణకారి, సదా సేవాధారి, అవతరిత శ్రేష్ఠాత్మను అనే నిశ్చయం మరియు నషాలో ఉండండి. కొద్ది సమయం కోసం వచ్చారు మరియు మరలా వెళ్ళిపోవాలి కూడా! ఇప్పుడు వెళ్ళిపోవాలి అనేది స్మృతి ఉంటుంది కానీ నేను అవతారాన్ని, వచ్చాను, ఇప్పుడు వెళ్ళిపోవాలి అనే ఈ స్మృతి ఉపరామ్‌గా (అతీతంగా) మరియు అపరమపారమైన ప్రాప్తిని అనుభూతి చేయిస్తుంది. ఒకవైపు ఉపరామ్ మరియు రెండవవైపు అపరమపారమైన ప్రాప్తి. రెండు అనుభవాలు వెనువెంట ఉంటాయి. ఈవిధమైన అనుభవీ మూర్తులు కదా! మంచిది.

ఇప్పుడు విన్నవాటిని స్వరూపంలోకి తీసుకురావాలి. వినటం అంటే తయారవ్వటం. ఈరోజు విశేషంగా సమానమైనవారితో కలుసుకునేటందుకు వచ్చాను. సత్యశిక్షకుడు నిమిత్త శిక్షకులను కలుసుకునేటందుకు వచ్చారు.సేవా సహయోగులను కలుసుకునేటందుకు వచ్చారు. మంచిది.

సదా బేహద్ నాది అనే స్మృతిస్వరూపులకు, సదా బేహద్‌గా నా బాబా అనే సమర్థ స్వరూపంలో స్థితులయ్యే వారికి, సదా ఉన్నతస్థితిలో స్థితులై దేహాన్ని ఆధారంగా తీసుకుని అవతరించే అవతారాలైన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter

# బాప్‌దాదా యొక్క అద్భుత చిత్రశాల ..... 26-2-84

మనోభిరాముడైన బాప్‌దాదా తన సమీప మరియు సమాన పిల్లలతో మాట్లాడుతున్నారు.

బాప్‌దాదా ఈ రోజు తన చిత్రశాలను చూస్తున్నారు. బాప్‌దాదా చిత్రశాల ఏది? ఎంత పెద్ద చిత్రశాలో మీకు తెలుసా? ఈ రోజు వతనంలో ప్రతీ పిల్లవాడి చరిత్ర యొక్క చిత్రం ఎలా ఉందని ఇప్పుడు ఆలోచించండి. చిత్రశాల ఎంత పెద్దదిగా ఉంటుంది. ఆ చిత్రంలో ప్రతి ఒక్కరిలో మూడు విషయాలను చూసారు. 1. పవిత్రత యొక్క పర్సనాలిటీ 2. సత్యత యొక్క రీవి. 3.సంబంధాల యొక్క సమీపత. ప్రతీ ఒక్కరి చిత్రంలో ఈ మూడు విషయాలను చూసారు.

పవిత్రత యొక్క వ్యక్తిత్వం ప్రకాశరూపంలో చిత్రం నలువైపుల మెరుస్తున్న లైట్‌లా కనిపిస్తుంది. సత్యత యొక్క రీవి ముఖంపై హర్షితముఖత మరియు స్వచ్ఛతగా మెరుస్తుంది. సంబంధాల యొక్క సమీపత మస్తకం మధ్యలో మెరిసే సితారగా కనిపిస్తుంది. కొంతమంది చాలా కిరణాలతో నలువైపుల వెదజల్లుతూ మెరుస్తున్నారు. కొంతమంది కొన్ని కిరణాలతో మెరుస్తున్నారు. సమీపత గల ఆత్మలు బాబా సమానంగా బేహద్‌గా అంటే నలువైపులా కిరణాలను వెదజల్లుతున్నారు. లైట్ మరియు మైట్ రెండింటిలో బాబా సమానంగా కనిపిస్తున్నారు. ఇలా మూడు విశేషతలలో ప్రతీ ఒక్కరి చరిత్ర యొక్క చిత్రం చూసారు. దానితో పాటూ ఆది నుండి అంతిమం వరకూ అంటే ఇప్పటి వరకూ మూడు విషయాలలో సదా శ్రేష్ఠంగా ఉన్నారా? ఒకసారి ఒకలా, ఒకసారి ఒకలా ఉన్నారా? ఆ ఫలితం ప్రతి ఒక్కరి చిత్రంలో చూసారు. స్థూల శరీరాన్ని నాడితో పరిశీలిస్తారు కదా? సరైన వేగం ఉందా, తక్కువగా ఉందా అని. దానితో ఆరోగ్యం ఎలా ఉందో అర్థమవుతుంది. ఇలా ప్రతీ చిత్రం మధ్య ఒక లైట్ క్రింద నుండి పై వరకు వెళుతుంది. దానితో వేగం కూడా కనిపిస్తుంది. ఒకే వేగంతో లైట్ క్రింద నుండి పైకి వెళ్తుందా? లేక సమయాన్ని అనుసరించి వేగంలో తేడా వస్తుందా? మరియు మధ్య మధ్యలో లైట్ యొక్క రంగు మారుతుందా లేక ఒకేలా ఉంటుందా? మరియు నడుస్తున్న లైట్ ఎక్కడైనా ఆగుతుందా? లేక ఒకే విధంగా నడుస్తుందా? ప్రతీ ఒక్కరి చరిత్ర యొక్క చిత్రాన్ని చూసారు. మీరు మీ చిత్రాన్ని చూసుకోగలరు కదా?

వ్యక్తిత్వం, రీవి మరియు సమీపత ఈ మూడు విశేషతలతో పరిశీలించుకోండి నా చిత్రం ఎలా ఉంటుంది? నా లైట్ యొక్క వేగం ఎలా ఉంది? అని. నెంబర్‌వారీగా అయితే ఉంటారు. మూడు విశేషతలతో మరియు మూడు రకాలైన లైట్ యొక్క ఆది నుండి ఇప్పటి వరకు సదా ఉండాలి. ఆ చిత్రాలు ఎక్కువ లేవు. తక్కువ ఉన్నాయి. మూడు లైట్స్ యొక్క వేగం మరియు మూడు విషయాలు మొత్తం ఆరు విషయాలు అయినవి. ఈ 6 విషయాలలో ఎక్కువ మంది 4,5 వరకూ ఉన్నారు. మరి కొంతమందికి మూడే ఉన్నాయి. పవిత్రత యొక్క వ్యక్తిత్వం లైట్ ఆకారంగా కొందరికి కిరీటం సమానంగా, ముఖం చుట్టూ ఉంది. మరి కొంతమందికి సగం శరీరం వరకు ఉంది. ఫోటోలు తీస్తారు కదా. కొంతమందికి శరీరం చుట్టూ కనిపిస్తుంది మనసా వాచా కర్మణా ఆది నుండి అంతిమం వరకు పవిత్రంగా ఉన్నారు. మనస్సులో స్వయం పట్ల లేక ఇతరుల పట్ల వ్యర్థమైన అపవిత్ర సంకల్పాలు నడవలేదు. ఎవరి యొక్క బలహీనతలని లేదా అవగుణాల రూపీ అపవిత్ర సంకల్పాన్ని కూడా ధారణ చేయలేదు. జన్మతోనే సంకల్పంలో వైష్ణవులుగా ఉన్నారు.


Created by Universal Document Converter

సంకల్పం బుద్ధికి భోజనం. జన్మతోనే వైష్ణవులు అంటే అశుద్ధం లేదా అవగుణాల వ్యర్థం సంకల్పాలను బుద్ధి ద్వారా మనస్సు ద్వారా గ్రహించలేదు. వీరినే స్వచ్ఛమైన వైష్ణవులు లేదా బాల బ్రహ్మచారులు అంటారు. ప్రతీ ఒక్కరి చిత్రంలో పవిత్రత యొక్క వ్యక్తిత్వం, రేఖల లైట్ ఆకారం ద్వారా చూసారు. ఎవరైతే మనసా, వాచా, కర్మణా పవిత్రంగా ఉంటారో (కర్మణాలో సంబంధం, సంపర్కం కూడా వస్తాయి) వారి మస్తకం నుండి కాళ్ళ వరకు లైట్ ఆకారంలో మెరుస్తున్న చిత్రం ఉంది. అర్థమయ్యిందా? జ్ఞానం యొక్క దర్పణంలో మీ చిత్రాన్ని చూసుకుంటున్నారా? నా చిత్రంలో బాబా ఏమి చూసారు అని. మంచిగా చూసుకోవాలి.

కలుసుకునేవారి జాబితా పెద్దదిగా ఉంది. అవ్యక్త వతనంలో నెంబర్ ఉండదు. ఎప్పుడు కావాలంటే అప్పుడు, ఎంత సమయం కావాలంటే అంత సమయం, ఎంతమందిని కలుసు కోవాలంటే అంత మందిని కలుసుకోవచ్చు. ఎందుకంటే అది హద్దులోని ప్రపంచానికి అతీతమైనది. ఈ సాకార ప్రపంచంలో ఇవన్నీ బంధనాలు. అందువలన నిర్బంధనుడిని కూడా బంధనలో బంధించవలసి వస్తుంది. మంచిది.

టీచర్లు అందరూ సంతుష్టం అయ్యారు కదా! అందరికీ పూర్తి స్థలం లభించింది కదా! నిమిత్తమైన విశేషాత్మలు కదా. విశేషాత్మలకి బాప్‌దాదా విశేష గౌరవం ఉంచుతారు. మరియు సేవకి సహయోగులు కదా. అందరూ సహయోగులే. కానీ నిమిత్తమైనవారు నిమిత్తంగా భావించటంలోనే సేవ యొక్క సఫలత ఉంటుంది. సర్వీస్‌లో కొంతమంది పిల్లలు ఉత్సాహ ఉల్లాసాలతో తీవ్రంగా ముందుకి వెళ్ళిపోతున్నారు. అయినా కానీ నిమిత్తమైన విశేషాత్మలకు గౌరవం ఇవ్వాలి. గౌరవం ఇవ్వటం అంటే బాబాకి గౌరవం ఇవ్వటం. మరియు బాబా ద్వారా ఆ గౌరవ ఫలితంగా మనస్సు యొక్క స్నేహం తీసుకోవాలి. అర్థమయ్యిందా? టీచర్సుకు గౌరవం ఇవ్వటం లేదు కానీ మనస్సు నుండి స్నేహం తీసుకుంటున్నారు. మంచిది.

ఈ విధంగా సదా మనోభిరాముడైన బాబా ద్వారా మనస్సు యొక్క స్నేహం తీసుకునే పాత్రులైన ఆత్మలకి, సదా స్వయాన్ని పవిత్రత యొక్క వ్యక్తిత్వంతో సత్యత యొక్క ఠీవి అనుభవంలో ఉండేవారికి, సమీప మరియు సమాన పిల్లలకి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## ప్రాణ అవ్యక్త బాప్‌దాదా ద్వారా జెండారోహణ....28-2-84

ఈరోజు 84 వ త్రిమూర్తి శివజయంతి యొక్క లక్ష్యంతో ఓంశాంతి భవనం యొక్క వేదికపై నిల్చుని మధురమైన తండ్రి జెండా ఎగురవేసారు మరియు పిల్లలందరికీ మధురమైన సందేశాన్నిచ్చారు –

బాబా అంటున్నారు, పిల్లల జెండా సదా గొప్పది అని. పిల్లలు లేకపోతే బాబా కూడా ఏం చేస్తారు! మీరు బాబా యొక్క జెండా సదా గొప్పది....(పాట పాడుతున్నారు) మరియు బాబా అంటున్నారు, పిల్లల జెండా సదా గొప్పది అని. సదా పిల్లలందరి మస్తకంలో విజయం యొక్క జెండా ఎగురుతుంది. అందరి నయనాలలో, అందరి మస్తకంలో విజయం యొక్క జెండా


Created by Universal Document Converter

ఎగరవేయబడి ఉంది. బాప్‌దాదా చూస్తున్నారు, ఈ జెండా కేవలం ఒకరే ఎగురవేయలేదు కానీ అందరి మస్తకంపై విజయం యొక్క జెండా అవనాశిగా ఎగురవేయబడి ఉంది.

బాబా మరియు పిల్లల యొక్క అద్భుతమైన పుట్టినరోజు యొక్క శుభాకాంక్షలు నలువైపుల ఉన్న అతిస్నేహి, సేవా సహయోగి, సదా అడుగుపై అడుగు వేసేటువంటి పిల్లలకు ఈ అలౌకిక బ్రాహ్మణజీవితం యొక్క పుట్టినరోజు యొక్క శుభాకాంక్షలు. సదా పిల్లలందరికీ బాప్‌దాదా ప్రియస్మృతులు మరియు శుభాకాంక్షలకు బదులుగా స్నేహంతో నిండిన భుజాలతో మాలను వేస్తూ శుభాకాంక్షలకు బదులుగా శుభాకాంక్షలు ఇస్తున్నారు.పిల్లలందరి యొక్క ఈ అలౌకిక పుట్టినరోజు విశ్వంలో ప్రతి ఆత్మ స్మృతిచిహ్నా రూపంలో జరుపుకుంటూనే వస్తుంది ఎందుకంటే బాబాతో పాటు పిల్లలు కూడా బ్రాహ్మణజీవితంలో సర్వాత్మలకు చాలా,చాలా,చాలా సుఖ, శాంతి, సంతోషం మరియు శక్తి యొక్క సహయోగాన్ని ఇచ్చారు. ఈ సహయోగం కారణంగానే అందరు మనస్సుతో శివునికి మరియు సాలిగ్రామాలకు ఇద్దరికీ శివజయంతి జరుపుతారు.అటువంటి సాలిగ్రామాలైన పిల్లలకు శివబాబా మరియు బ్రహ్మాబాబా ఇద్దరి యొక్క కోటానుకోట్ల అభినందనలు, అభినందనలు.సదా శుభాకాంక్షలు, సదా వృద్ధి పొందుతూ ఉండాలి మరియు సదా విధిపూర్వక సిద్ధిని పొందాలి. మంచిది - అందరికీ శుభోదయం.

**అవ్యక్తమహావాక్యాలు -**

ఈరోజు భోళానాధుడైన (అమాయకుడు) బాబా తన యొక్క భోళా పిల్లలతో పిల్లల జయంతి నుండి బాబా యొక్క మరియు బాబా జయంతియే పిల్లల జయంతి యొక్క అవతరణ దినోత్సవం అంటే అలౌకిక ఆత్మిక జయంతి జరుపుకునేటందుకు వచ్చారు. భోళానాధుడైన బాబాకి భోళా పిల్లలంటే అందరి కంటే ప్రియమైనవారు.భోళా అంటే సరళస్వభావం, శుభభావం మరియు స్వచ్ఛత సంపన్న మనస్సు మరియు కర్మ రెండింటిలో సత్యత మరియు స్వచ్ఛత, ఇటువంటి భోళా పిల్లలు భోళానాధ్ బాబాని కూడా తమ వైపు ఆకర్షితం చేసుకుంటారు. భోళానాధ్ బాబా ఆవిధమైన సరళస్వభావం కలిగిన భోళా పిల్లల గుణాల యొక్క మాల సదా స్మరణ చేస్తూ ఉంటారు. మీరందరు అనేక జన్మలలో బాబా పేరు యొక్క మాలను స్మరణ చేసారు కనుక ఇప్పుడు బాబా సంగమయుగంలో పిల్లలకు బదులు ఇస్తున్నారు. పిల్లల యొక్క గుణమాలను స్మరిస్తున్నారు. ఎంత భోళాపిల్లలు, భోళానాధునికి ప్రియమైనవారు. ఎంత జ్ఞానస్వరూపులు, నాలెడ్జ్‌ఫుల్, శక్తిశాలియో అంత భోళా పిల్లలు. భగవంతునికి భోళాస్థితి ఇష్టమైనది. ఇలా మీ యొక్క శ్రేష్ఠభాగ్యాన్ని తెలుసుకుంటున్నారు కదా! భగవంతునిని మోహించారు.మీవారిగా చేసుకున్నారు.

ఈరోజు భక్తులు మరియు పిల్లల ఇద్దరు విశేషంగా జరుపుకునే రోజు. భక్తులు తయారీలు చేస్తున్నారు, ఆహ్వానం చేస్తున్నారు మరియు మీరు సన్ముఖంగా కూర్చున్నారు. బాబా కూడా భక్తుల యొక్క లీలను చూసి నవ్వుకుంటున్నారు మరియు పిల్లల కలయిక యొక్క లీలను చూసి సంతోషిస్తున్నారు.ఒకవైపు వియోగి ఆత్మలు, రెండవవైపు సహజయోగి పిల్లలు. ఇద్దరు తమ తమ సంలగ్నతతో ప్రియమైనవారు.భక్తులు కూడా తక్కువేమీ కాదు.రేపు ఆకారి ఇష్టదేవత రూపంలో చక్రం తిరిగి చూడండి.బాబాతో పాటు సాలిగ్రామ పిల్లలకు కూడా విశేషరూపంతో పూజ జరుగుతుంది. బాబాతో పాటు మీ పూజ చేసే భక్తులను చూడండి.ఇప్పుడు అంతిమం వరకు కొంతమంది సత్యమైన భక్తులు ఉన్నారు, వారు సత్యమైన స్నేహంతో భక్తి చేసి భక్తి యొక్క

Created by Universal Document Converter

భావనను కొద్ది సమయం అనుభవం చేసుకుంటున్నారు.రేపు భక్తులకు భక్తి యొక్క విశేష సంలగ్నత యొక్క రోజు.

మీరందరు బాబా యొక్క జయంతి జరుపుకుంటారా లేదా మీది జరుపుకుంటారా? మొత్తం కల్పంలో తండ్రి మరియు పిల్లల పుట్టినరోజు ఒకటే ఇలా ఎప్పుడైనా జరుగుతుందా? భలే రోజు అదే అవ్వచ్చు కానీ సంవత్సరం అదే అవ్వదు. తండ్రి మరియు పిల్లలకు తేడా ఉంటుంది కదా! కానీ అలౌకిక జయంతి అనేది తండ్రి మరియు పిల్లలకు వెనువెంట జరుగుతుంది. మీరు మేము బాబా యొక్క జయంతి జరుపుతున్నాము అంటారు మరియు బాబా పిల్లల జయంతి జరుపుతున్నాను అని అంటారు. అంటే అద్భుతమైన జయంతి అయ్యింది కదా! మీది కూడా జరుపుకుంటున్నారు మరియు బాబాది కూడా జరుపుతున్నారు. దీని ద్వారా అయినా ఆలోచించండి, భోళానాథ్ బాబాకి పిల్లలపై ఎంత స్నేహం ఉంది అనేది, జన్మదినం కూడా ఒకటే. భోళానాథుడిని ఇంతగా మోహించారు కదా! భక్తులు తమ భక్తి యొక్క ఆనందంలో లీనమై ఉన్నారు మరియు మీరు పొందేసాము అనే సంతోషంలో బాబాతో పాటు జరుపుకుంటున్నారు, పాడుతున్నారు, నాట్యం చేస్తున్నారు.స్మృతిచిహ్నాలు ఏవైతే తయారుచేసారో వాటిలో కూడా చాలా రహస్యాలు ఇమిడి ఉన్నాయి.

పూజలో, చిత్రాలలో రెండు విశేషతలు విశేషంగా ఉన్నాయి.ఒకటి, బిందువు యొక్క విశేషత మరియు రెండు, బిందువు, బిందువు యొక్క విశేషత. పూజ యొక్క విధిలో బిందువు, బిందువుకి గొప్పతనం ఉంది. ఈ సమయంలో పిల్లలైన మీరు బిందువు యొక్క రహస్యంలో స్థితులవుతున్నారు. విశేషంగా మొత్తం జ్ఞానం యొక్క సారం, ఒక బిందువు యొక్క మాటలో ఇమిడి ఉంది. బాబా కూడా బిందువు, ఆత్మలైన మీరు కూడా బిందువు మరియు డ్రామా యొక్క జ్ఞాన ధారణ చేయటానికి కూడా ఏది జరిగినా అది సమాప్తి అంటే బిందువు పెట్టాలి. పరమాత్మ, ఆత్మ మరియు ఈ ప్రకృతి యొక్క ఆట అంటే డ్రామా మూడింటి జ్ఞానాన్ని ప్రత్యక్షజీవితంలో బిందువే అనుభవం చేసుకుంటుంది కదా! అందువలనే భక్తిలో కూడా ప్రతిమ మధ్యలో బిందువు పెడతారు. రెండు, బిందువు యొక్క గొప్పతనమేమిటంటే, మీరందరు స్మృతిలో కూర్చున్నప్పుడు లేదా ఎవరినైనా స్మృతిలో కూర్చోపెట్టినప్పుడు ఏ విధితో చేస్తున్నారు? సంకల్పాల బిందువు ద్వారా నేను ఆత్మను అని అనుకున్నారంటే ఒక బిందువు వేసినట్లు, బాబా పిల్లవాడిని అనుకున్నారంటే రెండవ బిందువు వేసినట్లు. ఇలా శుద్ధసంకల్పాల బిందువు ద్వారా కలయిక యొక్క సిద్ధిని అనుభవం చేసుకుంటున్నారు కదా! ఒకటి, శుద్ధసంకల్పాల స్మృతి యొక్క బిందువులు, రెండు, ఎప్పుడైతే ఆత్మికసంభాషణ చేస్తున్నారో అప్పుడు బాబా యొక్క ఒకొక్క మహిమ మరియు ప్రాప్తి యొక్క శుద్ధసంకల్పాల యొక్క బిందువులు వేస్తున్నారు కదా! బాబా, మీరు ఇటువంటి వారు, మీరు మమ్మల్ని ఇలా తయారుచేసారు ఇలా మధురాతి,మధురమైన శీతల బిందువులు బాబాపై వేస్తున్నారు అంటే బాబాతో ఆత్మికసంభాషణ చేస్తున్నారు.ఒకొక్క విషయం గురించి ఆలోచిస్తున్నారు కదా, అన్నీ కలిసి కాదు. మూడవ విషయం, పిల్లలందరు తమ తనువు, మనస్సు, ధనాల యొక్క సహయోగం అనే బిందువులు వేస్తున్నారు.అందువలనే మీరు విశేషంగా బిందువు, బిందువు ద్వారా చెరువు అవుతుంది అని అంటారు.ఇంత పెద్ద విశ్వపరివరివర్తనా కార్యంలో, సర్వశక్తివాన్ బేహద్ విశాలకార్యంలో, ప్రతి ఒక్కరు ఏ సహయోగం అయితే చేస్తున్నారో అది బిందు సమానమైన

Created by Universal Document Converter

సహయోగమే. కానీ అందరి బిందు బిందు యొక్క సహయోగం ద్వారానే, సహయోగం యొక్క విశాల సాగరం తయారవుతుంది. అందువలనే పూజ యొక్క విధిలో కూడా బిందువు యొక్క గొప్పతనం గురించి చూపించారు.

విశేషంగా వ్రతం యొక్క విధి చూపిస్తారు. వ్రతం తీసుకుంటారు కదా! మీరందరు బాబాకి సహయోగి అవ్వటంలో వ్యర్ధసంకల్పాల భోజనం యొక్క వ్రతం తీసుకుంటున్నారు, ఎప్పుడు కూడా బుద్ధిలో అశుద్ధ, వ్యర్ధ సంకల్పాలను స్వీకరించము అని. ఈ వ్రతం అంటే దృఢసంకల్పం తీసుకుంటున్నారు మరియు భక్తులు అశుద్ధభోజనం యొక్క వ్రతం పెట్టుకుంటున్నారు. మరియు వెనువెంట మీరు సదాకాలికంగా జాగృతిజ్యోతిగా అవుతున్నారు మరియు వారు దానికి స్మృతిచిహ్నంగా జాగరణ చేస్తున్నారు. పిల్లలైన మీ యొక్క అవినాశి ఆత్మిక అంతర్ముఖి విధులను భక్తులు స్థూలమైన, బాహర్ముఖి విధులుగా తయారుచేసారు.కానీ మిమ్మల్నే కాపీ చేసారు. రజోప్రధాన బుద్ధికి ఏదైతే టచ్ అయ్యిందో అలాగే విధిని తయారుచేసేసారు.ఇలా రజోగుణి నెంబర్‌వన్ భక్తులుగా మరియు భక్తి యొక్క లెక్కతో సతోగుణి భక్తులుగా కూడా బ్రహ్మ మరియు విశేషాత్మలైన మీరందరు నిమిత్తమౌతారు. కానీ మొదట్లో మనస్సు యొక్క స్నేహం మరియు మనసాశక్తి ఉన్న కారణంగా మానసిక భావం యొక్క భక్తి ప్రారంభమైతుంది.ఈ స్థూల విధులు తర్వాత తర్వాత నెమ్మది నెమ్మదిగా ఎక్కువవుతూ ఉంటాయి. అయినప్పటికీ రచయిత అయిన బాబా తన భక్తి ఆత్మల యొక్క రచనను మరియు వారి విధులను చూసి ఈ భక్తుల యొక్క ప్రేరణాబుద్ధి కూడా చాలా అద్భుతమైనది అంటున్నారు అయినప్పటికీ ఈ విధుల ద్వారా బుద్ధిని బిజీగా ఉంచుకోవటం ద్వారా, వికారాలలోకి వెళ్ళటం నుండి కొంచెం దూరం అయ్యారు కదా! అర్ధమైందా! మీ యదార్ధ సిద్ధికి భక్తిలో ఏమేమి విధులు నడుస్తున్నాయో! ఇదే స్మృతిచిహ్నం యొక్క గొప్పతనం.

డబల్‌విదేశీయులు చూడటానికి భక్తికి దూరంగా ఉంటారు కానీ మీ అందరికి కూడా భక్తులు ఉన్నారు కదా! భక్తి ఆత్మల లీల పూజ్యాత్మలైన మీకు తెలియాలి కదా! డబల్‌విదేశీయులు పూజ్యాత్మలైన మాకు ఇప్పుడు కూడా భక్తి ఆత్మలు ఎలా పూజ చేస్తున్నారు మరియు ఆహ్వానం చేస్తున్నారు అనేది అనుభవం చేసుకుంటున్నారు కదా? భక్తుల పిలుపు ఎప్పుడైనా అనుభవం అవుతుందా! భక్తులపై దయ వస్తుందా! భక్తులకు కూడా జ్ఞానం బాగా ఉంది కదా! భక్తుల పిలుస్తున్నారు మరియు మీరు తెలుసుకోకపోతే భక్తులు ఏమైపోతారు! అందువలనే భక్తులు ఎవరు, పూజారులు ఎవరు, పూజ్యులు ఎవరు అనే ఈ రహస్యాన్ని బాగా తెలుసుకుంటున్నారు కదా! మంచిది. ఎప్పుడైనా భక్తుల యొక్క పిలుపు అనుభవం అవుతుందా? పాండవులకు కూడా అనుభవం అవుతుంది కదా లేదా కేవలం శక్తులకే అనుభవం అవుతుందా? సాలిగ్రామాలైతే చాలా ఉంటాయి. లక్షల సంఖ్యలో ఉంటాయి కానీ దేవతలు లక్షల సంఖ్యలో ఉండరు.దేవీ,దేవతల సంఖ్య వేలలో ఉంటుంది కానీ లక్షల సంఖ్యలో ఉండదు. మంచిది, దీని రహస్యం మరలా ఎప్పుడైనా చెప్తాను.

డబల్‌విదేశీయులలో కూడా ఎవరైతే ఆదిలో వచ్చారో, ఎక్కువలో ఎక్కువ ఎన్ని సంవత్సరాలు అయ్యింది? 9-10 సంవత్సరాలు అయ్యింది. ఎవరైతే ఆదిలో శక్తులైనా లేదా పాండవులైనా ఎవరైతే నిమిత్తమయ్యారో వారికి కూడా విశేషత ఉంది కదా! బాబా అయితే అందరికంటే మొదటి మరియు పెద్ద విదేశి. అందరి కంటే ఎక్కువ విదేశంలో ఎవరు ఉంటారు? బాబా ఉంటారు కదా! ఇప్పుడు రోజురోజుకి సమయం ఎంత ముందుకి వెళ్తూ ఉంటుందో అంతగా భక్తుల యొక్క


Created by Universal Document Converter

ఆహ్వానం యొక్క ధ్వని వారి భావనలు మీ అందరి దగ్గర స్పష్ట రూపంలో అనుభవం అవుతుంది. ఎవరు ఏ ఇష్టదేవత లేదా దేవీ అనేది కూడా తెలిసిపోతుంది. కొద్దిగా కనుక పక్కాగా అయితే, ఇవన్నీ దివ్యబుద్ధి యొక్క ప్రేరణ ద్వారా, దివ్యదృష్టి ద్వారా స్పష్టంగా ఎలా అనుభవం అవుతుందో అలా అనుభవం అవుతుంది. ఇప్పుడింకా అలంకరించుకుంటున్నారు అందువలనే ప్రత్యక్షతా పరదా తెరుచుకోలేదు. అలంకరణ అయిపోయిన తర్వాత పరదా తెరుచుకుంటుంది. మరియు స్వయాన్ని కూడా చూసుకుంటారు మరియు మరలా అందరి నోటి నుండి ఫలానా దేవీ, ఫలానా దేవత వచ్చింది అనే మాట కూడా వస్తుంది. మంచిది.

సదా భోళానాథ్‌బాబా యొక్క సరళచిత్త్, సహజస్వభావం కలిగిన సహజయోగులకు, భోళా పిల్లలకు, సదా బిందువు మరియు బిందువుల యొక్క రహస్యాన్ని జీవితంలో ధారణ చేసే ధారణాస్వరూప ఆత్మలకు, సదా మనసా, వాచా, కర్మణాలో దృఢసంకల్పం యొక్క వ్రతం తీసుకునే జ్ఞానీ ఆత్మలకు, సదా తమ పూజ్య స్వరూపంలో స్థితులై ఉంటే పూజ్యాత్మలకు, భోళానాథ్, వరదాత, విధాత బాబా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## ఒకటి యొక్క లెక్క....1-3-84

స్నేహంలో లవలీనమైన పిల్లలతో అతిమధురమైన బాబా మాట్లాడుతున్నారు-

ఈరోజు సహజయోగి, సదా సహయోగి పిల్లలను చూసి హర్షిస్తున్నారు.అన్ని వైపుల నుండి వచ్చిన బాబా యొక్క పిల్లలు ఒకే బలం, ఒకే నమ్మకం, ఒకే మతం, ఏకీరస, ఒకని గుణాలే పాడుతున్నారు, ఒకనితోనే సర్వసంబంధాలు నిలుపుకుంటున్నారు, సదా ఒకనితోనే ఉంటున్నారు, ఒకే ప్రభుపరివారం యొక్క ఒకే లక్ష్యం, ఒకే లక్షణాలు, సర్వులను ఒకే శుభ మరియు శ్రేష్టభావనతో చూస్తున్నారు, సర్వులను ఒకే శ్రేష్ట శుభకామన ద్వారా ఉన్నతంగా ఎగిరింపచేస్తున్నారు, ఒకే ప్రపంచం, ఒకే ప్రపంచంలో సర్వప్రాప్తులను అనుభవం చేసుకుంటున్నారు, కళ్ళు తెరుస్తూనే ఒకే బాబా, ప్రతి పని చేస్తూ ఒకే బాబాని తోడుగా, రాత్రి సమాప్తి చేస్తూ ఒకని ప్రేమలోనే లవలీనం అవుతున్నారు, ఒకనితోనే లవలీనం అవ్వటం అంటే ఒకని స్నేహమనే ఒడిలో ఇమిడిపోతున్నారు.రాత్రి, పగలు ఒకనితోనే దినచర్యను గడుపుతున్నారు.సేవాసంబంధంలోకి వస్తూ, పరివారం యొక్క సంబంధంలోకి వస్తూ కూడా అనేకతలో ఒకనినే చూస్తున్నారు. ఒకే బాబా యొక్క పరివారం, ఒక బాబానే సేవ కోసం నిమిత్తంగా చేసారు అనే విధితో అనేకుల సంబంధ, సంపర్కంలోకి వస్తూ అనేకులలో కూడా ఒకనినే చూస్తున్నారు.బ్రాహ్మణజీవితంలో, హీరోపాత్రధారి అయ్యే జీవితంలో, పాస్‌విత్‌ఆనర్ అయ్యే జీవితంలో నేర్చుకునేది ఏమిటి? ఒకటి యొక్క లెక్క అంతే. ఒకనిని తెలుసుకున్నారు అంటే అన్నీ తెలుసుకున్నట్లే.అన్నీ పొందినట్లే. ఒకటి అనేది వ్రాయటం, నేర్చుకోవటం, స్మృతి చేయటం అన్నింటికంటే సరళమైనది మరియు సహజమైనది.

భారతదేశంలో కూడా ముగ్గురి, నలుగురి విషయాలు చేయకండి, ఒకని విషయమే చేయండి అని చెప్తారు. ముగ్గురి, నలుగురి విషయాలు చేయటం కష్టం అవుతుంది కానీ ఒకనినే

Created by Universal Document Converter

స్మృతి చేయటం, ఒకనినే తెలుసుకోవటం చాలా సహజం. ఇక్కడ ఏమి నేర్చుకుంటున్నారు? ఒకటే నేర్చుకుంటున్నారు కదా! ఒకటిలోనే కోట్లు ఇమిడి ఉన్నాయి.అందువలనే బాప్‌దాదా ఒకటి యొక్క సహజ మార్గాన్నే చెప్తున్నారు. ఒకటి యొక్క మహత్వాన్ని తెలుసుకోండి మరియు మహాన్‌గా అవ్వండి. మొత్తం విస్తారమంతా ఒకటిలోనే ఇమిడి ఉంది. మొత్తం జ్ఞానం వచ్చేసింది కదా! డబల్‌విదేశీయులు ఒకటి గురించి బాగా తెలుసుకున్నారు కదా! మంచిది- ఈరోజు కేవలం వచ్చినటువంటి పిల్లలకు గౌరవం ఇవ్వటానికి, స్వాగతం చేయటానికి ఒకటి యొక్క లెక్క గురించి చెప్పాను.

ఈరోజు బాప్‌దాదా కేవలం కలుసుకునేటందుకే వచ్చారు అయినప్పటికీ ఈరోజు లేదా నిన్న వచ్చిన పిల్లల నిమిత్తం ఏదోకటి చెప్పాను.బాప్‌దాదాకి తెలుసు, స్నేహం కారణంగా చాలా శ్రమచేసి రావటానికి సాధనాలను తయారుచేసుకుంటున్నారు. పిల్లల శ్రమకు బాబా యొక్క కోటానుకోట్ల ప్రేమ వెంట ఉంటుంది. అందువలనే బాప్‌దాదా కూడా స్నేహ మరియు స్వర్ణిమ మహావాక్యాలతో పిల్లలందరినీ స్వాగతం చేస్తున్నారు. మంచిది.

నలువైపుల స్నేహంలో లవలీనమై ఉండే పిల్లలకు, సంలగ్నతలో నిమగ్నమై ఉండే మనస్సు యొక్క మిత్రులైన పిల్లలకు, సదా ఒకే బాబా యొక్క పాట పాడే పిల్లలకు, సదా ప్రీతి యొక్క రీతిని నిలుపుకునే సహయోగి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## డబల్‌విదేశీ పిల్లలతో బాప్‌దాదా యొక్క ఆత్మికసంభాషణ.....3-3-84

మాయాజీత్‌గా, ప్రకృతిజీత్‌గా తయారుచేసే బాప్‌దాదా స్వరాజ్యాధికారి పిల్లలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు బాప్‌దాదా విశేషంగా డబల్‌విదేశీ పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. డబల్‌విదేశీ అంటే సదా స్వదేశం యొక్క , స్వీట్‌హోమ్ యొక్క అనుభవం చేసుకునేవారు. సదా నేను స్వదేశమైన స్వీట్‌హోమ్‌లో (మధుర ఇంటిలో) ఉండేవాడిని, పరదేశంలోకి, పరరాజ్యంలోకి స్వరాజ్యం అంటే ఆత్మికరాజ్యం మరియు సుఖం యొక్క రాజ్యాన్ని స్థాపన చేసేటందుకు గుప్త రూపంలో ప్రకృతిని (శరీరాన్ని) ఆధారంగా తీసుకుని పాత్రను అభినయించడానికి వచ్చాను. నేను స్వదేశీనే కానీ పరదేశంలో పాత్రను అభినయిస్తున్నాను. ఇప్పుడు ప్రకృతి మాయా వశంలో ఉంది. ఇది మాయా రాజ్యం. అందువలనే పరదేశం అయిపోయింది. ఇదే ప్రకృతి మీరు మాయాజీత్ అయినప్పుడు మీకు సుఖమయ సేవాధారిగా అయిపోతుంది. మాయాజీత్‌గా, ప్రకృతిజీత్‌గా అవ్వటం ద్వారా మీ యొక్క సుఖం యొక్క రాజ్యం, సతోప్రధాన రాజ్యం, స్వర్ణిమప్రపంచం తయారైపోతుంది. ఇది స్పష్టంగా స్మృతి వస్తుంది కదా? కేవలం సెకనులో శరీరాన్ని మార్చుకోవాలి. పాతదానిని వదిలి క్రొత్త శరీరాన్ని ధారణ చేయాలి. ఎంత సమయం పడుతుంది? ఫరిస్తా నుండి దేవతగా అయ్యేటందుకు కేవలం శరీరాన్ని మార్చుకోవటంలోనే ఆలస్యం అవుతుంది. వయా స్వీట్‌హోమ్‌కి కూడా వెళ్తారు కానీ అంతిమంలో ఫరిస్తా నుండి దేవతగా అయిపోతాము అనే స్మృతే ఉంటుంది. దేవతాశరీరం యొక్క, దేవతాజీవితం యొక్క, దేవతల ప్రపంచం యొక్క,

Created by Universal Document Converter

సతోప్రధాన ప్రకృతి యొక్క సమయం స్మృతి ఉంటుందా? అనేకసార్లు రాజ్యం చేసిన సంస్కారాలు, దేవతా జీవితం యొక్క సంస్కారాలు ప్రత్యక్షం అవుతున్నాయా? ఎప్పటి వరకు అయితే దేవతల సంస్కారాలు ప్రత్యక్షం అవ్వవో అప్పటి వరకు సాకారరూపంలో స్వర్ణిమ ప్రపంచం ఎలా ప్రత్యక్షం అవుతుంది! మీ ప్రత్యక్ష సంకల్పం ద్వారానే ఈ భూమిపై దేవతా ప్రపంచం ప్రత్యక్షం అవుతుంది. సంకల్పం స్వతహాగానే ప్రత్యక్షం అవుతుందా లేదా ఇప్పుడు చాలా సమయం ఉంది అని అనుకుంటున్నారా? దేవతాశరీరం దేవాత్మలైన మిమ్మల్ని ఆహ్వానిస్తుంది. మీ దేవతా శరీరం కనిపిస్తుందా? ఎప్పుడు ధారణ చేస్తారు? పాతశరీరంతో మనస్సు తగుల్కోలేదు కదా? పాతశరీరమనండి లేదా పాతవస్త్రం అనండి ఇలా ఏ బంధనతో అయినా యుక్తి (బంధించబడి) అయ్యి ఉంటే బిగువు వస్త్రం ధరించారు అని అంటారు.దానిని సెకనులో వదలలేరు. నిర్బంధునులు అంటే వదులు వస్త్రాలు ధరించినవారు. డబల్‌విదేశీయులకు వదులు వస్త్రాలు ఇష్టమనిపిస్తున్నాయా లేదా బిగువు వస్త్రాలు ఇష్టమనిపిస్తున్నాయా? బిగువుగా ఉన్నవి ఇష్టమనిపించవు కదా! బంధన అయితే లేదు కదా?

మీకు మీరు ఎవరెడీగా ఉన్నారా! సమయం గురించి వదిలేయండి, సమయం గురించి లెక్కపెట్టకండి. ఇప్పుడు ఇది జరగాలి, ఇప్పుడు ఇది జరగాలి అని. అది సమయానికి తెలుసు, బాబాకి తెలుసు. సేవకి తెలుసు, బాబాకి తెలుసు. స్వసేవతో సంతుష్టంగా ఉన్నారా? విశ్వసేవను ప్రక్కన పెట్టండి, స్వయాన్ని చూసుకోండి. స్వయం యొక్క స్థితిలో, స్వయం యొక్క స్వతంత్ర రాజ్యంలో, స్వయంతో సంతుష్టంగా ఉన్నారా? స్వయం యొక్క రాజధానిని బాగా నడిపించుకోగల్గుతున్నారా? ఈ కర్మచారులు, మంత్రులు, మహామంత్రులు అందరు మీ అధికారంలో ఉన్నారా? ఎక్కడ ఆధీనత అనేది లేదు కదా? అప్పుడప్పుడు మీ మంత్రులు, మహామంత్రులే మోసం చేయటంలేదు కదా? మీ రాజ్యసభ బాగా ఉందా లేక లేదా? అనేది పరిశీలించు కుంటున్నారా? అక్కడక్కడ లోలోపలే గుప్తంగా మీ కర్మచారులే మాయకు సహయోగిగా అవ్వటంలేదు కదా? స్వరాజ్యంలో రాజులైన మీ యొక్క పరిపాలనాశక్తి, నియంత్రణాశక్తి యదార్ధరూపంలో కార్యం చేస్తున్నాయా? మీరు శుభసంకల్పంలో నడవమని ఆజ్ఞాపిస్తే వ్యర్ధసంకల్పాలు నడవటంలేదు కదా? సహనశీలతా గుణాన్ని ఆజ్ఞాపిస్తే అలజడి యొక్క అవగుణం రావటంలేదు కదా? అన్ని శక్తులు, అన్ని గుణాలు, స్వరాజ్యాధికారులైన మీ ఆజ్ఞలో ఉన్నాయా? అవే మీ రాజ్యం యొక్క సహయోగులు.అన్ని ఆజ్ఞలో ఉన్నాయా? ఎలా అయితే రాజులు ఆజ్ఞాపిస్తే అన్నీ సెకనులో చిత్తం ప్రభు అంటూ నమస్కారం చేస్తాయి, ఇలా పరిపాలనాశక్తి, నియంత్రణాశక్తి ఉన్నాయా? దీనిలో ఎవరెడీగా ఉన్నారా? స్వయం యొక్క బలహీనత, స్వయం బంధన మోసం చేయటంలేదు కదా?

ఈరోజు బాప్‌దాదా స్వరాజ్యాధికారులతో స్వరాజ్యం యొక్క పరిస్థితి అడుగుతున్నారు. ఇక్కడ కూర్చున్నవారు రాజులు కదా? ప్రజలు కాదు కదా? ఎవరికైనా ఆధీనం అవుతున్నారు అంటే ప్రజలు, అధికారి అంటే రాజులు. కనుక మీరందరు ఎవరు? రాజులు. రాజయోగులా లేదా ప్రజాయోగులా? రాజులు సభ కదా? సత్యయుగీ రాజ్యసభలో అయితే మేము ఆ సంగమయుగీవాసులం అని మర్చిపోతారు, ఒకరికొకరు గుర్తించలేరు.ఇప్పుడు త్రికాలదర్శి అయ్యి ఒకరికొకరు తెలుసుకుంటున్నారు, చూసుకుంటున్నారు. ఇప్పటి ఈ రాజ్యసభ సత్యయుగం కంటే శ్రేష్టమైనది. ఈ రాజ్యసభ కేవలం సంగమయుగంలోనే ఉంటుంది. అందరి రాజ్యపరిస్థితి బావుంది


Created by Universal Document Converter

కదా? బావుంది అని గట్టిగా చెప్పారా! బాప్‌దాదాకి కూడా ఈ రాజ్యసభ ఇష్టమనిపిస్తుంది. అయినప్పటికీ రోజూ పరిశీలించుకోవాలి, మీ రాజ్యసభ రోజూ పెట్టుకోవాలి. ఒకవేళ ఏ కర్మచారి అయినా కొద్దిగా అయినా సోమరిగా అయితే ఏం చేస్తారు? దానిని వదిలేస్తారా? మీరందరు ఆది యొక్క చరిత్ర విన్నారు కదా! ఒకవేళ ఎవరైనా చిన్నపిల్లలు అల్లరి చేస్తుంటే ఎలా శిక్షించేవారు? వారికి అన్నం పెట్టకపోవటం లేదా త్రాళ్ళతో కట్టేయటం ఇవైతే సాధారణ విషయాలు కానీ వారిని ఎక్కువ గంటలు ఏకాంతంలో కూర్చోపెట్టే శిక్ష విధించేవారు. పిల్లలు కదా, పిల్లలు అలా కూర్చోలేరు కదా! ఒకే స్థానంలో 4-5 గంటలు అల్లరి చేయకుండా కూర్చోవటం అనేది వారికి ఎంత పెద్ద శిక్ష! ఇటువంటి రాయల్ శిక్ష విధించేవారు. అలాగే ఇక్కడ కూడా ఏ కర్మేంద్రియం అయినా అలజడి చేస్తుంటే దానిని అంతర్ముఖత అనే బట్టీలో కూర్చోపెట్టండి. బాహర్ముఖతలోకి రాకూడదు అని దానికి శిక్ష విధించండి. వచ్చినా మరలా లోపలికి పంపేయండి. పిల్లలు కూడా ఇలా చేస్తారు కదా! పిల్లలను కూడా ఒకచోట కూర్చోపెడితే మరలా అల్లరి చేస్తారు, మరలా వారిని కూర్చోపెడతారు. ఇలా బాహర్ముఖత నుండి అంతర్ముఖత యొక్క అలవాటు అయిపోతుంది. ఎలా అయితే చిన్న పిల్లలకు కూర్చోండి, స్మృతి చేయండి అని అలవాటు చేస్తారు కదా! వారు ఆసనం వేసుకుని కూర్చోరు కానీ మీరు వేయించి కూర్చోపెడతారు. వారు ఎంతగా కాళ్ళు కదిపినా, వారిని అలాకాదు, ఇలా కూర్చోండి అని చెప్తారు కదా! అలాగే అంతర్ముఖత యొక్క అభ్యాసమనే బట్టీలో ధృడసంకల్పంతో బంధించి కూర్చోపెట్టండి. ఇక ఏ త్రాళ్ళతో కట్టక్కర్లేదు కానీ ధృఢసంకల్పమనే త్రాడుతో, అంతర్ముఖత అనే అభ్యాసమనే బట్టీలో కూర్చోపెట్టండి. మీకు మీరు శిక్షించుకోండి. ఇతరులు ఇస్తే ఏమౌతుంది? ఒకవేళ ఇతరులు మీ యొక్క కర్మచారి బాలేదు, దానిని శిక్షించుకోండి అని చెప్తే ఏం చేస్తారు? వీరు ఎందుకు చెప్తున్నారు, అని కొద్దిగా వస్తుంది కదా! కానీ మీకు మీరు శిక్షించుకుంటే అది సదాకాలికంగా ఉంటుంది. ఇతరులు చెప్పటం ద్వారా సదాకాలికంగా ఉండదు. ఇతరుల సైగను కూడా ఎప్పటి వరకు అయితే మీదిగా చేసుకోరో అంత వరకు సదాకాలికంగా ఉండదు. అర్థమైందా!

రాజులైన వారు ఎలా ఉన్నారు? రాజ్యసభను బాగా పెట్టుకుంటున్నారు కదా! అందరు ఉన్నతమైన రాజులు కదా! చిన్న రాజులైతే కాదు కదా, ఉన్నతమైన రాజులు కదా! మంచిది.

ఈరోజు బ్రహ్మాబాబా ఎక్కువగా డబల్‌విదేశీయులను చూసి ఆత్మికసంభాషణ చేస్తున్నారు. అది మరలా చెప్తాను. మంచిది.

సదా మాయాజీత్, ప్రకృతిజీత్, రాజ్యాధికారి ఆత్మలకు, గుణాలు మరియు సర్వశక్తుల యొక్క ఖజానాలను తమ అధికారంతో కార్యంలో ఉపయోగించేవారికి, సదా స్వరాజ్యం ద్వారా కర్మచారులందరినీ సదా స్నేహిగా, సహయోగిగా చేసుకునేవారికి, సదా నిర్బంధునులుగా, ఎవరెడీగా ఉండేవారికి, సంతుష్ట ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter

# శాంతి శక్తియొక్క మహాత్మ్యం ...... 5-3-84

శాంతి సాగరుడు అయిన శివబాబా శాంతిస్వరూప పిల్లలతో మాట్లాడుతున్నారు.

శాంతి సాగరుడు అయిన బాబా తన శాంతి అవతారాలైన పిల్లలతో కలుసుకోవటానికి వచ్చారు. ఈ నాటి ప్రపంచంలో అన్నింటి కంటే అవసరమైన వస్తువు శాంతి. అటువంటి శాంతిదాతకి పిల్లలు మీరు ఎంతగా ఎవరికైనా వినాశీ ధనం, వినాశీ సాధనాలు ద్వారా శాంతి తీసుకోవాలి అనుకున్నా సత్యమైన అవినాశీ శాంతి లభించలేదు. ఈనాటి ప్రపంచం ధనవంతం అయినా, సుఖ సాధనాలున్నా కానీ అవినాశీ సదాకాలిక శాంతికి బికారీలు. ఇటువంటి శాంతికి బికారీ ఆత్మలకి మాస్టర్ శాంతిదాత, శాంతి భండారా, శాంతి స్వరూప ఆత్మలైన మీరు సహాయం ఇచ్చి సర్వుల శాంతి యొక్క దాహాన్ని, కోరికను పూర్తి చేయండి. బాప్‌దాదాకి అశాంతి పిల్లలను చూసి దయ వస్తుంది. ఇంత ప్రయత్నం చేసి విజ్ఞాన శక్తితో ఎక్కడ నుండి ఎక్కడకు చేరుకున్నారు. ఏమేమి తయారు చేస్తున్నారు? రాత్రిని పగలుగా కూడా చేసేస్తున్నారు. పగలును రాత్రిగా కూడా చేసేస్తున్నారు. కానీ మీ ఆత్మ యొక్క స్వధర్మం శాంతి. దానిని పొందలేకపోతున్నారు. ఎంతగా శాంతి వెనుక పరిగెడుతున్నారు! అంతగా అల్పకాలిక శాంతి తర్వాత పరిణామంగా అశాంతియే లభిస్తుంది. అవినాశీ శాంతి సర్వ ఆత్మలకి ఈశ్వరీయ జన్మ సిద్ధాధికారం. కానీ జన్మ సిద్ధాధికారం వెనుక ఎంత శ్రమ చేస్తున్నారు. సెకను యొక్క ప్రాప్తి. కానీ సెకను యొక్క ప్రాప్తి వెనుక పూర్తి పరిచయంలేని కారణంగా ఎన్ని ఎదురు దెబ్బలు తింటున్నారు? పిలుస్తున్నారు. అరుస్తున్నారు. అలజడి అయిపోతున్నారు. ఇటువంటి శాంతి వెనుక పరిగెట్టేవారు మీ ఆత్మిక రూపంలోని సోదరులకి సోదరులు అనే దృష్టిని ఇవ్వండి. ఈ దృష్టి ద్వారానే వారి సృష్టి మారిపోతుంది.

మీరందరూ శాంతి అవతారాత్మలు. సదా శాంతిస్వరూప స్థితిలో స్థితులయ్యి ఉంటున్నారు కదా! సెకనులో స్వధర్మం యొక్క స్థితిని అనుభవం చేసుకుంటున్నారు కదా! అశాంతికి సదాకాలికంగా వీడ్కోలు ఇచ్చేసారు కదా! అశాంతికి వీడ్కోలు ఇచ్చేసే కార్యక్రమం చేసేశారా లేక ఇప్పుడు చేయాలా? అశాంతికి వీడ్కోలు ఇచ్చే కార్యక్రమం కూడా ఇప్పుడు చేయాలి అనే వారు ఇక్కడ ఉన్నారా? దాని తారీఖు నిర్ణయించారా? ఇప్పుడు కార్యక్రమం చేయాలనేవారు చేతులు ఎత్తండి. స్వప్నంలో కూడా అశాంతి రాకూడదు. స్వప్నాలు కూడా శాంతిమయంగా అయిపోయాయి కదా? శాంతిదాత బాబా, శాంతి స్వరూపాలు మీరు. ధర్మం కూడా శాంతి. కర్మ కూడా అశాంతి. అంటే అశాంతి ఎక్కడ నుండి వస్తుంది? మీ అందరి కర్మ ఏమిటి? శాంతిని ఇవ్వటం. ఇప్పుడు కూడా మీ అందరి భక్తులు హారతి ఇస్తూ ఏమంటారు? శాంతిదేవా! అంటారు. ఎవరికి అలా హారతి ఇస్తున్నారు? బాబాకా లేక మీకా? శాంతిదేవి యొక్క పిల్లలు సదా శాంతి యొక్క మహాదాని, వరదాని ఆత్మలు. శాంతి కిరణాలు విశ్వంలో మాస్టర్ జ్ఞాన సూర్యులుగా అయ్యి వెదజల్లేవారు. ఇదే నషా ఉంది కదా! బాబాతో పాటూ మేము కూడా మాస్టర్ జ్ఞానసూర్యులం. లేదా శాంతి యొక్క కిరణాలను వెదజల్లే మాస్టర్ సూర్యులం అని.

మీ వృత్తి ద్వారా సెకనులో స్వధర్మం యొక్క పరిచయాన్ని ఇచ్చి స్వస్వరూపంలో స్థితులు చేయగలుగుతున్నారా? ఏ వృత్తి? ఈ ఆత్మకు కూడా అంటే మా ఈ సోదరుడికి కూడా బాబా యొక్క వారసత్వం లభించాలి అని. ఈ శుభవృత్తి లేదా శుభభావనతో అనేకాత్మలకు అనుభవం


Created by Universal Document Converter

చేయించగలుగుతున్నారా? ఎందుకు? భావనకు ఫలం తప్పకుండా లభిస్తుంది. మీ అందరిదీ శ్రేష్ఠభావన లేదా స్వార్థరహిత భావన. ఇటువంటి భావనకి ఫలం లభించకుండా ఉండదు. బీజం శక్తిశాలిగా ఉన్నప్పుడు ఫలం తప్పక లభిస్తుంది. కేవలం శ్రేష్ఠ భావన యొక్క బీజానికి సదా స్మృతి అనే నీరు పోస్తూ ఉండండి. సమర్థ ఫలం ప్రత్యక్షరూపంలో తప్పక లభించవలసిందే. అవుతుందా? అవ్వదా? అనే ప్రశ్నే లేదు. సదా సమర్థ స్మృతి యొక్క నీరు అంటే సర్వాత్మలపట్ల శుభభావన అంటే విశ్వ శాంతి యొక్క ప్రత్యక్ష ఫలం లభించవలసిందే. సర్వాత్మల జన్మ జన్మల ఆశ బాబాతో పాటూ పిల్లలందరూ కూడా పూర్తి చేసుకున్నారు. మరియు సర్వుల ఆశ అవ్వవలసిందే. ఇప్పుడు అశాంతి యొక్క ధ్వని నలువైపులా మ్రోగుతుంది. తనువు, మనస్సు, ధనం, జనం అన్నివైపుల నుండి అశాంతిని అనుభవం చేసుకుంటున్నారు. భయం, సర్వప్రాప్తుల సాధనాలు కూడా అశాంతిని అనుభవం చేయిస్తున్నాయి. ఈనాటి ఆత్మలు ఏదో ఒక భయానికి వశీభూతం అయి

ఉన్నారు. తింటున్నారు. నడుస్తున్నారు. సంపాదిస్తున్నారు. అల్పకాలిక మజా కూడా జరుపుకుంటున్నారు. కానీ రేపేమవుతుందో తెలియదు అనే భయం. సింహాసనం భయం. నేతలే భయం యొక్క కుర్చీపై కూర్చున్నారు. అప్పుడు ప్రజలు ఏమవుతారు? ఎంత పెద్ద నాయకుడో అంత అంగరక్షకుడు ఉంటాడు ఎందుకు? భయం కదా? భయం అనే సింహాసనంపై అల్పకాలిక మజా ఏమవుతుంది? శాంతిమయమా లేక అశాంతిమయమా? బాప్‌దాదా ఇలా భయభీతులైన పిల్లలకి సదాకాలిక సుఖమయ, శాంతిమయ జీవితం ఇవ్వటం కోసం పిల్లలైన మిమ్మల్నందరినీ శాంతి అవతారాల రూపంలో నిమిత్తం చేసారు. శాంతి యొక్క శక్తితో ఖర్చు లేకుండా ఎంత వరకు చేరుకోగలరు? ఈ లోకం కంటే కూడా అతీతంగా మీ మధుర ఇంటికి ఎంత సహజంగా చేరుకుంటున్నారు? శ్రమ అనిపిస్తుందా? శాంతి శక్తితో ప్రకృతి జీత్‌లుగా మాయజీత్‌లుగా ఎంత సహజంగా అవుతున్నారు? దేని ద్వారా? ఆత్మిక శక్తి ద్వారా. ఇప్పుడు అణుశక్తి మరియు ఆత్మిక శక్తి రెండూ కలిసిపోతాయి. ఆత్మికశక్తితో అణుశక్తి కూడా సత్వప్రధాన బుద్ధి ద్వారా సుఖం యొక్క కార్యంలో ఉపయోగపడుతుంది. అప్పుడు రెండు శక్తుల కలయిక ద్వారా శాంతిమయప్రపంచం ఈ భూమిపై ప్రత్యక్షం అవుతుంది. ఎందుకంటే శాంతి, సుఖమయ స్వర్గం యొక్క రాజ్యంలో రెండు శక్తులు ఉంటాయి. సత్వప్రధాన బుద్ధి అంటే సదా శ్రేష్ఠ సత్యకర్మ చేసే బుద్ధి, సత్యం అంటే అవినాశీ. ప్రతీ కర్మ అవినాశీ బాబా అవినాశి, అవినాశీ ఆత్మ ఈ స్మృతిలో అవినాశీప్రాప్తి గలవారిగా అవుతారు. అందువలన సత్యకర్మ అని అంటారు. ఇలా సదాకాలికంగా శాంతినిచ్చేవారు శాంతి అవతారాలు. అర్థమైందా? మంచిది.

ఈ విధంగా సదా సత్వ ప్రధాన స్థితి ద్వారా సత్యకర్మ చేసే ఆత్మలకు, తమ శక్తిశాలి భావన ద్వారా అనేకాత్మలకు శాంతి యొక్క ఫలం ఇచ్చేవారికి, సదా మాష్టర్ దాతగా అయ్యి, శాంతిదేవ్‌గా అయ్యి శాంతి యొక్క కిరణాలు విశ్వంలో వెదజల్లేవారికి, బాబా యొక్క విశేషకార్యం యొక్క సహయోగి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter

# కర్మాతీత వానప్రస్థీ ఆత్మలే తీవ్రగతి సేవకి నిమిత్తం ...... 7-3-84

వానప్రస్థి కర్మాతీత స్థితిలో స్థితులు చేసేవారు, సదా కర్మాతీతులు అయిన శివబాబా మాట్లాడుతున్నారు.

మధువనం వరదాని భూమి, సమర్థ భూమి, శ్రేష్ట సాంగత్యం యొక్క భూమి, సహజపరివర్తనా భూమి, సర్వప్రాప్తులను అనుభవం చేయించేభూమి. అటువంటి భూమికి వచ్చి అందరు స్వయాన్ని సంపన్నంగా అంటే అన్ని విషయాలలో నిండుగా అనుభవం చేసుకుంటున్నారా? అప్రాప్తి లేదు కదా! లభించిన సర్వఖజానాలను సదాకాలికంగా ధారణ చేసారా? ఇక్కడ నుండి సేవాస్థానానికి వెళ్ళి మహాదానిగా అయ్యి ఈ శక్తులను లేదా సర్వప్రాప్తులను ఇవ్వటానికి నిమిత్తమయ్యాను అని భావిస్తున్నారా? సదా కాలికంగా స్వయాన్ని విఘ్నవినాశకులుగా సమాధానస్వరూపంగా అనుభవం చేసుకుంటున్నారా? స్వయం యొక్క సమస్యలు వేరు. కానీ ఇతరాత్మల యొక్క సమస్యలకు కూడా సమాధాన స్వరూపంగా అవ్వాలి.

సమయప్రమాణంగా ఇప్పుడు ఆత్మలు సమస్యలకు వశీభూతం అవ్వటం నుండి అతీతం అయిపోయారు. సమస్యలకు వశం అవ్వటం బాల్య స్థితి. ఇప్పుడు బ్రాహ్మణులకు బాల్య స్థితి సమాప్తం అయ్యింది. యువస్థితిలో మాయాజీత్‌గా తయారయ్యే పద్ధతి ద్వారా మహావీరులుగా అయ్యి సేవతో చక్రవర్తిగా కండి. అనేక ఆత్మలకు వరదానీ, మహాదానిగా అయ్యి అనేక రకాల అనుభవాలతో మహారథీగా కండి. ఇప్పుడు కర్మాతీత వానప్రస్థీస్థితి ద్వారానే విశ్వంలోని సర్వాత్మలకి అర్ధకల్పం వరకు కర్మ బంధనాల నుండి ముక్తి చేసి ముక్తిలోకి పంపిచగలరు. ముక్తి ఆత్మలే ఒక్క సెకనులో ముక్తి యొక్క వారసత్వం బాబా ద్వారా ఇప్పించగలరు. ఎక్కువ మంది ఆత్మలు ముక్తి యొక్క భిక్షం అడగటానికి కర్మాతీత వానప్రస్థీ మహాదాని, వరదాని పిల్లలైన మీ దగ్గరకు వస్తారు. ఇప్పుడు మీ జడచిత్రాల ముందు కొంతమంది మందిరాలలోకి వెళ్ళి ప్రార్థన చేసి సుఖశాంతులను అడుగుతున్నారు. కొంతమంది తీర్థస్థానాలకు వెళ్ళి అడుగుతున్నారు. కొంత మంది ఇంట్లో కూర్చుని అడుగుతున్నారు. ఎవరికి ఎంత శక్తి ఉంటుందో అంతవరకు చేరుకుంటున్నారు. యథాశక్తి యథాఫలాన్ని ప్రాప్తి చేసుకుంటున్నారు. కొంతమంది దూరంగా కూర్చున్నా కానీ మనస్సుతో చేస్తారు. కొంతమంది విగ్రహాలకి ఎదురుగా, తీర్థస్థానాలకు గాని, మందిరాలకు గాని వెళ్ళి చేస్తారు. కొంతమంది చూపించటానికి కూడా చేస్తారు. కొంతమంది స్వార్థానికి వశమై చేస్తారు. వాటన్నిటికీ లెక్కల అనుసారంగా ఎటువంటి కర్మయో ఎటువంటి భావనయో అటువంటి ఫలం లభిస్తుంది. అలాగే ఇప్పుడు సమయానుసారంగా చైతన్య మహాదాని వరదాని మూర్తులైన మీ ముందు ప్రార్థన చేస్తారు. కొంతమంది సేవాస్థానాలనే మందిరంలోకి చేరుకుంటారు. కొంతమంది మహాతీర్థమైన మధువనం వరకు చేరుకుంటారు. కొంతమంది ఇంట్లో కూర్చునే సాక్షాత్కారం చేసుకుంటూ దివ్యబుద్ధి ద్వారా ప్రత్యక్షతను అనుభవం చేసుకుంటారు. ఎదురుగా రాకపోయినా స్నేహం మరియు దృఢ సంకల్పంతో ప్రార్థన చేస్తారు. మనస్సులో చైతన్య ఫరిస్తాలైన మిమ్మల్ని ఆహ్వానించి ముక్తి యొక్క వారసత్వం అడుగుతారు. కొంచెం సమయంలోనే సర్వాత్మలకి ముక్తినిచ్చే కార్యం తీవ్రగతితో చేయవలసి ఉంటుంది. ఎలాగయితే వినాశీ సాధనాలు బాగా పరిశుద్ధమైన కారణంగా తీవ్రగతితో సమాప్తికి నిమిత్తం అవుతాయి. అలాగే వరదాని మహాదాని ఆత్మలైన మీరు మీ యొక్క కర్మాతీత


Created by Universal Document Converter

ఫరిస్తా స్వరూపం ద్వారా సంపూర్ణ శక్తిశాలి స్వరూపం ద్వారా సర్వుల ప్రార్థనకి ఫలితంగా ముక్తి యొక్క వారసత్వం ఇస్తారు. ఈ తీవ్రగతి కార్యం కోసం మాస్టర్ సర్వశక్తుల యొక్క బండారా అనగా జ్ఞానం యొక్క భండారా, గుణాల యొక్క బండారా, స్మృతి స్వరూపంతో నిండుగా తయరయ్యారా? వినాశనం యొక్క మిషనరీ మరియు వరదానం యొక్క మిషనరీ రెండు తీవ్రగతితో నడుస్తున్నాయి.

చాలాకాలం నుండి అంటే ఇప్పటి నుండి తయారుగా ఉండాలి. తీవ్రగతితో సదా కర్మాతీతంగా, సమాధాన స్వరూపంగా ఉండే అభ్యాసం చేయకపోతే తీవ్రగతి సమయంలో ఇచ్చేవారిగా అవ్వటానికి బదులు చూసేవారిగా అవుతారు. తీవ్రపురుషార్థులే చాలాకాలం తీవ్రగతి సేవకి నిమిత్తం కాగలరు.వానప్రస్థం అంటే సర్వబంధనాల నుండి ముక్తిగా అతీతంగా మరియు బాబాతో పాటూ తీవ్రగతి సేవకి (నిమిత్తం అవ్వాలి. ఇప్పుడు ఇచ్చేవారిగా తయారయ్యే సమయం అంతేగాని స్వయం పట్ల, సమస్యలతో అలజడి అయ్యే సమయం వెళ్ళిపోయింది. సమస్య కూడా మీ బలహీనత యొక్క రచన. ఎవరి ద్వారా అయినా కానీ ఏదైనా పరిస్థితి ద్వారా గాని సమస్య వచ్చింది అంటే దానికి కారణం మీ బలహీనతే. ఎక్కడ బలహీనత ఉంటుందో అక్కడ వ్యక్తి ద్వారా లేదా పరిస్థితి ద్వారా సమస్య యుద్ధం చేస్తుంది. బలహీనత లేకపోతే సమస్య యుద్ధం చేయదు. వచ్చిన సమస్య సమస్యకు బదులు సమాధాన స్వరూపంలో అనుభవీగా తయారు చేస్తుంది. ఇది మీ బలహీనత ద్వారా ఉత్పన్నమైన మిక్కీమౌస్ లాంటిది. ఇప్పుడైతే అందరు నవ్వుతున్నారు. కానీ సమస్య వచ్చిన సమయంలో ఏం చేస్తారు? స్వయమే మిక్కీ మౌస్‌గా అయిపోతున్నారు. దానితో ఆడుకోండి. కానీ భయపడకండి. ఇలాంటి చిన్ననాటి ఆటలు రచించకండి. సమయాన్ని పోగొట్టకండి. దీనికి అతీతస్థితిలో వానప్రస్థీలుగా అయిపోండి. అర్థమైందా?

సమయం ఏమి చెప్తుంది? బాబా ఏమి చెప్తున్నారు? ఇప్పుడు కూడా ఆటబొమ్మలతో ఆడుకోవటం బాగుందనిపిస్తుందా? కలియుగీ మానవుల రచన ఏమయిపోయింది? మురళీలో వింటారు కదా! తేళ్ళు, జెర్రుల్లా అయిపోయింది. అలాగే ఈ బలహీన సమస్యల యొక్క రచన కూడా తేళ్ళు, జెర్రుల్లా స్వయాన్నే కరుస్తాయి. శక్తిహీనంగా చేసేస్తాయి. అందువలన అందరూ మధువనం నుండి సంపన్నంగా అయ్యి ఈ ధృడ సంకల్పం చేసి వెళ్ళాలి. ఇప్పటినుండి స్వయం యొక్క సమస్యలను సమాప్తి చేసుకుంటాము, ఎవరికీ సమస్య స్వరూపంగా అవ్వము. స్వయం పట్ల ఇతరుల పట్ల సదా సమాధానస్వరూపంగా ఉంటాము అని. అర్థమైందా?

ఇంత ఖర్చు చేసుకుని శ్రమ పడి వచ్చారు. ఈ శ్రమకి ఫలితం దృఢ సంకల్పం ద్వారా సహజంగా సదా లభిస్తూ ఉంటుంది. పవిత్రత కోసం దృఢ సంకల్పం చేస్తారు కదా. చనిపోతాము, సహిస్తాము. కానీ ఈ వ్రతం వదలము అని. స్వప్నంలో లేదా సంకల్పంలో కొద్దిగా అలజడి వచ్చినా కానీ పాపం అని భావిస్తారు. అలాగే సమస్యగా అవ్వటం లేదా సమస్యకి వశమవ్వటం ఇది కూడా పాపఖాతా. పాపానికి కూడా నిర్వచనం గ్రహింపు ఉంటుంది. ఎక్కడ పాపం ఉంటుందో అక్కడ బాబా స్మృతి ఉండదు. బాబా తోడు ఉండరు. పాపం మరియు బాబా, రాత్రి మరియు పగలు ఒక్కసారి ఉండవు. సమస్య వచ్చినప్పుడు బాబా స్మృతి ఉంటుందా? వేరుగా అయిపోతున్నారు కదా? దానితో అలజడి అయినప్పుడు బాబా జ్ఞాపకం వస్తున్నారు. అది కూడా భక్తుల రూపంలో జ్ఞాపకం చేస్తున్నారు. అధికారిరూపంలో కాదు. శక్తినివ్వు, సహాయనివ్వు, వీటిని దాటించు

Created by Universal Document Converter

అంటున్నారు. అధికారి రూపంలో, తోడు రూపంలో, బాబా సమానరూపంలో స్మృతి చేయటం లేదు. అర్థమయ్యిందా ఇప్పుడు ఏమి చేయాలో? ఇప్పుడు ఏమి చేయాలి! సమాప్తి ఉత్సవం జరుపుకుంటారు కదా! లేక కేవలం నాట్యం చేస్తారా? మంచి మంచి డ్రామాలు వేస్తారు కదా? ఇప్పుడు ఈ కార్యం చేయాలి. ఎందుకంటే ఇప్పుడు సేవలో చాలా సమయం కావాలి. అక్కడ వారు పిలుస్తున్నారు. ఇక్కడ మీరు కదులుతున్నారు. అది బాగుండదు కదా? వారు వరదాని, మహాదాని అంటూ జ్ఞాపకం చేస్తున్నారు. ఇక్కడ మీరు బుద్ర పనిచేయక ఏడుస్తున్నారు. (మూడ్ ఆఫ్). అప్పుడు వారికి ఫలాన్ని ఎలా ఇస్తారు? వారి దగ్గరకు కూడా మీ వేడి కన్నీళ్ళు చేరుకుంటాయి. వారు కూడా భయపడుతున్నారు. ఇప్పుడు జ్ఞాపకం ఉంచుకోండి. మేము బ్రహ్మాబాబాతో పాటూ ఇష్టదేవత పూజ్యాత్మలం అని. మంచిది.

సదాకాలికంగా తీవ్ర పురుషార్థి, తీవ్రగతితో సేవ చేసే ఎవరెడీ పిల్లలకు, సదా విశ్వ పరివర్తన నుండి సమస్యను పరివర్తన చేసే సమాధాన స్వరూప పిల్లలకు, సదా దయా హృదయులుగా అయ్యి భక్తాత్మలకు మరియు బ్రాహ్మణాత్మలకు స్నేహీ మరియు సహయోగిగా ఉండే శ్రేష్టాత్మలకు, సదా సమస్యలకు అతీతంగా ఉండేవారికి, కర్మాతీత వానప్రస్థ స్థితిలో స్థితులయ్యే వారికి, సంపన్న స్వరూప పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## పరివర్తనని అవినాశీగా తయారు చేసుకోండి ...... 9-3-84

శక్తిశాలి స్థితిలో స్థితి చేసే సర్వశక్తివంతుడైన శివబాబా మాట్లాడుతున్నారు.

బాప్‌దాదా ఛాత్రకులైన పిల్లలందరిని చూస్తున్నారు. అందరినీ కలుసుకోవాలి మరియు తయారవ్వాలి అనే సంలగ్నత ఉంది. వినటంలో నెంబర్‌వన్ ఛాత్రకులుగా అవుతున్నారు. కలుసుకోవటంలో నెంబర్ ఉంది. మరియు తయారవ్వటంలో శక్తిననుసరించి సమానంగా అవుతున్నారు. కానీ శ్రేష్టాత్మలు, బ్రాహ్మణాత్మలు అందరూ మూండిటికీ తప్పక చాత్రకులుగా ఉన్నారు. నెంబర్ వన్ చాత్రకులు మాష్టర్ మురళీధరులుగా, మాష్టర్ సర్వశక్తివాన్‌గా బాబా సమానంగా సదా మరియు సహజంగా తయారవుతున్నారు. వినటం అంటే మురళీధరులుగా అవ్వటం, కలుసుకోవటం అంటే సాంగత్యం యొక్క రంగులో ఆ సమానమైన శక్తులు, గుణాల రంగులోనికి వెళ్ళటం, తయారవ్వటం అనగా సంకల్పం యొక్క అడుగుపై, మాట యొక్క అడుగుపై, కర్మ యొక్క అడుగుపై అడుగు వేసుకుంటూ బాబా సమానంగా తయారవ్వాలి. పిల్లల సంకల్పం మరియు బాబా సంకల్పం సమానంగా అనుభవం అవ్వాలి. మొదటి నెంబర్ చాత్రకులు అని ఇలాంటి వారిని అంటారు. మూడింటిలో పరిశీలించుకోండి నేనెవరు? అని. పిల్లలందరి యొక్క ఉత్సాహ ఉల్లాసాలతో నిండిన సంకల్పరూపీ బీజం శక్తిశాలిగా ఉంది కానీ భూమి, జ్ఞానం అనే గంగాజలం మరియు స్మృతి అనే పొగ లేదా వేడిమి ఉండాలి. మాటిమాటికీ స్వధ్యాస అనే రేఖను చూసారు. దానిలో అక్కడక్కడ సోమరిగా అయిపోతున్నారు. ఒక్క విషయంలో లోపంగా ఉండటం వల్ల సంకల్పరూపీ బీజం సదా ఫలం ఇవ్వటంలేదు. కొంచెం సమయం కోసం ఒక సీజన్, రెండు సీజన్‌లు ఫలం ఇస్తుంది కానీ సదాకాలిక ఫలం ఇవ్వటం లేదు. మరలా ఆలోచిస్తున్నారు. బీజం


Created by Universal Document Converter

అయితే శక్తిశాలిగా ఉంది. ప్రతిజ్ఞను ఫక్కా చేసుకున్నారు. స్పష్టంగా కూడా అయిపోయింది. మరలా తెలియదు ఏమి అయ్యిందో అని. 6 నెలలు చాలా ఉల్లాసాలతో ఉన్నారు. మరలా నడుస్తూ నడుస్తూ ఏమైందో తెలియదు. దీని కోసం మొదట వినిపించిన విషయాలపై సదా ధ్యాస ఉండాలి.

రెండవ విషయం: తొందరగా చిన్న చిన్న విషయాలలో భయపడిపోతున్న కారణంగా చిన్న విషయాన్ని కూడా పెద్దదిగా చేసేసుకుంటున్నారు. ఉన్నది చీమలా. కానీ దానిని ఏనుగులా చేసేసుకుంటున్నారు. అందువలన సమానత ఉండటం లేదు. సమానత లేని కారణంగా జీవితంలో బరువు అయిపోతున్నారు. ఉంటే నషాలో పూర్తిగా పైకి ఎక్కేస్తున్నారు. లేకపోతే చిన్న రాయి కూడా క్రింద కూర్చోబెట్టేస్తుంది. జ్ఞాన సాగరులుగా అయ్యి సెకనులో దానిని తొలగించటానికి బదులు రాయి వచ్చింది. ఆగిపోయాం. క్రిందికి వచ్చేసాం. ఇది ఇలా అయిపోయింది. ఇలా ఆలోచించటం ప్రారంభిస్తున్నారు. రోగిగా అయిపోయాం. జ్వరం లేదా నొప్పి వచ్చేసింది. ఇలా ఆలోచిస్తూ, చెప్తూ ఉంటే ఏమవుతుంది? అలాగే వచ్చే చిన్న చిన్న విషయాలను తొలగించండి. ప్రక్కకు నెట్టండి మరియు ఎగిరిపోండి. అయిపోయింది. రోగం వచ్చేసింది అని సంకల్పంలో బలహీనం అవ్వవద్దు. మందు వేసుకోండి మరియు ఆరోగ్యంగా అవ్వండి. ఒక్కొక్కసారి బాప్‌దాదా పిల్లల యొక్క ముఖాన్ని చూసి ఆలోచిస్తున్నారు ఇప్పుడిప్పుడే ఎలా ఉన్నారు, మరలా ఇప్పుడిప్పుడే ఎలా అయిపోయారు, వీరు వీరేనా లేక ఇంకొకరా అని. తొందరగా పైకి, క్రిందకు అయిపోతే ఏమవుతుంది? తల బరువు అయిపోతుంది. స్థూలంగా కూడా ఇప్పుడిప్పుడే పైకి మరలా ఇప్పుడిప్పుడే క్రిందకు వచ్చేస్తుంటే చక్రంలా అనిపిస్తుంది కదా! ఈ సంస్కారాన్ని పరివర్తన చేసుకోండి. మా అలవాటే ఇది అని ఆలోచించకండి. దేశం కారణంగా, వాయుమండలం కారణంగా, జన్మ సంస్కారాల కారణంగా ఇలా అవుతూనే ఉంటుంది అనేటటువంటి మాన్యతలు బలహీనంగా తయారుచేస్తాయి. జన్మ మారింది కాబట్టి సంస్కారాలు కూడా మారాలి. విశ్వపరివర్తకులు అయితే ముందే స్వపరివర్తకులుగా ఉంటారు కదా! మీ యొక్క ఆది, అనాది స్వభావసంస్కారాలను తెలుసుకోండి. అసలు సంస్కారాలు అవి. ఇవి అయితే నకిలీవి. నా సంస్కారం, నా అలవాటు అనేవి మాయకి వశీభూతం అయిన సంస్కారాలు. శ్రేష్ఠాత్మలైన మీ యొక్క అనాది, ఆది సంస్కారాలు కాదు. అందువలన ఈ విషయాలపై మరలా ధ్యాస ఇప్పిస్తున్నారు. రివైజ్ చేయిస్తున్నారు. ఈ పరివర్తనని అవినాశిగా చేసుకోండి.

విశేషతలు కూడా చాలా ఉన్నాయి. స్నేహంలో మొదటి నెంబర్. సేవ యొక్క ఉల్లాసంలో మొదటి నెంబర్. స్థూలంగా దూరంగా ఉన్నా కానీ సమీపంగా గ్రహించే శక్తి చాలా ఉంది. అనుభూతి శక్తి కూడా చాలా తీవ్రంగా ఉంది. సంతోషం అనే ఊయలలో ఊగుతున్నారు. ఓహో! బాబా! ఓహో! పరివారం, ఓహో! డ్రామా అనే పాట కూడా చాలా బాగా పాడుతున్నారు. దృఢత యొక్క విశేషత బాగుంది. గ్రహించే బుద్ధి కూడా తీవ్రంగా ఉంది. బాబా మరియు పరివారానికి చాలా ప్రియమైన పిల్లలు. రకరకాల కొమ్మలు కలిసి ఒక గంధం వృక్షంలా అయ్యే ఉదాహరణ కూడా బాగుంది. ఎన్ని విశేషతలు. విశేషతలు ఎక్కువ, బలహీనత ఒక్కటే. ఆ ఒక్కటినీ తొలగించుకోవటం సహజమే కదా! సమస్యలు సమాప్తి అయిపోయినవి కదా! మంచిది. మనస్సు యొక్క స్వచ్ఛతతో అన్నీ చెప్పేయటంలో మొదటి నెంబర్. విశేషతల మాల తయారుచేస్తే చాలా


Created by Universal Document Converter

పెద్దది తయారవుతుంది. అయినా కానీ బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు. 99 శాతం చేసారు. ఇంకా 1 శాతం ఉంది. అది కూడా పరివర్తన కానున్నది. అర్థమైందా. ఎంత మంచిగా ఉన్నారు! ఇప్పుడిప్పుడే మారిపోయి 'కాదు' అనే దాని నుండి 'అవును' అంటున్నారు. ఇది కూడా విశేషతే కదా! సమాధానం చాలా బాగా ఇస్తున్నారు. వారిని అడుగుతున్నాను శక్తిశాలి యేనా? విజయీయేనా? ఇప్పటి నుండే అని చెప్తారా? ఇది పరివర్తనా శక్తి తీవ్రంగా ఉన్నట్లు. కేవలం చీమతో లేదా ఎలుకతో భయపడిపోయే సంస్కారం ఉంది. మహావీర్‌గా అయ్యి చీమని పాదాల క్రింద ఉంచండి. ఎలుకని వాహనంగా చేసుకోండి. వినాయకునిగా అయిపోండి. ఇప్పటి నుండి విఘ్న వినాశకుడిగా అంటే విఘ్నేశ్వరునిగా అయిపోయి ఎలుకపై స్వారీ చేయటం మొదలు పెట్టాలి. ఎలుకతో భయపడకూడదు. ఎలుక శక్తులను త్రెంచేస్తుంది. సహనశక్తిని సమాప్తి చేసేస్తుంది. సరళత, స్నేహం అన్నీ త్రెంచేస్తుంది. చీమ తిన్నగా తల మీదికి వెళ్ళిపోతుంది. అలజడితో స్పృహ తప్పేలా చేస్తుంది. ఆ సమయంలో అలజడి చేసేస్తుంది కదా! మంచిది.

సదా మహావీర్‌గా అయ్యి శక్తిశాలి స్థితిలో స్థితులు అయ్యేవారికి, ప్రతీ సంకల్పం, మాట మరియు కర్మ ప్రతీ అడుగులో అడుగు వేసేవారికి, బాబాతో పాటూ నడిచే సత్యమైన జీవిత తోడులకు, సదా తమ విశేషతలు ఎదురుగా ఉంచుకుని బలహీనతలను సదాకాలికంగా వీడ్కోలు ఇచ్చేవారికి, సంకల్పరూపీ బీజాన్ని సదా ఫలదాయకంగా చేసుకునేవారికి, ప్రతీ సమయం బేహద్ యొక్క ప్రత్యక్షఫలం తినేవారికి, సర్వప్రాప్తులతో ఊయలలో ఊగేవారికి, సదా సమర్థ ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సంతుష్టత.....12-3-84

సర్వఖజానాలతో మరియు శక్తులతో సంపన్నంగా తయారుచేసే బాప్‌దాదా తన యొక్క ప్రసన్నచిత్త్, సంతుష్ట పిల్లలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న దూరంగా ఉంటూ సమీపంగా ఉండే పిల్లలందరి యొక్క సంతుష్టత లేదా ఆత్మీయత మరియు ప్రసన్నత యొక్క చిరునవ్వుని చూస్తున్నారు. సంతుష్టత అనేది ఆత్మీయతకు సహజవిధి, ప్రసన్నత అనేది సహజసిద్ధి. ఎవరి దగ్గరైతే సంతుష్టత ఉంటుందో వారు తప్పకుండా ప్రసన్న స్వరూపంగా కనిపిస్తారు.సంతుష్టత అనేది సర్వప్రాప్తి స్వరూపం. సంతుష్టత అనేది సదా ప్రతి విశేషతను ధారణ చేయటంలో సహజసాధనం. సంతుష్టత యొక్క ఖజానా స్వతహాగానే సర్వ ఖజానాలను తన వైపు ఆకర్షితం చేసుకుంటుంది. సంతుష్టత అనేది జ్ఞాన సబ్జెక్టు యొక్క ప్రత్యక్షఋజువు.సంతుష్టత అనేది నిశ్చింతాచక్రవర్తిగా తయారుచేస్తుంది. సంతుష్టత అనేది సదా స్వమానమనే సీట్‌పై సెట్ అయ్యి ఉండేటందుకు సాధనం. సంతుష్టత మహాదానిగా, విశ్వకళ్యాణి, వరదానిగా సహజంగా మరియు సదా తయారుచేస్తుంది. సంతుష్టత హద్దు యొక్క నాది నీది అనే చక్రాల నుండి ముక్తి చేసి స్వదర్శనచక్రధారిగా చేస్తుంది. సంతుష్టత సదా నిర్వికల్పంగా, ఏకీరస విజయీ ఆసనధారిగా తయారుచేస్తుంది.సదా బాప్‌దాదా యొక్క హృదయసింహాసనాధికారిగా, సహజ స్మృతి తిలకధారులుగా, విశ్వపరివర్తన యొక్క సేవా


Created by Universal Document Converter

కిరీటధారిగా, ఈ అధికారం యొక్క సంపన్న స్వరూపంలో స్థితులు చేస్తుంది. సంతుష్టత బ్రాహ్మణజీవితం యొక్క ప్రాణదానం. బ్రాహ్మణజీవితం యొక్క ఉన్నతికి సహజసాధనం. స్వయంతో సంతుష్టత, పరివారంతో సంతుష్టత మరియు పరివారం వారితో సంతుష్టత. ఏ పరిస్థితిలో ఉన్నా, వాయుమండలం యొక్క తరంగాలు అలజడిగా ఉన్నా కూడా సంతుష్టంగా ఉండాలి. ఈవిధమైన సంతుష్టస్వరూప శ్రేష్ఠాత్మ విజయీరత్నం యొక్క సర్టిఫికెట్‌కి అధికారిగా అవుతుంది. మూడు సర్టిఫికెట్‌లు తీసుకోవాల్సి ఉంటుంది.

1.స్వయానికి స్వయం సంతుష్టత. 2.బాబా ద్వారా సదా సంతుష్టత. 3.బ్రాహ్మణ పరివారం ద్వారా సంతుష్టత. వీటి ద్వారా మీ వర్తమానాన్ని మరియు భవిష్యత్తుని శ్రేష్ఠంగా తయారు చేసుకోగలరు. ఇప్పుడు కూడా సర్టిఫికెట్ తీసుకునే సమయం. తీసుకోగలరు కానీ ఎక్కువ సమయం లేదు.ఇప్పుడు ఆలశ్యం అయ్యింది కానీ బాగా ఆలశ్యం అవ్వలేదు.ఇప్పుడు కూడా సంతుష్టత యొక్క విశేషతతో ముందుకు వెళ్ళవచ్చు.ఇప్పుడు చివర వచ్చినా ముందుకి వెళ్ళి ముందు నెంబర్ తీసుకునే అవకాశం ఉంది మరలా తర్వాత చివరి వస్తే చివరే అయిపోతారు. ఈరోజు బాప్‌దాదా ఈ సర్టిఫికెట్‌లను పరిశీలిస్తున్నారు.స్వయానికి స్వయం కూడా పరిశీలన చేసుకుంటున్నారా! ప్రసన్నచిత్తంగా ఉన్నారా లేదా ప్రశ్నచిత్తంగా ఉన్నారా? డబల్‌విదేశీయులు ప్రసన్నచిత్తంగా, సంతుష్టంగా ఉన్నారా! ప్రశ్నలు సమాప్తి అయిపోతే ప్రసన్నంగా అయిపోయినట్లే.సంతుష్టత యొక్క సమయమే సంగమయుగం. సంతుష్టత యొక్క జ్ఞానం కూడా ఇప్పుడే ఉంది. అక్కడ ఈ సంతుష్టత, అసంతుష్టత అనే జ్ఞానానికి అతీతంగా ఉంటారు.ఇప్పటి ఈ సంగమయుగానిదే ఈ ఖజానా. సంతుష్ట ఆత్మలందరు సర్వులకు సంతుష్టత యొక్క ఖజానాను ఇచ్చేవారు.దాత పిల్లలైన మీరు మాస్టర్ దాతలు.ఇంతగా జమ చేసుకున్నారు కదా! స్టాక్ ఫుల్ చేసుకున్నారా లేదా కొద్దిగా తక్కువగా ఉందా? ఒకవేళ స్టాక్ తక్కువగా ఉంటే విశ్వకళ్యాణిగా కాలేరు. కేవలం కళ్యాణిగా అవుతారు. బాబా సమానంగా అవ్వాలి కదా! మంచిది.

దేశ,విదేశీయులందరు సర్వ ఖజానాలతో సంపన్నంగా మాస్టర్ సర్వశక్తివానులుగా అయ్యి వెళ్తున్నారు కదా! వచ్చారంటే వెళ్ళాలి కూడా! బాబా కూడా వస్తున్నారు మరలా వెళ్ళిపోతున్నారు కదా! పిల్లలు కూడా వస్తారు మరియు సంపన్నంగా అయ్యి వెళ్తారు. బాబా సమానంగా చేయటానికి వెళ్తున్నారు. మీ బ్రాహ్మణ పరివారాన్ని వృద్ధి చేయటానికి వెళ్తున్నారు.అందువలనే వెళ్తున్నారు కదా! మనస్సుతో లేదా బంధనతో వెళ్ళటంలేదు కదా? కానీ బాబా ఆజ్ఞానుసారం సేవ కొరకు కొద్ది సమయం కొరకు వెళ్తున్నారు.ఇలా అనుకుని వెళ్తున్నారు కదా? మేము అమెరికా వారము, ఆస్ట్రేలియా వారము... ఇలా అనుకోవటం లేదు కదా! కొద్ది సమయం కొరకు బాప్‌దాదా సేవ కోసం నిమిత్తంగా చేసి పంపించారు.బాప్‌దాదా పంపిస్తున్నారు, మీ మనస్సుతో వెళ్ళటంలేదు.నా ఇల్లు, నా దేశం కాదు. బాబా సేవాస్థానానికి పంపిస్తున్నారు, అందరు సదా అతీతమైనవారు మరియు బాబాకి ప్రియమైనవారు, ఏ బంధన లేదు. సేవ యొక్క బంధన కూడా ఉండకూడదు. బాబా పంపారు కనుక బాబాకి తెలుసు.నిమిత్తంగా చేసారు, ఎప్పటి వరకు ఎక్కడ నిమిత్తంగా చేస్తే అప్పటి వరకు నిమిత్తులం. ఇలా డబల్‌లైట్‌గా ఉన్నారు కదా! పాండవులు కూడా అతీతంగా మరియు ప్రియంగా ఉన్నారు కదా! బంధన ఉన్నవారు ఎవరూ లేరు.అతీతంగా, ప్రియంగా అవ్వవలసిందే. మంచిది.

Created by Universal Document Converter

సదా సంతుష్టత యొక్క ఆత్మీయతలో ఉండేవారికి, ప్రసన్నచిత్తంగా ఉండేవారికి, సదా ప్రతి సంకల్పం, మాట, కర్మ ద్వారా సర్వులకు సంతుష్టత యొక్క బలం ఇచ్చేవారికి, దు:ఖీఆత్మలను ఖజానాలతో సంపన్నంగా చేసేవారికి, సదా విశ్వకళ్యాణకారి, నిశ్చింతాచక్రవర్తులకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## హోలీ ఉత్సవం అంటే పవిత్రంగా అయ్యేటువంటి మరియు పవిత్రంగా తయారుచేసేటువంటి స్మృతిచిహ్నం......15-3-84

హోలీహంసలైన ఆత్మలతో అవ్యక్త బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

హోలీయస్ట్ (ఉన్నతోన్నతమైన తండ్రి) బాబా హోలీహంసలతో (పవిత్రహంసలతో) హోలీ డే (పవిత్రమైనరోజుని )జరుపుకునేటందుకు వచ్చారు. ఈ సంగమయుగాన్నే హోలీ డే అని అంటారు. హోలీయస్ట్ బాబా హోలీపిల్లలతో హోలీ డే జరుపుకునేటందుకు వచ్చారు.ప్రపంచంలో హోలీ అయితే ఒకటి లేదా రెండు రోజులు జరుపుకుంటారు మరియు హోలీహంసలైన మీరు సంగమయుగమంతా హోలీ జరుపుకుంటున్నారు.వారు రంగులు చల్లుకుంటారు మరియు మీరు బాబా యొక్క సాంగత్యనే రంగులో బాబా సమానంగా సదాకాలికంగా పవిత్రంగా అవుతున్నారు.హద్దు నుండి బేహద్‌గా అవ్వటం ద్వారా సదాకాలికంగా హోలీ అంటే పవిత్రంగా అవుతున్నారు. ఈ హోలీ ఉత్సవం హోలీ అంటే పవిత్రంగా తయారుచేసేటువంటిది మరియు తయారయ్యే ఉత్సాహాన్నిచ్చేది. స్మృతిచిహ్నాల యొక్క విధులు ఏవైతే తయారుచేస్తున్నారో ఆ విధులన్నింటిలో పవిత్రంగా అయ్యే సారం నిండి ఉంది. మొదట హోలీగా అయ్యేటందుకు లేదా హోలీ జరుపుకునేటందుకు అపవిత్రత మరియు చెడుని భస్మం చేయాలి, అంతించాలి.ఎప్పటి వరకు అయితే అపవిత్రతను సంపన్నంగా సమాప్తి చేయరో అంత వరకు పవిత్రత యొక్క రంగుని అంటించుకోలేరు.పవిత్రత యొక్క దృష్టి ద్వారా ఒకరికొకరు రంగు చల్లుకునే ఉత్సవం జరుపుకోలేరు. రకరకాల భావాలను మర్చిపోయి ఒకే పరివారం వారము, అందరం ఒకటే అంటే సోదరులం అనే ఒకే వృత్తితో ఉత్సవం జరుపుకునే స్మృతిచిహ్నం. లౌకికరూపంలో అయితే చిన్న, పెద్ద, నరుడు, నారీ అందరు సమాన భావంతో జరుపుకోవాలి అని జరుపుకుంటారు వాస్తవానికి సోదరులం అనే సమాన స్వరూపం యొక్క స్మృతి అవినాశి రంగు యొక్క అనుభవాన్ని చేయిస్తుంది. ఎప్పుడైతే ఈ సమాన స్వరూపంలో స్థితులవుతారో అప్పుడే అవినాశి సంతోషం యొక్క మెరుపు అనుభవం అవుతుంది మరియు సదాకాలికంగా సర్వాత్మలకు ఈవిధమైన అవినాశి రంగు అంటించాలి అనే ఉత్సాహం ఉంటుంది. పిచికారి ద్వారా రంగులు చల్లుతారు. మరి మీ పిచికారి ఏమిటి? మీ దివ్యబుద్ధి రూపీ పిచికారిలో అవినాశి రంగు నిండి ఉంది కదా! సాంగత్యమనే రంగు ద్వారా ఏదైతే అనుభవం చేసుకుంటున్నారో ఆ రకరకాలైన అనుభవాల యొక్క రంగు ద్వారా పిచికారి నిండి ఉంది కదా! అలా నిండి ఉన్న బుద్ధి యొక్క పిచికారి ద్వారా ఏ ఆత్మకైనా దృష్టి ద్వారా, వృత్తి ద్వారా, నోటి ద్వారా ఈ రంగు ద్వారా రంగరింపచేస్తున్నారు కనుక వారు సదా హోలీగా అవుతున్నారు.వారు హోలీ జరుపుకుంటున్నారు మరియు మీరు హోలీగా తయారుచేస్తున్నారు. వారు అల్పకాలికంగా


Created by Universal Document Converter

జరుపుకోవటానికి సంతోషం యొక్క మూఢ్‌ని తయారుచేసుకుంటున్నారు కానీ మీరందరు సదా జరుపుకునేటందుకు హోలీ (పవిత్రమైన) మరియు హ్యాపీ (సంతోషం) మూఢ్‌లో ఉంటున్నారు. మీకు మూఢ్ తయారుచేసుకోవల్సిన అవసరం ఉండదు.సదా ఆ మూఢ్‌లోనే ఉంటున్నారు. హోలీ మూఢ్‌లో ఉంటున్నారు మరియు ఇక ఏ రకమైన మూఢ్ లేదు. హోలీ మూడ్ అంటే సదా తేలికగా, సదా నిశ్చింతగా, సదా సర్వ ఖజానాలతో సంపన్నంగా, బేహద్ స్వరాజ్యాధికారిగా ఉండే మూఢ్. అప్పుడప్పుడు సంతోషం యొక్క అప్పుడప్పుడు ఎక్కువ ఆలోచించే మూడ్, అప్పుడప్పుడు తేలికగా, అప్పుడప్పుడు భారంగా ఉండే మూఢ్ ఇలా రకరకాలుగా మారే మూఢ్‌ని మార్చుకుని హ్యాపీగా మరియు హోలీగా ఉండే మూఢ్ కలిగిన వారిగా అవుతున్నారు.ఇలాంటి అవినాశి ఉత్సవాన్ని బాబా వెంట జరుపుకుంటున్నారు.తొలగించుకోవటం, జరుపుకోవటం మరియు మరలా కలయిక జరుపుకోవటం. దీనికి స్మృతిచిహ్నంగానే అంటిస్తున్నారు, రంగులు చల్లుకుంటున్నారు మరియు మరలా కలయిక జరుపుకుంటున్నారు.మీరందరు కూడా ఎప్పుడైతే బాబా యొక్క రంగులో రంగరించబడుతున్నారో అప్పుడు జ్ఞానమనే రంగులో, సంతోషం యొక్క రంగులో, రకరకాలైన ప్రాప్తుల యొక్క రంగులో, శక్తుల యొక్క రంగులో, గుణాల యొక్క రంగులో ఇలా ఎన్ని రకాలైన రంగులతో ఆడుకుంటున్నారు! ఎప్పుడైతే ఈ అన్ని రంగులతో రంగరించబడి ఉంటారో అప్పుడే బాబా సమానంగా అవుతారు. మరియు ఎప్పుడైతే బాబా సమానంగా అయ్యి పరస్పరం కలుసుకుంటరో అప్పుడు ఎలా కలుసుకుంటారు! స్థూలంగా అయితే ఒకరికొకరు కౌగలించుకుంటారు కానీ మీరు ఎలా కలుసుకుంటారు? ఎప్పుడైతే సమానంగా అవుతారో అప్పుడు స్నేహంలో లీనమైపోతారు. లీనమైపోవటమే కలుసుకోవటం. కనుక ఈ విధులన్నీ ఎక్కడి నుండి ప్రారంభమయ్యాయి? మీరు అవినాశిగా జరుపుకుంటున్నారు, వారైతే వినాశి స్మృతిచిహ్న రూపంలో జరుపుకుని సంతోష పడిపోతున్నారు.దీని ద్వారా ఆలోచించండి, మీరందరు ఎంతగా అవినాశి ఉత్సవం అంటే ఉత్సాహంలో ఉండే అనుభవీగా అవుతున్నారు మరియు వారు ఇప్పుడు కేవలం స్మృతిచిహ్న దినోత్సవాన్ని జరుపుకోవటంలోనే సంతోషం అయిపోతున్నారు! అంతిమం వరకు కూడా మీ యొక్క ఉత్సాహం మరియు సంతోషం యొక్క స్మృతిచిహ్నం అనేకాత్మలకు సంతోషం యొక్క అనుభవాన్ని చేయిస్తూ ఉంటుంది. ఇలా ఉత్సాహంతో నిండిన జీవితం, సంతోషాలతో నిండిన జీవితాన్ని తయారుచేసుకున్నారు కదా!

డ్రామాలో సంగమయుగం యొక్క అద్భుతమైన పాత్ర ఏమిటంటే, అవినాశి ఉత్సవం జరుపుకుంటూ మీ స్మృతిచిహ్న ఉత్సవాన్ని కూడా చూసుకుంటున్నారు.ఒకవైపు చైతన్య శ్రేష్ఠాత్మలు, రెండవవైపు మీ చిత్రాన్ని చూసుకుంటున్నారు.ఒకవైపు స్మృతిస్వరూపంగా అయ్యారు మరియు రెండవవైపు మీ ప్రతి శ్రేష్ఠకర్మ యొక్క స్మృతిచిహ్నాన్ని చూసుకుంటున్నారు. మహిమాయోగ్యంగా అవుతున్నారు మరియు కల్పపూర్వం యొక్క మహిమను కూడా వింటున్నారు. ఇది అద్భుతమే కదా! ఇది మా మహిమ అనే స్మృతితో చూడండి. ఇలా ప్రతి ఆత్మ రకరకాలైన నామ,రూపాలతో తన శ్రేష్ఠకర్మ యొక్క స్మృతిచిహ్న చిత్రాన్ని చూసుకుంటున్నారు కానీ తెలుసుకోవటంలేదు. ఇప్పుడు గాంధీజీ కూడా రకరకాలైన నామ,రూపాలతో తన చిత్రాన్ని చూసుకుంటూ ఉంటారు కానీ తెలియదు. మీరు మీ చిత్రాన్ని మీరు తెలుసుకుంటున్నారు. ఇది మా చిత్రం అని తెలుసుకుంటున్నారు. ఇలా మన యొక్క ఉత్సాహాలతో నిండిన రోజులకు స్మృతిచిహ్నాలే ఉత్సవం రూపంలో జరుపుకుంటున్నారు.


Created by Universal Document Converter

దీనిలో జ్ఞానం యొక్క సారం వచ్చింది కదా! డబల్ విదేశీయుల చిత్రం మందిరాలలో ఉందా? దిల్‌వాడా మందిరంలో మీ చిత్రాన్ని చూసుకున్నారా? లేదా కేవలం భారతవాసీయుల చిత్రమేనా? అందరు మీ చిత్రాన్ని చూసుకున్నారా? ఇది మా చిత్రం అని తెలుసుకోగల్గుతున్నారా! ఒక అర్జునుడినే ఉదాహరణగా చూపిస్తారు, స్మృతిచిహ్నాచిత్రాలు కూడా కొన్నే చూపిస్తారు కానీ అందరి ఉదాహరణ. ఈ చిత్రాలు కొద్దిగానే ఉన్నాయి కదా మనం ఎలా అవుతాము అని నుకోకండి. అది కేవలం ఉదాహరణకు చూపించారు అంతే.కానీ అది మీ అందరి స్మృతిచిహ్నం. ఎవరైతే స్మృతిలో ఉంటారో వారికి స్మృతిచిహ్నం తప్పకుండా తయారువుతుంది. అర్థమైందా! అందరి యొక్క పిచికారి నిండుగా ఉంది కదా! చిన్న,చిన్నగా కాదు, ఒకేసారి సమాప్తి అయిపోవాలి. మరలా మాటిమాటికి నింపోకోవల్సి వస్తుంది. ఇలా శ్రమ చేయాల్సిన అవసరం లేదు. అందరినీ అవినాశి రంగుతో రంగరింపచేయండి. హోలీగా చేసే హోలీ జరుపుకోండి. మీ హోలీ అయిపోయిందా లేదా జరుపుకోవాలా? హోలీ అయిపోయింది అంటే హోలీ జరుపుకున్నట్లే. రంగు అంటుకుంది కదా! ఈ రంగుని శుభ్రం చేసుకోవాల్సిన అవసరం ఉండదు. స్థూలమైన రంగు అయితే సంతోషంతో చల్లుకుంటారు కానీ మరలా దాని నుండి రక్షణగా కూడా ఉండాల్సి వస్తుంది కానీ మీ రంగు ఎలాంటిదంటే ఎంత వేసుకున్నా పర్వాలేదు. దీనితో ఎవరు భయపడరు.కళ్ళల్లో పడకూడదు అని ఆ రంగుతో భయపడతారు కానీ ఇక్కడైతే ఎంత చల్లుకుంటే అంత మంచిది అని చెప్తారు. ఈవిధమైన హోలీ జరుపుకున్నారు కదా! హోలీగా అయిపోయారు. ఇది పవిత్రంగా చేసేటువంటి మరియు పవిత్రంగా అయ్యే హోలీ.

భారతదేశంలో అయితే అనేక రకాలైన కథలు తయారుచేసారు ఎందుకంటే కథలు వినే ఆశక్తి ఉంటుంది. కనుక ప్రతి ఉత్సవానికి కథలు తయారుచేసారు. మీ జీవిత కథతో అనేక రకాలైన చిన్నచిన్న కథలు తయారుచేసేసారు.కొంతమంది రాఖీ కథ, కొంతమంది హోలీ కథ, కొంతమంది జన్మ యొక్క కథను తయారుచేసేసారు. కొంతమంది పట్టాభిషేకం యొక్క కథను తయారుచేసారు కానీ ఇవన్నీ మీ జీవితకథల యొక్క కథలు. ద్వాపరయుగంలో కూడా వ్యవహారంలో ఎక్కువ సమయం ఉపయోగించాల్సి ఉండేది కాదు, ఖాళీగా ఉండేవారు. ఈరోజుల్లో జనాభా కంటే అప్పుడు తక్కువగా ఉండేవారు. సంపత్తి కూడా రజోప్రధానంగా ఉండేది అందువలన బిజీగా ఉండేటందుకు ఈ కథలు, కీర్తనలు తయారుచేసారు. ఏదోక సాధన కావాలి కదా! మీరైతే ఖాళీగా ఉంటే సేవ చేస్తారు లేదా బాబా స్మృతిలో కూర్చుంటారు.వారు ఆ సమయంలో ఏం చేస్తారు! ప్రార్ధనలు, కీర్తనలు ఏం చేస్తారు! ఇలా బుద్ధి ఖాళీగా ఉన్న కారణంగా మంచి,మంచి పెద్ద కథలను తయారుచేసారు. ఇది కూడా మంచిదే, ఎందుకంటే అపవిత్రతలోకి ఎక్కువగా వెళ్ళకుండా రక్షించబడ్డారు. ఈరోజుల్లో సాధనాలు ఎలా ఉన్నాయంటే 5 సంవత్సరాల పిల్లవాడిని కూడా వికారిగా చేసేస్తున్నాయి.కానీ ఆ సమయంలో అయితే కొన్ని మర్యాదలు కూడా ఉండేవి కానీ అవన్నీ మీ స్మృతిచిహ్నాలే. మా స్మృతిచిహ్నామే జరుపుకుంటున్నారు అనే నషా మరియు సంతోషం ఉంటుంది కదా! మా పాటలు పాడుతున్నారు అని. ఎంత ప్రేమతో పాటలు పాడుతున్నారు! అంత ప్రేమ స్వరూపంగా మీరు అయ్యారు కనుకనే మీ పాటలు కూడా అంత ప్రేమతో పాడుతున్నారు. హోలీ యొక్క అర్ధం అర్ధమైందా! మంచిది – ఎప్పుడు మూడ్‌ఆఫ్ అవ్వకూడదు. సదా హోలీ మూడ్, హ్యాపీ మూడ్, లైట్ మూడ్ ఉండాలి. ఇప్పుడు చాలా మంచిగా తెలివైనవారిగా

Created by Universal Document Converter

అయిపోతున్నారు. మధువనానికి వచ్చిన మొదటిరోజు ఫోటో మరియు మరలా వెళ్ళిన తర్వాత ఫోటో రెండు ఫోటోలు తీసుకోండి. సైగతో అర్ధం చేసుకుంటున్నారు. బాప్‌దాదా యొక్క మరియు బాప్‌దాదా ఇంటికి శృంగారం. మీరు రావటం ద్వారా మధువనం యొక్క వెలుగు ఎంత బావుంటుంది! ఎక్కడ చూసినా అక్కడ ఫరిస్తాలు వచ్చి వెళ్తున్నట్లు ఉంది. వెలుగు కదా! మీరు శృంగారం అని బాప్‌దాదాకి తెలుసు. మంచిది.

జ్ఞానం యొక్క రంగులో రంగరించబడి ఉన్నటువంటి, ప్రేమ యొక్క రంగులో రంగరించబడి ఉన్నటువంటి, సర్వ అవినాశి ప్రాప్తుల యొక్క రంగులో రంగరించబడి ఉన్నటువంటి, సదా బాబా సాంగత్యమనే రంగులో ఉండేవారికి, బాబా సమానంగా సంపన్నంగా అయ్యి ఇతరులను కూడా అవినాశి రంగులో రంగరింపచేసేవారికి, సదా హోలీ డే జరుపుకునేవారికి, హోలీహంస ఆత్మలకు బాప్‌దాదా యొక్క సదా హ్యాపి మరియు హోలీగా ఉండే శుభాకాంక్షలు. సదా స్వయాన్ని సంపన్నంగా చేసుకునే ఉత్సాహ, ఉల్లాసాలలో ఉండే శుభాకాంక్షలు. వెనువెంట నలువైపుల సంలగ్నతలో లీనమై ఉండేవారికి, సదా కలయిక జరుపుకునేవారికి, విశేష పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## బిందువు యొక్క గొప్పతనం.....2-4-84

జ్యోతిబిందు, జ్ఞానసింధు శివబాబా తన జ్యోతిబిందు ఆత్మలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు భాగ్యవిధాత బాబా సర్వ భాగ్యవాన్ పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. భాగ్యవిధాత బాబా పిల్లలందరికీ చాలా సహజంగా భాగ్యం తయారుచేసుకునే విధి చెప్తున్నారు. కేవలం బిందువు యొక్క లెక్క తెలుసుకోండి. బిందువు యొక్క అన్నింటికంటే సహజమైనది. బిందువు యొక్క గొప్పతనం తెలుసుకున్నారు మరియు మహాన్‌గా అయ్యారు. అన్నింటికంటే సహజమైనది మరియు మహత్వశాలి బిందువు యొక్క లెక్క అందరు బాగా తెలుసుకున్నారు కదా! కష్టం అనిపించటం లేదు కదా! బిందువు అనాలి మరియు బిందువుగా అవ్వాలి. బిందువుగా అయ్యి బిందు బాబాని స్మృతి చేయాలి. బిందువుగా ఉండేవారు మరియు ఇప్పుడు బిందు స్థితిలో స్థితులై బిందు బాబా సమానంగా అయ్యి కలయిక జరుపుకోవాలి. ఈ కలయికయే ప్రతి ఘడియ జరుపుకోవటం. అందువలనే సంగమయుగాన్నే సౌభాగ్యయుగం, జరుపుకునేయుగం, ఎగిరేకళ యొక్క యుగం అని అంటారు. బ్రాహ్మణజీవితమే కలుసుకునే మరియు జరుపుకునే యుగం. ఈ విధి ద్వారా సదా కర్మ చేస్తూ కర్మబంధనానికి ముక్తి కర్మాతీతస్థితిని అనుభవం చేసుకుంటున్నారు. కర్మబంధనలోకి రావటంలేదు కానీ సదా బాబా యొక్క సర్వసంబంధాలలో ఉంటున్నారు. చేసిచేయించే బాబా నిమిత్తంగా అయ్యి చేయిస్తున్నారు. స్వయం సాక్షిగా అయ్యారు. అందువలనే ఈ సంబంధం యొక్క స్మృతి బంధనముక్తులుగా చేస్తుంది. ఎక్కడ సంబంధంతో చేస్తారో అక్కడ బంధన ఉండదు. నేను చేసాను అని ఆలోచించారంటే సంబంధం మర్చిపోయినట్లే మరియు బంధన తయారైనట్లే. సంగమయుగం అంటే బంధనముక్త, సర్వసంబంధయుక్త, జీవన్ముక్తిస్థితి యొక్క అనుభవం చేయించే యుగం. సంబంధంలో ఉంటున్నానా లేదా బంధనలోకి వస్తున్నానా?


Created by Universal Document Converter

అని పరిశీలన చేసుకోండి. సంబంధంలో స్నేహం కారణంగా ప్రాప్తి ఉంటుంది. బంధనలో ఆకర్షణ, భయం కారణంగా దు:ఖం, అశాంతి యొక్క అలజడి ఉంటుంది. అందువలనే ఎప్పుడైతే బాబా బిందువు యొక్క సహజ లెక్క నేర్పించారో దాని ద్వారా దేహం యొక్క బంధన కూడా సమాప్తి అయిపోయింది.దేహం కూడా మీది కాదు. బాబాకి ఇచ్చేసారు కనుక బాబాది అయిపోయింది. ఇప్పుడు మీ యొక్క నిజబంధన నా శరీరం లేదా నా దేహం అనే బంధన సమాప్తి అయిపోయింది.నా దేహం అంటారా, మీ అధికారం ఉందా? ఇచ్చేసిన వస్తువుపై మీ అధికారం ఎలా ఉంటుంది? ఇచ్చేసారా లేదా ఉంచుకున్నారా? అనటం నీది అని అంటున్నారా మరియు అంగీకరించటంలో నాది అని అంటున్నారా!

ఎప్పుడైతే నీది అన్నారో అప్పుడిక నాది అనే బంధన సమాప్తి అయిపోయింది. ఈ హద్దు యొక్క నాది అనేదే మోహం యొక్క దారం. దారం అనండి, సంకెళ్ళు అనండి, త్రాడు అనండి, ఇవే బంధనలో బంధిస్తాయి. ఎప్పుడైతే అన్నీ నీవే అనే సంబంధం జోడిస్తారో అప్పుడు బంధన సమాప్తి అయిపోయి సంబంధం తయారవుతుంది. ఏ రకమైన బంధన అంటే దేహం యొక్క బంధన, స్వభావం యొక్క బంధన, సంస్కారం యొక్క బంధన, మనస్సు యొక్క తగుల్పాటు యొక్క బంధన ఉంది అంటే దాని ద్వారా బాబాతో సర్వసంబంధాలు మరియు సదా సంబంధం అనేది బలహీనంగా ఉన్నట్లు రుజువు అవుతుంది. కొంతమంది పిల్లలు సదా మరియు సర్వసంబంధాలలో బంధనముక్తులుగా ఉంటున్నారు. మరియు కొంతమంది పిల్లలు సమయాను సారం, అవసరార్ధం సంబంధాన్ని జోడిస్తున్నారు.అందువలనే అప్పుడప్పుడు బంధన, అప్పుడప్పుడు సంబంధం రెండింటి అనుభవంలో ఉంటున్నారు. అందువలనే బ్రాహ్మణజీవితం యొక్క అలౌకిక ఆత్మిక మజా పొందటం నుండి వంచితం అయిపోతున్నారు. స్వయంతో స్వయం సంతుష్టంగా ఉండటంలేదు మరియు ఇతరుల ద్వారా సంతుష్టత యొక్క ఆశీర్వాదాలు తీసుకోలేకపోతున్నారు. బ్రాహ్మణజీవితం శ్రేష్టసంబంధాల జీవితమే, బాబా మరియు సర్వ బ్రాహ్మణపరివారం యొక్క ఆశీర్వాదాలు తీసుకునే జీవితం. ఆశీర్వాదాలు అంటే శుభభావనలు, శుభకామనలు.బ్రాహ్మణులైన మీ యొక్క జన్మయే బాబా యొక్క ఆశీర్వాదం అనండి లేదా వరదానం అనండి వాటి ఆధారంగా లభించింది.బాబా అన్నారు, మీరు భాగ్యవాన్, శ్రేష్ట,విశేషాత్మలు అని. ఈ స్మృతిరూపీ ఆశీర్వాదం లేదా వరదానం ద్వారా శుభభావన, శుభకామన ద్వారా బ్రాహ్మణులైన మీకు క్రొత్తజీవితం, క్రొత్త జన్మ లభించాయి.సదా ఆశీర్వాదాలు తీసుకుంటూ ఉండాలి.ఇదే సంగమయుగం యొక్క విశేషత. కానీ వీటన్నింటికి ఆధారం, సర్వశ్రేష్టసంబంధం.సంబంధమనేది నాది,నాది అనే సంకెళ్ళను, బంధనను సెకనులో సమాప్తి చేసేస్తుంది. మరియు సంబంధం యొక్క మొదటి స్వరూపం ఇదే, సహజమైన విషయం - బాబా కూడా బిందువు, నేను కూడా బిందువు మరియు సర్వాత్మలు కూడా బిందువు.అంటే బిందువు యొక్క లెక్కే అయ్యింది కదా! ఈ బిందువులోనే జ్ఞానం యొక్క సింధువు (సాగరం) నిండి ఉంది. ప్రపంచం లెక్కతో కూడా బిందువు 10 ని 100గా చేస్తుంది, మరియు 100ని 1000గా చేస్తుంది. బిందువు పెడుతూ వెళ్ళండి మరియు సంఖ్యను పెంచుకుంటూ వెళ్ళండి. కనుక దేనికి మహత్వం ఉంది? బిందువుకే కదా! ఇలా బ్రాహ్మణజీవితంలో సర్వప్రాప్తులకు ఆధారం - బిందువు. చదువు రానివారు కూడా బిందువుని అర్ధం చేసుకుంటారు కదా! ఎవరు ఎంత బిజీగా ఉన్నా, అనారోగ్యంగా ఉన్నా, బుద్ధి బలహీనంగా ఉన్నా కానీ బిందువు యొక్క

Created by Universal Document Converter

లెక్కను అందరు తెలుసుకోగలరు. మాతలు కూడా లెక్కలలో తెలివైనవారిగా ఉంటారు కదా! కనుక బిందువు యొక్క లెక్క సదా స్మృతి ఉండాలి. మంచిది.

అన్ని స్థానాల నుండి మీ మధురమైన ఇంటికి చేరుకున్నారు. బాప్‌దాదా కూడా పిల్లలందరికీ తమ భాగ్యం తయారుచేసుకునే శుభాకాంక్షలు ఇస్తున్నారు. మీ ఇంటికి వచ్చారు. మీ ఇల్లు అంటే దాత ఇల్లు.మీ ఇల్లు అంటే ఆత్మ మరియు శరీరానికి విశ్రాంతినిచ్చే ఇల్లు. విశ్రాంతి లభిస్తుంది కదా! డబల్ ప్రాప్తి. విశ్రాంతి కూడా దొరుకుతుంది మరియు రాముడు కూడా దొరుకుతాడు. డబల్‌ప్రాప్తి కదా! బాబా ఇంటికి శృంగారం, పిల్లలు. బాప్‌దాదా తన ఇంటికి శృంగారమైన పిల్లలను చూస్తున్నారు. మంచిది.

సదా సర్వసంబంధాల ద్వారా బంధన్ముక్తులుగా ఉండేవారికి, కర్మాతీతస్థితి యొక్క అనుభవం చేసుకునేవారికి, సదా బిందువు యొక్క మహత్వాన్ని తెలుసుకుని మహాన్‌గా అయ్యేవారికి, సదా ఆత్మల ద్వారా సంతుష్టత యొక్క శుభభావన, శుభకామన యొక్క ఆశీర్వాదాలు తీసుకునేవారికి, సర్వులకు ఇటువంటి ఆశీర్వాదాలు ఇచ్చేవారికి, సదా స్వయాన్ని సాక్షిగా భావించి నిమిత్త భావంతో కర్మ చేసేవారికి, ఇలా సదా అలౌకిక ఆత్మిక ఆనందంలో ఉండేవారికి, సదా మజా జీవితంలో ఉండేవారికి, బరువుని సమాప్తి చేసుకునేవారికి, ఇలా సదా భాగ్యవాన్ ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సంగమయుగం యొక్క శ్రేష్ఠవేళ - శ్రేష్ఠ అదృష్టం యొక్క చిత్రాన్ని తయారుచేసుకునే వేళ.......4-4-84

దేశ,విదేశాల నుండి వచ్చిన, సంపన్న మరియు సంపూర్ణంగా అయ్యే పురుషార్థి పిల్లలతో అవ్యక్త బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా ప్రతి బ్రాహ్మణ శ్రేష్ఠాత్మ యొక్క శ్రేష్ఠజీవితం యొక్క వేళ మరియు అదృష్టం యొక్క రేఖను చూస్తున్నారు.పిల్లలందరి జన్మ యొక్క వేళ శ్రేష్ఠమైనదే ఎందుకంటే ఇప్పుడు యుగమే పురుషోత్తమ శ్రేష్ఠయుగం. శ్రేష్ఠ సంగమయుగంలో అంటే శ్రేష్ఠవేళలో అందరికీ శ్రేష్ఠబ్రాహ్మణజన్మ లభించింది. అందరి జన్మ యొక్క వేళ శ్రేష్ఠమైనదే. అదృష్టం యొక్క రేఖ, బ్రాహ్మణాత్మలందరి యొక్క అదృష్టం కూడా శ్రేష్ఠమైనది.ఎందుకంటే శ్రేష్ఠబాబా యొక్క శివవంశీ బ్రహ్మాకుమారీ లేదా కుమారులు. శ్రేష్ఠమైన తండ్రి, శ్రేష్ఠజన్మ, శ్రేష్ఠపరివారం, శ్రేష్ఠఖజానా ఇలా ఈ అదృష్టం యొక్క రేఖలు జన్మతోనే అందరికీ శ్రేష్ఠంగా ఉన్నాయి.వేళ కూడా శ్రేష్ఠమైనది మరియు ప్రాప్తి కారణంగా అదృష్టం యొక్క రేఖ కూడా శ్రేష్ఠమైనది.ఈ అదృష్టం పిల్లలందరికీ ఒకే బాబా ద్వారా ఒకేవిధంగా లభించింది.దీనిలో తేడా లేదు. ఒకేవిధమైన అదృష్టం లభించినప్పటికీ నెంబర్‌వారీగా ఎందుకు అవుతున్నారు? తండ్రి ఒక్కరే, జన్మ ఒక్కటే, వారసత్వం ఒక్కటే, పరివారం ఒక్కటే, వేళ కూడా సంగమయుగం యొక్క వేళ ఒక్కటే అయినప్పటికీ నెంబర్ ఎందుకు? సర్వప్రాప్తి అంటే అదృష్టం అందరికీ బేహద్‌గా లభించింది. తేడా ఏమి వచ్చింది? బేహద్ అదృష్టం యొక్క జీవితాన్ని కర్మ యొక్క చిత్రంలోకి తీసుకురావాలి దీనిలో శక్తినుసరించి ఉన్న కారణంగా తేడా

Created by Universal Document Converter

వస్తుంది. బ్రాహ్మణజీవితం అంటే అదృష్టాన్ని చిత్రంలోకి తీసుకురావాలి, జీవితంలోకి తీసుకురావాలి. ప్రతి కర్మలోకి తీసుకురావాలి, ప్రతి సంకల్పం ద్వారా, మాట ద్వారా, కర్మ ద్వారా అదృష్టం అనుభవం అవ్వాలి అంటే కనిపించాలి. బ్రాహ్మణులు అంటే అదృష్టవంతమైన ఆత్మ యొక్క నయనాలు, మస్తకం, ముఖం యొక్క చిరునవ్వు, ప్రతి అడుగు అందరికీ శ్రేష్ఠ అదృష్టం యొక్క అనుభూతి చేయించాలి.దీనినే అదృష్టం యొక్క చిత్రం తయారుచేయటం అంటారు. అదృష్టాన్ని అనుభవమనే కలంతో, కర్మ అనే కాగితంపై చిత్ర రూపంలో తీసుకురావాలి.అదృష్టం యొక్క చిత్రాన్ని తయారుచేయాలి. చిత్రానైతే అందరూ తయారుచేసుకుంటున్నారు కానీ కొంతమంది చిత్రం సంపన్నంగా ఉంటుంది మరియు కొంతమంది చిత్రం ఏదోక విషయంలో లోపంగా ఉంటుంది. అంటే ప్రత్యక్షజీవితంలోకి తీసుకురావటంలో కొంతమంది మస్తకరేఖ అంటే మనస్సు, నయనరేఖ అంటే ఆత్మికదృష్టి, ముఖం యొక్క చిరునవ్వు యొక్క రేఖ అంటే సదా సర్వప్రాప్తి స్వరూప సంతుష్టఆత్మ. సంతుష్టతయే చిరునవ్వు యొక్క రేఖ. చేతుల యొక్క రేఖ అంటే శ్రేష్టకర్మ యొక్క రేఖ. పాదాల రేఖ అంటే ప్రతి అడుగు శ్రీమతానుసారం నడిచే శక్తి. ఈవిధంగా అదృష్ట ం యొక్క రేఖను తయారుచేసుకోవటంలో కొంతమంది ఒకదానిలో, కొంతమంది మరొకదానిలో తేడాగా ఉన్నారు.ఎలా అయితే స్థూలచిత్రాన్ని గీసేటప్పుడు కూడా కొంతమందికి కళ్ళు గీయటం రాదు, కొంతమందికి కాళ్ళు గీయటం రాదు. కొంతమందిని చిరునవ్వుని చూపించలేరు. తేడా వస్తుంది కదా! ఎంత సంపన్న చిత్రమో అంత విలువైనదిగా ఉంటుంది.ఒకే చిత్రానికి లక్షరూపాయలను సంపాదిస్తారు మరియు కొంతమంది 100 రూపాయలు కూడా సంపాదిస్తారు.తేడా ఏ విషయంలో వచ్చింది? సంపన్నతలో తేడా వచ్చింది. అదేవిధంగా బ్రాహ్మణాత్మలలో కూడా సర్వ రేఖలలో సంపన్నంగా లేని కారణంగా కొంతమందికి ఒక రేఖ, రెండు రేఖల యొక్క సంపూర్ణత లేని కారణంగా నెంబర్‌వారీగా అయిపోతున్నారు.

ఈరోజు అదృష్టవంతులైన పిల్లల యొక్క చిత్రాన్ని చూస్తున్నారు.ఎలా అయితే స్థూలమైన అదృష్టం కూడా రకరకాలుగా ఉంటుంది. అలాగే ఇక్కడ అదృష్టం యొక్క రకరకాలైన చిత్రాలను చూసారు. ప్రతి చిత్రంలో ముఖ్యంగా మస్తకం మరియు నయనాలు విలువను పెంచుతాయి.అలాగే ఇక్కడ కూడా మనసా వృత్తి యొక్క శక్తి మరియు నయనాల ఆత్మికదృష్టి యొక్క శక్తి వీటికే గొప్పతనం ఉంటుంది. ఇవే చిత్రానికి పునాది. ప్రతి ఒక్కరు మా యొక్క చిత్రం ఎంత సంపన్నంగా తయారయ్యింది అని మీ చిత్రాన్ని చూసుకోండి. మీ చిత్రంలో అదృష్టం తయారుచేసినవారు కనిపించాలి, ఇలా మీ చిత్రం తయారయ్యిందా! ప్రతి ఒక్కరి రేఖను పరిశీలన చేసుకోండి. దీని కారణంగానే నెంబర్ తయారవుతుంది. అర్థమైందా!

దాత ఒక్కరే, ఒకేవిధంగా ఇస్తున్నారు కానీ తయారయ్యేవారు తయారవ్వటంలో నెంబర్‌వారీగా అయిపోతున్నారు. కొంతమంది అష్ట మరియు ఇష్టదేవీలుగా అవుతున్నారు, కొంతమంది దేవతలుగా అవుతున్నారు, కొంతమంది దేవీలను చూసి సంతోషించేవారిగా అవుతున్నారు. మీ చిత్రం చూసుకున్నారు కదా! మంచిది.

సాకారరూపంలో కలుసుకునేటందుకు సమయం మరియు సంఖ్యను చూడాల్సి వస్తుంది మరియు అవ్యక్త కలయికలో సమయం మరియు సంఖ్య యొక్క విషయమే ఉండదు. అవ్యక్త కలయిక యొక్క అనుభవీగా అయిపోతే అవ్యక్త కలయిక యొక్క విచిత్ర అనుభవాన్ని సదా

Created by Universal Document Converter

చేసుకుంటూ ఉంటారు. బాప్‌దాదా పిల్లలకు సదా ఆజ్ఞాకారి. అందువలనే అవ్యక్తంగా ఉన్నప్పటికీ వ్యక్తంలోకి రావల్సి వస్తుంది. కానీ ఎలా తయారవ్వాలి? అవ్యక్తంగా అవ్వాలా లేదా వ్యక్తంలోకి రావాలా? అవ్యక్తంగా అవ్వండి. అవ్యక్తంగా అవ్వటం ద్వారా బాబా వెంట నిరాకారి అయ్యి ఇంటికి వెళ్తారు. ఇప్పుడు వయా స్థితి వరకు చేరుకోలేదు.ఫరిస్తా స్వరూపం నుండి నిరాకారి అయ్యి ఇంటికి వెళ్తారు. ఇప్పుడు ఫరిస్తా స్వరూపంగా అయ్యారా! అదృష్టం యొక్క రేఖను సంపన్నం చేసుకున్నారా? సంపన్న చిత్రమే ఫరిస్తా. మంచిది.

నలువైపుల ఉన్న దేశ, విదేశీ పిల్లలందరి స్నేహి పిల్లల యొక్క స్నేహం యొక్క మనస్సు యొక్క ధ్వని, సంతోషం యొక్క పాట మరియు మనస్సు యొక్క సమాచారాల యొక్క పత్రాలకు బదులుగా బాప్‌దాదా పిల్లలందరికీ కోటానుకోట్ల ప్రియస్మృతులతో పాటు ఏమి బదులిస్తున్నారంటే – సదా స్మృతితో అమరభవ యొక్క వరదాని అయ్యి ముందుకు వెళ్ళండి మరియు ముందుకి తీసుకువెళ్తూ ఉండండి. ఉత్సాహ, ఉల్లాసాలతో ఉండే పిల్లలందరికీ బాప్‌దాదా స్వ ఉన్నతి మరియు సేవా ఉన్నతి యొక్క శుభాకాంక్షలు ఇస్తున్నారు, శుభాకాంక్షలు. సదా వెంట ఉండాలి. సదా సంపన్నంగా మరియు సంపూర్ణంగా అవ్వాలి ఇలా సర్వ వరదాని పిల్లలకు మరలా ప్రిస్మృతులు ఇస్తున్నారు. ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సంగమయుగంలో ప్రాప్తుల యొక్క అధికారాల ద్వారా విశ్వరాజ్యాధికారి.....8-4-84

జ్ఞానసూర్యుడైన శివబాబా తన యొక్క సఫలతా సితారలతో మాట్లాడుతున్నారు –

బాప్‌దాదా ఈరోజు స్వరాజ్యాధికారి శ్రేష్టాత్మల యొక్క దివ్యసభను చూస్తున్నారు. విశ్వరాజ్యసభ మరియు స్వరాజ్యసభ. ఇది సంగమయుగీ సభ మరియు అది సత్యయుగీ సభ. రెండు సభలకు అధికారిగా శ్రేష్టాత్మలైన మీరే అవుతున్నారు. స్వరాజ్యాధికారియే విశ్వరాజ్యాధికారిగా అవుతారు. ఈ డబల్ నషా సదా ఉంటుందా? బాబా వారిగా అవ్వటం అంటే అనేక అధికారాలను పొందటం. ఎన్ని రకాలైన అధికారాలు పొందారో తెలుసా? అధికారాల మాలను స్మృతి చేయండి. మొదటి అధికారం – పరమాత్మ పిల్లలుగా అయ్యారు అంటే సర్వశ్రేష్ట గౌరవనీయ పూజ్యనీయ ఆత్మగా అయ్యే అధికారం పొందారు.బాబా పిల్లలుగా అవ్వకుండా పూజ్యనీయ ఆత్మగా అయ్యే అధికారాన్ని పొందలేరు. కనుక మొదటి అధికారం – పూజ్యనీయ ఆత్మగా అయ్యారు. రెండవ అధికారం – జ్ఞానఖజానాలకు యజమానిగా అయ్యారు అంటే అధికారిగా అయ్యారు.మూడవ అధికారం – సర్వప్రాప్తుల యొక్క ప్రాప్తికి అధికారిగా అయ్యారు. నాల్గవ అధికారం – సర్వ కర్మేంద్రియజీత్‌గా, స్వ రాజ్యాధికారిగా అయ్యారు. ఈ అన్ని అధికారాల ద్వారా మాయాజీత్ నుండి జగత్‌జీత్ విశ్వరాజ్యాధికారి అవుతున్నారు. మీ యొక్క ఈ సర్వ అధికారాలను స్మృతిలో ఉంచుకుని సమర్ధ ఆత్మగా అవుతున్నారు. సమర్ధంగా అయ్యారు కదా!

స్వరాజ్యం మరియు విశ్వరాజ్యం పొందటానికి విశేషంగా మూడు విషయాల ధారణ ద్వారానే సఫలత పొందారు.ఏ శ్రేష్టకార్యమైనా సఫలత పొందటానికి అధారం – త్యాగం, తపస్య


Created by Universal Document Converter

మరియు సేవ. ఈ మూడు విషయాల ఆధారంగా సఫలత లభిస్తుందా లేక లేదా అనే ప్రశ్నే రాదు. ఎక్కడ ఈ మూడు విషయాల యొక్క ధారణ ఉంటుందో అక్కడ సఫలత లభించే ఉంటుంది. లభించే ఉంది. ఏ విషయం యొక్క త్యాగం చేయాలి? కేవలం ఒక విషయం యొక్క త్యాగం సర్వత్యాగాలను స్వతహాగా మరియు సహజంగా చేయిస్తుంది. ఆ ఒక త్యాగం - దేహాభిమానం యొక్క త్యాగం, హద్దులో నాది అనే దానిని సహజంగా త్యాగం చేయిస్తుంది. ఈ హద్దు యొక్క నాది అనేది తపస్య మరియు సేవ నుండి వంచితం చేసేస్తుంది. ఎక్కడ హద్దు యొక్క నాది అనేది ఉంటుందో అక్కడ త్యాగం, తపస్య మరియు సేవ ఉండవు. హద్దు యొక్క నాది, నేను ఈ ఒక విషయం యొక్క త్యాగం ఉండాలి. నేను మరియు నాది అనేది సమాప్తి అయిపోతే ఇక ఏమి మిగులుతుంది? బేహద్. నేను శుద్ధాత్మను మరియు నాకు ఒక శివబాబా తప్ప మరెవ్వరు లేరు.నాకు ఒక బాబాయే. ఇలా ఎక్కడైతే బేహద్ తండ్రి అయిన సర్వశక్తివంతుడు ఉంటారో అక్కడ సఫలత సదా వెంట ఉంటుంది.ఈ త్యాగం ద్వారా తపస్య కూడా రుజువు అవుతుంది కదా! తపస్య ఏమిటి? నేను ఒకని వాడినే.ఒకని శ్రేష్టమతంపై నడిచేవాడిని. దీని ద్వారా ఏకీరసస్థితి స్వతహాగా తయారవుతుంది. సదా ఒకే పరమాత్మని స్మృతి - ఇదే తపస్య. ఏకీరసస్థితియే శ్రేష్టాసనం. కమలపుష్ప సమానస్థితియే తపస్యకు ఆసనం. త్యాగం ద్వారా తపస్య కూడా స్వతహాగా రుజువు అవుతుంది. ఎప్పుడైతే త్యాగం మరియు తపస్య స్వరూపంగా అయిపోతారో అప్పుడు ఏం చేస్తారు? నాది అనే త్యాగం, నేను అనేది సమాప్తి అయిపోయింది. ఒకే సంలగ్నతలో నిమగ్నమై తపస్వీగా అయిపోతే సేవ లేకుండా ఉండలేరు. ఈ హద్దు యొక్క నేను మరియు నాది అనేది సేవ చేయనివ్వదు. త్యాగి మరియు తపస్వీమూర్తి పిల్లలే సత్యమైన సేవాధారులు. నేను ఇది చేసాను, నేను ఇలాంటివాడిని ఈ దేహాభిమానం కొద్దిగా వచ్చినా సేవాధారికి బదులు ఏమి అయిపోతారు? కేవలం పేరుకి సేవాధారిగా అవుతారు. సత్యమైన సేవాధారిగా అవ్వలేరు. సత్యమైన సేవకు పునాది - త్యాగం మరియు తపస్య.ఇటువంటి త్యాగి, తపస్వీ సేవాధారి సదా సఫలతా స్వరూపులు.విజయం, సఫలత వారి కంఠహారంగా అవుతాయి. జన్మసిద్ధఅధికారంగా అవుతాయి. బాప్‌దాదా విశ్వంలో పిల్లలందరికీ ఇదే శ్రేష్టశిక్షణ ఇస్తున్నారు, త్యాగి అవ్వండి, తపస్వీ అవ్వండి, సత్యమైన సేవాధారిగా అవ్వండి అని.

ఈరోజుల్లో ప్రపంచం మృత్యుభయం యొక్క ప్రపంచం. (తుఫాను వచ్చింది) ప్రకృతి యొక్క అలజడిలో మీరు అచంచలంగా ఉంటున్నారు కదా! తమోగుణి ప్రకృతి యొక్క పని, అలజడి చేయటం. మరియు అచంచల ఆత్మలైన మీ కార్యం, ప్రకృతిని కూడా పరివర్తన చేయాలి. క్రొత్తదేమీ కాదు. ఇవన్నీ జరగాల్సిందే. అలజడిలోనే అచంచలంగా అవుతారు.కనుక స్వరాజ్యధికారి సభ యొక్క నివాసీ శ్రేష్టాత్మలకు అర్థమైందా! ఇది కూడా రాజ్యసభ కదా! రాజయోగి అంటే స్వయానికి రాజు. రాజయోగి సభ అంటే స్వరాజ్యసభ. మీరందరు కూడా రాజ్యనేతలు అయ్యారు కదా! వారు దేశం యొక్క రాజ్యనేతలు మరియు మీరు స్వరాజ్య నేతలు.నేత అంటే నీతి ప్రకారం నడిచేవారు. మీరు ధర్మనీతి, స్వరాజ్య నీతి ప్రకారం నడిచే స్వరాజ్యనేతలు.యదార్ధ శ్రేష్టనీతి అంటే శ్రీమతం. ఈ నీతి క్రారం నడిచేవారే సఫల నేతలు.

బాప్‌దాదా దేశ నేతలకు శుభాకాంక్షలు ఇస్తున్నారు.ఎందుకంటే శ్రమ చేస్తున్నారు కదా! భలే రకరకాలుగా ఉంటారు. అయినప్పటికీ దేశం పట్ల సంలగ్నత ఉంటుంది. మా రాజ్యం

Created by Universal Document Converter

అమరంగా ఉండాలి అనే సంలగ్నతతో శ్రమ చేస్తున్నారు కదా! మన భారతదేశం ఉన్నతంగా ఉండాలి. ఈ సంలగ్నత స్వతహాగానే శ్రమ చేయిస్తుంది. ఇప్పుడు ధర్మశక్తి మరియు రాజ్యశక్తి రెండు వెనువెంట ఉండే సమయం వస్తుంది. అప్పుడే విశ్వంలో భారతదేశం యొక్క జయజయకారాలు వస్తాయి. భారతదేశమే లైట్‌హౌస్ అవుతుంది. అందరి దృష్టి భారతదేశం వైపుకి వస్తుంది. భారతదేశాన్నే విశ్వప్రేరణకు పుంజంగా అనుభవం చేసుకుంటారు. భారతదేశమే అవినాశి ఖండం. అవినాశి బాబా యొక్క అవతరణ భూమి. అందువలనే భారతదేశం యొక్క మహత్వం సదా మహాన్‌గా ఉంటుంది. మంచిది.

అందరు మీ యొక్క మధురఇంటికి చేరుకున్నారు.బాప్‌దాదా పిల్లలందరికీ వచ్చినందుకు అభినందనలు తెలుపుతున్నారు. భలే వచ్చారు. బాబా ఇంటికి శృంగారం వచ్చారు అని. మంచిది.

సఫలతా సితారలకు, సదా ఏకీరసస్థితి యొక్క ఆసనంపై స్థితులై ఉండే తపస్వీ పిల్లలకు, సదా ఒకే పరమాత్మ శ్రేష్టస్మృతిలో ఉండే మహానాత్మలకు, శ్రేష్టభావన, శ్రేష్టకామనను పూర్తి చేసే విశ్వకళ్యాణకారి సేవాధారి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## ప్రభువు యొక్క ప్రేమ బ్రాహ్మణజీవితానికి ఆధారం ...... 10-4-84

ప్రేమ సాగరుడు అయిన శివబాబా ప్రభువు యొక్క ప్రేమలో పాలింపబడే శ్రేష్టాత్మలతో మాట్లాడుతున్నారు.

ఈరోజు స్నేహి, సహయోగి, సహజయోగి ఆత్మలను చూస్తున్నారు. అందరూ యోగీ ఆత్మలే. ఇది యోగుల సభ అని అంటారు. అందరూ యోగులే అంటే ప్రభువుకు ప్రియమైన ఆత్మలే కూర్చున్నారు. ఎవరైతే ప్రభువుకు ప్రియమనిపిస్తారో వారు ప్రపంచానికి ప్రియమనిపిస్తారు. అందరికీ ఆత్మిక నషా, ఆత్మీయత, ఆత్మిక అభిమానం సదా ఉంటుందా? మేము పరమాత్మకి ప్రియం, జగత్తుకు ప్రియంగా అయ్యాము అని. కేవలం ఒక అర్థ ఘడియ దృష్టి పడాలి అని భక్తులు దప్పికతో ఉన్నారు మరియు దానినే మహానతగా భావిస్తున్నారు. కానీ మీరు ఈశ్వరీయ ప్రేమకు పాత్రులుగా అయిపోయారు. ప్రభువుకు ప్రియంగా అయిపోయారు. ఇది ఎంత మహాభాగ్యం? ఈనాడు ప్రతీ ఆత్మ బాల్యం నుండి మృత్యువు వరకు ఏమి కోరుకుంటుంది? తెలివితక్కువ పిల్లవాడు కూడా జీవితంలో ప్రేమ కావాలనుకుంటాడు. ధనం తర్వాత. కానీ ముందు ప్రేమ కావాలనుకుంటారు. ప్రేమ లేకపోతే జీవితం నిరాశగా, నీరసంగా అనుభవం చేసుకుంటారు. కానీ మీకు పరమాత్మ ప్రేమ లభించింది. పరమాత్మకు ప్రియంగా అయ్యారు. దీనికంటే గొప్ప విషయం ఇంకేమిటి? ప్రేమ ఉంటే ప్రపంచం ఉంటుంది. ప్రాణం ఉంటుంది. ప్రేమ లేకపోతే ప్రపంచంలేదు, ప్రాణం లేదు. ప్రేమ లభించింది అంటే ప్రపంచం లభించినట్లే. ఇటువంటి ప్రేమ యొక్క శ్రేష్టభాగ్యాన్ని అనుభవం చేసుకుంటున్నారా? ప్రపంచం దీని కోసం దప్పికతో ఉంది. ఒక్క బిందువు కోసం దప్పికగా ఉన్నారు. కానీ పిల్లలైన మీకు ప్రభువు ప్రేమ మీ సంపద. ఈ ప్రభువు యొక్క ప్రేమతోనే పాలింపబడుతున్నారు అంటే బ్రాహ్మణజీవితంలో ముందుకు వెళ్తున్నారు. అలా అనుభవం చేసుకుంటున్నారు కదా! ప్రేమ సాగరంలో లవలీనం అయ్యి ఉంటున్నారా? లేక


Created by Universal Document Converter

కేవలం వింటూ లేక తెలుసుకుంటున్నారా? అంటే సాగరం యొక్క ఒడ్డుపై నిల్చుని ఆలోచిస్తూ, ఆలోచిస్తూ ఉంటున్నారా? కేవలం వినటం మరియు తెలుసుకోవటం అంటే ఒడ్డుపై నిల్చుని ఉండటం. అంగీకరించటం మరియు లీనం అయిపోవటం అంటే ప్రభువుకి ప్రియంగా సాగరంలో లీనం అయిపోవాలి. లీనం అయిపోవటం అనుభవం చేసుకోలేదా? అంటే ప్రభు ప్రేమకి పాత్రులుగా అయ్యి పొందేవారు కాదు. దప్పికతో ఉన్నవారిగా ఉండిపోయారు. దగ్గరికి వస్తూ కూడా దాహంతో ఉన్నవారిని ఏమంటారు? ఆలోచించండి. మిమ్మల్ని ఎవరు తన వారిగా చేసుకున్నారు? ఎవరికి ప్రియంగా అయ్యారు? ఎవరి పాలనలో పాలింపబడుతున్నారు? ఏమవుతుంది? సదా స్నేహంలో లీనం అయిపోయిన కారణంగా సమస్యలు లేదా ఏ రకమైన అలజడి యొక్క ప్రభావం పడదు. సదా విఘ్నవినాశకులుగా, సమాధానస్వరూపులుగా, మాయాజీత్‌గా అనుభవం చేసుకుంటారు. కొంతమంది పిల్లలు అంటున్నారు జ్ఞానం యొక్క గుహ్యమైన విషయాలు జ్ఞాపకం ఉండటం లేదు అని. కానీ ఒక్క విషయం జ్ఞాపకం ఉంటుంది. పరమాత్మకి ప్రియం, పరమాత్మ ప్రేమకి అధికారులం అని. ఈ స్మృతితో కూడా సమర్థంగా అయిపోతారు. ఇది అయితే సహజం కదా! ఇది కూడా మర్చిపోతున్నారా? కేవలం ఒక్క విషయం సర్వప్రాప్తులకి అధికారిగా చేసేది. సదా ఇదే జ్ఞాపకం ఉంచుకోండి. అనుభవం చేసుకోండి. నేను ప్రభువుకి ప్రియం, జగత్తుకి ప్రియం అని. అర్థమైందా? ఇది అయితే సహజమే కదా? మంచిది. చాలా విన్నారు. ఇప్పుడు లీనం చేసుకోండి. లీనం చేసుకోవటమే సమానంగా అవ్వటం. అర్థమైందా?

ప్రభువు యొక్క ప్రేమకి పాత్రులైన పిల్లలకు, స్నేహంలో లీనం అయిపోయిన శ్రేష్ఠాత్మలకు, అందరి ప్రేమ యొక్క పాలనకి అధికారి పిల్లలకు, ఆత్మిక అభిమానంలో ఉండేవారికి, ఆత్మిక నషాలో ఉండేవారికి, శ్రేష్ఠాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## బ్రాహ్మణజీవితానికి పునాది పవిత్రత ..... 12-4-84

దు:ఖం నుండి విడిపించేవారు, మోసం నుండి రక్షించే దయాహృదయుడు బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా హోలీహంసలు అందరినీ చూస్తున్నారు. ప్రతీ ఒక్క హోలీ హంస ఎంతవరకు పవిత్రంగా అయ్యారు? ఎంత వరకు హంసగా అయ్యారని. పవిత్రత అంటే హోలీగా అయ్యే శక్తి ఎంత వరకు జీవితంలోకి అంటే సంకల్పం, మాట, కర్మ, సంబంధ సంపర్కాలలోకి తీసుకువచ్చారు అని. ప్రతి సంకల్పం పవిత్రతాశక్తితో ఉందా? పవిత్రత యొక్క సంకల్పం ద్వారా ఏ అపవిత్ర సంకల్పం గల ఆత్మని అయినా పరిశీలించి పరివర్తన చేయగలుగుతున్నారా? పవిత్రతాశక్తితో ఏ ఆత్మ దృష్టి, వృత్తి, కృతి మూడింటిని మార్చగలుగుతున్నారా? ఈ మహాన్ శక్తి ముందు ఏ అపవిత్ర సంకల్పం కూడా యుద్ధం చేయలేదు. కానీ ఎప్పుడైతే స్వయం సంకల్పం, మాట, కర్మతో ఓడిపోతారో అప్పుడు ఇతరుల వ్యక్తి లేదా తరంగాలలో ఓడిపోతారు. ఎవరి సంబంధ సంపర్కాలతోనైనా ఓడిపోయారు అంటే స్వయం బాబాతో సర్వసంబంధాలు జోడించటంలో ఓడిపోయినట్లే. అప్పుడు సంబంధ సంపర్కాలతో ఓడిపోతారు. పవిత్రతలో

Created by Universal Document Converter

ఓడిపోతున్నాం అంటే దానికి బీజం ఏదో ఒక వ్యక్తికి లేదా వ్యక్తి యొక్క గుణాలకు, స్వభావానికి, వ్యక్తిత్వానికి, విశేషతకి ప్రభావితం అయిపోతున్నారు. వ్యక్తి యొక్క వ్యక్తిత్వానికి ప్రభావితం అవ్వటం అంటే ప్రభావితం అవ్వటం కాదు, నాశనం అవ్వటం. వ్యక్తికి, వ్యక్తిగత విశేషత లేదా గుణం, స్వభావం బాబా ఇచ్చిన విశేషత అంటే దాత యొక్క దానం. వ్యక్తి పై ప్రభావితం అవ్వటం అంటే మోసపోవటం. మోసపోవటం అంటే దు:ఖం పొందటం. అపవిత్రతా శక్తి ఎండమావులతో సమానమైనది. అది సంబంధ సంపర్కాలతో చాలా మంచిగా అనుభవం అవుతుంది. ఆకర్షిస్తుంది. నేను మంచికి ప్రభావితం అవుతున్నాను అనుకుంటారు. అందువలన మాటలు కూడా ఇలా మాట్లాడతారు లేదా ఆలోచిస్తారు. వీరు చాలా మంచిగా అనిపిస్తున్నారు లేదా వీరి గుణాలు లేదా స్వభావం మంచిగా అనిపిస్తుంది. యోగం చేయటం బాగుంది. వీరి ద్వారా శక్తి లభిస్తుంది. సహయోగం లభిస్తుంది. స్నేహం లభిస్తుంది అని. ఇలా అల్పకాలిక ప్రాప్తి వస్తుంది కానీ మోసపోతున్నారు. ఇచ్చేటటువంటి దాతను అంటే బీజాన్ని పునాదిని సమాప్తి చేసేస్తున్నారు. రంగురంగుల కొమ్మలను పట్టుకుని ఊగుతున్నారు. అప్పుడు ఏమవుతుంది? పునాది లేకుండా కొమ్మ ఊగుతుందా? పడేస్తుందా? ఎప్పటి వరకు బీజం అంటే దాత, విధాతతో సర్వప్రాప్తుల యొక్క సర్వసంబంధాల యొక్క రసాన్ని అనుభవం చేసుకోరో అప్పటి వరకు ఒక్కొక్కసారి వ్యక్తితో, ఒక్కొక్కసారి వైభవంతో, ఒక్కొక్కసారి వాయుమండలంతో ఇలా రకరకాల కొమ్మలతో అల్పకాలిక ప్రాప్తి యొక్క ఎండమావులతో మోసపోతూ ఉంటారు. ఇలా ప్రభావితం అవ్వటం అంటే అవినాశీ ప్రాప్తి నుండి వంచితులు అవ్వటం. పవిత్రత యొక్క శక్తితో ఎప్పుడు ఏ స్థితి కావాలంటే అది, ఏ ప్రాప్తి కావాలంటే అది, ఏ కార్యం సఫలత పొందాలంటే దానిలో సఫలత అన్నీ మీ ముందు దాసీ సమానంగా హాజరవుతాయి. కలియుగం అంతిమంలో రజోప్రధాన పవిత్రతాశక్తి ధారణ చేసేవారు పేరుకి మహాత్ములు. ఇప్పటికే ప్రకృతిని దాసీ చేసుకునే ఋజువు చూపిస్తున్నారు. ఇప్పటి వరకు పేరు మహాత్మ అని నడుస్తుంది. ఇప్పటికీ పూజ్యులే. అపవిత్ర ఆత్మలు తలవంచుతున్నారు. అంటే ఆలోచించండి. అంతిమం వరకు కూడా పవిత్రత ఎంత శక్తిశాలిగా ఉంటుంది. ఈ శ్రేష్ట పవిత్రతాశక్తి ముందు అపవిత్రత తలవంచటం కాదు కానీ మీ పాదాల క్రింద ఉంటుంది. అపవిత్రత అనే ఆసురీశక్తి శక్తిస్వరూపం యొక్క పాదాల క్రింద ఉన్నట్లు చూపిస్తారు కదా! పాదాలక్రింద ఉన్నవారు ఎలా ఓడింపచేస్తారు? బ్రాహ్మణ జీవితంలో ఓడిపోవటం అంటే కేవలం పేరుకే బ్రాహ్మణులు అంటారు. దీనిలో సోమరితనం అవ్వద్దు. బ్రాహ్మణ జీవితానికి పునాది పవిత్రతా శక్తి. పునాది బలహీనంగా ఉంటే 21 జన్మలప్రాప్తి అనే భవనం ఎలా నిలబడుతుంది? పునాది కదులుతూ ఉంటే అచంచలంగా ఉండదు మరియు వర్తమాన యుగం యొక్క శ్రేష్ట జన్మ యొక్క మహాన్ ప్రాప్తిని కూడా అనుభవం చేసుకోలేరు. యుగం యొక్క శ్రేష్ట జన్మ యొక్క మహిమను పాడే జ్ఞానులుగా అయిపోతారు అంటే తెలివి ఉంది కానీ స్వయం అలా లేరు. వారిని జ్ఞానీ భక్తులు అంటారు. బ్రాహ్మణులుగా అయ్యి సర్వప్రాప్తులు, సర్వశక్తుల యొక్క వరదానాన్ని లేదా వారసత్వాన్ని అనుభవం చేసుకోకపోతే వారిని ఏమంటారు? వంచితాత్మా లేదా బ్రాహ్మణాత్మా? ఈ అపవిత్రత యొక్క రకరకాల రూపాలను మంచిగా తెలుసుకోండి మరియు స్వయంపై స్వయమే కఠిన దృష్టి ఉంచుకోండి. అలా నడిపించుకోకండి. నిమిత్తమైన ఆత్మల ముందు బాబా ముందు దాటేయటానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇది అయితే ఇలా అవుతూనే ఉంటుంది. ఇలా ఎలా తయారయ్యారు అని


Created by Universal Document Converter

లేక ఇది అపవిత్రతత కాదు మహానత, సేవకి సాధనం అని అంటున్నారు. ప్రభావితం అవ్వటం లేదు సహయోగం తీసుకుంటున్నాం, వీరు సహాయకారి అందువలన ప్రభావితం అవుతున్నాం అని అంటున్నారు అంటే బాబాని మర్చిపోయారు. మాయాచక్రంలో పడిపోయారు. మరలా స్వయాన్ని విడిపించుకోవటానికి నేను చేయలేదు, వీరు చేసారు అంటున్నారు. కానీ బాబాని మర్చిపోతే ధర్మరాజు రూపంలో బాబా లభిస్తారు. తండ్రి యొక్క సుఖాన్ని ఎప్పుడూ పొందలేరు. అందువలన దాచవద్దు, దాటేయవద్దు. ఇతరులను దోషిగా చేయకండి. ఎండమావుల ఆకర్షణలో మోసపోవద్దు. పవిత్రత అనే పునాదిలో బాప్‌దాదా ధర్మరాజు రూపంలో ఒకటికి 100 రెట్లు, కోట్ల రెట్లు శిక్షనిస్తారు. దీనిలో మోసం ఎప్పుడు జరగదు. దీనిలో దయాహృదయులుగా ఉండరు. ఎందుకంటే ఎవరికో ప్రభావితం అయిపోయి తండ్రి యొక్క సంబంధాన్ని త్రెంచేసుకున్నారు. పరమాత్మ ప్రభావం నుండి తొలగిపోయి ఆత్మల ప్రభావంలోకి రావటం అంటే బాబాని గుర్తించలేదు, గ్రహించలేదు. అటువంటి వారి ముందు బాబా తండ్రి రూపంలో కాదు, ధర్మరాజు రూపంలో ఉంటారు. ఎక్కడ పాపం ఉంటుందో అక్కడ బాబా ఉండరు. అందువలన సోమరిగా అవ్వద్దు. దీనిని చిన్న విషయంగా భావించకండి. ఎవరికైనా ప్రభావితం అవ్వటం కూడా కామన అంటే కామవికారం యొక్క అంశం. కామన లేకుండా ప్రభావితం అవ్వరు. ఆ కామన కూడా కామవికారం. మహా శత్రువు. ఇది రెండు రూపాలలో వస్తుంది. కామన చేస్తే ప్రభావితం చేస్తుంది లేదా అలజడి చేస్తుంది. అందువల్లనే సూక్తి పెడతారు కదా! కామ వికారం నరకానికి ద్వారం అని. ఈ విధంగా ఇప్పుడు మీ జీవితం పట్ల ఈ ధారణని తయారుచేసుకోండి. ఏ రకమైన అల్పకాలిక కామన అయినా ఎండమావులు సమానంగా మోసం చేసేది. కామన ఉంది అంటే మోసపోవటం. కఠిన దృష్టి ఉంచుకుని ఈ కామనపై కాళీరూపంగా అవ్వండి. స్నేహీగా అవ్వద్దు. మంచివారు కొంచెం కొంచెం మంచిగా అయిపోతుంది అని అనకూడదు. వికర్మలపై వికరాలరూపం ధరించండి. ఇతరులపట్ల కాదు. మీ పట్ల. అప్పుడే వికర్మలను వినాశనం చేసుకుని ఫరిస్తాగా కాగలరు. యోగం కుదరటం లేదు అంటే పరిశీలించుకోండి. తప్పకుండా దాచిన వికర్మ ఏదో తన వైపు ఆకర్షిస్తుంది. బ్రాహ్మణాత్మగా అయ్యుండీ యోగం కుదరకపోవటం అనేది ఉండదు. బ్రాహ్మణులు అంటే ఒకరి వారే. ఒకరే. అప్పుడు బుద్ధి ఎక్కడికి వెళ్తుంది? ఏమి లేనప్పుడు ఎక్కడికి వెళ్తుంది?

కేవలం బ్రహ్మచర్యమే కాదు, కామవికారానికి పిల్లలు ఇంకా ఉన్నారు. బాప్‌దాదాకి ఒక విషయం గురించి చాలా ఆశ్చర్యం అనిపిస్తుంది. బ్రాహ్మణులు అంటే అది కులకళంక విషయం. అనటం అక్కయ్యగారు లేదా అన్నయ్యగారు అని. కానీ చేసేదేమిటి? లౌకిక సోదరిపై కూడా ఒక వేళ ఏదైనా చెడు దృష్టి సంకల్పంలో ఉంటే వారిని కులకళంకితులు అంటారు. అయితే ఇక్కడ ఏమంటారు? ఒక్క జన్మకి కాదు అనేక జన్మలకు కళంకం తీసుకువచ్చేవారు. రాజ్యభాగ్యాన్ని కాలదన్నుకోవటం అవుతుంది. ఇటువంటి కోటిరెట్లు వికర్మలు ఎప్పుడూ చేయకూడదు. అర్థం చేసుకోండి. రక్షించుకోండి. ఈ పాపం మాయదూత. అలాగే అంటి పెట్టుకుని ఉంటుంది. ఇప్పుడు అనుకుంటున్నారు చాలా మజాలో ఉంటున్నాం ఎవరు చూసారు? ఎవరికి తెలుసు? అని. కానీ పాపంపై పాపం పెరిగిపోయి ఈ పాపమే తినటానికి వస్తుంది. బాప్‌దాదాకి తెలుసు దాని ఫలితం ఎంత కఠినమో! చాలా చాలా దాహంతో శరీరం వదులుతారు. సదా ఎదురుగా ఈ పాపాల యొక్క యమదూతలు ఉంటారు. అంత కఠినమైన అంతం ఉంటుంది. అందువలన వర్తమానంలో

Created by Universal Document Converter

పొరపాటున కూడా అటువంటి పాపం చేయకూడదు. బాప్‌దాదా కేవలం ఎదురుగా కూర్చున్న పిల్లలకు చెప్పటం లేదు. నలువైపుల ఉన్న పిల్లలని సమర్థంగా తయారు చేస్తున్నారు. తెలివిగా, జాగ్రత్తగా తయారుచేస్తున్నారు. అర్థమైందా? ఇప్పటి వరకు ఈ విషయాలలో చాలా బలహీనంగా ఉన్నారు.

సదా స్వయం సైగతో అర్థం చేసుకునేవారికి, సదా తమ వికల్పం మరియు వికర్మలపై కాళీరూపాన్ని ధరించేవారికి, సదా రకరకాల మోసాల నుండి రక్షించుకునేవారికి, దు:ఖాల నుండి రక్షించుకునేవారికి, శక్తిశాలి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## స్నేహీ, సహయోగి, శక్తిశాలి పిల్లల యొక్క మూడు స్థితులు...... 15-4-84

అవ్యక్త బాప్‌దాదా తన స్నేహీ, సహయోగీ, శక్తిశాలి పిల్లలతో మాట్లాడుతున్నారు.

బాప్‌దాదా స్నేహీ, సహయోగి మరియు శక్తిశాలి పిల్లలను చూస్తున్నారు. స్నేహీ పిల్లలలో కూడా రకరకాలైన స్నేహం కలవారున్నారు. 1. ఇతరుల యొక్క శ్రేష్ట జీవితాన్ని, పరివర్తనలను చూసి దానికి ప్రభావితం అయ్యి స్నేహీగా అవ్వటం 2. ఏదో ఒక గుణం యొక్క, సుఖ,శాంతి యొక్క కొంచెం అనుభవం యొక్క మెరుపుని చూసి స్నేహీగా అయ్యేవారు 3. సాంగత్యం అంటే సంగఠన యొక్క శుద్ధ ఆత్మల యొక్క తోడుని అనుభవం చేసుకునే స్నేహీ ఆత్మలు 4. పరమాత్మ స్నేహీ ఆత్మలు అందరూ స్నేహీలే కానీ నెంబర్ ఉంది. యదార్థ స్నేహం అంటే బాబాని యథార్థరీతిలో తెలుసుకుని స్నేహీగా అవ్వటం.

అలాగే సహయోగీ ఆత్మలలో కూడా రకరకాల సహయోగులున్నారు. 1. భక్తి యొక్క సంస్కారం అనుసరించి సహయోగం అంటే మంచి విషయాలు, మంచి స్థానం, మంచి జీవితం అని మంచి స్థానంలో మంచి చేస్తే మంచి ఫలితం వస్తుంది అనే ఆకర్షణతో సహయోగి అవ్వటం అంటే తనువు, మనస్సు, ధనాన్ని కొంచెం ఉపయోగిస్తారు. 2. జ్ఞానం లేదా యోగం యొక్క ధారణ ద్వారా కొంచెం ప్రాప్తి చేసుకోవాలి అనే ఆధారంగా సహయోగి అవ్వటం. 3. ఒక బాబా తప్ప నాకు ఇంకెవ్వరు లేరు. ఒకే బాబా సర్వప్రాప్తులకి స్థానం ఒకటే. బాబా కార్యమే నా కార్యం అని అలా తమ బాబా, తమ ఇల్లు, తమ కార్యం, శ్రేష్ట ఈశ్వరీయ కార్యం అని భావించి సదాకాలికంగా అయ్యేవారు. తేడా వచ్చింది కదా!

శక్తిశాలి ఆత్మలలో కూడా మూడు రకాల స్థితులున్నాయి. 1. కేవలం జ్ఞానం ఆధారంగా తెలుసుకునేవారు అంటే నేను ఆత్మను, శక్తి స్వరూపాన్ని, సర్వశక్తివంతుడైన బాబా సంతానాన్ని అని తెలుసుకుని ఆ శక్తిశాలి స్థితిలో స్థితులవ్వటానికి ప్రయత్నిస్తారు. కానీ తెలుసుకున్న కారణంగా కేవలం జ్ఞానం యొక్క పాయింట్ స్మృతిలో ఉన్నప్పుడు ఆ శక్తిశాలి పాయింట్ కారణంగా కొంచెం సమయం శక్తిశాలిగా అవుతున్నారు. మరలా పాయింట్ మర్చిపోతున్నారు. శక్తిపోతుంది. కొద్దిగా మాయ ప్రభావం జ్ఞానాన్ని మరిపింపచేసి నిర్బలంగా తయారు చేసేస్తుంది. 2. జ్ఞానాన్ని చింతన చేస్తారు, వర్ణన కూడా చేస్తారు. ఇతరులకి శక్తిశాలి విషయాలు వినిపిస్తారు. ఆ సమయంలో సేవకి ఫలితం లభిస్తున్న కారణంగా స్వయాన్ని అంత సమయం శక్తిశాలిగా అనుభవం

Created by Universal Document Converter

చేసుకుంటున్నారు. కానీ చింతన చేసే సమయం వరకు వర్ణన చేసే సమయం వరకు ఉంటున్నారు. కానీ సదా అవ్వరు. మొదటి స్థితి చింతన స్థితి. రెండవది వర్ణన స్థితి. 3. సదా శక్తిశాలి ఆత్మలు కేవలం చింతన మరియు వర్ణన చేయరు. కానీ మాస్టర్ సర్వశక్తివాన్ స్వరూపంగా ఉంటారు. స్వరూపం అంటే వారి వృత్తి, దృష్టి, వాణి మరియు కర్మ అన్నీ శక్తిశాలిగా అయిపోతాయి. స్వరూపంగా అవ్వటం అంటే సమర్థంగా అవ్వటం. వారి ప్రతి అడుగు ప్రతీ కర్మ స్వతహాగానే శక్తిశాలిగా ఉంటుంది స్మృతి స్వరూపంగా ఉంటారు. అందువలన సదా శక్తిశాలి స్థితి ఉంటుంది. శక్తిశాలి ఆత్మ సదా స్వయాన్ని సర్వశక్తివంతుడైన బాబాతో కంబైండ్ స్వరూపంగా అనుభవం చేసుకుంటుంది. మరియు సదా శ్రీమతం అనే చేయి, చతుర్భుజ రూపంలో అనుభవం అవుతుంది. శక్తిశాలి ఆత్మ సదా దృఢత యొక్క తాళం చెవికి అధికారిగా ఉంటుంది. అందువలన సఫలత యొక్క ఖజానాకి యజమానిగా అనుభవం చేసుకుంటుంది. సదా సర్వప్రాప్తుల యొక్క ఊయలలో ఊగుతూంటారు. సదా మనస్సులో తమ శ్రేష్ఠభాగ్యం యొక్క పాటలు పాడుతూంటారు. సదా ఆత్మికనషాలో ఉంటారు. అందువలన పాత ప్రపంచం యొక్క ఆకర్షణతో సహజంగానే అతీతంగా ఉంటారు. శ్రమ చేయవలసిన పని లేదు. శక్తిశాలి ఆత్మ యొక్క ప్రతీ కర్మ, మాట, స్వతహాగా మరియు సహజంగా సేవ చేస్తుంది. స్వపరివర్తన లేదా విశ్వపరివర్తన శక్తిశాలిగా ఉంటుంది. అందువలన సఫలత లభిస్తుంది అనే అనుభవం సదా ఉంటుంది. ఏ కార్యంలో అయినా ఏమి చేయము? ఏమవుతుంది? అని సంకల్పమాత్రంగా కూడా ఉండదు. సఫలతామాల సదా జీవితంలో ఉంటుంది. నేను విజయీని. విజయీమాలలోని ఆత్మను. విజయం నా జన్మసిద్ధాధికారం అనే అచంచల నిశ్చయం స్వతహాగా మరియు సదా ఉంటుంది. అర్థమయ్యిందా? ఇప్పుడు మిమ్మల్ని మీరు అడగండి "నేనెవరు?" అని. శక్తిశాలి ఆత్మలు తక్కువగా ఉన్నారు. ఇప్పుడేమి చేస్తారు? శక్తిశాలిగా అవ్వండి. సంగమయుగం యొక్క శ్రేష్ఠ సుఖాన్ని అనుభవం చేసుకోండి. అర్థమయ్యిందా? కేవలం తెలుసుకునేవారిగా కాదు. పొందేవారిగా అవ్వండి. మంచిది. మీ ఇంటికి వచ్చారా? లేక బాబా ఇంటికి వచ్చారా? చేరుకున్నారు కదా! అది చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. మీరు కూడా చాలా సంతోషిస్తున్నారు. ఈ సంతోషం సదా వెంట ఉండాలి. పిల్లల సంతోషంలో బాబాకు కూడా సంతోషం ఉంది. ఎక్కడెక్కడ నుండి సహించుకుని వచ్చారు. వేడి, చలి, ఆహారవ్యవహారాలు అన్నీ సహించుకుంటూ వచ్చారు. ఇసుక వర్షం కూడా కురిసింది. ఇవన్నీ పాత ప్రపంచంలో జరుగుతూనే ఉంటాయి. అయినా కానీ విశ్రాంతి లభిస్తుంది కదా! విశ్రాంతి తీసుకున్నారు కదా! మూడు అడుగులు కాకపోతే, రెండు అడుగులయినా స్థలం లభించింది కదా! అయినా కానీ మీ ఇల్లు లేక దాత యొక్క ఇల్లు బాగుంది అనిపిస్తుంది కదా! భక్తిమార్గంలోని యాత్రలకంటే మంచి స్థలం. ఛత్రఛాయలోకి వచ్చేసారు. ప్రేమ పాలనలోకి వచ్చేసారు. యజ్ఞం యొక్క శ్రేష్ఠభూమికి చేరుకోవటం, యజ్ఞ ప్రసాదానికి అధికారిగా అవ్వటం ఎంత గొప్ప విషయం? ఒక్కొక్క కణం అనేక రత్నాల విలువతో సమానం. ఇది అందరికి తెలుసు కదా! అక్కడయితే ప్రసాదం యొక్క ఒక్క కణం లభించటానికి దప్పికతో ఉంటారు. కానీ మీకు ఇక్కడ పొట్టనిండా బ్రహ్మాభోజనం లభిస్తుంది. అంటే ఎంత భాగ్యవంతులు? ఈ మార్గంలో బ్రహ్మాభోజనాన్ని తినాలి. అప్పుడు సదాకాలికంగా మనస్సు కూడా మహాన్‌గా అవుతుంది. సదా బాబా యొక్క స్నేహంలో ఉండే స్నేహీ ఆత్మలకు, ప్రతీ అడుగులో ఈశ్వరీయ కార్యం యొక్క సహయోగి ఆత్మలకు, సదా విజయానికి అధికారిగా అనుభవం చేసుకునే ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter

# పదమాపద భాగ్యశాలుల యొక్క గుర్తులు.....17-4-84

పదమాపద భాగ్యశాలులుగా తయారుచేసే బాప్‌దాదా తన యొక్క నిరంతర సేవాధారి పిల్లలతో మాట్లాడుతున్నారు :-

భాగ్యవిధాత బాబా భాగ్యవాన్ పిల్లలందరినీ చూస్తున్నారు. ప్రతి ఒక్క బ్రాహ్మణాత్మ భాగ్యవాన్ ఆత్మ. బ్రాహ్మణులుగా అవ్వటం అంటే భాగ్యవంతులుగా అవ్వటం. భగవంతుని వారిగా అవ్వటం అంటే భాగ్యవంతులుగా అవ్వటం. అందరూ భాగ్యవంతులే కానీ బాబా వారిగా అయిన తర్వాత బాబా ద్వారా ఏవైతే రకరకాల ఖజానాల యొక్క వారసత్వాన్ని పొందుతారో ఆ శ్రేష్ట వారసత్వం యొక్క అధికారాన్ని పొంది అధికారి జీవితంలో నడవటం లేదా లభించిన అధికారాన్ని సహజవిధి ద్వారా వృద్ధి చేసుకోవటంలో నెంబర్‌వారీగా అయిపోతున్నారు. కొంతమంది భాగ్యవంతులుగా ఉండిపోతున్నారు, కొంతమంది సౌభాగ్యవంతులుగా అయిపోతున్నారు. కొంతమంది వేలు, కొంతమంది లక్షలు, కొంతమంది పదమాపద భాగ్యవంతులుగా అయిపోతున్నారు. ఎందుకంటే ఖజానాను విధితో కార్యంలో ఉపయోగించటం అంటే వృద్ధిని పొందటం. స్వయాన్ని సంపన్నంగా చేసుకునే కార్యంలో ఉపయోగించినా, స్వయం యొక్క సంపన్నత ద్వారా ఇతరాత్మల సేవాకార్యంలో ఉపయోగించినా పెరుగుతుంది. వినాశిధనం ఖర్చు చేయటం ద్వారా తరిగిపోతుంది. అవినాశి ధనాన్ని ఖర్చు చేయటం ద్వారా కోటానుకోట్లు పెరుగుతుంది. అందువలనే ఖర్చు పెట్టండి మరియు తినండి అని అంటారు. ఎంతగా ఖర్చు పెడుతూ, తింటూ ఉంటారో అంతగా చక్రవర్తులకు కూడా చక్రవర్తి అయిన బాబా మరింత సంపన్నంగా తయారుచేస్తారు. అందువలనే లభించిన ఖజానా యొక్క భాగ్యాన్ని సేవార్ధం ఉపయోగిస్తారో వారు ముందుకు వెళ్తారు. పదమాపద భాగ్యవంతులు అంటే ప్రతి అడుగులో పద్మాల (కోట్లు) సంపాదన చేసుకునేవారు. మరియు ప్రతి సంకల్పం ద్వారా, కర్మ, సంపర్కం ద్వారా పద్మాలను పదమా సేవాధారిగా అయ్యి సేవలో ఉపయోగించేవారు. పదమాపద భాగ్యవంతులు సదా విశాలహృదయులుగా, అవినాశి, అఖండ, మహాదాని, సర్వప్రాప్తుల యొక్క సర్వఖజానాలను ఇచ్చే దాతగా ఉంటారు. సమయం లేదా ప్రోగ్రామ్‌ననుసరించి, సాధనాలననుసరించి సేవాధారిగా ఉండరు. అఖండ మహాదానిగా ఉంటారు. వాచా ద్వారా కాదు, మనసా మరియు కర్మణా ద్వారా సేవాధారిగా ఉంటారు. సంబంధ, సంపర్కాల ద్వారా ఏదోక విధి ద్వారా లెక్కలేనంత అఖండ ఖజానా యొక్క నిరంతర సేవాధారిగా ఉంటారు. రకరకాల రూపాలతో సేవ ఉంటుంది కానీ సేవ సదా నడుస్తూ ఉంటుంది. ఎలా అయితే నిరంతర యోగియో అలాగే నిరంతర సేవాధారులుగా ఉంటారు. నిరంతర సేవాధారి నిరంతరం సేవా ఫలాన్ని తింటూ మరియు తినిపిస్తూ ఉంటుంది. అంటే స్వయమే సదా ఫలాన్ని తింటూ ప్రత్యక్షఫల స్వరూపంగా అవుతుంది.

పదమాపద భాగ్యవాన్ ఆత్మ సదా పదమాసన నివాసి అంటే కమలపుష్ప స్థితి యొక్క అసన నివాసిగా, హద్దు యొక్క ఆకర్షణ మరియు హద్దు యొక్క ఫలాన్ని స్వీకరించటంలో అతీతంగా మరియు బాబాకి, బ్రాహ్మణ పరివారానికి మరియు విశ్వానికి ప్రియంగా ఉంటుంది. ఈవిధమైన శ్రేష్ట సేవాధారి ఆత్మకి సర్వాత్మలు సదా మనస్పూర్వక స్నేహమనే పుష్పాలు వేస్తారు. స్వయం బాప్‌దాదా కూడా ఆవిధమైన నిరంతర సేవాధారి పదమాపద భాగ్యవాన్ ఆత్మ పట్ల స్నేహమనే

Created by Universal Document Converter

పుష్పాలు వేస్తారు.పదమాపద భాగ్యవాన్ ఆత్మ సదా తన యొక్క మెరుస్తున్న భాగ్య సితార ద్వారా ఇతరాత్మలకు కూడా భాగ్యవంతులుగా అయ్యే వెలుగుని ఇస్తుంది,. బాప్‌దాదా ఇటువంటి భాగ్యవంతులైన పిల్లలను చూస్తున్నారు.దూరంగా ఉన్నా, సన్ముఖంగా ఉన్నా కానీ సదా బాబా యొక్క హృదయంలో నిండి ఉన్నారు.అందువలనే సమానం నుండి సమీపంగా ఉంటున్నారు. ఇప్పుడు మిమ్మల్ని మీరు అడగండి - నేను ఏవిధమైన భాగ్యవాన్ ఆత్మని! అని. మీకు మీరు తెలుసుకోగలరు కదా! ఇతరులు చెప్పటం ద్వారా అంగీకరించవచ్చు లేదా అంగీకరించకపోవచ్చు కానీ అందరు స్వయాన్ని నేనెవరు అనేది తెలుసుకుంటున్నారు. అర్ధమైందా! అయినప్పటికీ బాప్‌దాదా అంటున్నారు, భాగ్యహీనుల నుండి భాగ్యవంతులుగా అయితే అయ్యారు కదా! అనేక రకాలైన దు:ఖం, బాధల నుండి రక్షించుకున్నారు. స్వర్గానికి యజమాని అయితే అవుతారు. ఒకటి, స్వర్గంలోకి రావటం, రెండు, రాజ్యాధికారిగా అవ్వటం. వచ్చేవారిలో అందరు ఉంటారు కానీ ఎప్పుడు మరియు ఎక్కడ వస్తాను అనేది స్వయాన్ని అడగండి.బాప్‌దాదా యొక్క రిజిష్టర్‌లో అయితే స్వర్గంలోకి వచ్చేవారి జాబితాలో పేరు వచ్చేసింది. ప్రపంచం వారి కంటే మంచివారే కానీ చాలా మంచివారు కాదు.కనుక ఏం చేస్తారు? ఏ జోన్ మొదటి నెంబర్‌లోకి వస్తుంది! ప్రతి జోన్ యొక్క విశేషత ఎవరిది వారిదే.

పదమ ఆసనధారి పదమాపద భాగ్యవాన్ ఆత్మలకు, సదా ప్రతి సెకను, ప్రతి సంకల్పంలో నిరంతర సేవాధారులకు, సదా విశాలహృదయులుగా అయ్యి సర్వ ఖజానాలను ఇతరులకు ఇచ్చేవారికి, మాస్టర్ దాత, స్వయం యొక్క సంపన్నత ద్వారా ఇతరులను కూడా సంపన్నంగా చేసేవారికి, శ్రేష్ట భాగ్యం యొక్క అధికారులకు, సదా శ్రేష్ట రుజువును ఇచ్చే సుపుత్రులైన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## భావన గల ఆత్మకి లేదా జ్ఞానీ ఆత్మకి గల లక్షణాలు .... 19-4-84

శ్రేష్ట అధికారాన్ని ఇచ్చేవారు, విజయీరత్నాలుగా తయారుచేసే బాప్‌దాదా మాట్లాడుతున్నారు

ఈరోజు బాప్‌దాదా పిల్లలందరిని చూస్తున్నారు. ఏ పిల్లవాడు భావనతో బాబా దగ్గరికి చేరుకున్నాడు? ఏ పిల్లవాడు గ్రహించి పొందటానికి మరియు తయారవటానికి చేరుకున్నాడని. రెండు రకాలైన పిల్లలు బాబా దగ్గరకు చేరుకున్నారు. భావన కలవారు భావనకి ఫలంగా శక్తిననుసరించి సుఖం, శాంతి, జ్ఞానం లేదా శ్రమ యొక్క ఫలాన్ని పొంది దానిలోనే సంతోషం అయిపోతున్నారు. అయినా కానీ భక్తి యొక్క భావన మరియు ఇప్పుడు బాబా పరిచయంతో బాబా మరియు పరివారం పట్ల ఉండే భావనలో తేడా ఉంది. భక్తి యొక్క భావన అంధశ్రద్ధ యొక్క భావన. పరోక్షంగా కలుసుకునే భావన. అల్పకాలికంగా స్వార్ధ భావన. వర్తమాన సమయంలో జ్ఞానం ఆధారంగా ఉండే పిల్లల యొక్క భావన భక్తిమార్గం కంటే శ్రేష్టమైనది ఎందుకంటే పరోక్షంగా దేవాత్మల ద్వారా కాదు, ప్రత్యక్షంగా బాబాపట్ల భావన ఉంటుంది. గుర్తింపు ఉంది. కానీ భావనాపూర్వక గుర్తింపు మరియు జ్ఞానం ఆధారంగా ఉండే గుర్తింపులో తేడా ఉంటుంది. జ్ఞానం ద్వారా గుర్తించటం అంటే బాబా ఎవరు? ఎలాంటి వారో నేను కూడా అలాంటివాడినే అని.


Created by Universal Document Converter

విధిపూర్వకంగా తెలుసుకోవటం అంటే బాబా సమానంగా అవ్వటం. అందరూ తెలుసుకున్నారు. కానీ భావనాపూర్వకంలో మరియు జ్ఞానం యొక్క విధి పూర్వకంలో తేడా తెలుసుకోవాలి. అందువలన ఈ రోజు బాప్‌దాదా కొంతమంది పిల్లల యొక్క భావనని చూస్తున్నారు. భావన ద్వారా కూడా బాబాని గ్రహించటం ద్వారా వారసత్వాన్ని పొందుతున్నారు. కానీ సంపూర్ణ వారసత్వానికి అధికారి మరియు వారసత్వానికి అధికారిలో తేడా ఉఃటుంది. స్వర్గభాగ్యం లేదా జీవన్ముక్తి అధికారం భావన గలవారికి మరియు జ్ఞానీ ఆత్మలకి కూడా లభిస్తుంది. కానీ పదవిలో తేడా ఉంటుంది. బాబా అనే శబ్దం ఇద్దరూ అంటారు మరియు సంతోషంతో అంటారు. అందువలన బాబా అనటం మరియు అర్థం చేసుకున్న దానికి ఫలితంగా వారసత్వం అయితే లభిస్తుంది. జీవన్ముక్తికి అధికారానికి హక్కుదారిగా అయిపోతారు. కానీ అష్ట రత్నాలు, 108 విజయీ రత్నాలు, 16 వేలు మరలా 9 లక్షలు ఎంత తేడా వచ్చేసింది? మాల 16 వేలకి ఉంటుంది. మరియు 108కి కూడా ఉంటుంది. 108లో 8 విశేషం కదా! మాలలోని మణులుగా అయితే అందరూ అవుతారు. ఇద్దరినీ మణులు అనే అంటారు. 16 వేల మాలలోని మణి కూడా సంతోషంతో మరియు నాది అంటుంది. నా బాబా మరియు నా రాజ్యం అని. రాజ్య పదవిలో కూడా రాజ్యాధికారి మరియు రాజ్య భూమికి అధికారి మరియు రాజ్యభూమి యొక్క సంపర్కంలోకి వచ్చే అధికారులు ఉంటారు. తేడా ఉంది కదా! భావనగల ఆత్మకి మరియు జ్ఞానం కల ఆత్మకి ఇద్దరికీ నషా ఉంటుంది. చాలా మంచిగా ప్రభు ప్రియ విషయాలు వినిపిస్తారు. ప్రేమ స్వరూపంలో ప్రాపంచిక సంబంధాలు కూడా మర్చిపోతారు. నాకు ఒకే బాబా అనే సంలగ్నత యొక్క పాటలు కూడా పాడతారు. కానీ శక్తి రూపంగా ఉండరు. చాలా సంతోషంగా కనిపిస్తారు. కానీ కొంచెం మాయ యొక్క విఘ్నం రాగానే భావనగల ఆత్మలు తొందరగా భయపడిపోతారు. ఎందుకంటే జ్ఞానం యొక్క శక్తి తక్కువగా ఉంటుంది. ఇప్పుడిప్పుడే చాలా మజాలో ఉన్నట్లు కనిపిస్తారు. మరలా ఇప్పుడిప్పుడే మాయ యొక్క చిన్న యుద్ధానికి కూడా సంతోషం యొక్క పాటలకి బదులుగా ఏం చేయను? ఎలా చేయను? ఏమవుతుంది? ఎలా అవుతుంది? ఇలా ఎందుకు? ఏమిటి? అనే పాటలు పాడటంలో కూడా తక్కువగా ఉండరు. జ్ఞానీ ఆత్మలు సదా స్వయాన్ని బాబాతో పాటూ ఉండే మాస్టర్ సర్వశక్తివంతులుగా భావిస్తారు. అందువలన మాయని దాటేస్తారు. ఎందుకు, ఏమిటి అనే పాటలు పాడరు. భావనగల ఆత్మలు కేవలం ప్రేమ యొక్క శక్తితో ముందుకు వెళ్తూ ఉంటారు. మాయని ఎదుర్కొనేశక్తి ఉండదు. జ్ఞానీ ఆత్మ సమానంగా అయ్యే లక్ష్యంతో సర్వశక్తులని అనుభవం చేసుకుని ఎదుర్కొనగలదు. ఇప్పుడు మిమ్మల్ని మీరు అగడండి నేనెవరని. భావనగల ఆత్మలా లేక జ్ఞానీ ఆత్మలా? బాబా అయితే భావన గల ఆత్మలను చూసి కూడా సంతోషిస్తున్నారు. నా బాబా అని అనటానికి అయితే అధికారిగా అయిపోయారు కదా! మరియు అధికారాన్ని తీసుకోవటానికి కూడా హక్కుదారిగా అయిపోయారు. పూర్తిగా తీసుకోవాలా లేక కొంచెం తీసుకోవాలా? వారు పురుషార్థం అనుసరించి ఎంతగా జోలె నింపుకోవాలో అంతగా నింపుకోగలరు. భండారా తెరిచే ఉంటుంది. తాళం ఉండదు. ఎందుకంటే బాబా దయాసాగరుడు కదా! తరగదు. బేహద్‌గా ఉంటుంది. తీసుకునేవారే అలసిపోతారు. ఇచ్చేవారు అలసిపోరు. ఎందుకంటే వారి చేయవలసిన శ్రమ ఏముంటుంది? దృష్టి ఇచ్చారు మరియు అధికారం ఇచ్చారు. తీసుకునేవారికి కూడా శ్రమ ఉండదు. కేవలం సోమరితనం వల్ల పోగొట్టుకుంటున్నారు. పోగొట్టుకోవటం. పొందటం,

Created by Universal Document Converter

పోగొట్టుకోవటం. ఈ శ్రమతోనే అలసిపోతున్నారు. జాగ్రత్తగా, తెలివిగా ఉంటే సదా ప్రాప్తి స్వరూపులుగా ఉంటారు. ఎలాగైతే సత్యయుగంలో దాసీలు సదా ముందు, వెనుక సేవ కోసం వెంట ఉంటారో, అలాగే జ్ఞానీ ఆత్మలకి బాబా సమానశ్రేష్ఠ ఆత్మకి ఇప్పుడు కూడా సర్వశక్తులు, సర్వగుణాలు సేవాధారి రూపంలో సదా తోడుగా ఉంటాయి. ఏ శక్తి లేదా గుణాన్ని ఆహ్వానం చేసినా హాజరుగా ఉంటాయి. ఇటువంటి స్వరాజ్యాధికారులే విశ్వరాజ్యాధికారులుగా ఉంటారు. అంటే శ్రమ అనిపించదు కదా! ప్రతీ శక్తి, ప్రతీ గుణంతో సదా విజయీ కదా! అలా అనుభవం చేయిస్తున్నారా? డ్రామా వేసి చూపిస్తారు. రావణుడు తన వారితో సవాలు చేస్తాడు. బ్రాహ్మణాత్మ స్వరాజ్యాధికారి ఆత్మ తన శక్తులతో, గుణాలతో సవాలు చేస్తుంది. ఇటువంటి సేవాధారిగా అయ్యారా లేక సమయానుసారంగా శక్తులను కార్యంలో ఉపయోగించలేకపోతున్నారా? బలహీనరాజుని ఎవరూ గౌరవించరు. రాజుని ప్రజలు గౌరవించాలి. బలంగా ఉండే రాజు అందరినీ తన ఆజ్ఞానుసారంగా నడిపిస్తాడు. మరియు రాజ్యాన్ని పొందుతాడు. సహజాన్ని కష్టంగా చేసుకోవటం మరలా అలసిపోవటం సోమరితనానికి గుర్తు. పేరుకి రాజు. ఎవరూ అదుపులో ఉండరు. అలాంటివారిని ఏమంటారు? కొందరు అంటారు కదా 'నేను అనుకున్నాను సహనశక్తి కావాలి అని. కానీ తర్వాత జ్ఞాపకం వచ్చింది' అని. ఆ సమయంలో ఆలోచించినా కానీ సహనశక్తితో కార్యం చేయలేరు. దీని అర్థం ఏమిటంటే ఇప్పుడు పిలిస్తే రేపు వస్తుంది. అంటే అదుపులో ఉన్నట్లా? అలా అయిపోయింది అంటే మీ శక్తి అదుపులో లేనట్లు. సేవాధారి సమయానుసారం సేవ చేయకపోతే ఆ సేవాధారిని ఏమంటారు? అందువలన సదా స్వరాజ్యాధికారిగా అయ్యి సర్వశక్తులను, గుణాలను స్వయం పట్ల మరియు సర్వుల పట్ల సేవలో ఉపయోగించండి. అర్థమైందా? కేవలం భావం గలవారిగా అవ్వకండి. శక్తిశాలిగా అవ్వండి. మంచిది. రకరకాల ఆత్మల యొక్క కలయిక చూసి సంతోషిస్తున్నారు. మధువనం వారు ఎన్ని మేళాలను చేస్తున్నారు. ఎన్ని రకాల గ్రూపులు వస్తాయి. బాప్‌దాదా కూడా వెరైటీ పుష్పగుచ్ఛాన్ని చూసి హర్షిస్తున్నారు. శివుని పెళ్ళికి మహిమ ఉంది కదా అని చూస్తున్నారు కదా! బాబా బాబా అంటూ అందరూ వచ్చేసారు కదా! మధువనం అయితే చేరిపోయారు. ఇప్పుడు సంపూర్ణ గమ్యం చేరుకోవాలి.

సదా శ్రేష్ఠ అధికారాన్ని పొందేవారికి, విజయీ ఆత్మలకు, సదా అధికారంతో సర్వశక్తుల ద్వారా సేవ చేసేవారికి, శక్తిశాలి ఆత్మలకు, సదా రాజ్య సింహాసనాధికారిగా అయ్యే అధికారి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.



Created by Universal Document Converter

# విచిత్రమైన తండ్రి ద్వారా విచిత్రమైన చదువు మరియు విచిత్రమైన ప్రాప్తి......22-4-84

శ్రేష్ఠప్రాప్తికి అధికారిగా తయారుచేసేటువంటి సత్యమైన తండ్రి, సత్యమైన శిక్షకుడు జ్ఞానస్వరూప పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు ఆత్మికతండ్రి తన యొక్క ఆత్మిక పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. ఆత్మికతండ్రి ప్రతి ఒక్క ఆత్మను చూస్తున్నారు, ప్రతి ఒక్కరిలో ఎంత ఆత్మికశక్తి నిండి ఉంది అని. ప్రతి ఒక్క ఆత్మ ఎంత సంతోష స్వరూపంగా అయ్యింది అని. ఆత్మికతండ్రి అవినాశి సంతోషం యొక్క ఖజానా పిల్లలకు జన్మసిద్ధ అధికార రూపంలో ఇచ్చారు. కనుక ప్రతి ఒక్కరు తమ వారసత్వాన్ని, అధికారాన్ని ఎంత వరకు జీవితంలో పొందారు అనేది చూస్తున్నారు. ఖజానాలకు పిల్లల నుండి యజమానులుగా అయ్యారు. బాబా దాత, పిల్లలందరికీ పూర్తి అధికారం ఇస్తున్నారు. కానీ ప్రతి ఒక్క బిడ్డ తమతమ ధారణ యొక్క శక్తిననుసరించి అధికారిగా అవుతుంది. బాబాకి అయితే పిల్లలందరి వట్ల ఒకే శుభసంకల్పం ఉంది, ప్రతి ఆత్మ రూపి బిడ్డ సదా సర్వఖజానాలతో సంపన్నంగా, అనేక జన్మల కొరకు సంపూర్ణ వారసత్వానికి అధికారిగా అవ్వాలి అని. ఇలా ప్రాప్తిని పొందే ఉత్సాహ, ఉల్లాసాలలో ఉండే పిల్లలను చూసి బాప్‌దాదా కూడా హర్షిస్తున్నారు. ప్రతి ఒక్కరు చిన్నవారు, పెద్దవారు, పిల్లలు, యువకులు, వృద్ధులు, మధురాతి మధురమైన మాతలు, చదువుకున్నవారు లేదా చదువుకోనివారు, శరీరంతో నిర్బలంగా ఉన్నప్పటికీ ఆ ఆత్మలు ఎంత శక్తిశాలి! ఒకే పరమాత్మని యొక్క సంలగ్నత ఎంతగా ఉంది! మేము పరమాత్మ తండ్రిని తెలుసుకున్నాము అంటే అన్నీ తెలుసుకున్నాము అనే అనుభవం ఉంది. బాప్‌దాదా కూడా ఆవిధమైన ఆత్మలకు ఇదే వరదానం ఇస్తున్నారు - సంలగ్నతలో నిమగ్నమైన ఓ పిల్లలూ, సదా స్మృతిలో జీవిస్తూ ఉండండి,సుఖం, శాంతి యొక్క ప్రాప్తితో పాలింపబడుతూ ఉండండి, అవినాశి సంతోషమనే ఊయలలో ఊగుతూ ఉండండి మరియు విశ్వాత్మల రూపీ మీ ఆత్మిక సోదరులకు సుఖం, శాంతి యొక్క సమజ సాధనాన్ని చెప్తూ వారికి కూడా ఆత్మికతండ్రి యొక్క ఆత్మిక వారసత్వానికి అధికారిగా చేయండి. ఈ ఒక పాఠమే అందరికీ చదివించండి. మనమందరం ఆత్మలం, ఒకే తండ్రి వారము, ఒకే పరివారానికి చెందిన వారము, ఒకే ఇంటిలో ఉండేవారము, ఒకే సృష్టిరంగస్థలంపై పాత్రను అభినయించేవారము,సర్వాత్మలైన మనందరి యొక్క స్వధర్మం ఒకటే, శాంతి మరియు పవిత్రత అంతే ఈ పాఠం ద్వారా స్వపరివర్తన మరియు విశ్వపరివర్తన చేస్తున్నారు మరియు నిశ్చితం అవ్వవలసిందే. ఇది సహజమైన విషయం కదా! దీనిలో కష్టమేమీ లేదు. చదువుకోనివారు కూడా ఈ పాఠం ద్వారా జ్ఞానసాగరులుగా అయిపోయారు. ఎందుకంటే రచయిత బీజాన్ని తెలుసుకుని రచయిత ద్వారా రచనను స్వతహాగానే తెలుసుకుంటారు. అందరు జ్ఞానసాగరులుగా అయిపోయారు కదా! మొత్తం చదువుని రచయిత మరియు రచన యొక్క జ్ఞానాన్ని కేవలం మూడు మాటలలో చదువుకున్నారు. ఆత్మ, పరమాత్మ మరియు సృష్టిచక్రం. ఈ మూడు మాటల ద్వారా ఎలా తయారయ్యారు! ఏ సర్టిఫికెట్ లభించింది? బి.ఎ,ఎమ్.ఎ సర్టిఫికెట్ లభించలేదు. కానీ త్రికాలదర్శి, జ్ఞానస్వరూపులు అనే బిరుదులైతే లభించాయి కదా! మరియు ఏమి సంపాదన లభించింది? ఏమి లభించింది? సత్యమైన శిక్షకుని ద్వారా అవినాశిగా జన్మజన్మల ప్రాప్తి గ్యారంటీగా లభిస్తుంది.

Created by Universal Document Converter

అక్కడి టీచర్ అయితే సదా సంపాదిస్తూ ఉంటారు లేదా ధనవంతులుగా ఉంటారు అని గ్యారంటీ ఇవ్వటంలేదు, వారు కేవలం చదివించి యోగ్యంగా తయారుచేస్తారు. పిల్లలైన మీకు లేదా భగవంతుని విద్యార్థులకు శిక్షకుడైన తండ్రి ద్వారా, వర్తమానం ఆధారంగా 21 జన్మలు సత్య,త్రేతాయుగాలలో సదా సుఖం,శాంతి, సంపత్తి, ఆనందం, ప్రేమ, సుఖదాయి పరివారం లభించాల్సిందే. లభిస్తుంది అని కూడా కాదు, లభించాల్సిందే. ఇది గ్యారంటీ.ఎందుకంటే అవినాశి తండ్రి, అవినాశి శిక్షకుడు. కనుక అవినాశి ద్వారా ప్రాప్తి కూడా అవినాశిగా లభిస్తుంది. ఇదే సంతోషం యొక్క పాట పాడుతున్నారు కదా, మాకు సత్యమైన తండ్రి, సత్యమైన శిక్షకుని ద్వారా సర్వప్రాప్తుల యొక్క అధికారం లభించింది అని.దీనినే విచిత్ర చదువు, విచిత్ర విద్యార్థులు మరియు విచిత్ర చదువు లేదా విచిత్రమైన ప్రాప్తి అని అంటారు.ఎవరు ఎంతగా చదువుకున్నా కానీ ఈ విచిత్ర తండ్రిని మరియు శిక్షకుని యొక్క చదువుని లేదా వారసత్వాన్ని తెలుసుకోలేరు.చిత్రాన్ని కూడా తీయలేరు, ఇక ఎలా తెలుసుకుంటారు! ఇంత ఉన్నతోన్నతమైన తండ్రి శిక్షకుడు మరియు ఎక్కడ చదివిస్తున్నారు మరియు ఎవరిని చదివిస్తున్నారు! ఎంత సాధారణమైనవారు! మానవుల నుండి దేవతలుగా తయారుచేసేటువంటి, సదాకాలికంగా చరిత్రవంతులుగా తయారుచేసే చదువు మరియు చదువుకునేవారు ఎవరు? ఎవరినైతే ఎవరూ చదివించలేరో వారిని బాబా చదివిస్తున్నారు. ప్రపంచం చదివించేవారినే బాబా కూడా చదివిస్తే గొప్ప విషయం ఏముంటుంది! నిరాశావాదులను ఆశావాదులుగా చేస్తున్నారు.అసంభవాన్ని సంభవం చేయిస్తున్నారు. అందువలనే నీ గతి, మతి నీకే తెలుసు అనే మహిమ ఉంది. బాప్‌దాదా ఈవిధంగా నిరాశవాదుల నుండి ఆశావాదులుగా అయిన పిల్లలను చూసి సంతోషిస్తున్నారు.భలే వచ్చారు, బాబా ఇంటికి శృంగారమైన పిల్లలు వచ్చారు అని. మంచిది.

సదా స్వయాన్ని శ్రేష్టప్రాప్తికి అధికారిగా అనుభవం చేసుకునే శ్రేష్టాత్మలకు, ఒక జన్మలో అనేకజన్మల ప్రాప్తిని పొందే జ్ఞానస్వరూప పిల్లలకు, సదా ఒకే పాఠం చదువుకునే మరియు చదివించే శ్రేష్ట పిల్లలకు, సదా వరదాత బాబా యొక్క వరదానాలతో పాలింపబడే భాగ్యవాన్ ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## వర్తమాన బ్రాహ్మణజన్మ - వజ్రసమానమైనది.....24-4-84

శ్రేష్ట స్వమానంలో స్థితులు చేసేటువంటి, రాజ్యభాగ్యాధికారి పిల్లలతో మాట్లాడుతున్నారు

ఈరోజు బాప్‌దాదా తన యొక్క సర్వశ్రేష్ట పిల్లలను చూస్తున్నారు. విశ్వం యొక్క తమోగుణి అపవిత్ర ఆత్మల తేడాతో చూస్తే ఎంత శ్రేష్టాత్మలు! ప్రపంచంలో సర్వాత్మలు పిలిచేవారు, భ్రమించేవారు, అప్రాప్తి ఆత్మలు. ఎంతగా వినాశి సర్వప్రాప్తులు ఉన్నప్పటికీ కూడా ఏదోక అప్రాప్తి తప్పకుండా ఉంటుంది. బ్రాహ్మణపిల్లలైన మీకు, సర్వప్రాప్తుల దాత అయిన పిల్లలకు అప్రాప్తి వస్తువనేది ఏదీ ఉండదు. అల్పకాలిక సుఖ సాధనాలు, అల్పకాలిక వైభవాలు, అల్పకాలిక రాజ్యాధికారిగా లేనప్పటికీ కూడా గుడ్డిగవ్వ నుండి చక్రవర్తిగా ఉంటున్నారు. నిశ్చింతా చక్రవర్తులు. మాయాజీత్, ప్రకృతిజీత్ స్వరాజ్యధికారులు. సదా ఈశ్వరీయ పాలనలో పాలింపబడే సంతోషం

Created by Universal Document Converter

యొక్క ఊయలలో, అతీంద్రియ సుఖం యొక్క ఊయలలో ఊగేవారు. వినాశిధనవంతులకు బదులు అవినాశి ధనవంతులుగా ఉన్నారు. రత్నజడిత కిరీటం లేదు కానీ పరమాత్మ బాబా యొక్క శిరోకిరీటాలు. రత్నజడిత శృంగారం లేదు కానీ జ్ఞానరత్నాలతో, గుణాలరూపీ రత్నాలతో శృంగారంతో సదా శృంగారించబడి ఉన్నారు. ఎంత వినాశి సర్వశ్రేష్ఠ వజ్రాలైనా, ఎంత విలువైనవి అయినా కానీ ఒక్కొక్క జ్ఞానరత్నం, గుణరత్నం ముందు వాటి విలువ ఏముంటుంది? ఈ రత్నాల ముందు అవి రాడుతో సమానం. ఎందుకంటే వినాశి. మీరు స్వయం బాబా యొక్క కంఠహారంగా అయ్యారు. ప్రభు కంఠహారం ముందు 9 లక్షల మాల అనండి లేదా 9 కోట్ల మాల అనండి దాని ముందు ఎంత విలువైన మాల అయినా కానీ ఏమీ కాదు. 36 రకాల భోజనం కూడా బ్రహ్మాభోజనం ముందు తక్కువే. ఎందుకంటే స్వయంగా బాప్‌దాదాకి నైవేద్యం పెట్టి ఈ భోజనాన్ని పరమాత్మ ప్రసాదంగా తయారుచేసుకుంటున్నారు. ప్రసాదానికి ఈ అంతిమజన్మలో కూడా భక్తాత్మలు ఎంత విలువ ఇస్తారు? మీరు సాధారణ భోజనం తినటంలేదు, ప్రభు ప్రసాదాన్ని తింటున్నారు. ఒక్కొక్క గింజ కోటానుకోట్ల కంటే శ్రేష్ఠమైనది. ఇటువంటి సర్వశ్రేష్ఠాత్మలు. ఈవిధమైన ఆత్మిక శ్రేష్ఠనషా ఉంటుందా? నడుస్తూ,నడుస్తూ మీ శ్రేష్ఠతను మర్చిపోవటం లేదు కదా? స్వయాన్ని సాధారణంగా భావించటంలేదు కదా? కేవలం వినేవారు లేదా వినిపించేవారిగా అయితే లేరు కదా! స్వమానం కలిగిన వారిగా అయ్యారా? వినేవారు, వినిపించేవారైతే చాలా మంది ఉన్నారు. స్వమానంలో ఉండేవారు కోట్లలో కొద్దిమందే ఉన్నారు. మీరెవరు? అనేకమందిలో ఉన్నారా లేదా కోట్లలో కొద్దిమంది వారిలో ఉన్నారా! ప్రాప్తి సమయంలో సోమరిగా అయ్యేవారిని బాప్‌దాదా ఏ తెలివి గల పిల్లలు అని అంటారు? పొందిన భాగ్యాన్ని, లభించిన భాగ్యాన్ని అనుభవం చేసుకోలేదు అంటే ఇప్పుడు మహాన్ భాగ్యవంతులుగా కాకపోతే ఇంకెప్పుడు అవుతారు? ఈ శ్రేష్ఠప్రాప్తి యొక్క సంగమయుగంలో ప్రతి అడుగులో ఇదే సూక్తి సదా స్మృతి ఉంచుకోండి - ఇప్పుడు లేకున్నా మరెప్పుడు లేదు. అర్థమైందా! మంచిది.

తమ యొక్క శ్రేష్ఠ స్వమానంలో స్థితులై ఉండేవారికి, సర్వప్రాప్తుల యొక్క బండారా, సదా సంగమయుగీ శ్రేష్ఠ స్వరాజ్యం మరియు మహాన్ భాగ్యం యొక్క అధికారి ఆత్మలకు, సదా ఆత్మికనషా మరియు సంతోష స్వరూపంగా ఉండే ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## ఆత్మికవిచిత్ర మేళాలో సర్వఖజానాల యొక్క ప్రాప్తి.....26-4-84

సదా శ్రేష్ఠమతదాత శివబాబా తన యొక్క సుపుత్రులు, ఆజ్ఞాకారి పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా పిల్లల కలయిక యొక్క సంలగ్నతను చూస్తున్నారు. అందరు దూదూరాల నుండి ఎందువలన వచ్చారు? కలయిక జరుపుకునేటందుకు అంటే మేళాలోకి వచ్చారు. ఈ ఆత్మికమేళా విచిత్రమేళా. ఈ మేళా యొక్క కలయిక కూడా విచిత్రమైనది మరియు విచిత్ర ఆత్మలుత విచిత్ర తండ్రిని కలుసుకుంటున్నారు. ఇది సాగరుడు మరియు నదులు యొక్క మేళా.

Created by Universal Document Converter

ఈ మేళా ఒకసారి చేసుకోవటం ద్వారా అనేక సార్లు సర్వప్రాప్తులు పొందే మేళా. ఈ మేళాలో తెరిచిఉన్న బండారా, తెరిచి ఉన్న ఖజానాలు ఉంటాయి.ఎవరికి ఏ ఖజానా కావాలో, ఎంత కావాలో అంత ఖర్చు లేకుండా, అధికారంతో తీసుకోవచ్చు.ఈ మేళాలో భాగ్యవిధాత ద్వారా భాగ్యాన్ని పొందే లక్కీ లాటరీ కూడా ఉంది. ఎంతగా భాగ్యం యొక్క శ్రేష్టలాటరీ తీసుకోవాలంటే అంతగా తీసుకోవచ్చు. ఇప్పుడు లాటరీ తీసుకుంటే చివరి వస్తుంది అనేది లేదు.ఇప్పుడు ఏది కావాలంటే, ఎంతగా భాగ్యరేఖను ధృఢసంకల్పం ద్వారా గీసుకోవాలంటే అంతగా గీసుకోవచ్చు.సెకనులో లాటరీ తీసుకోవచ్చు.ఈ మేళాలో జన్మజన్మలకు రాజ్యపదవి యొక్క అధికారాన్ని తీసుకుంటారు అంటే ఈ మేళాలో రాజయోగి నుండి జన్మజన్మలకు విశ్వరాజుగా అవుతున్నారు.ఎంత ఉన్నతమైన ప్రాప్తి యొక్క సీట్ కావాటంలే అంత ఉన్నతమైన సీట్‌ని బుక్ చేసుకోగలరు. ఈ మేళాలో అందరికీ ఒక స్వర్ణిమ అవకాశం కూడా లభిస్తుంది. ఆ స్వర్ణిమ అవకాశం ఏమిటంటే - మనస్సుతో నాబాబా అనండి మరియు బాబా యొక్క హృదయ సింహాసనాధికారి అవ్వండి. ఈ మేళాలో ఒక విశేషమైన బహుమతి కూడా లభిస్తుంది, ఆ బహుమతి ఏమిటంటే, సుఖీ మరియు సంపన్నమైన చిన్న ప్రపంచం. ఆ చిన్న ప్రపంచం బాబాలోనే ఉంది. ఈ ప్రపంచంలో ఉండేవారు సదా ప్రాప్తుల యొక్క, సంతోషాల యొక్క అలౌకిక ఊయలలో ఊగుతూ ఉంటారు.ఈ ప్రపంచంలో ఉండేవారు సదా ఈ దేహం యొక్క మట్టి యొక్క మురికి నుండి అతీతంగా ఫరిస్తా అయ్యి ఎగిరేకళలో ఎగురుతూ ఉంటారు.సదా రత్నాలతో ఆడుకుంటూ రాతిబుద్ధికి మరియు రాడులకు అతీతంగా ఉంటారు.సదా పరమాత్మ యొక్క తోడుని అనుభవం చేసుకుంటారు.నీతోనే తింటాను, నీతోనే వింటాను, నీతోనే మాట్లాడతాను, నీతోనే సర్వసంబంధాల ప్రీతి యొక్క రీతిని నిలుపుకుంటాను, నీ శ్రీమతంపైనే, ఆజ్ఞపైనే ప్రతి అడుగు వేస్తాను. ఇవే ఉత్సాహ, ఉల్లాసాల యొక్క, సంతోషం యొక్క పాట పాడుతూ ఉంటారు. ఈవిధమైన ప్రపంచం ఈ కలయిక మేళాలో లభిస్తుంది. బాబా లభించారు, ప్రపంచం లభించింది. ఇది ఆవిధమైన శ్రేష్టమేళా. ఆవిధమైన మేళాలోకి వచ్చారు కదా! మేళాను చూస్తూ ఒకే ప్రాప్తిలో లీనమైపోయి ఇతర ప్రాప్తులను మర్చిపోయే విధంగా ఉండకూడదు.ఈ ఆత్మికమేళాలో సర్వప్రాప్తులను పొంది వెళ్ళాలి. చాలా లభించింది, అని దీనిలోనే సంతోషపడి వెళ్ళిపోకండి. పూర్తిగా పొంది వెళ్ళాలి. ఇప్పుడు కూడా పరిశీలన చేసుకోండి - మేళా యొక్క సర్వప్రాప్తులను పొందానా? అని. తెరిచి ఉన్న ఖజానా కనుక సంపన్నంగా అయ్యే వెళ్ళాలి. మరలా అక్కడికి వెళ్ళి ఇది కూడా చేయాలి అని అనకూడదు.ఎంత చేయాలో అంత చేయలేదు అనయితే అనరు కదా? ఈ మేళా యొక్క గొప్పతనం అర్థమైందా! మేళా జరుపుకోవటం అంటే మహాన్‌గా అవ్వటం. కేవలం రావటం మరియు వెళ్ళటం కాదు. కానీ సంపన్న ప్రాప్తిస్వరూపంగా అవ్వాలి.ఇలా మేళా జరుపుకున్నారా? నిమిత్త సేవాధారులు ఏమనుకుంటున్నారు? వృద్ధి విధిని కూడా మారుస్తుంది. వృద్ధి అవ్వటమనేది కూడా తప్పనిసరి మరియు ప్రతి విధిలో సంపన్నంగా మరియు సంతుష్టంగా ఉండటం కూడా తప్పనిసరి. ఇప్పుడైతే ఇంకా తండ్రి మరియు పిల్లల సంబంధంతో కలుసుకుంటున్నారు. సమీపంగా వస్తున్నారు తర్వాత కేవలం దర్శనమాత్రంగా ఉండిపోతారు. మంచిది. ఆత్మికమేళా జరుపుకునేవారికి, సర్వప్రాప్తుల యొక్క సంపూర్ణ అధికారాన్ని పొందేవారికి, సదా సుఖమయ, సంపన్న ప్రపంచాన్ని తమదిగా చేసుకునేవారికి, సదా ప్రాప్తుల యొక్క, సంతోషాల యొక్క పాట పాడేవారికి, ఇలా సదా శ్రేష్టమతంపై నడిచేవారికి, ఆజ్ఞాకారి,సుపుత్రులైన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter

# జ్ఞానసూర్యుని ఆత్మికసితారల యొక్క రకరకాలైన విశేషతలు .....29-4-84

జ్ఞానసూర్యుడు, జ్ఞానచంద్రుడు బాప్‌దాదా శక్తిననుసరించి మరియు శక్తిశాలి సితారలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు జ్ఞానసూర్యుడు, చంద్రుడు తన యొక్క రకరకాలైన సితారలను చూస్తున్నారు. కొంతమంది స్నేహ సితారలు, కొంతమంది విశేష సహయోగి సితారలు, కొంతమంది సహజయోగి సితారలు, కొంతమంది శ్రేష్టజ్ఞాని సితారలు, కొంతమంది విశేష సేవ యొక్క ఉత్సాహంలో ఉండే సితారలు. కొంతమంది శ్రమ యొక్క ఫలం తినే సితారలు, కొంతమంది సహజ సఫలతా సితారలు.ఇలా అందరు రకరకాల విశేషత కలిగిన సితారలు.జ్ఞానసూర్యుని ద్వారా సితారలందరికీ ఆత్మిక వెలుగు లభిస్తున్న కారణంగా అందరు మెరిసే సితారలుగా అయితే అయ్యారు కానీ ప్రతి సితార యొక్క మెరుపు యొక్క విశేషత రకరకాలుగా ఉంది. ఎలా అయితే రకరకాలైన స్థూల సితారలు గ్రహాల రూపంలో రకరకాలైన ఫలాల యొక్క అల్పకాలిక ఫలాలను ఇస్తాయో అలాగే జ్ఞానసూర్యుని ఆత్మిక సితారలకు కూడా సర్వాత్మలతో అవినాశి ప్రాప్తి యొక్క సంబంధం ఉంది. ఎలా అయితే స్వయం ఏ విశేషతతో సంపన్న సితారగా ఉంటారో అలా ఇతరులకు కూడా ఆ విధంగానే ఫలం యొక్క ప్రాప్తిని ఇచ్చేటందుకు నిమిత్తం అవుతారు.ఎంతగా స్వయం జ్ఞాన చంద్రునికి లేదా సూర్యునికి సమీపంగా ఉంటారో అంతగా ఇతరులను కూడా సమీప సంబంధంలోకి తీసుకువస్తారు. అంటే జ్ఞానసూర్యుని ద్వారా లభించిన విశేషతల ఆధారంగా ఇతరులను కూడా డైరెక్ట్ విశేషతల యొక్క శక్తి ఆధారంగా సమీపంగా తీసుకువచ్చారు కనుక వారికి డైరెక్ట్ జ్ఞానసూర్యుడు, జ్ఞాన చంద్రునితో సంబంధం ఏర్పడుతుంది. ఇంత శక్తిశాలి సితార కదా! ఒకవేళ స్వయం శక్తిశాలిగా, సమీపంగా లేకపోతే డైరెక్ట్ సంబంధాన్ని జోడింపచేయలేరు.దూరంగా ఉన్న కారణంగా ఆ సితారల విశేషతననుసరించి వారి ద్వారా ఎంత శక్తి, సంబంధ, సంపర్కాల ద్వారా ఏదైతే ప్రాప్తి లభిస్తుందో అంతగానే శక్తిననుసరించి పొందుతారు.డైరెక్ట్‌గా తీసుకునే శక్తి ఉండదు. అందువలనే ఎలా అయితే జ్ఞానసూర్యుడు ఉన్నతోన్నతమైనవారో అదేవిధంగా విశేష సితారలు కూడా ఉన్నతమైనవారు. అటువంటి ఉన్నతస్థితి యొక్క అనుభవం చేసుకోలేరు. శక్తిననుసరించి ప్రాప్తిని పొందుతారు.ఎటువంటి శక్తిశాలి స్థితి ఉండాలో దానిని అనుభవం చేసుకోలేరు.

అటువంటి ఆత్మలకు ఇదే మాట మనస్సు నుండి మరియు నోటి నుండి వస్తుంది, ఇది కావాలి కానీ లేదు, ఇలా తయారవ్వాలి కానీ తయారవ్వలేదు, ఇది చేయాలి కానీ చేయలేదు అని ఇటువంటి వారినే శక్తిననుసరించి చేసే ఆత్మలు అని అంటారు.సర్వశక్తివాన్ ఆత్మలు కాదు. అటువంటి ఆత్మలు స్వయం మరియు ఇతరుల యొక్క విఘ్నవినాశకులుగా కాలేరు.కొద్దిగా ముందుకి వెళ్తూ ఉంటారు మరియు విఘ్నం వస్తూ ఉంటుంది. ఒక విఘ్నం తొలగించుకుని, ధైర్యంలోకి వస్తారు, సంతోషంలోకి వస్తారు మరలా మరొక విఘ్నం వస్తుంది. జీవితం అంటే పురుషార్ధం యొక్క వరస స్పష్టంగా ఉండదు. ఆగిపోవటం, ముందుకి వెళ్ళటం ఈ విధితో ముందుకు వెళ్తూ ఉంటారు.మరియు ఇతరులను కూడా తీసుకువెళ్తూ ఉంటారు. ఇలా ఆగిపోవటం మరియు ముందుకు వెళ్ళటం కారణంగానే తీవ్రగతి యొక్క అనుభవం అవ్వదు.అప్పుడప్పుడు నడిచేకళ,


Created by Universal Document Converter

అప్పుడప్పుడు ఎక్కేకళ, అప్పుడప్పుడు ఎగిరేకళలో ఉంటారు. ఏకీరస శక్తిశాలి అనుభూతి ఉండదు. అప్పుడప్పుడు సమస్యగా, అప్పుడప్పుడు సమాధాన స్వరూపంగా అవుతారు. ఎందుకంటే శక్తిననుసరించి ఉంటారు. జ్ఞానసూర్యునితో సర్వశక్తులు గ్రహించే శక్తి ఉండదు. మధ్యలో ఏదోక తోడు తప్పని సరిగా కావాలి. వీరినే శక్తిననుసరించి నడిచే ఆత్మ అని అంటారు.

ఎలా అయితే ఇక్కడ ఉన్నతమైన పర్వతానికి ఎక్కేటప్పుడు, ఏ వాహనంపై వస్తున్నా, బస్సులో వస్తున్నా, కారులో వస్తున్నా ఇంజన్ శక్తిశాలిగా ఉంటే తీవ్రవేగంతో మరియు గాలి మరియు నీరు అవసరం లేకుండానే సరిగ్గా వెళ్ళిపోతారు. ఇంజన్ బలహీనంగా ఉంటే ఆగి నీరు లేదా గాలి యొక్క తోడుని తీసుకుంటారు.నాన్‌స్టాప్ (మధ్యలో ఎక్కడ ఆగకుండా)గా వెళ్ళలేరు. ఆగాల్సి ఉంటుంది. అలాగే శక్తిననుసరించి నడిచే ఆత్మలు ఎవరోకరి ఆత్మల యొక్క, వాతావరణం యొక్క, సాధనాల యొక్క ఆధారం లేకుండా ఒకే తీవ్రవేగంతో ఎగిరేకళ యొక్క గమ్యానికి చేరుకోలేరు. అప్పుడప్పుడు ఈరోజు సంతోషం తగ్గిపోయింది, ఈరోజు యోగం అంత శక్తిశాలిగా లేదు, ఈరోజు ఈ ధారణలో తెలివిగా ఉన్నప్పటికీ బలహీనంగా ఉన్నాను, ఈరోజు సేవ యొక్క ఉల్లాసం రావటంలేదు అని అంటారు. అంటే ఇలా అప్పుడప్పుడు గాలి కావాల్సి ఉంటుంది, అప్పుడప్పుడు నీరు కావాల్సి ఉంటుంది మరియు అప్పుడప్పుడు తోయాల్సి ఉంటుంది. వీరిని శక్తిశాలి అని అంటారా? నేను అధికారిని, అని తీసుకోవటంలో అధికారిగా ఉంటున్నారు ఎవరికంటే తక్కువ కాదు మరియు చేయటంలో ఏమంటున్నారు? మేము చిన్నవారము, ఇప్పుడు క్రొత్తవారము, పాత వారము కాదు. కొద్దిగానే సంపూర్ణంగా అయ్యాము, ఇప్పుడింకా సమయం ఉంది, అది పెద్దవారి దోషం, మాది కాదు మేమింకా నేర్చుకుంటున్నాము, నేర్చుకుంటాము అంటారు. అందరికీ అవకాశం ఇవ్వాలి అని కనుక మాకు కూడా ఈ అవకాశం లభించాలి, మాది కూడా వినాలి, ఇలా తీసుకోవటంలో మేము అంటున్నారు మరియు చేయటంలో పెద్దవారు ఎలా చేస్తే అలా అంటున్నారు. అధికారం తీసుకోవటంలో ఇప్పుడు అంటున్నారు మరియు చేయటంలో ఎప్పుడో అంటున్నారు. తీసుకోవటంలో పెద్దవారిగా అయిపోతున్నారు మరియు చేయటంలో చిన్నవారిగా అయిపోతున్నారు. ఇటువంటి వారినే శక్తిననుసరించి చేసే ఆత్మ అని అంటారు.

బాప్‌దాదా ఇటువంటి రమణీయకమైన ఆటను చూసి నవ్వుకుంటున్నారు. బాబా చాలా చతురమైనవాడు. పిల్లలు కూడా మాస్టర్ చతురులు కూడా తక్కువైన వారు కాదు. అందువలనే శక్తిననుసరించి ఉండే ఆత్మగా ఉండడానికి బదులు ఇప్పుడు మాస్టర్ సర్వశక్తివంతులుగా అవ్వండి. చేసేవారిగా అవ్వండి. స్వతహాగానే శక్తిశాలి కర్మకు, శుభభావన, శ్రేష్టకామనకు ఫలం లభిస్తుంది. సర్వప్రాప్తులు స్వయమే నీడలా మీ వెనుక వస్తాయి. కేవలం జ్ఞానసూర్యుని ద్వారా ప్రాప్తించిన శక్తుల యొక్క వెలుగులో నడిస్తే సర్వప్రాప్తుల రూపీ నీడ మీ వెనువెంటే వస్తుంది. అర్థమైందా! ఈరోజు శక్తిననుసరించి ఉన్న సితారల యొక్క మరియు శక్తిశాలి సితారల యొక్క మెరుపుని చూస్తున్నారు. మంచిది.

అందరు తీవ్రమైన వేగంతో పరుగు,పరుగున చేరుకున్నారు. బాబా ఇంటికి చేరుకున్నారు కనుక బాబా కూడా భలే వచ్చారు అని అంటున్నారు. ఎంత స్థానం ఉన్నా మీ ఇల్లే. ఇల్లు అనేది ఒక రోజులో పెరగదు కానీ సంఖ్య అయితే పెరిగింది కదా! కనుక సర్దుకోవల్సి ఉంటుంది.

Created by Universal Document Converter

స్థానాన్ని మరియు సమయాన్ని సమయానుసారం నడిపించాల్సి వస్తుంది. అందరు సర్దుకున్నారు కదా! అన్ని విషయాలలో వరస అయితే వస్తుంది. అయినప్పటికీ ఇప్పుడు కూడా చాలా, చాలా అదృష్టవంతులు. ఎందుకంటే పాండవభవనంలో లేదా ఏవైతే స్థానాలు ఉన్నాయో వాటి లోపలే సర్దుకున్నారు. బయటి వరకు వరస అయితే లేదు కదా! వృద్ధి కూడా అవుతుంది, వరస కూడా పెట్టాల్సి వస్తుంది. సదా ప్రతి విషయంలో సంతోషం యొక్క మజాలో ఉండండి. అయినప్పటికీ బాబా ఇంటిలో లభించినంతగా మనస్సుకి విశ్రాంతి ఇంకెక్కడ లభిస్తుంది! అందువలన సదా ప్రతి పరిస్థితిలో సంతుష్టంగా ఉండాలి, సంగమయుగీ వరదాని భూమి యొక్క మూడు అడుగుల భూమి కూడా సత్యయుగీ మహల్స్ కంటే కూడా శ్రేష్టమైనది. కూర్చోవటానికైతే స్థలం లభించింది ఇది కూడా చాలా శ్రేష్టమైనది. ఈ రోజే మరలా జ్ఞాపకం వస్తుంది. అయినప్పటికీ ఇప్పుడు దృష్టి మరియు టోలీ అయితే దొరుకుతుంది. మరలా ఇక దృష్టి మరియు టోలీ ఇచ్చేవారిగా అవ్వాల్సి ఉంటుంది. వృద్ధి అయితే అవుతుంది, ఇది కూడా సంతోషకరమైన విషయం కదా! ఏది లభించినా, ఎలా లభించినా అన్నింటిలో రాజీగా ఉండాలి. వృద్ధి అంటే కళ్యాణం.

కర్ణాటక వారు విశేషంగా ప్రియంగా అయ్యారు. మహారాష్ట్ర కూడా సదా సంఖ్యలో మహాన్‌గా ఉన్నారు. ఢిల్లీ వారు కూడా పరుగుపెట్టారు. భలే, వృద్ధిని పొందుతూ ఉండండి. యూ.పి వారు కూడా ఎవరి కంటే తక్కువ కాదు. ప్రతి స్థానానికి ఎవరి విశేషత వారికి ఉంది. అది మరలా చెప్తాను.

బాప్‌దాదా కూడా సాకారశరీరాన్ని ఆధారంగా తీసుకున్న కారణంగా సమయం యొక్క లెక్క పెట్టాల్సి వస్తుంది. ఎందుకంటే అద్దెకు తీసుకున్న శరీరం కదా! తనది కాదు కదా! శరీరానికి కూడా బాధ్యుడు బాప్‌దాదాయే అవుతారు. అందువలనే బేహద్ యజమాని కూడా హద్దులో బంధించబడుతున్నారు. అవ్యక్త వతనంలో బేహద్‌గా ఉంటుంది. ఇక్కడైతే నియమం, సమయం మరియు శరీరం యొక్క శక్తి అన్నింటినీ చూడాల్సి వస్తుంది. బేహద్‌లోకి రండి, కలయిక జరుపుకోండి. అక్కడ ఎవరు ఇప్పుడు రండి, ఇప్పుడు వెళ్ళిపోండి లేదా నెంబర్‌వారీగా రండి అని ఎవరు అనరు. పూర్తి ఆహ్వానం అంటే పూర్తి అధికారం ఉంటుంది. రెండు గంటలకు కావాలంటే రెండు గంటలకు రండి, నాలుగు గంటలకు కావాలంటే నాలుగు గంటలకు రండి. మంచిది.

సదా సర్వ శక్తిశాలి శ్రేష్టాత్మలకు, సదా జ్ఞానసూర్యునికి సమీపంగా మరియు సమానంగా ఉన్నత స్థితిలో స్థితులై ఉండే విశేషాత్మలకు, సదా ప్రతి కర్మ చేయటంలో మొదట నేను అనే ఉత్సాహ, ఉల్లాసాలలో ఉండే ధైర్యవంతులైన ఆత్మలకు, సదా సర్వులను శక్తిశాలి ఆత్మగా తయారుచేసేవారికి,సదా సమీప పిల్లలకు జ్ఞానసూర్యుడు, జ్ఞాన చంద్రుని యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter

# విస్తారంలో సారం యొక్క సుందరత.....1-5-84

సర్వులను సారస్వరూపంలో స్థితులు చేసేటువంటి బాప్‌దాదా శక్తిశాలి ఆత్మలతో మాట్లాడుతున్నారు :-

బాప్‌దాదా విస్తారాన్ని కూడా చూస్తున్నారు మరియు విస్తారంలో సారస్వరూప పిల్లలను కూడా చూస్తున్నారు. విస్తారమనేది ఈ ఈశ్వరీయ వృక్షం యొక్క శృంగారం మరియు సారస్వరూప పిల్లలు ఈ వృక్షం యొక్క ఫలస్వరూపులు. విస్తారమనేది సదా వైరైటీగా ఉంటుందా? మరియు వైరైటీ రూపం యొక్క వెలుగు సదా బావుంది. వైరైటీ వెలుగు అనేది వృక్షానికి శృంగారాన్నిస్తుంది కానీ సారస్వరూప ఫలం శక్తిశాలిగా ఉంటుంది. విస్తారాన్ని చూసి సదా సంతోషిస్తారు మరియు ఫలాన్ని చూసి శక్తిశాలిగా అయ్యే శుభ ఆశ పెట్టుకుంటారు. బాప్‌దాదా కూడా విస్తారం మధ్యలో సారాన్ని చూస్తున్నారు. విస్తారంలో సారం ఎంత సుందరంగా ఉంటుంది! ఇదైతే అందరికీ అనుభవమే. సారం యొక్క శాతంలో మరియు విస్తారం యొక్క శాతం రెండింటిలో ఎంత తేడా ఉంటుంది! ఇది కూడా తెలుసుకుంటున్నారు కదా! విస్తారం యొక్క విశేషత విస్తారానిదే మరియు విస్తారం కూడా అవసరం కానీ సారస్వరూప ఫలానికే విలువ ఉంటుంది. అందువలనే బాప్‌దాదా రెండింటినీ చూసి సంతోషిస్తున్నారు. విస్తారరూపి ఆకులంటే కూడా ఇష్టమే. పువ్వులంటే కూడా ఇష్టమే, ఫలాలంటే కూడా ఇష్టమే. అందువలనే బాప్‌దాదా కూడా పిల్లల సమానంగా సేవాధారి అయ్యి కలుసుకునేటందుకు రావాల్సి ఉంటుంది. ఎప్పటి వరకు సమానంగా అవ్వరో సాకార కలయికను జరుపుకోలేరు. విస్తార ఆత్మలైనా, సారస్వరూప ఆత్మలైనా ఇద్దరు బాబా వారిగా అయ్యారు అంటే పిల్లలుగా అయ్యారు అందువలన బాబాకి నెంబర్‌వారీ పిల్లలందరికీ భావనకు ఫలం ఇవ్వాల్సి ఉంటుంది. భక్తులకే భక్తికి ఫలంగా అల్పకాలిక ప్రాప్తి లభిస్తున్నప్పుడు, అధికారి పిల్లలకు ప్రాప్తి తప్పకుండా లభిస్తుంది.

ఈరోజు మరలి చెప్పేటందుకు రాలేదు, దూర, దూరాల నుండి వచ్చినవారిని కలుసుకునేటందుకు ప్రతిజ్ఞ నిలుపుకునేటందుకు వచ్చాను. కొందరు కేవలం ప్రేమతో కలుసుకుంటున్నారు, కొంతమంది జ్ఞానంతో కలుసుకుటున్నారు, కొంతమంది సమాన స్వరూపంతో కలుసుకుంటున్నారు. కానీ బాబా అయితే అందరినీ కలుసుకోవాల్సిందే. ఈరోజు అన్ని వైపుల నుండి వచ్చిన పిల్లల యొక్క విశేషతను చూస్తున్నారు. ఒకటి, ఢిల్లీ యొక్క విశేషతను చూస్తున్నారు. ఢిల్లీ సేవ యొక్క ఆదిస్థానం మరియు ఆదిలో కూడా సేవాధారులకు సేవ కొరకు యమునాతీరమే దొరికింది. యమునాతీరానికి వెళ్ళి సేవ చేసారు కదా! సేవా బీజం కూడా ఢిల్లీలో యమునాతీరంలోనే ప్రారంభమయ్యింది మరియు రాజ్యమహల్ కూడా యమునా తీరంలోనే ఉంటుంది. అందువలనే గోపీవల్లభుడు, గోప, గోపకులతో పాటు యమునా తీరానికి కూడా మహిమ ఉంది. బాప్‌దాదా స్థాపన యొక్క శక్తిశాలి పిల్లలను టి.వి లో చూస్తున్నారు. ఢిల్లీ వారి యొక్క విశేషత, వర్తమాన సమయంలో కూడా ఉంది మరియు భవిష్యత్తులో కూడా ఉంది. సేవకి పునాదిస్థానం మరియు రాజ్యానికి కూడా పునాది. పునాది స్థానం యొక్క నివాసీలు ఇంత శక్తిశాలిగా ఉన్నారు కదా! ఢిల్లీ వారిపై సదా శక్తిశాలిగా ఉండే బాధ్యత ఉంది. ఢిల్లీ నివాసి నిమిత్త ఆత్మలకు సదా ఈ బాధ్యతాకిరీటం పెట్టబడి ఉంది. ఎప్పుడు కిరీటం తీసేయటం లేదు కదా! ఢిల్లీ నివాసీయులు అంటే సదా బాధ్యతా


Created by Universal Document Converter

కిరీటధారులు. ఢిల్లీ వారి విశేషత అర్థమైందా! సదా ఈ విశేషతను కర్మలోకి తీసుకురావాలి. మంచిది. రెండు, కర్ణాటక వారు కూడా ప్రియమైనవారు. వారు భావన మరియు స్నేహం యొక్క నాటకాన్ని బాగా చూపిస్తున్నారు. ఒకవైపు అతి భావన మరియు అతి స్నేహి ఆత్మలు. రెండవవైపు, ప్రపంచంవారి లెక్కతో చదువుకున్నవారు, ప్రఖ్యాతమైనవారు కూడా కర్ణాటకాలో ఉన్నారు. కనుక భావన మరియు పదవి యొక్క అధికారం రెండూ ఉన్నాయి.అందువలనే కర్ణాటక నుండి ధ్వని ప్రతిధ్వనిస్తుంది. ఈ భూమి ధ్వనిని ప్రతిధ్వనింపచేసింది. ఎందుకంటే వి.ఐ.పిలు అయినప్పటికీ భావన మరియు శ్రద్ధ ఉన్నటువంటి భూమి కనుక నిర్మాణంగా ఉంది. అది సహజ సాధనంగా అవుతుంది. కర్ణాటక భూమి ఈ విశేషకార్యానికి నిమిత్తమై ఉంది. కేవలం మీ యొక్క ఈ విశేషతను భావన మరియు నిర్మాణం రెండింటినీ సేవలో వెంట ఉంచుకోండి. ఈ విశేషతను ఏ వాతారణంలో కూడా విడిచిపెట్టకండి. కర్ణాటక నావకి ఈ రెండు తెడ్డుల వంటివి. ఈ రెండింటినీ వెనువెంట ఉంచుకోవాలి. సేవాపునాది భూమి యొక్క విశేషత యొక్క సఫలతను చూపిస్తుంది. రెండింటి సమానత పేరుని ప్రసిద్ధం చేస్తుంది. మంచిది.

సదా స్వయాన్ని సారస్వరూపంగా అంటే ఫలస్వరూపంగా తయారుచేసుకునేవారికి, సదా సారస్వరూపంలో స్థితులై ఇతరులను కూడా సారస్థితిలో స్థితులు చేసేవారికి, సదా శక్తిశాలి ఆత్మ, శక్తిశాలి స్మృతిస్వరూప, శక్తిశాలి సేవాధారులు, ఇలా సమాన స్వరూపంగా అయ్యి కలయిక జరుపుకునే శ్రేష్టాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## పరమాత్మ యొక్క అన్నింటికంటే మొదటి శ్రేష్టరచన - బ్రాహ్మణులు......3-5-84

మనోభిరాముడైన బాప్‌దాదా తన యొక్క బ్రాహ్మణ పిల్లలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు రచయిత బాబా తన యొక్క రచనను, దానిలో కూడా మొదటి రచన అయిన బ్రాహ్మణపిల్లలను చూస్తున్నారు.అందరికంటే మొదటి శ్రేష్టరచన బ్రాహ్మణ శ్రేష్టాత్మలైన మీరే అందువలనే అన్ని రచనల కంటే ప్రియమైనవారు. బ్రహ్మ ద్వారా ఉన్నతోన్నతమైన రచన ముఖవంశావళి మహానాత్మలు, బ్రాహ్మణాత్మలు.దేవతల కంటే కూడా శ్రేష్టంగా బ్రాహ్మణాత్మలే మహిమ చేయబడ్డారు.బ్రాహ్మణులే ఫరిస్తా నుండి దేవతగా అవుతారు కానీ బ్రాహ్మణజీవితం ఆదిపిత ద్వారా సంగమయుగీ ఆదిజీవితం. ఆది సంగమయుగీవాసి జ్ఞానస్వరూప త్రికాలదర్శి, త్రినేత్రి బ్రాహ్మణాత్మలు.సాకార స్వరూపంలో సాకారసృష్టిపై ఆత్మ మరియు పరమాత్మల కలయిక మరియు సర్వసంబంధాల ప్రీతి యొక్క రీతి యొక్క అనుభవం, పరమాత్మ అవినాశి ఖజానాలకు అధికారి సాకార స్వరూపంలో బ్రాహ్మణులకే లభిస్తుంది. ఈ పాట కూడా బ్రాహ్మణులదే, మేము చూసాము, మేము పొందాము బ్రహ్మ ద్వారా శివబాబాని అని.ఇది దేవతాజీవితం యొక్క పాట కాదు. సాకారసృష్టిలో ఈ సాకారి నేత్రాల ద్వారా ఇద్దరి తండ్రులను చూడటం, వారితో కలిసి తినటం, త్రాగటం, నడవటం, మాట్లాడటం, వినటం, ప్రతి చరిత్రను అనుభవం చేసుకోవటం, విచిత్రుడుని చిత్రంలో చూడటం ఈ శ్రేష్టభాగ్యాలన్నీ బ్రాహ్మణజీవితానివే.


Created by Universal Document Converter

బ్రాహ్మణులే అంటారు - మేము భగవంతుడిని తండ్రి రూపంలో చూసాము, తల్లి, స్నేహితుడు, బంధువు, ప్రియుడు స్వరూపంలో చూసాము అని. ఋషులు, మునులు, తపస్వీలు, విద్వాన ఆచార్యులు, శాస్త్రీలు కేవలం మహిమను పాడుతూనే ఉండిపోయారు. దర్శనం యొక్క అభిలాషిగానే ఉండిపోయారు. ఎప్పుడు వస్తారు, ఎప్పుడు కలుసుకుంటారు అని. ఈ నిరీక్షణలో జన్మజన్మల నుండి చక్రంలో తిరుగుతూ ఉన్నారు కానీ బ్రాహ్మణాత్మలు నషాతో, నిశ్చయంతో, సంతోషంతో, మనస్సుతో మా తండ్రి ఇప్పుడు లభించారు అని అంటున్నారు. వారు తహతహలాడేవారు మరియు మీరు కలయిక జరుపుకునేవారు. బ్రాహ్మణజీవితం అంటే సర్వ అవినాశి లెక్కలేనంత, స్థిరమైన, అచంచలమైన, సర్వప్రాప్తి స్వరూప జీవితం. బ్రాహ్మణజీవితం ఈ కల్పవృక్షం యొక్క పునాది, వేరు. బ్రాహ్మణజీవితం ఆధారంగనే ఈ వృక్షం వృద్ధిని పొందుతుంది. బ్రాహ్మణజీవితం యొక్క వేర్ల ద్వారానే అన్ని రకాలైన ఆత్మల బీజం ద్వారా ముక్తి, జీవన్ముక్తి ప్రాప్తి యొక్క నీరు లభిస్తుంది. బ్రాహ్మణజీవితం ఆధారంగానే ఈ కొమ్మలు, రెమ్మలు విస్తారాన్ని పొందుతాయి. కనుక బ్రాహ్మణాత్మలు అన్ని రకాలైన వంశావళికి పూర్వీకులు. బ్రాహ్మణాత్మలు విశ్వం యొక్క సర్వశ్రేష్టకార్యం యొక్క, నిర్మాణం యొక్క ముహూర్తం చేసేవారు. బ్రాహ్మణాత్మలే అశ్వమేధ రాజస్వ యజ్ఞం, జ్ఞానయజ్ఞం రచించే శ్రేష్టాత్మలు. బ్రాహ్మణాత్మలు ప్రతి ఆత్మ యొక్క 84 జన్మల యొక్క జన్మపత్రం తెలిసినవారు. ప్రతి ఆత్మ యొక్క శ్రేష్టభాగ్యం యొక్క రేఖను విధాత ద్వారా శ్రేష్టంగా తయారుచేసేవారు. బ్రాహ్మణాత్మలు మహాన్ యాత్ర అయిన ముక్తి, జీవన్ముక్తి యొక్క యాత్ర చేయించటానికి నిమిత్తులు. బ్రాహ్మణాత్మలు సర్వాత్మల యొక్క సామూహిక నిశ్చితార్థం బాబాతో చేయించేవారు. పరమాత్మ చేతిలో చేయిని బంధింపచేసేవారు. బ్రాహ్మణాత్మలు జన్మజన్మల కొరకు పవిత్రత యొక్క బంధనలో బంధింపచేసేవారు. అమరకథను వినిపించి అమరంగా తయారుచేసేవారు. అర్థమైందా! ఎంత గొప్పవారో మరియు ఎంత బాధ్యతాధారి ఆత్మలో! పూర్వీకులు. పూర్వీకులు ఎలా ఉంటే అలాంటి వంశావళి తయారవుతుంది. సాధారణమైనవారు కాదు. పరివారం యొక్క బాధ్యత లేదా ఏదోక సేవాస్థానం యొక్క బాధ్యత ఇలా హద్దు యొక్క బాధ్యతాధారులు కాదు. విశ్వాత్మలకు ఆధారమూర్తులు, ఉద్ధారమూర్తులు. ప్రతి బ్రాహ్మణాత్మపై బేహద్ బాధ్యత ఉంది. ఒకవేళ బేహద్ బాధ్యతను నిలుపుకోవటంలేదు, మీ లౌకిక కుటుంబం లేదా అలౌకిక కుటుంబంలోనే అప్పుడప్పుడు ఎగిరేకళ, అప్పుడప్పుడు ఎక్కేకళ, అప్పుడప్పుడు నడిచేకళ, అప్పుడప్పుడు ఆగిపోయేకళ ఇలా ఈ పిల్లిమొగ్గల ఆటలోనే సమయం ఉపయోగిస్తే, వారు బ్రాహ్మణులు కాదు కానీ క్షత్రియులు. పురుషార్థమనే బాణంలో ఇది చేస్తాము, ఇలా చేస్తాము, అనే బాణపు పుల్లలను వేస్తూ ఉంటారు. బాణపు పుల్లలు వేయటంలో మరియు లక్ష్యానికి గురి పెట్టటంలో తేడా ఉంది. సంపూర్ణగమ్యం సదా బుద్ధిలోనే ఉంటుంది. సెకను సంకల్పంతో విజయీగా అవుతారు. బాప్‌దాదా బ్రాహ్మణపిల్లలు మరియు క్షత్రియపిల్లలు ఇద్దరి ఆటను చూస్తూ ఉంటారు. బ్రాహ్మణుల విజయం యొక్క ఆట మరియు క్షత్రియుల బాణపు పుల్లల బరువుని ఎత్తే ఆటను చూస్తూ ఉంటారు. ప్రతి సమయం పురుషార్థంలో శ్రమ అనే బాణాలు ఉంటాయి. ఒక సమస్యకు సమాధానం చేస్తూనే రెండవ సమస్య ఎదురుగా నిల్చుంటుంది. బ్రాహ్మణులు సమాధాన స్వరూపులు. క్షత్రియులు మాటిమాటికి సమస్యను సమాధానం చేయటంలోనే నిమగ్నమై ఉంటారు. ఎలా అయితే సాకారరూపంలో నవ్వు వచ్చే కథ చెప్పేవారు కదా! క్షత్రియులు ఏమి చేస్తున్నారు!


Created by Universal Document Converter

దీనికి కథ ఉంది కదా- ఎలుకని తొలగిస్తే పిల్లి వస్తుంది. ఈరోజు ధనం యొక్క సమస్య, రేపు మనస్సు యొక్క సమస్య, ఎల్లుండి తనువు, సంబంధ, సంపర్కాల సమస్య ఇలా శ్రమలోనే నిమగ్నమై ఉంటున్నారు.సదా ఏదోక ఫిర్యాదు తప్పనిసరిగా ఉంటుంది. స్వయానిదైనా, ఇతరులదైనా ఉంటుంది. బాప్‌దాదా ఇలా సమయానుసారం ఏదోక శ్రమలో నిమగ్నమై ఉంగే పిల్లలను చూసి దయాళు, కృపాళు రూపంతో చూసి దయ చూపిస్తున్నారు.

సంగమయుగం, బ్రాహ్మణజీవితం మనోభిరాముని యొక్క హృదయంలో విశ్రాంతి తీసుకునే సమయం.హృదయంలో విశ్రాంతిగా ఉండండి. బ్రహ్మాభోజనం తినండి, జ్ఞానామృతాన్ని త్రాగండి. శక్తిశాలి సేవ చేయండి మరియు విశ్రాంతిగా ఆనందంగా హృదయసింహాసనంలో ఉండండి. ఎందుకు అలజడి అవుతారు! ఓ రామ్ అనటంలేదు. ఓ బాబా లేదా ఓ దాదీ, దీదీ అంటున్నారు కదా! ఓ బాబా, ఓ దాదీ,దీదీ కొంచెం వినండి అంటున్నారు. కొంచెం చేయండి అంటున్నారు. ఇదే హైరానా (అలజడి) అవ్వటం. విశ్రాంతిగా ఉండే యుగం. ఆత్మిక ఆనందంలో ఉండండి. ఆత్మిక ఆనందంలో ఈ సౌభాగ్య ఘడియలను గడపండి. వినాశి ఆనందాలు కాదు. నాట్యం చేయండి, పాడండి, వాడిపోకండి. పరమాత్మతో మజా పొందే సమయం ఇది ఇప్పుడు జరుపుకోకపోతే మరెప్పుడు జరుపుకుంటారు! ఆత్మిక గౌరవంలో కూర్చోండి. అలజడి ఎందుకు అవుతున్నారు? చిన్న చీమకు అలజడి అయిపోతున్నారు ఇది చూసి బాప్‌దాదాకి ఆశ్చర్యమనిపిస్తుంది. ఎందుకంటే గౌరవం నుండి తొలగిపోతున్నారు కనుకనే చీమ బుద్ధి వరకు వెళ్ళిపోతుంది. బుద్ధియోగాన్ని విచిలితం చేస్తుంది. ఎలా అయితే స్థూలమైన శరీరంలో కూడా చీమ కుడితే శరీరం చలిస్తుంది, విచలితం అవుతుంది కదా! అలాగే బుద్ధిని విచలితం చేస్తుంది. చీమ ఏనుగు చెవిలోకి వెళ్ళి ఏనుగుని మూర్ఛితం చేసేస్తుంది కదా! అలాగే బ్రాహ్మణాత్మలు మూర్ఛితులుగా అయిపోయి క్షత్రియులుగా అయిపోతున్నారు. ఏమి ఆట ఆడుతున్నారో అర్ధమైందా! క్షత్రియులుగా అవ్వకూడదు. అలా అయితే త్రేతాయుగీ రాజధాని లభిస్తుంది. సత్యయుగీ దేవతలు తిని,త్రాగగా మిగిలినవి క్షత్రియులకు త్రేతాయుగంలో లభిస్తాయి.కర్మ యొక్క పొలంలో మొదటి పంట బ్రాహ్మణుల నుండి దేవతలుగా అయ్యేవారికే లభిస్తుంది మరియు రెండవ పంట క్షత్రియులకు లభిస్తుంది. పొలంలో మొదటి పంట యొక్క రుచికి మరియు రెండవ పంటలో రుచి ఎలా ఉంటుందో తెలుసు కదా! మంచిది.

మహారాష్ట్ర మరియు యు.పి జోన్. మహారాష్ట్రకు విశేషత ఉంది. ఎలా అయితే మహారాష్ట్ర అని పేరో అలాగే మహానాత్మల యొక్క సుందర పుష్పగుచ్ఛాన్ని బాప్‌దాదాకి అర్పణ చేస్తారు. మహారాష్ట్ర యొక్క రాజధాని సుందరమైనది మరియు సంపన్నమైనది. కనుక హహారాష్ట్ర వారు ఈవిధమైన సంపన్న ప్రసిద్ధమైన ఆత్మలను సంపర్కంలోకి తీసుకురావాలి. అందువలనే మహానాత్మగా తయారుచేసి సుందరమైన పుష్పగుచ్ఛాన్ని బాబా ఎదురుగా తీసుకురావాలి అని చెప్పాను. ఇప్పుడు అంతిమ సమయంలో ఈ ధనవంతుల పాత్ర కూడా ఉంటుంది. సంబంధంలో ఉండరు కానీ సంపర్కం యొక్క పాత్ర ఉంటుంది.

యు.పిలో దేశ, విదేశాలో ప్రసిద్ధమైన అద్భుతమైన ప్రపంచ యొక్క తాజ్‌మహల్ ఉంది కదా! ఎలా అయితే యు.పిలో ప్రపంచంలో అద్భుతమైన వస్తువు ఉందో అలాగే యు.పి వారు సేవలో అద్భుతమైన ప్రత్యక్షఫలాన్ని చూపించాలి.దేశ,విదేశాలలో బ్రాహ్మణ ప్రపంచంలో

Created by Universal Document Converter

ప్రసిద్ధమైనవారిగా అవ్వాలి, వీరు చాలా అద్భుతమైన పని చేసారు, మొత్తం ప్రపంచంలో అద్భుతమైనవారు అని. ఈవిధమైన అద్భుతమైన పని చేయాలి. గీతాపాఠశాలలు ఉన్నాయి, సేవాకేంద్రాలు ఉన్నాయంటే ఇది అద్భుతమేమీ కాదు. ఇప్పటి వరకు ఎవరు చేయనిది చేసి చూపించాలి అప్పుడే అద్భుతం అని అంటారు. అర్ధమైందా! విదేశీయులు కూడా ఇప్పుడు హాజరయ్యారు. విదేశీయులు విదేశం యొక్క సాధనాల ద్వారా విశ్వంలో ఇద్దరి తండ్రులను ప్రత్యక్షం చేస్తారు. విదేశీయులు ఏమి చేయాలో అర్ధమైందా! చివరికి ఈరోజు కూడా వస్తుంది – హెలికాప్టర్ కూడా దిగుతుంది. అన్ని సాధనాలు మీ కోసమే తయారవుతున్నాయి. ఎలా అయితే సత్యయుగంలో విమానాల వరుస ఉంటుంది కదా! ఇప్పుడు ఇక్కడ జీప్‌లు మరియు బస్సుల యొక్క వరుస ఉంటుంది చివరికి విమానాల వరుస కూడా ఉంటుంది. అందరు భయపడి పారిపోతారు మరియు అన్నీ మీకు ఇచ్చేసి వెళ్ళిపోతారు. వారు భయపడతారు మరియు మీరు ఎగిరిపోతారు. మీకైతే చనిపోతామనే భయం లేదు కదా! మొదటే చనిపోయారు. పాకిస్తాన్‌లో ఉదాహరణ చూసారు కదా– అన్ని తాళాలు ఇచ్చేసి వెళ్ళిపోయారు. అన్ని తాళాలు మీకు లభించాల్సిందే.కేవలం వాటిని సంభాళించాలి. మంచిది.

సర్వ బ్రాహ్మణజీవితం యొక్క సర్వ విశేషతలను జీవితంలోకి తీసుకువచ్చేవారికి, సదా మనోభిరాముడైన బాబా యొక్క హృదయసింహాసనంలో ఆత్మిక ఆనందంలో, ఆత్మిక విశ్రాంతి తీసుకునేవారికి, స్థూలమైన విశ్రాంతి తీసుకోకూడదు. సదా సంగమయుగం యొక్క శ్రేష్ఠగౌరవంలో ఉండేవారికి, శ్రమ నుండి ప్రేమ యొక్క జీవితంలో లవలీనమై ఉండేవారికి, శ్రేష్ఠబ్రాహ్మణాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సమానత పెట్టుకోవటం ద్వారా ఆశీర్వాదాల ప్రాప్తి ....7-5-84

ప్రేమ సాగరుడు, ఆనంద సాగరుడు అయిన శివబాబా పదమాపద భాగ్యశాలి పిల్లలతో అన్నారు :-

ఈరోజు ప్రేమ సాగరుడు అయిన బాబా స్మృతి స్వరూప పిల్లల ప్రేమ మరియు స్మృతి యొక్క బదులు ఇచ్చేటందుకు ఈ ప్రేమ సభలోకి వచ్చారు. ఆత్మిక ప్రేమ యొక్క ఈ సభ ఆత్మిక సంబంధం యొక్క కలయిక జరుపుకునే సభ. కల్పమంతటిలో దీనిని ఇప్పుడే అనుభవం చేసుకుంటారు. ఈ ఒక్క జన్మలో తప్ప మరెప్పుడూ కూడా ఈ ఆత్మిక తండ్రి యొక్క ఆత్మిక ప్రేమ లభించదు. ఈ ఆత్మిక ప్రేమ ఆత్మలకు సత్యమైన విశ్రాంతిని ఇస్తుంది, సత్యమైన మార్గాన్ని చూపిస్తుంది. సత్యమైన సర్వ ప్రాప్తులను ఇస్తుంది. ఈ సాకార సృష్టిలో ఈ జన్మలో ఇటువంటి సహజ విధి ద్వారా ఆత్మ మరియు పరమాత్మల ఆత్మిక మిలనం ఎదురుగా జరుగుతుంది అని ఎప్పుడైనా సంకల్పంలోనైనా వచ్చిందా? చాలా ఉన్నతోన్నత తేజోమయుడు అని బాబా గురించి విన్నారు మరియు అటువంటి ఉన్నతోన్నత పరమాత్మను కలుసుకునే విధి చాలా కష్టం, చాలా అభ్యాసం ఉంటేనే జరుగుతుంది అని అనుకుంటూ అనుకుంటూ నిరాశపరులు అయిపోయారు. కానీ బాబా తన పిల్లలను నిరాశపరులు నుండి ఆశాపరులుగా చేశారు. బలహీనంగా ఉన్న


Created by Universal Document Converter

పిల్లలను బలశాలులుగా చేశారు. ఎప్పుడు లభిస్తారు అనేదానికి ఇప్పుడే లభిస్తారు అని అనుభవం చేయించారు. ఆస్తికంతటికీ అధికారిగా చేసేశారు. అధికారి ఆత్మలైన మీకు మీ అధికారం గురించి తెలుసు కదా! బాగా తెలుసుకున్నారా లేక తెలుసుకోవాలా?

ఈరోజు బాప్‌దాదా పిల్లలను చూసి ఆత్మిక సంభాషణ చేసుకుంటున్నారు - పిల్లలందరికీ నిశ్చయం కూడా సదా ఉంటుంది, ప్రేమ కూడా ఉంది, స్మృతి చేయాలనే సంలగ్నత కూడా ఉంది, సేవ యొక్క ఉల్లాసం కూడా ఉంది, లక్ష్యం కూడా శ్రేష్ఠంగా ఉంది, ఏవిధంగా అవుతారు అని ఎవరిని అడిగినా కానీ లక్ష్మీ నారాయణులుగా అవుతాం అని అందరూ అంటారు. సీతారాములుగా అవుతాం అని ఎవరూ అనరు. 16108 మాలలోకి రావటం కూడా మనస్సుకి ఇష్టం ఉండదు. 108 మాలలోని మణులుగానే అవుతాం అని అంటారు. అందరికీ ఇదే ఉల్లాసం ఉంటుంది. సేవలో, చదువులో ప్రతి ఒక్కరు స్వయాన్ని ఎవరితోనూ తక్కువగా భావించరు. అయినా కానీ ఏకీరస స్థితి, సదా ఎగిరే కళ యొక్క అనుభూతి, సదా ఒకనిలోనే లీనమయ్యే స్థితి, దేహం మరియు దేహం యొక్క అల్పకాలిక ప్రాప్తులతో సదా అతీతంగా, వినాశి తెలివిని మర్చిపోయే స్థితిలో సదా ఉండటంలో నెంబరువారీగా అవుతున్నారు. దీనికి కారణం ఏమిటి చూశారు? కారణం ఒకే మాట.

అన్నీ తెలుసు మరియు అన్నీ అందరికీ లభించాయి కూడా, విధి యొక్క జ్ఞానం కూడా ఉంది, సిద్ధి యొక్క జ్ఞానం కూడా ఉంది. కర్మ మరియు ఫలం రెండింటి జ్ఞానం ఉంది. కానీ సదా సమానతలో ఉండటం రావటం లేదు. సమానత అనే ఈశ్వరీయ నీతిని సమయానికి నిలుపుకోవటం రావటం లేదు. అందువలన ప్రతి సంకల్పంలో, ప్రతి కర్మలో బాప్‌దాదా లేదా శ్రేష్ఠ ఆత్మల యొక్క శ్రేష్ఠ ఆశీర్వాదాలు ప్రాప్తించటం లేదు. శ్రమ చేయవలసి వస్తుంది. సహజ సఫలత అనుభవం అవ్వటం లేదు. ఏ విషయం యొక్క సమానత మర్చిపోతున్నారు? 1. స్మృతి మరియు సేవ. స్మృతిలో ఉంటూ సేవ చేయాలి - ఇదే స్మృతి మరియు సేవ యొక్క సమానత. కానీ సేవలో ఉంటూ సమయం అనుసరించి స్మృతి చేయటం, సమయం దొరికితే స్మృతి చేయటం, లేకపోతే సేవనే స్మృతిగా భావించటం ఇవన్నీ అసమానత. సేవయే స్మృతి, స్మృతియే సేవ అనుకోవటం వలన, విధిలో ఈ కొంచెం తేడా సిద్ధిని మార్చేస్తుంది. ఆ తర్వాత స్మృతి శాతం ఎలా ఉంది? అని అడిగితే ఏమంటున్నారు? సేవలో చాలా బిజీగా ఉన్నాం, ఏ విషయం జ్ఞాపకం ఉండటం లేదు. సమయమే లేదు అంటున్నారు లేదా సేవ కూడా బాబాదే కదా, బాబా అయితే గుర్తు ఉన్నారు అంటున్నారు. కానీ సేవలో ఎంత సమయం మరియు సంలగ్నత ఉందో అంతగానే స్మృతి యొక్క శక్తిశాలి అనుభూతి ఉందా? సేవలో స్వమానం ఎంతగా ఉందో అంతగా నిర్మాన భావం కూడా ఉందా? ఈ సమానత ఉందా? చాలా పెద్ద, చాలా మంచి సేవ చేశారు ఈ స్వమానం మంచిదే కానీ ఎంత స్వమానమో అంత నిర్మాన భావం ఉందా? చేయించే బాబా నిమిత్తంగా చేసి సేవ చేయించారు. సేవ మంచిగా జరిగింది, వృద్ధి కూడా అయ్యింది, సఫలతా స్వరూపం అయ్యారు ఈ స్వమానం మంచిదే కానీ కేవలం స్వమానమే కాదు నిర్మాన భావం యొక్క సమానత కూడా ఉండాలి. ఈ సమానత సదా సహజ సఫలతా స్వరూపంగా తయారు చేస్తుంది. స్వమానం కూడా అవసరం. దేహాభిమానం కాదు, స్వమానం. కానీ స్వమానం మరియు నిర్మానం రెండింటి సమానత లేని కారణంగా స్వమానం దేహాభిమానంలోకి మారిపోతుంది. సేవ జరిగింది, సఫలత వచ్చింది


Created by Universal Document Converter

ఈ సంతోషం ఉండాలి. ఓహో బాబా! నీవు నన్ను నిమిత్తం చేశావు, నేను చేయలేదు అని అనుకోవాలి. నేను అనే భావం స్వమానాన్ని దేహాభిమానంలోకి తీసుకువచ్చేస్తుంది. స్మృతి మరియు సేవ యొక్క సమానత ఉంచుకునేవారు స్వమానం మరియు నిర్మానం యొక్క సమానత కూడా ఉంచుకుంటారు. సమానత ఏ విషయంలో తారుమారు అవుతుందో అర్థమైందా!

అదేవిధంగా బాధ్యతాకిరీటధారులు కనుక ప్రతి కార్యంలో బాధ్యతను పూర్తిగా నిలుపుకోవాలి. అది లౌకిక ప్రవృత్తి అయినా, అలౌకిక ఈశ్వరీయ సేవా ప్రవృత్తి అయినా రెండు ప్రవృత్తులలో మీ మీ భాధ్యతను నిర్వర్తించటంలో ఎంత అతీతమో అంత ప్రియంగా ఉండాలి. ఈ సమానత ఉండాలి. ప్రతి బాధ్యతను నిర్వర్తించటం అవసరం కూడా కానీ ఎంత పెద్ద భాధ్యతయో అంత డబల్ లైట్‌గా ఉండాలి. భాధ్యతను నిర్వర్తిస్తూ భాధ్యత యొక్క భారం నుండి అతీతంగా ఉండాలి. అటువంటి వారినే బాబాకి ప్రియం అని అంటారు. ఏమి చేయను, చాలా భాధ్యత ఉంది, ఇది చేయనా, వద్దా, ఏమి చేయను, ఇది కూడా చేయాలి, అది కూడా చేయాలి చాలా కష్టం అని భయపడకూడదు. ఇలా అనిపిస్తుంది అంటే అదే భారం. అంటే డబల్ లైట్ అవ్వలేనట్టే కదా! డబల్ లైట్ అంటే అతీతం. ఏ భాధ్యత యొక్క, కర్మ యొక్క అలజడి భారం ఉండకూడదు. అటువంటి వారినే అతీతం మరియు అతిప్రియం యొక్క సమానత ఉంచుకునేవారు అని అంటారు.

రెండవ విషయం – పురుషార్థం చేస్తూ చేస్తూ పురుషార్థం ద్వారా ఏదైతే ప్రాప్తి లభిస్తుందో దానిని అనుభవం చేసుకుంటూ చేసుకుంటూ ప్రాప్తి యొక్క ఎక్కువ నషాలోకి మరియు సంతోషంలోకి అతిగా వస్తున్నారు. మేము పొందేశాము, అనుభవం చేసేసుకున్నాము, మహావీర్ లేదా మహారథిగా అయిపోయాం, జ్ఞానిగా అయిపోయాం, యోగిగా కూడా అయిపోయాం, సేవాధారిగా కూడా అయిపోయాం అనుకుంటున్నారు. ఈ ప్రాప్తి అనేది చాలా మంచిది. కానీ ఈ ప్రాప్తి యొక్క నషాలో సోమరితనం కూడా వచ్చేస్తుంది. దీనికి కారణం ఏమిటి? జ్ఞానిగా అయ్యారు, యోగిగా అయ్యారు, సేవాధారిగా కూడా అయ్యారు కానీ ప్రతి అడుగులో ఎగిరేకళను అనుభవం చేసుకుంటున్నారా? జీవించినంత వరకు ఎగిరేకళలో ఎగురుతూ ఉండాలి. ఈరోజు చేసిన దానిలో నిన్నటి కంటే మరింత నవీనత వచ్చిందా లేక ఎక్కడి వరకు చేరుకున్నారో అంతవరకే సంపూర్ణత అని అనుకున్నారా? పురుషార్థంలో ప్రాప్తి యొక్క నషా మరియు సంతోషం అవసరం కానీ ప్రతి అడుగులో ఉన్నతి యొక్క, ఎగిరే కళ యొక్క అనుభవం అవసరం. ఒకవేళ ఈ సమానత లేకపోతే సోమరితనం వచ్చేసి ఆశీర్వాదాలను ఇప్పించదు. అందువలన పురుషార్థి జీవితంలో ఎంత పొందారో అంత నషా కూడా ఉండాలి మరియు ప్రతి అడుగులో ఉన్నతి యొక్క అనుభవం కూడా ఉండాలి. దీనినే సమానత అని అంటారు. ఈ సమానత సదా ఉండాలి. మాకు అన్నీ తెలిసిపోయినవి, అనుభవీగా అయిపోయాం, చాలా మంచిగా నడుస్తున్నాం అని అనుకోకూడదు. మంచిగా అయ్యారు, మంచిదే కానీ ఇక ముందు మరింత ఉన్నతిని పొందాలి. విశేష కర్మ చేసి సర్వాత్మలకు నిమిత్త ఉదాహరణగా అవ్వాలి అనేది మర్చిపోకూడదు. ఏయే విషయాలలో సమానత పెట్టుకోవాలో అర్థమైందా! ఈ సమానత ద్వారా స్వతహాగానే ఆశీర్వాదాలు లభిస్తూ ఉంటాయి. నెంబరు ఎందుకు తయారవుతుందో అర్థమైందా? కొందరు కొన్ని విషయాల యొక్క సమానతలో, కొందరు కొన్నింటిలో సోమరిగా అయిపోతున్నారు. బాబా అయితే పిల్లలను చూసి సదా హర్షిస్తారు. ఒకొక్క బిడ్డ విశ్వానికి దీపం. కేవలం కులదీపాలు కాదు, విశ్వానికి దీపాలు. ప్రతి ఒక్కరు


Created by Universal Document Converter

విశ్వకళ్యాణార్ధం నిమిత్తం అయ్యారు అంటే విశ్వానికి దీపంగా అయినట్లే కదా! విశ్వమంతా ఒకే బేహద్ కులం. ఆ రకంగా అయితే బేహద్ కులదీపాలు అని అనవచ్చు. కానీ హద్దులోని కులదీపాలు కాదు. బేహద్ కులదీపాలు అనండి లేదా విశ్వానికి దీపాలు అని అనండి. అవును కదా! సదా వెలిగి ఉండే దీపాలు కదా! టిమ్ టిమ్ అనేవారు కాదు కదా! లైట్ టిమ్ టిమ్ అంటుంటే కళ్ళు కూడా పాడవుతాయి. అలా చూడటం మంచిగా అనిపించదు కదా! కనుక సదా వెలిగి ఉండే దీపాలు కదా! ఇటువంటి దీపాలను చూసి బాప్‌దాదా సదా హర్షిస్తున్నారు. మంచిది.

సదా ప్రతి కర్మలో సమానత ఉంచుకునేవారికి, సదా బాబా ద్వారా ఆశీర్వాదాలను తీసుకునేవారికి, ప్రతి అడుగులో ఎగిరే కళను అనుభవం చేసుకునేవారికి, సదా ప్రేమ సాగరంలో లీనమై ఉండేవారికి, సమాన స్థితిలో స్థితులై ఉండేవారికి, పదమాపద భాగ్యవాన్‌ఆత్మలకు శ్రేష్టాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సదా ఏకీరసంగా ఎగిరే మరియు ఎగిరింపచేసే పాట పాడండి.....9-5-84

జ్ఞానసాగరుడైన శివబాబా తన యొక్క జ్ఞానస్వరూప, సహజయోగి పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు మనోభిరాముడైన బాబా మనోహరమైన పిల్లల మనస్సు యొక్క పాటను వింటున్నారు. అమృతవేళ నుండి ప్రతి ఒక్క మనోహరమైనవారి మనస్సు యొక్క పాటను బాప్‌దాదా వింటున్నారు. అందరు పాట పాడుతున్నారు మరియు పాట యొక్క మాట కూడా అందరిది ఒకటే. అది ఏమిటంటే బాబా. అందరు బాబా, బాబా అనే పాట పాడుతున్నారు. అందరికీ ఈ పాట పాడటం వస్తుంది. రాత్రి, పగలు పాడుతూ ఉంటారు. కానీ మాట ఒకటే అయినప్పటికీ మాట్లాడే పద్ధతి మరియు పాట రకరకాలుగా ఉంది. కొంతమందిది సంతోషం యొక్క పాట మరియు పద్ధతి. కొంతమందిది నిశ్చయం యొక్క పాట, కొంతమందిది నషా యొక్క పాట, కొంతమందిది ఎగిరే మరియు ఎగిరింపచేసే పాట. మరియు కొంతమంది పిల్లలది అభ్యాసం యొక్క పాట. అప్పుడప్పుడు చాలా బాగా మరియు అప్పుడప్పుడు సంపూర్ణ అభ్యాసం లేని కారణంగా క్రిందికి, పైకి కూడా పాడుతూ ఉంటారు.ఒక పాటలో మరొక పాట కూడా కలిసిపోతుంది. ఎలా అయితే ఇక్కడ పాటతో పాటు ఆ పాటను వినేటప్పుడు కొంతమంది ఆ పాట లేదా గీతం ద్వారా నాట్యం చేసేవారిగా ఉంటారు, కొంతమంది స్నేహంలో లీనమయ్యే వారిగా ఉంటారు, కొంతమంది పిలిచేవారిగా ఉంటారు, కొంతమంది ప్రాప్తిని పొందేవారిగా ఉంటారు. అలాగే బాప్‌దాదా దగ్గర కూడా రకరకాలైన రహస్యాలతో కూడిన పాటలను వినిపిస్తున్నారు. కొంతమంది ఈరోజుల్లో వైజ్ఞానిక ఆవిష్కరణల ప్రమాణంగా స్వతహాగానే నిరంతరం పాడుతున్నారు. స్మృతి యొక్క స్విచ్ సదా తెరిచే ఉంటుంది అందువలన స్వతహాగానే మరియు సదా పాడుతూ ఉంటారు. అందరు మనస్సుతోనే పాడుతున్నారు కానీ కొంతమందిది సదా, స్వతహాగా మరియు ఏకీరసంగా ఉంటుంది.కొంతమందిది మ్రోగించడం ద్వారా మ్రోగుతుంది కానీ రకరకాలైన పాటలు ఉన్నాయి


Created by Universal Document Converter

అప్పుడప్పుడు ఒకవిధంగా, అప్పుడప్పుడు ఒకవిధంగా పాడుతున్నారు. బాప్‌దాదా పిల్లల యొక్క పాట విని సంతోషిస్తున్నారు - అందరి మనస్సులో ఒకే బాబా నిండి ఉన్నారు అని. సంలగ్నత కూడా ఒకనితోనే ఉంది. అన్నీ కూడా ఒక బాబా కోసమే చేస్తున్నారు. సర్వసంబంధాలు కూడా ఒక బాబాతోనే జోడించబడి ఉన్నాయి.స్మృతిలో, దృష్టిలో, ముఖంలో ఒకే బాబా. బాబాని మీ ప్రపంచంగా చేసుకున్నారు. ప్రతి అడుగులో బాబా స్మృతి ద్వారా కోటానుకోట్ల సంపాదన కూడా జమ కూడా చేసుకుంటున్నారు.

ప్రతి ఒక్క బిడ్డ యొక్క మస్తకంలో శ్రేష్టభాగ్యం యొక్క సితార మెరుస్తూ కనిపిస్తుంది. ఆవిధమైన శ్రేష్ఠ విశేషాత్మలు విశ్వం ముందు ఉదాహరణగా కూడా అయ్యారు.కిరీటము, తిలకము, సింహాసనాధికారిగా కూడా అయ్యారు. ఆవిధమైన శ్రేష్టాత్మల గుణాల యొక్క పాటలు స్వయం బాబా పాడుతున్నారు. బాబా ప్రతి ఒక్క బిడ్డ యొక్క పేరు యొక్క మాలను స్మరణ చేస్తున్నారు. ఈవిధమైన శ్రేష్టభాగ్యం అందరికీ లభించింది కదా! పాట పాడుతూ, పాడుతూ ఎందుకు మారిపోతున్నారు? అప్పుడప్పుడు ప్రాప్తి యొక్క, అప్పుడప్పుడు పిలవటం యొక్క, అప్పుడప్పుడు బలహీనత యొక్క పాట పాడుతున్నారు.ఈ పాట ఎందుకు మారిపోతుంది? సదా ఏకీరసంగా ఎగిరేటువంటి మరియు ఎగిరింపచేసే పాట ఎందుకు పాడటంలేదు? ఎలాంటి పాట పాడాలంటే వినేవారికి రెక్కలు రావాలి మరియు ఎగరాలనిపించాలి. కుంటివారికి కాళ్ళు వచ్చేస్తే నాట్యం చేసేస్తారు అలాగే దు:ఖం యొక్క శయ్యపై నిద్రపోయేవారు ఈ సంతోషం యొక్క పాట విని దు:ఖం యొక్క శయ్య నుండి లేచి సుఖం యొక్క పాట పాడటం ప్రారంభిస్తారు.చింత యొక్క చితిపై కూర్చున్న ప్రాణి చింత నుండి లేచి సంతోషంతో నాట్యం చేయటం ప్రారంభిస్తారు. దు:ఖీ ఆత్మలు ఉత్సాహ, ఉల్లాసాల పాట పాడటం ప్రారంభిస్తారు. బికారి ఆత్మలు సర్వఖజానాల సంపన్నంగా అయ్యి లభించింది, పొందాము అనే పాట పాడుతూ ఉంటారు. ఈ సిద్ధి ప్రాప్తి యొక్క సేవయే విశ్వానికి అవసరం. అల్పకాలిక సిద్ధులు చేసేవారి వెనుక ఎంతగా భ్రమిస్తున్నారు! ఎంతగా తమ సమయాన్ని మరియు ధనాన్నిఉపయోగిస్తున్నారు!

వర్తమానసమయంలో సర్వాత్మలు శ్రమతో అలసిపోయి ఉన్నారు. సిద్ధిని కోరుకుంటున్నారు. అల్పకాలిక సిద్ధుల ద్వారా సంతుష్టం అవుతున్నారు కానీ ఒక విషయంలో సంతుష్టం అవుతుంటే ఇతర అనేక విషయాలు ఉత్పన్నం అవుతాయి.కానీ మరొక కోరిక ఉత్పన్నం అవుతుంది. ఇది కూడా అవ్వాలి,ఇది కూడా అవ్వాలి అని.వర్తమాన సమయ ప్రమాణంగా ఆత్మలైన మీ యొక్క సేవావిధి ఈసిద్ధి స్వరూపంగా ఉండాలి. అవినాశి,అలౌకిక ఆత్మికసిద్ధి మరియు ఆత్మిక చమత్కారం చూపించండి.ఈ చమత్కారం తక్కువైనదా ఏమిటి? మొత్తం ప్రపంచంలోని 99 శాతం ఆత్మలు చింత అనే చితిపై చనిపోయి ఉన్నారు. అలా చనిపోయిన వారిని బ్రతికించండి. క్రొత్త జీవితాన్ని ఇవ్వండి. ఒక ప్రాప్తి అనే కాలు ఉంది మరియు అనేక ప్రాప్తులతో అటువంటి ఆత్మలకు అవినాశి సర్వప్రాప్తుల యొక్క కాళ్ళు ఇవ్వండి.అంధులను త్రినేత్రిగా చేయండి. మూడవనేత్రం ఇవ్వండి. మీ జీవితం యొక్క శ్రేష్ట వర్తమానాన్ని మరియు భవిష్యత్తుని చూసే నేత్రం ఇవ్వండి.ఈ సిద్ధిచేయలేరా!ఈ ఆత్మికచమత్కారం చూపించలేరా! బికారీలను చక్రవర్తులుగా చేయలేరా! ఇలా సిద్ధిస్వరూప సేవ యొక్క శక్తులు బాబా ద్వారా లభించలేదా! ఇప్పుడు విధి స్వరూపంతో సిద్ధిస్వరూపంగా అవ్వండి. సిద్ధిస్వరూపం యొక్క సేవకి నిమిత్తంగా అవ్వండి. విధి అంటే పురుషార్థం


Created by Universal Document Converter

యొక్క సమయంలో పురుషార్ధం చేసారు. ఇప్పుడు పురుషార్థానికి ఫలంగా సిద్ధిస్వరూపసేవలో విశ్వం ముందు ప్రత్యక్షం అవ్వండి.ఇప్పుడు ఈ ధ్వని ప్రతిధ్వనించాలి -విశ్వంలో అవినాశి సిద్ధి ఇచ్చేటువంటి, కేవలం చూపించేది కాదు, ఇచ్చేటువంటి సిద్ధిస్వరూపంగా తయారుచేసేది ఈ ఈశ్వరీయ విశ్వ విద్యాలయమే అని.ఈ స్థానంఒకటే అని.స్వయం అయితే సిద్ధి స్వరూపంగా అయ్యారు కదా!

బొంబాయి వారు మొదట ఈ పేరుని ప్రసిద్ధంచేయండి. మాటిమాటికి శ్రమించడం నుండి విడిపించుకోండి. ఈరోజు ఈ విషయం గురించి పురుషార్ధం యొక్క శ్రమ చేసాను, ఈరోజు ఈ విషయంపై శ్రమచేసాను అని. ఇది పురుషార్ధం యొక్క శ్రమ. ఈ శ్రమ నుండి విడిపించుకుని ప్రాప్తి స్వరూప శక్తిశాలిగా అవ్వటమే సిద్ధిస్వరూపంగా అవ్వటం. ఇప్పుడు సిద్ధిస్వరూప జ్ఞానీఆత్మలుగా, యోగీ ఆత్మలుగా తయారవ్వండి మరియు తయారుచేయండి. అంతిమం వరకు శ్రమ చేస్తూనే ఉంటారా ఏమిటి! భవిష్యత్తులో ప్రాప్తిని పొందుతారా! పురుషార్ధం యొక్క ప్రత్యక్షఫలం ఇప్పుడు తినాలి. ఇప్పుడు ప్రత్యక్షఫలం తినండి తర్వాత భవిష్యఫలాన్ని తినాలి. భవిష్యత్తు యొక్క నిరీక్షణలో ప్రత్యక్షఫలాన్ని పోగొట్టుకోకండి. అంతిమంలో ఫలం లభిస్తుంది అనే నమ్మకంపై కూడా ఉండకూడదు. ఒకటి చేయండి మరియు కోట్లు పొందండి. ఇది ఇప్పటివిషయమే. ఎప్పటి విషయమో కాదు. అర్ధమైందా? బొంబాయి వారు ఏవిధంగా అవుతారు? నమ్మకం ఇప్పించేవారిగా అవ్వరు కదా!సిద్ధిబాబాగా ప్రసిద్ధం అవుతారు. ఈయన సిద్ధిబాబా, సిద్ధియోగి అని అంటారు కదా! బొంబాయి వారుకూడా సిద్ధి సహజయోగి అంటే సిద్ధిని పొందారు కదా! మంచిది.

సదా స్వతహాగా ఏకీరసంగా ఎగిరే పాటపాడేవారికి, సదా సిద్ధిస్వరూపంగాఅయ్యి అవినాశి ఆత్మిక సిద్ధి పొందేవారికి, ఆత్మికచమత్కారం చూపించేవారికి, చమత్కారి ఆత్మలకు, సదాసర్వప్రాప్తుల యొక్క సిద్ధిని అనుభవం చేయించే సిద్ధిస్వరూప సహజయోగి, జ్ఞానస్వరూప పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## బ్రాహ్మణుల యొక్క ప్రతీ అడుగు, సంకల్పం, కర్మతో విధానం నిర్మాణం అవుతుంది ...... 11-5-84

విధాత, వరదాత బాప్‌దాదా మాష్టర్ విధాత, వరదాత పిల్లలతో మాట్లాడుతున్నారు:-

విశ్వ రచయిత తన క్రొత్త విశ్వ నిర్మాణం చేసే విశ్వం యొక్క అదృష్టవంతులైన పిల్లలను చూస్తున్నారు. శ్రేష్ట భాగ్యవంతులైన పిల్లల యొక్క అదృష్టమే విశ్వం యొక్క అదృష్టం. క్రొత్త విశ్వానికి అధారస్వరూప శ్రేష్టపిల్లలు. క్రొత్త విశ్వానికి రాజ్యభాగ్యానికి అధికారి విశేషాత్మలు. మీ క్రొత్త జీవితం విశ్వ నవనిర్మాణాన్ని చేస్తుంది. విశ్వాన్ని శ్రేష్టాచారిగా సుఖశాంతి సంపన్నంగా తయారు చేయవలసిందే. మీ అందరి శ్రేష్ట దృఢ సంకల్పం యొక్క వ్రేలుతో కలియుగీ దు:ఖ ప్రపంచం మారిపోయి, సుఖ ప్రపంచంగా అయిపోతుంది. ఎందుకంటే సర్వశక్తివంతుడైన బాబా యొక్క శ్రీమతాన్ననుసరించి సహయోగిగా అయ్యారు. అందువలన బాబాతో పాటూ మీ అందరి సహయోగం, శ్రేష్ట యోగం విశ్వాన్ని పరివర్తన చేస్తుంది. శ్రేష్టాత్మలైన మీ యొక్క ప్రతీ సమయం


Created by Universal Document Converter

యొక్క సహజయోగి, రాజయోగి జీవితం యొక్క ప్రతీ అడుగు, ప్రతీ కర్మ క్రొత్త విశ్వానికి విధానంగా తయారవుతుంది. బ్రాహ్మణుల యొక్క విధి సదాకాలికంగా విధానంగా అయిపోతుంది. అందువలన దాత యొక్క పిల్లలు విధాత మరియు విధి విధాతగా అవుతారు. అంతిమ జన్మ వరకు కూడా దాత పిల్లలైన మీ చిత్రాల ద్వారా భక్తులు అడుక్కుంటూనే ఉంటున్నారు. ఎంత విధి విధాతగా అయ్యారు! అంటే ఇప్పటి వరకు కూడా జడ్జి కూడా ప్రమాణం చేసేముందు ఈశ్వరుని లేదా ఇష్టదేవత యొక్క స్మృతి స్వరూపానికి ప్రమాణం చేస్తారు. అంతిమ జన్మలో శక్తి కూడా విధి విధాత పిల్లలది నడుస్తుంది. వారి యొక్క ప్రమాణం చేయించరు. బాబా యొక్క లేదా మీ యొక్క గొప్పతనం ఉంచుతారు. సదా వరదానీస్వరూపాలు కూడా మీరే. రకరకాల వరదానాలు, రకరకాల దేవతలు మరియు దేవీల ద్వారా, మీ చిత్రాల ద్వారా అడుక్కుంటున్నారు. కొందరు శక్తిదేవతలు, కొందరు విద్యాదేవీలు, వరదానీ స్వరూపులుగా మీరే అయ్యారు. అందువల్లనే ఇప్పటివరకు పరంపరగా భక్తి ఆది నుండి వచ్చింది. సదా బాప్‌దాదా ద్వారా సర్వప్రాప్తి స్వరూపులుగా, ప్రసన్నచిత్తులుగా, సంపన్నస్వరూపులుగా అయ్యారు. అందువల్లనే ఇప్పటి వరకు కూడా మిమ్మల్ని ప్రసన్నం చేయటానికి దేవీదేవతలను ప్రసన్నం చేస్తారు. మిమ్మల్ని సదాకాకాలికంగా ప్రసన్నం చేస్తారు. అన్నింటికంటే పెద్ద ఖజానా సంతుష్టత. దానిని బాబా ద్వారా మీరందరూ పొందారు. అందువలన సంతుష్టత తీసుకోవటానికి సంతోషి మాతను పూజిస్తారు. అందరూ సంతుష్టాత్మలు, సంతోషి మాతలు కదా! అందరూ సంతోషీలేనా? మీరందరూ సంతుష్ట ఆత్మలు, సంతోషమూర్తులు. బాప్‌దాదా ద్వారా సఫలతను జన్మ సిద్ధాధికార రూపంలో పొందారు. అందువలన సఫలత యొక్క దానం, వరదానం మీ చిత్రాల ద్వారా అడుక్కుంటున్నారు. వారికి కేవలం అల్పబుద్ధి ఉంటుంది. నిర్బలాత్మలు, బికారీఆత్మలు. అందువలన వారు అల్పకాలిక సఫలతని అడుగుతారు. బికారీలు ఎప్పుడు కూడా వేయి రూపాయిలు ఇవ్వండి అని అనరు. కొన్ని పైసలు ఇవ్వండి. రూపాయి ఇవ్వండి అంటారు. అలాగే ఈ ఆత్మలు కూడా సుఖ,శాంతి పవిత్రతలకి బికారీలు. అందువలన అల్పకాలికంగానే సఫలత అడుగుతారు. ఈ పనైపోవాలి, దీనిలో సఫలత రావాలి అని అడుగుతారు. కానీ సఫలతా స్వరూపాత్మలైన మిమ్మల్నే అడుగుతారు. మీరు మనోభిరాముడైన బాబా యొక్క పిల్లలు. మనోభిరాముడైన బాబాకే మీ మనస్సు యొక్క పరిస్థితి చెప్పారు. మనస్సులో విషయాలు చెప్తారు. ఏ ఆత్మతో చెప్పలేనివి బాబాతో చెప్పారు. సత్యమైన బాబాకి సత్యమైన పిల్లలుగా అవుతారు. అందువల్లనే ఇప్పటికీ కూడా మీ చిత్రాల ముందు అందరు వారి మనస్సు యొక్క పరిస్థితి చెప్తారు. ఎంత దాచిపెట్టే విషయాలైనా స్నేహితులతో, సంబంధీకులతో దాస్తారు కానీ దేవతలతో దాయరు. ప్రపంచంవారి ముందు నేను ఇలాంటి వాడిని, సత్యమైన వాడిని, గొప్పవాడిని అని చెప్తారు. కానీ దేవతల దగ్గర ఎలా ఉంటే అలా చెప్తారు. కామిని, కపటిని అని చెప్తారు. ఇలా క్రొత్త విశ్వానికి అదృష్టం మీరే. ప్రతీ ఒక్కరి అదృష్టంలో పావనవిశ్వం యొక్క రాజ్యభాగ్యం ఉంది.

ఇటువంటి విధాత, వరదాత, విధి విధాత, సర్వ శ్రేష్టాత్మలు ప్రతీ ఒక్కరి శ్రేష్టమతం అనే చేతితో స్వర్గం యొక్క స్వరాజ్యం అనే గోళం ఉంది. ఇదే రాజ్యభాగ్యం యొక్క వెన్న. ప్రతీ ఒక్కరి తలపై పవిత్రత యొక్క మహోన్నత యొక్క ప్రకాశకిరీటం ఉంది. హృదయసింహాసనాధికారులు, స్వరాజ్య తిలకధారులు. అర్థమైందా నేను ఎవరు? అని. నేనెవరు అని తెలుసుకోవటానికే వచ్చారు కదా? మొదటి రోజు పాఠాన్ని చదువుకున్నారు కదా! నేనెవరు? నేను ఇది (శరీరం) కాదు నేను


Created by Universal Document Converter

ఇది (ఆత్మ) అనే దానిలోనే మొత్తం జ్ఞానసాగరం యొక్క జ్ఞానం అంతా నిండి ఉంది. అన్నీ తెలుసుకున్నారు కదా! ఇదే ఆత్మిక నషా సదా ఉండాలి. ఇంత శ్రేష్టాత్మలు, ఇంత మహాన్ ఆత్మలు ప్రతీ అడుగు, ప్రతీ సంకల్పం, ప్రతీ కర్మ, స్మృతిచిహ్నంగా తయారవుతుంది. విధానంగా అవుతుంది. ఈ శ్రేష్ట స్మృతిలో ఉండండి. అర్థమయ్యిందా? మొత్తం విశ్వం యొక్క దృష్టి మీ పైనే ఉంది. నేను ఏది చేస్తానో అది విశ్వానికి విధానంగా మరియు స్మృతిచిహ్నంగా తయారవుతుంది. నేను అలజడి అయ్యానంటే ప్రపంచం అలజడిలోకి వస్తుంది. నేను సంతుష్టత, ప్రసన్నతలో ఉంటే ప్రపంచం కూడా సంతుష్టంగా ప్రసన్నంగా ఉంటుంది. ఇంత బాధ్యత విశ్వనిర్మాణానికి నిమిత్తం ఆత్మలైన మీ పై ఉంది. కానీ ఎంత పెద్ద బాధ్యతయో అంత తేలికగా ఉండాలి. ఎందుకంటే సర్వశక్తివంతుడయిన బాబా తోడుగా ఉన్నారు. మంచిది.

సదా ప్రసన్న చిత్త ఆత్మలకు, సదా మాష్టర్ విధాత, వరదాత పిల్లలకు, సదా సర్వప్రాప్తి స్వరూప సంతుష్ట ఆత్మలకు, సదా స్మృతి ద్వారా ప్రతీ కర్మ యొక్క స్మృతిచిహ్నం తయారు చేసుకునే పూజ్య మహాన్ ఆత్మలకు, విధాత మరియు వరదాత అయిన బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## దాదీజీ, మోహినీజీ అక్కయ్య మరియు జగదీష్ అన్నయ్యలకు విదేశీ సేవకి సెలవు ఇస్తూ అవ్యక్త మహావాక్యాలు ..... 26-8-84

జ్ఞాన సూర్యుడు, జ్ఞాన చంద్రుడు బాప్‌దాదా జ్ఞాన సితారలైన పిల్లలతో మాట్లాడుతున్నారు:-

ఈ రోజు త్రిమూర్తి కలయిక చూస్తున్నారు. జ్ఞానసూర్యుడు, జ్ఞాన చంద్రుడు మరియు జ్ఞాన సితారల యొక్క కలయిక జరుగుతుంది. ఈ త్రిమూర్తి కలయిక ఈ బ్రాహ్మణ ప్రపంచం యొక్క విశేష మధువనం మండలంలో జరుగుతుంది. ఆకాశమండలంలో చంద్రుడు మరియు సితారల కలయిక జరుగుతుంది. ఈ విశాల మధువనం మండలంలో సూర్యుడు మరియు చంద్రుని యొక్క కలయిక జరుగుతుంది. ఈ ఇద్దరి కలయిక ద్వారా సితారలకు జ్ఞాన సూర్యుని ద్వారా శక్తి యొక్క విశేష వరదానం లభిస్తుంది. మరియు చంద్రుని ద్వారా స్నేహం యొక్క విశేష వరదానం లభిస్తుంది. దీని ద్వారా ప్రియంగా మరియు లైట్‌హౌస్‌గా అవుతారు. ఈ రెండు శక్తులు సదా వెనువెంట ఉండాలి. తల్లి వరదానం మరియు తండ్రి వరదానం రెండూ సఫలస్వరూపంగా చేస్తాయి. అందరూ ఈ విధమైన సఫలతా శ్రేష్ట సితారలు. సఫలతా సితారలు అందరికీ సఫలతా స్వరూపంగా అయ్యే సందేశం ఇవ్వటానికి వెళ్తున్నారు. ఏ వర్గం ఆత్మలు ఏ కార్యం చేసినా అందరి లక్ష్యం మేము మా కార్యంలో సఫలం అవ్వాలి అని. మరియు సఫలత ఎందుకు కోరుకుంటారు? ఎందుకంటే మా ద్వారా అందరికీ సుఖశాంతి లభించాలి అని భావిస్తారు. పేరు యొక్క స్వార్థంతో చేస్తున్నా అల్పకాలిక సాధనాలతో చేస్తున్నా కానీ స్వపట్ల మరియు సర్వులకి సుఖ శాంతి లభించాలనే లక్ష్యం ఉంటుంది. లక్ష్యం అందరికీ మంచిగా ఉంది. కానీ లక్ష్య ప్రమాణంగా స్వస్వార్థం కారణంగా ధారణ చేయటం లేదు. అందువలన లక్ష్యం మరియు లక్షణాలలో తేడా ఉన్న కారణంగా సఫలత పొందటం లేదు. అలాంటి ఆత్మలకు తమ లక్ష్యం లభించే సహజ


Created by Universal Document Converter

సాధనం ఇదే వినిపించండి. ఒక శబ్దం యొక్క తేడా ద్వారా సఫలతా మంత్రం లభిస్తుంది. అది స్వార్థానికి బదులు సేవ యొక్క సేవార్థం. స్వార్థం లక్ష్యం నుండి దూరం చేస్తుంది. సేవార్థం ఈ లక్ష్యం పొందటంలో సహజ సఫలత సహజంగా పొందుతున్నారు. ఈ ఒక్క శబ్దం యొక్క తేడా యొక్క మంత్రం ప్రతి వర్గం వారికి వినిపించాలి. మొత్తం కలహాలు, అలజడులు, అనేక రకాల గొడవలు వీటన్నింటికి ఒకే కారణం " స్వార్థం ". అందువల్లనే సేవా భావం సమాప్తి అయిపోతుంది. ఏ వ్యాపారం వారైనా తమ కార్యం ప్రారంభించేటప్పుడు ఏ సంకల్పం తీసుకుంటారు? నిస్వార్థ సేవ యొక్క సంకల్పం చేస్తారు కానీ లక్ష్యం మరియు లక్షణాలలో నడుస్తూ నడుస్తూ మారిపోతున్నారు. ఏ వికారం వస్తున్న దానికి బీజం 'స్వార్థం' అందరికీ తమ లక్ష్యం పొందే సఫలత తాళం చెవి ఇవ్వాలి. మీరు అందరికీ సఫలత తాళం చెవి ఇవ్వటానికి వెళ్తున్నారు మరియు అన్ని ఇస్తున్నారు. కానీ ఖజానాకి తాళం చెవి ఎవరూ ఇవ్వరు. ఇంక ఎవ్వరు ఇవ్వరో అదే మీరు ఇవ్వాలి. సర్వఖజానాల తాళం చెవి మీ దగ్గర ఉంటే సఫలత లభిస్తుంది. ఈరోజు కేవలం కలయిక జరుపుకోవటం కోసం వచ్చారు.

రాజ్యతిలకం అయితే 21 జన్మలకు లభిస్తూనే ఉంటుంది. మరియు స్మృతి తిలకం కూడా సంగమ పేరు, సంస్కారం రోజూ బాప్‌దాదా ద్వారా లభించింది. బ్రాహ్మణులే స్మృతి తిలకధారులు మరియు రాజ్య దేవతలు. రాజ్య తిలకధారులు. మిగిలిన మధ్య స్వరూపం ఫరిస్తా స్వరూపం. వారి తిలకం సంపన్న స్వరూపం యొక్క తిలకం మరియు సర్వవిశేషతల యొక్క అలంకరింపబడిన కిరీటం. ఇలా తిలకధారి, కిరీటధారి, ఫరిస్తా స్వరూపం సదా డబల్ యొక్క సింహాసనాధికారి శ్రేష్ఠ ఆత్మలు. బాప్‌దాదా ఇదే అలౌకిక శృంగారం ద్వారా ప్రోగ్రామ్ జరుపుతున్నారు. కిరీటధారులు అయ్యారు కదా! కిరీటం, తిలకం మరియు సింహాసనం. ఇదే విశేష ప్రోగ్రామ్. అందరు ప్రోగ్రామ్ జరుపుకోవటానికి వచ్చారు కదా!

దేశ విదేశీ సఫలతా సితారలకు బాప్‌దాదా సఫలత యొక్క మాల కంఠహారంగా వేస్తున్నారు. కల్పకల్పం యొక్క సఫలతకి అధికారి విశేషాత్మలు. అందువలన సఫలత జన్మసిద్ధాధికారంగా ప్రతి కల్పం లభిస్తుంది. ఈ నిశ్చయం, నషా సదా ఎగురుతూ ఉండండి. పిల్లలందరి స్మృతి మరియు ప్రేమ యొక్క ప్రతి రోజు సంకల్పాలు చాలా స్నేహంతో విధిపూర్వకంగా బాబాకి చేరుకుంటున్నాయి. దీనికి కాపీగానే భక్తులు రోజూ తప్పకుండా మాల ధరిస్తారు. ఎవరైతే సత్యమైన సంలగ్నతలో నిమగ్నం అయ్యి ఉంటారో వారు అమృతవేళ చాలా స్నేహం యొక్క శ్రేష్ఠ సంకల్పాల రత్నమాలలు, ఆత్మిక గులాబీ యొక్క మాలలు రోజూ తప్పకుండా వేస్తారు. పిల్లలందరి మాలలతో బాప్‌దాదా శృంగారం అవుతారు. ఎలా అయితే భక్తులు మొదట తమ ఇష్ట దేవతకి మాలతో అలంకరిస్తారు. పుష్పాలు అర్పిస్తారు. అలాగే జ్ఞానీ ఆత్మలు స్నేహీ పిల్లలు కూడా బాప్‌దాదాకి తమ ఉత్సాహ ఉల్లాసాల యొక్క అర్పణ చేస్తారు. అలా స్నేహి పిల్లలకు స్నేహానికి రిటన్‌లో బాప్‌దాదా కోటానుకోట్లరెట్లు స్నేహం యొక్క వరదానాల యొక్క శక్తుల యొక్క మాలలు వేస్తున్నారు. అందరి సంతోషం యొక్క నృత్యం కూడా బాప్‌దాదా చూస్తున్నారు. డబల్‌లైట్‌గా అయ్యి ఎగురుతున్నారు మరియు ఎగిరింపచేసే ప్లాన్స్ తయారుచేస్తున్నారు. పిల్లలందరు విశేషంగా మొదటి నెంబర్ మీదిగా భావించి మొదటి నెంబర్‌లో నా స్మృతి బాబాకి వచ్చింది అని స్వీకరించాలి. అనేక పేర్లున్నాయి కానీ అందరూ నెంబర్ ప్రకారం స్మృతికి పాత్రులు.


Created by Universal Document Converter

మధువనం ఆత్మలందరూ శక్తిశాలి ఆత్మలు కదా! అలసిపోని సేవ యొక్క పాత్రను అభినయించారు. మరియు స్వఅధ్యయనం యొక్క పాత్రను కూడా అభినయించారు. సేవలో శక్తిశాలి అయ్యి అనేక జన్మల భవిష్యత్తు మరియు వర్తమానం తయారుచేస్తారు. కేవలం భవిష్యత్తు కాదు కానీ వర్తమానం కూడా వారి పేరు ప్రసిద్ధంగా ఉంది. వర్తమానం కూడా తయారు చేసుకున్నారు. భవిష్యత్తు కూడా జమ చేసుకున్నారు. అందరూ శారీరక విశ్రాంతి తీసుకున్నారు. ఇప్పుడు మరలా సీజను కోసం తయారయ్యారు. సీజన్‌లో జబ్బు ఉండకూడదు. అందువలన ఇది కూడా కర్మల ఖాతా పూర్తి చేసుకున్నారు.

వచ్చినవారందరికీ లాటరీ లభించింది. రావటం అంటే కోటానుకోట్లు జమ అవ్వటం. మధువనంలో శరీరం మరియు ఆత్మ రెండింటికీ రిఫ్రెష్‌మెంట్ (విశ్రాంతి) ఉంటుంది.

## బేహద్ వైరాగ్యవృత్తి ద్వారా సిద్ధుల యొక్క ప్రాప్తి..... 19-11-84

"సదా అచంచలంగా స్థిరంగా ఉండండి." అనే వరదానాన్ని ఇచ్చే శివబాబా మాట్లాడుతున్నారు:-

ఈ రోజు విశ్వ రచయిత తన యొక్క శ్రేష్ఠ రచన లేదా రచన యొక్క పూర్వ ఆత్మలను చూస్తున్నారు. నలువైపుల ఉన్న పూర్వాత్మలు బాప్‌దాదా ఎదురుగా ఉన్నారు. పూర్వాత్మల ఆధారంగానే విశ్వం యొక్క సర్వాత్మలకి మరియు శాంతి లభిస్తుంది మరియు లభించాలి. అనేకాత్మలు పూర్వాత్మలను శాంతిదేవ్ అంటూ స్మృతి చేస్తున్నారు. అటువంటి సమయంలో శాంతిదేవ్ ఆత్మలు మాష్టర్ శాంతి సాగరుడు, మాష్టర్ శాంతి యొక్క సూర్యుడు తమ శాంతి కిరణాలను, శాంతి అలలను దాత పిల్లలు దేవ్‌లా అయ్యి అందరికీ ఇస్తున్నారా? ఈ విశేష సేవ చేసే అభ్యాసీ అయ్యారా? లేక రకరకాల సేవలలో నిమగ్నం అయిపోయి, ఈ సేవకు ఖాళీ మరియు అభ్యాసం తక్కువగా ఉంటుందా? ఎలాంటి సమయమో అలాంటి సేవ స్వరూపంగా మీకు మీరు అవుతున్నారా? ఒకవేళ ఎవరికైనా దాహం వేస్తుంటే మీరు గొప్ప భోజనం పెడితే సంతుష్టం అవుతారా? అలాగే వర్తమాన సమయం శాంతి మరియు శక్తి యొక్క అవసరం ఉంది. మనసాశక్తి ద్వారా ఆత్మలకి మనసాశాంతి అనుభవం చేయిస్తున్నారా? వాణీ ద్వారా చెవుల వరకు సందేశం చేరుస్తున్నారా? కానీ వాణీతో పాటూ మనసా శక్తి ద్వారా మనస్సు వరకు చేరుకున్నారా? మనస్సు యొక్క ధ్వని మనస్సు వరకు చేరుకుంటుంది. కేవలం నోటి యొక్క ధ్వని చెవులు మరియు నోటి వరకు ఉండిపోతుంది. కేవలం వాణీ ద్వారా వర్ణన శక్తి మరియు మనస్సు ద్వారా మననశక్తి, మగ్న స్వరూపశక్తి రెండు లభిస్తాయి. వారు వినేవారు మరియు వీరు తయారయ్యేవారు అవుతారు. ఇద్దరిలో తేడా వస్తుంది. కనుక సదా వాచా మరియు మనసాసేవలు రెండింటిలో వెనువెంట ఉండాలి. వర్తమాన సమయంలో విశేషంగా భారతవాసీయుల్లో ఏమి పరిస్థితి చూసారు? ఇప్పుడు శ్మశానవైరాగ్యవృత్తిలో ఉన్నారు. అటువంటి శ్మశాన వైరాగ్యవృత్తి వారిని బేహద్‌వైరాగిగా చేయటానికి స్వయం బేహద్ వైరాగ్యవృత్తి కలిగినవారుగా అవ్వండి. మీకు మీరు పరిశీలించుకోండి. అప్పుడు రాగం అప్పుడప్పుడు వైరాగ్యం రెండింటిలో నడుస్తున్నామా లేక బేహద్ వైరాగిగా అయ్యామా


Created by Universal Document Converter

అని. బేహద్ వైరాగి అంటే దేహరూపీ ఇంటితో కూడా వైరాగ్యం రావాలి. దేహం కూడా బాబాది, నాది కాదు. ఇంత దేహాభిమానానికి అతీతం అవ్వాలి. బేహద్ వైరాగి ఎప్పుడూ కూడా సంస్కారాలకు, స్వభావాలకు, సాధనాలకు, దేనికీ వశీభూతం కారు. అతీతంగా అయ్యి యజమాని అయ్యి సాధనాల ద్వారా సిద్ధిస్వరూపంగా అవుతారు. సాధనాన్ని విధిగా చేసుకుంటారు. విధి ద్వారా స్వ ఉన్నతి యొక్క వృద్ధి, సిద్ధిని పొందుతారు. ఆధారం నిమిత్తంగా ఉంటుంది. కానీ ఆధారం కాదు. ఆధారానికి ఆధీనం అవ్వటం అంటే వశీభూతం అవ్వటం. వశీభూతం యొక్క అర్థం - ఎలా అయితే భూతం పరవశం మరియు అలజడి చేస్తుందో అలాగే ఏ సాధనాలు లేక స్వభావ సంస్కారాలు, సంపర్కానికి వశీభూతం అయితే భూతం సమానంగా అలజడి మరియు పరవశం అవుతారు. బేహద్ వైరాగి ఆత్మ సదా చేయించే వారు చేయిస్తున్నారు అనే ఆనందంలో మనసాయోగి కంటే కూడా పైకి ఎగిరే యోగిగా ఉంటారు. ఎలా అయితే హద్దు యొక్క హఠయోగం విధి ద్వారా భూమి, అగ్ని, నీరు అన్నింటికంటే ఉన్నతమైన ఆసనధారిగా చూపిస్తారు. దానిని యోగసిద్ధస్వరూపంగా భావిస్తారు. అది అల్పకాలిక హఠయోగవిధి. ఇలా బేహద్ వైరాగ్యవృత్తి ఆత్మలు ఈ విధి ద్వారా దేహాభిమానం యొక్క భూమి నుండి, మాయ యొక్క రకరకాల వికారాల యొక్క అగ్నికి అతీతంగా, రకరకాల సాధనాల సాంగత్యంలోకి రావటం నుండి అతీతంగా అవుతారు. ఎలాగైతే నీటి యొక్క ప్రవాహం అందరినీ తనవైపు ఆకర్షిస్తుందో అలాగే ఏ రకంగానైనా అల్పకాలిక ప్రవాహం తనవైపు ఆకర్షితం చేయకూడదు. అలా నీటి ప్రవాహానికి పైకి ఎగిరే వారినే ఎగిరే యోగి అంటారు. ఈ అన్నిసిద్ధులు బేహద్ వైరాగ్యం యొక్క ద్వారా లభిస్తాయి.

బేహద్ వైరాగి అంటే ప్రతి సంకల్పం, మాట, సేవలో బేహద్ వృత్తి, స్మృతి, భావన మరియు కామన ఉండాలి. ప్రతి సంకల్పం బేహద్ సేవలో సమర్పితం చేయాలి. ప్రతి మాటలో నిస్వార్థభావన ఉండాలి. ప్రతి కర్మలో చేయించేవారు చేయిస్తున్నారు - ఈ వైబ్రేషన్ అందరికీ అనుభవం అవ్వాలి. వీరినే బేహద్ వైరాగి అంటారు. బేహద్ వైరాగి అంటే నాది అనేది తొలగిపోవాలి. బాబాది అనేది రావాలి. ఎలా అయితే హద్దులోని జపం జపిస్తారో అలాగే హద్దులోని స్మృతి స్వరూపంగా ఉండాలి. ప్రతి సంకల్పం, ప్రతి శ్వాస, బేహద్ మరియు బాబా ఇమిడి ఉండాలి. హద్దు యొక్క వైరాగి, శ్మశానవైరాగి ఆత్మలకి వర్తమాన సమయం శాంతి మరియు శక్తిదేవ్ అయ్యి బేహద్ వైరాగిగా చేయండి. కనుక వర్తమాన సమయంలో పిల్లల ఫలితం ఏమిటి? ఈ టీ.వి. బాప్‌దాదా చూసారు. మరియు పిల్లలు ఇందిరాగాంధీ యొక్క టీ.వి. చూసారు. సమయాన్నను సరించి చూసారు. జ్ఞానం కోసం చూసారు. సమాచారం కోసం చూసారు. దీనిలో ఏమి నష్టంలేదు కానీ ఏమయ్యింది? ఏమౌతుంది? ఈ రూపంతో చూడకూడదు. జ్ఞాన స్వరూపులై ప్రతీ దృశ్యాన్ని కల్పపూర్వం స్మృతిలో చూడండి. బాప్‌దాదా పిల్లలని ఎలా చూశారు? పిల్లల దృశ్యం కూడా రమణీయంగా ఉంది. మూడు రకాల ఫలితం చూశారు. 1. నడుస్తూ నడుస్తూ సోమరితనం యొక్క నిద్రలో నిద్రపోయే ఆత్మలు. కొంతమంది నిద్రపోతే ఎక్కువ ధ్వని చేస్తే, బాగా కదిపితే అప్పుడు లేస్తారు. కానీ ఏమవుతుంది? కాసేపు మేల్కొంటారు తర్వాత నెమ్మది నెమ్మదిగా సోమరితనం యొక్క నిద్రలో నిద్రపోతారు. దుప్పటి కప్పుకుని నిద్రపోవటం అంటే ఇదే. ఇప్పుడు రిహార్సల్స్ జరుగుతున్నాయి, అంతిమంలో ఇంకా జరుగుతుంది. ఇప్పుడైతే లేపినా కానీ ముఖం కప్పుకుని నిద్రపోతున్నారు. ఇవన్నీ జరగవలసినవే జరుగుతున్నాయి, పురుషార్థం అయితే చేస్తున్నాం,


Created by Universal Document Converter

ఇక ముందు కూడా చేస్తాం. సంగమయుగంలో పురుషార్థం అయితే చేయవలసిందే ఇలా అంటారు సోమరితనంతో నిద్రపోయే ఆత్మలు. ఇతరులు మేల్కోవటం చూస్తారు. మామూలుగా కూడా దుప్పటి తొలగించి ఒకరినొకరు చూసుకుని నిద్రపోతుంటారు కదా! అలాగే వీరు కూడా ఇలా అనుకుంటారు – విశేషమైన వారు కూడా ఈ వేగంతోనే నడుస్తున్నారు అని ఇతరుల బలహీనతను చూసి తండ్రిని అనుసరించటానికి బదులు అక్కయ్యలను అన్నయ్యలను అనుసరిస్తున్నారు మరియు వారి బలహీనతలను అనుసరిస్తున్నారు. ఇలాంటి సంకల్పాలు చేస్తూ సోమరితనం యొక్క నిద్రలో నిద్రపోతున్నారు. కానీ కొందరు ఉత్సాహ ఉల్లాసాలతో సోమరితనపు నిద్రని త్యాగం చేస్తున్నారు. అలజడి జరిగి కదిలారు లేచారు ముందుకి వెళ్ళారు. కానీ మధ్యమధ్యలో సోమరితనం యొక్క సంస్కారం ఆకర్షిస్తూనే ఉంటుంది. తర్వాత మరలా అలజడి తర్వాత మరలా ముందుకి వెళ్ళటం. సేవ కోసం రకరకాల పద్ధతులు ఆలోచించాలి మరియు చేయాలి. విశ్వం మొత్తానికి శాంతి మరియు సహాయాన్ని ఇచ్చేవారు మీరు. ధైర్యం పెట్టుకునేవారు ఇతరులకు ధైర్యం ఇచ్చేవారు. కానీ శ్మశాన వైరాగ్యం, శ్మశాన తీవ్రపురుషార్థం, శ్మశాన ఉత్సాహ ఉల్లాసాలు ... ఈ అలల్లో నడవటం కాదు. సదా స్వ స్థితి యొక్క శక్తి ద్వారా పరిస్థితిని పరివర్తన చేసే విశ్వపరివర్తకుడిని అనే స్మృతిలో ఉండండి. పరిస్థితి స్థితిని ముందుకి తీసుకువెళ్ళాలా లేక వాయుమండలం మాస్టర్ సర్వశక్తివంతులను నడిపించాలా? మనుష్యాత్మల వలె శ్మశాన వైరాగ్యం, అల్పకాలిక వైరాగ్యం ఇది పూర్వాత్మల కర్మ కాదు. సమయం రచన, మీరు మాస్టర్ రచయిత. రచన రచయితని ముందుకి తీసుకువెళ్ళటం అంటే అది రచయిత యొక్క బలహీనత. శ్రేష్ఠ సంకల్పం ద్వారా సమయాన్ని పరివర్తన చేసేవారు మీరు. సమయం విశ్వపరివర్తక ఆత్మలైన మీకు సహయోగి. అర్థమైందా! సమయాన్ని చూసి ముందుకి వెళ్ళటం, సమయం మిమ్మల్ని కదిలించటం కాదు. స్వయం ముందుకి వెళ్ళి సమయాన్ని సమీపంగా తీసుకురండి. ఇప్పుడు ఏమవుతుందో అనే ప్రశ్న అందరికీ వచ్చింది. కానీ ప్రశ్నని ఫుల్‌స్టాప్ రూపంలో పరివర్తన చేసుకోండి. ఇది ఫుల్‌స్టాప్ (బిందువు) పెట్టటం. ఇలాంటి సమయంలో ఏమవుతుంది అనే ప్రశ్న రాకూడదు. కానీ ఏమి చేయాలి? నా కర్తవ్యం ఆ సమయంలో ఏమిటి? అని ఈ సేవలో నిమగ్నం అవ్వండి. ఎలా అయితే అగ్నిని ఆర్పేవారు అగ్నిని ఆర్పటంలోనే నిమగ్నం అవుతారు. ఇది ఏమయ్యిందని ప్రశ్నించరు. తమ సేవలో నిమగ్నం అయిపోయారు కదా! అలాగే ఆత్మికసేవాధారి యొక్క కర్తవ్యం ఆత్మిక సేవలో నిమగ్నం అవ్వాలి. ప్రపంచం వారికి కూడా అతీత స్థితి అనుభవం అవ్వాలి. అర్థమైందా? అయినప్పటికీ సమయం అనుసరించి చేరుకున్నారు కదా! పరిస్థితి ఎలాంటిదైనా కానీ డ్రామా కలయిక జరిపించింది. చేరుకున్నారు కనుక అదృష్టవంతులయ్యారు. మా భాగ్యం కనుక చేరుకున్నాం అని సంతోష పడుతున్నారు కదా! మధువనం యొక్క వెలుగు పిల్లలే. మధువనం యొక్క శృంగారం మధువనం చేరుకున్నారు. కేవలం మధువనం బాబా కాదు, మధువనం పిల్లలు కూడా.

నలువైపుల సంకల్పం ద్వారా, స్నేహం ద్వారా ఆకారి రూపం ద్వారా చేరుకున్న పిల్లలకు బాప్‌దాదా సదా అచంచల భవ, బేహద్ వైరాగి భవ, సదా ఎగిరే యోగీ భవ యొక్క వరదానం ఇస్తున్నారు. సదా హద్దులేని స్మృతి స్వరూపంగా అయ్యేవారికి, సోమరితనం మరియు బద్ధకం యొక్క నిద్రాజీత్ ఆత్మలకి, సదా బేహద్ స్వరూప పూర్వ మరియు పూజ్య ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter

# స్వదర్శనధారియే దివ్యదర్శనీయమూర్తి....21-11-84

అవ్యక్త బాప్‌దాదా తన స్వదర్శనచక్రధారి పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా తన విశ్వ ప్రసిద్ధ స్వదర్శనధారి, దివ్యదర్శనీయ సిద్ధిస్వరూప పిల్లలను చూస్తున్నారు. స్వదర్శనధారులే విశ్వ దివ్య దర్శనీయులుగా అవుతారు. స్వదర్శనధారులుగా అవ్వకపోతే దివ్యదర్శనీయమూర్తిగా కూడా అవ్వరు.ప్రతి అడుగులో, ప్రతి సంకల్పంలో స్వదర్శనం ద్వారానే దివ్యదర్శనం చేయించగలుగుతున్నారు. స్వదర్శనం లేకపోతే దివ్యదర్శనం కూడా ఉండదు. స్వదర్శనస్థితిలో స్థితులై ఉండేవారు నడుస్తూ,తిరుగుతూ స్వతహాగా తమ దివ్య సంకల్పం, దివ్యదృష్టి, దివ్యమాట, దివ్యకర్మ ద్వారా ఇతరాత్మలకు కూడా దివ్యమూర్తిగా అనుభవం అవుతారు. సాధారణత కనిపించదు, దివ్యత కనిపిస్తుంది. కనుక వర్తమాన సమయంలో బ్రాహ్మణాత్మలకు దివ్యత యొక్క అనుభవం చేయించాలి. దేవతగా భవిష్యత్తులో అవుతారు.ఇప్పుడు దివ్యతా స్వరూపంగా అవ్వాలి. దివ్యతా స్వరూపం నుండి దేవతా స్వరూపంగా అవుతారు. ఫరిస్తా అంటే దివ్యతా స్వరూపం. దివ్యతాశక్తి సాధారణతను సమాప్తి చేసేస్తుంది. ఎంతెంతగా దివ్యతాశక్తి ప్రతి కర్మలో తీసుకువస్తారో అంతగానే అందరి మనస్సు నుండి, నోటినుండి స్వతహాగానే వీరు దివ్యదర్శనీయమూర్తి అనే మాట వస్తుంది. అనేకమంది భక్తులు దర్శనం యొక్క అభిలాషతో ఉన్నారు, అటువంటి దర్శనం యొక్క అభిలాషతో ఉన్న ఆత్మల ఎదురుగా స్వయం దివ్యదర్శనీయమూర్తిగా ప్రత్యక్షం అయినప్పుడే సర్వాత్మలు దర్శనం చేసుకుని ప్రసన్నం అవుతారు. మరియు ప్రసన్నతకారణంగా దివ్యదర్శనీయ మూర్తి ఆత్మలపై ప్రసన్నత యొక్క పుష్పాల వర్షం కురిపిస్తారు. ప్రతి ఆత్మ ద్వారా ఇదే ప్రసన్నత యొక్క మాట వస్తుంది - జన్మ జన్మల నుండి ఏదైతే దాహం ఉందో లేదా ఆశ ఉందో ముక్తి పొందాలి అని లేదా ఒక మెరుపుతో కూడిన దర్శనం జరగాలి అని, ఈరోజు ముక్తి లేదా మోక్షం యొక్క అనేక జన్మల సంకల్పం పూర్తి అయ్యింది అని. లేదా దర్శనానికి బదులు దర్శనీయమూర్తి లభించింది అని. మా ఇష్ట దేవత మాకు లభించింది అని. ఈ కొద్ది సమయం ప్రాప్తి యొక్క నషా మరియు సంతోషంలో జన్మజన్మల దు:ఖాన్ని, బాధని మర్చిపోతారు. కొద్ది సమయం యొక్క ఈ సమర్థస్థితి ఆత్మలకు శక్తిననుసరించి భావనకు ఫల స్వరూపంగా కొన్ని పాపాల నుండి కూడా ముక్తి చేస్తుంది. అందువలనే ఆత్మలు స్వయం శక్తిననుసరించి తేలికస్థితిని అనుభవం చేసుకుంటారు. అందువలనే పాపాలను హరించే దేవా మరియు పాపాలను తొలగించే దేవీ, శక్తి, జగత్‌మాత అనే మాటలు తప్పకుండా మాట్లాడతారు. ఏ దేవీ లేదా దేవత దగ్గరికి వెళ్తున్న ఈ భావన మరియు నిశ్చయం పెట్టుకుంటారు,వీరు మా పాపాలు నాశనం చేస్తారు అని మరియు ఇప్పుడు అంతిమంలో దేవతలతో పాటు గురువులు కూడా నేను మీ పాపాలు నాశనం చేస్తాను అని భక్తులు కూడా ఈ నమ్మకంతోనే వారిని గురువుగా చేసుకుంటున్నారు. కానీ ఈ విధానం మీ దివ్యదర్శనీయ ఆత్మల ద్వారా ప్రత్యక్షరూపంలో జరిగినకారణంగానే స్మృతిచిహ్నం నడుస్తూ వచ్చింది. అలాగే తొందరలో ఈ దివ్యదృశ్యం విశ్వం ముందుకు రానే వస్తుంది. ఇప్పుడు మిమ్మల్ని మీరు చూసుకోండి -మేము దివ్యదర్శనీయమూర్తిగా, దర్శనాయోగ్యంగా, సర్వ శృంగార సంపన్నంగా అయ్యామా? అని. బాబా సమానంగా పాపకటేశ్వర స్వరూపంలో స్థితులయ్యారా? పాపకటేశ్వరులుగా మరియు పాపహరిణిలుగా ఎప్పుడు అవుతారంటే ఎప్పుడైతే స్మృతి యొక్క జ్వాలారూపంగా అవుతారో

Created by Universal Document Converter

అప్పుడు అవుతారు. ఇలా అయ్యారా! దర్శనం కొరకు పరదా తెరుస్తారు, పరదా తొలగిస్తారు మరియు దర్శనం అవుతుంది. ఎటువంటి సంపన్నదర్శనీయమూర్తిగా అవ్వాలంటే సమయం యొక్క పరదా తెరవగానే దివ్యదర్శనీయమూర్తులైన మీరు ప్రత్యక్షంగా ప్రత్యక్షం అవ్వాలి. లేదా దివ్యదర్శనీయమూర్తులు ఇప్పటి వరకు సంపన్నంగా అలంకరించుకుంటున్నారా? దర్శనం అనేది సదా సంపన్న స్వరూపంలో ఉంటుంది. ఇలా తయారయ్యారా లేదా తయారవ్వాలా! లేదా సమయం వచ్చినప్పుడు తయారైపోతాము అని ఆలోచిస్తున్నారా! ఎవరైతే సమయానికి తయారవుతారో వారు తమ తయారీలోనే ఉంటారా లేదా దర్శనీయమూర్తిగా ఉంటారా? వారు స్వయం గురించి ఉంటారు కానీ విశ్వం గురించి ఉండరు. వారు స్వకళ్యాణకారులుగా ఉంటారు మరియు వీరు విశ్వకళ్యాణకారులుగా ఉంటారు. అంతిమ బిరుదు విశ్వకళ్యాణకారులు అని అంతేకానీ కేవలం స్వకళ్యాణకారులు అని కాదు. స్వకళ్యాణకారి నుండి విశ్వకళ్యాణకారులు. డబల్ పనిచేసేవారే డబల్ కిరీటధారులుగా అవుతారు. కేవలం స్వకళ్యాణకారులే డబల్ కిరీటధారులుగా కాలేరు. రాజ్యంలోకి వస్తారు కానీ రాజ్యాధికారిగా అవ్వరు. సమయానుసారం ఇప్పుడు పురుషార్థం యొక్క వేగం తీవ్రంగా ఉండాలి. ఇప్పుడుస్మృతి శక్తిని మరింతగా పెంచుకోండి. ఇప్పుడు సాధారణ స్వరూపంలో ఉంది. అందువలన ఎప్పుడైనా పరిస్థితులకు వశమై మోసపోతారు. శక్తిశాలి స్మృతి యొక్క బట్టీలో ఉంటే రక్షణగా ఉంటారు. సేవా జంజాటంనుండి కూడా అతీతం అయిపోండి. ఎప్పుడైతేసేవలో ఎందుకు, ఏమిటి, నీవు, నేను నాది, నీది వస్తుందో అప్పుడు సేవకూడా జంజాటం అయిపోతుంది. ఈ జంజాటం నుండి కూడా అతీతం అయిపోండి. సేవ వెనుక పడి స్వమానాన్ని మర్చిపోకండి. ఏ సేవలో అయితే శక్తిశాలి స్మృతి ఉండదో ఆ సేవలో సఫలత తక్కువగా ఉంటుంది మరియు స్వయాన్ని మరియు ఇతరులను కూడా ఎక్కువగా అలజడి చేస్తుంది. పేరుకి సేవ చేయండి కాదు కానీ పనికి వచ్చే సేవ చేయండి. దీనినే శక్తి సంపన్న సేవ అని అంటారు. ఎటువంటి నాజుకు సమయం రానున్నది అంటే ఆ సమయంలో స్మృతిశక్తియే రక్షణాసాధనం అవుతుంది. ఎలా అయితే స్థూల రూపంలో వర్తమాన సమయంలో మిలట్రీ రక్షణా సాధనం కదా! అదేవిధంగా స్మృతిశక్తి నలువైపుల సర్వ శస్త్రధారులకు రక్షణా సాధనం. అందువలనే సదా స్వయాన్ని, సేవా స్థానాన్ని మరియు కుటుంబం యొక్క స్థానాన్ని మరియు సేవాకేంద్రాలకు వచ్చే విద్యార్థులందరినీ స్మృతిశక్తి స్వరూపం యొక్క వృత్తి మరియు వాయుమండలంలోకి తీసుకురండి. ఇప్పుడు సాధారణ స్మృతి యొక్క స్థితి రక్షణా సాధనంగా అవ్వదు. ఓటమి మరియు యుద్ధం. మాయ యొక్క ఏదోక రకమైన ఓటమి మరియు వ్యక్తి మరియు వాయుమండలం యొక్క యుద్ధం సాధారణస్మృతి ఉన్నవారిని మోసంలోకి తీసుకువచ్చేస్తుంది. అందువలనేబాప్‌దాదా పిల్లలందరికీ సైగ చేస్తున్నారు -శక్తిశాలి స్మృతి యొక్క వాయుమండలాన్ని తయారు చేయండి. దీనిద్వారా స్వయం కూడా రక్షణగా, బ్రాహ్మణాత్మల యొక్క సహయోగం మరియు ఇతర అజ్ఞానీ ఆత్మలకు కూడా మీ యొక్క శాంతి మరియు శక్తి యొక్క సహయోగం లభిస్తుంది. అర్థమైందా! మంచిది.

ఇలా సర్వ స్వదర్శనధారులకు, విశ్వం యొక్క దివ్యదర్శన ధారులకు, దివ్యతామూర్తులకు, సర్వుల భావనను సంపన్నం చేసేవారికి, సర్వులకు మాస్టర్ పావకటేశ్వరులుగా అయ్యి పాపాలనుహరించేవారికి, శాంతి, శక్తి దేవ్‌లకు, శ్రేష్టాత్మలకు బాప్‌దాదా యొక్క శక్తి సంపన్న ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter

# సత్యమైన సహయోగియే సత్యమైన యోగి ..... 23-11-84

సర్వ సమర్ధుడు, సర్వశక్తివంతుడైన శివబాబా మాట్లాడుతున్నారు:-

ఈరోజు పిల్లల కలయిక యొక్క స్నేహాన్ని చూస్తున్నారు. ఒకే బలం, ఒకే నమ్మకం ఈ ఛత్రఛాయ క్రింద కలయిక యొక్క ఉత్సాహ ఉల్లాసాల ద్వారా కొద్దిగా అయినా అలజడి సంలగ్నతని చలింపచేయదు. విఘ్నం, అలసట మారి స్నేహం యొక్క సహజమార్గం అనుభవం చేసుకుని చేరుకున్నారు. దీనినే ధైర్యం ఉన్న పిల్లలకు తండ్రి సహాయం చేస్తారు అంటారు. ఎక్కడ ధైర్యం ఉంటుందో అక్కడ ఉల్లాసం కూడా ఉంటుంది. ఈవిధంగా సదా ధైర్యం ఉల్లాసంలో ఉండే పిల్లలు ఏకీరసస్థితి ద్వారా మొదటి నెంబర్ లభిస్తుంది. ఎటువంటి కఠినమైన పరిస్థితి అయినా కానీ ధైర్యం మరియు ఉల్లాసం యొక్క రెక్కల ద్వారా సెకనులో ఎగిరే కళ యొక్క ఉన్నత స్థితి ద్వారా ప్రతీ పెద్ద మరియు కఠినమైన పరిస్థితి కూడా చిన్నదిగా మరియు సహజంగా అనుభవం అవుతుంది. ఎందుకంటే ఎగిరేకళ ముందు ఈ చిన్న చిన్న ఆటలు ఆటబొమ్మలుగా అనుభవం అవుతాయి. ఎంత భయానక విషయాలైనా భయానికి బదులు, స్వాభావికంగా అనుభవం అవుతుంది. జబ్బు యొక్క విషయాలు దృఢత ఇప్పించేవిగా అనుభవం అవుతాయి. ఎంత దు:ఖమయ దృశ్యాలు చూసినా లేక విన్నా కానీ అటువంటి దృశ్యాలను చూస్తూ కూడా లోపల సంతోషం యొక్క నగాధా మ్రోగుతుంది. అందువలన సంతోషం యొక్క నగాధా దు:ఖం యొక్క దృశ్యాలపై ప్రభావం వేయదు. ఇంకా శాంతి మరియు శక్తి ద్వారా ఇతరుల దు:ఖం యొక్క అగ్నిని శీతలతా జలంతో అందరికీ సహయోగిగా అవుతారు. ఆ సమయంలో భ్రమించే ఆత్మలకు సహయోగం యొక్క అవసరం ఉంటుంది. ఈ సహయోగం ద్వారానే శ్రేష్ట యోగం యొక్క అనుభవం చేసుకుంటారు. అందరూ మీ సత్యమైన సహయోగాన్నే సత్యమైన యోగంగా భావిస్తారు మరియు అలాగే హాహాకారాల సమయంలో సత్యమైన సహయోగి నుండి సత్యమైన యోగి అవ్వాలి. ఈ ప్రత్యక్షత ద్వారా ప్రత్యక్షఫలం యొక్క ప్రాప్తి ద్వారానే జయజయకారాలు వస్తాయి. ఆ సమయంలోనే మహిమ ఉంది. ఒక్క బిందువు దాహంతో ఉన్నాము. ఈ శాంతిశక్తి యొక్క ఒక్క సెకను యొక్క అనుభూతి రూపీ బిందువు భ్రమించే ఆత్మలకి తృప్తి అనుభవం చేయిస్తుంది. సెకనులో అనేక జన్మల తృప్తి లేక ప్రాప్తి లభించింది. కానీ ఆ ఒక్క సెకను యొక్క శక్తిశాలి స్థితి చాలా కాలం నుండి అభ్యాసి ఆత్మ దాహంతో ఉన్నవారి దాహం తీరుస్తుంది. ఇప్పుడు పరిశీలించుకోండి. ఇలా దు:ఖం, భయానక వాయుమండలం మధ్య సెకనులో మాష్టర్ విధాత, మాష్టర్ వరదాత, మాష్టర్ సాగరుడు అయ్యి ఈ శక్తిశాలి స్థితి యొక్క అనుభవం చేసుకుంటున్నారా? అలాంటి సమయంలో ఏమి జరుగుతుంది? ఇది చూడటం లేక వినటంలో నిమగ్నం అయితే సహయోగిగా కాలేరు. ఈ చూడటం మరియు వినటం యొక్క కోరిక కూడా సర్వ కోరికలు తీర్చే శక్తిశాలి స్థితి తయారవ్వనివ్వదు. అందువలన సదా అల్పకాలిక కోరిక అంటే ఏమిటో తెలియని శక్తిశాలి స్థితిలో ఇప్పటి నుండే అభ్యాసి అవ్వండి. ప్రతి సంకల్పం, ప్రతి శ్వాస, అఖండ సేవాధారి, అఖండ సహయోగి నుండి యోగి అవ్వండి. ఎలాగైతే ఖండితమూర్తులకు ఏ విలువ లేదు. పూజ్యులుగా అయ్యే అధికారం లేదు. అలాగే ఖండిత సేవాధారి, ఖండిత యోగి ఆ సమయంలో అధికారం పొందే అధికారి అవ్వరు. అందువలన ఈ శక్తిశాలి సేవ యొక్క సమయం సమీపంగా రానున్నది. సమయం యొక్క గంటలు

Created by Universal Document Converter

మ్రోగుతున్నాయి. ఎలా అయితే భక్తులు తమ ఇష్ట దేవతలను గంటలతో మేల్కొలుపుతారు, నిద్రపుచ్చుతారు, భోగ్ తినిపిస్తారు, ఇప్పుడు సమయం యొక్క గంటలు మ్రోగుతున్నాయి. కనుక ఇష్టదేవతలు ఎలర్ట్‌గా ఉండాలి. మేల్కొనే ఉన్నారు కానీ పవిత్ర ప్రవృత్తిలో ఎక్కువ సమయం బిజీ అయిపోతున్నారు. దాహంతో ఉన్న ఆత్మలకి దాహం తీర్చడానికి, సెకనులో అనేక జన్మల ప్రాప్తి కలిగిన శక్తిశాలి స్థితి యొక్క అభ్యాసం తయారు చేయటానికి సమయం యొక్క గంటలు మ్రోగుతున్నాయి. ఇప్పుడు ప్రత్యక్షత యొక్క పరదా తెరిచే సమయం. ఇప్పుడు ఇష్టదేవతలను ఆహ్వానిస్తున్నారు. సమయం యొక్క గంటలు మీరందరూ విన్నారు కదా!

ఇలా ప్రతీ పరిస్థితిని ఎగిరే కళ ద్వారా దాటేవారికి, సెకనులో ప్రాప్తి ద్వారా తృప్తి పొందేవారికి, అఖండ సేవాధారులకు, అఖండ యోగి, మాష్టర్ దాత, వరదాత స్వరూపులకు, ఇచ్ఛామాత్రం అవిద్యా స్థితి ద్వారా అందరి కోరికలను పూర్తి చేసే మాష్టర్ సర్వశక్తివాన్ సమర్థ పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సంకల్పాలను సఫలం చేసుకునే సాధనం ....... 28-11-84

బీజరూపీ బాబా పిల్లలతో మాట్లాడుతున్నారు:-

ఈరోజు విశ్వ రచయిత, విశ్వ కళ్యాణకారి బాబా విశ్వ పరిక్రమణ చేయటానికి విశేషంగా పిల్లలందరి పరిస్థితి చూడటానికి నలువైపుల వెళ్ళారు. జ్ఞానీ ఆత్మలను కూడా చూసారు. స్నేహీ సహయోగీ పిల్లలను కూడా చూసారు. భక్తులను, అజ్ఞానీ పిల్లలను కూడా చూసారు. భిన్న భిన్న ఆత్మలు తమ సంలగ్నతతో నిమగ్నం అవ్వటం చూసారు. కొంతమంది కొన్ని కార్యాలు చేసే సంలగ్నతతో, కొంతమంది తెంచుకునే కార్యం యొక్క సంలగ్నతలో, కొంతమంది జోడించే కార్యంలో నిమగ్నం అయ్యి ఉన్నారు. కానీ అందరు తప్పకుండా నిమగ్నం అయ్యి ఉన్నారు. అందరి మనస్సులలో ఇదే సంకల్పం ఉంది. ఏదో లభించాలి, ఏదో తీసుకోవాలి, ఏదో పొందాలి అని. ఈ లక్ష్యంతో ప్రతి ఒక్కరు తమ కార్యంలో నిమగ్నం అయ్యి ఉన్నారు. హద్దు యొక్క ప్రాప్తి కానీ, ఏదో లభించాలి, ఎలాగో అవ్వాలి. దీని మధ్యలో బ్రాహ్మణ పిల్లలను విశేషంగా చూసారు. దేశంలో లేక విదేశంలో పిల్లలందరిలో ఇప్పుడు ఏదో చేయాలి అన్న ఒకే సంకల్పం చూసారు. బేహద్ కార్యంలో ఏదో విశేషత చేసి చూపించాలి తమలో కూడా ఏదో ఒక విశేషత ధారణ చేసి విశేషాత్మగా అవ్వాలి. ఇలాంటి ఉత్సాహం ఎక్కువ మంది పిల్లల్లో చూసారు. ఉత్సాహ ఉల్లాసాల బీజం, స్వపురుషార్థం ద్వారా, వెనువెంట సమయం యొక్క వాతావరణం ద్వారా అందరిలో ప్రత్యక్ష రూపంలో చూసారు. ఈ ఉత్సాహం యొక్క బీజాన్ని మాటిమాటికీ నిరంతరంగా చేసుకునే ధ్యాస ఇచ్చే నీరు మరియు పరిశీలన అంటే సదా వృద్ధిని నీటి యొక్క విధి రూపంలో ధూపం ఇస్తున్నారు. దీనిలో నెంబర్ ప్రకారంగా అవుతున్నారు. బీజం నాటటం అందరికీ వస్తుంది. కానీ పాలన చేసి, ఫలస్వరూపంగా చేయటం, దీనిలో తేడా వస్తుంది.

బాప్‌దాదా అమృతవేళ నుండి పిల్లల ఆట అనండి లేక సంలగ్నత పురుషార్థం అనండి, రోజూ చూస్తున్నారు. ప్రతి ఒక్కరు మంచిగా స్వయం పట్ల, సేవపట్ల ఉత్సాహ ఉల్లాస సంకల్పం


Created by Universal Document Converter

చేస్తున్నారు. ఇలా చేస్తాం, అలా చేస్తాం, తప్పకుండా చేస్తాం, చేసి చూపిస్తాం అని. ఇలాంటి శ్రేష్ఠ సంకల్పం యొక్క బీజం నాటుతున్నారు. బాప్‌దాదాతో ఆత్మిక సంభాషణలో కూడా చాలా మంచి మంచి విషయాలు మాట్లాడుతున్నారు. కానీ ఎప్పుడైతే ఆ సంకల్పాన్ని అంటే బీజాన్ని ప్రత్యక్షంలోకి తీసుకు వచ్చే పాలన చేస్తే ఏమవుతుంది? ఏదో ఒక విషయంలో వృద్ధి యొక్క విధిలో, ఫలస్వరూపంగా చేసే విశేషతలో నెంబర్ ప్రకారం శక్తిననుసరించినవారిగా అవుతున్నారు. ఏ సంకల్పాన్నయినా ఫలీభూతం చేయటానికి సాధనం ఒకటే. అది సదా బీజరూపీ బాబా ప్రతీ సమయం సర్వశక్తుల బలం ఆ బీజంలో నింపాలి. బీజరూపం ద్వారా మీ సంకల్పరూపీ బీజం సహజంగా మరియు స్వతహాగా వృద్ధి పొందుతూ ఫలీభూతం అవుతుంది. కానీ బీజరూపంతో నిరంతరం సంబంధంలేని కారణంగా ఇతరాత్మలను లేదా సాధనాలను వృద్ధి యొక్క విధిగా చేసుకుంటున్నారు. దీని కారణంగా ఇలా చేయాలి, అలా చేయాలి అని విస్తారంలో శ్రమ ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ఎందుకంటే ఏదో ఒక ఆత్మను మరియు సాధనాన్ని ఆధారంగా చేసుకుంటున్నారు. సాగరం మరియు సూర్యుని నుండి నీరు లభించటానికి బదులు ఎన్ని సాధనాలు నీరు ఇచ్చినా ఆత్మనాధారంగా భావించి శక్తినివ్వటం ద్వారా బీజం ఫలీభూతం అవ్వదు. అందువలన శ్రమ చేసిన తర్వాత, సమయం ఉపయోగించిన తర్వాత, ప్రతక్షఫలం యొక్క ప్రాప్తి పొందుతున్నారు. లేకపోతే నడుస్తూ, నడుస్తూ ఉత్సాహం తక్కువైపోతుంది మరియు స్వయంలో లేక సహయోగంతో లేక సేవతో నిరాశ అయిపోతారు. ఇప్పుడిప్పుడే సంతోషం, ఇప్పుడిప్పుడే ఉదాసీనత, రెండు అలలు బ్రాహ్మణజీవితం యొక్క నావను అప్పుడప్పుడు చలింపచేస్తున్నాయి, అప్పుడప్పుడు నడిపిస్తున్నాయి. ఈ రోజుల్లో కొంతమంది జీవితం యొక్క విధి ఇదే కనిపిస్తుంది. నడుస్తున్నారు, కార్యం కూడా చేస్తున్నారు. కానీ ఎలా అవ్వాలో అలా అనుభవం చేసుకోవటం లేదు. అందువలన సంతోషం ఉంది కానీ, సంతోషంలో నాట్యం చేయటం లేదు. నడుస్తున్నారు కానీ, తీవ్రగతితో నడవటం లేదు. శ్రేష్ఠజీవితం వారిగా అయ్యాము, బాబా వారిగా అయ్యాము, సేవాధారిగా అయ్యాము, దు:ఖం, జబ్బు యొక్క ప్రపంచం నుండి తొలగిపోయాం అనే సంతుష్టత ఉంది. కానీ సంతుష్టత మధ్యలో అసంతుష్టత యొక్క అల అవసరం లేనప్పటికీ వస్తుంది. ఎందుకంటే జ్ఞానం సహజం, స్మృతి కూడా సహజమే. కానీ సంబంధం మరియు సంపర్కంలో అతీతంగా మరియు ప్రియంగా అయ్యి ప్రేమ నిలుపుకోవటం, దీనిలో అక్కడక్కడ సహజం, అక్కడక్కడ అసహజం అనుభవం అవుతుంది.

బ్రాహ్మణ పరివారం మరియు సేవాప్రవృత్తి దీనినే సంబంధం సంపర్కం అంటారు. దీనిలో ఏదో ఒక విషయంలో ఎలా అనుభవం చేసుకోవాలో అలా చేసుకోవటం లేదు. దీని కారణంగా రెండు అలలు నడుస్తున్నాయి. ఇప్పుడు సమయం యొక్క సమీపత కారణంగా పురుషార్థం యొక్క ఈ వేగం సమయం అనుసరించి సంపూర్ణ గమ్యాన్ని చేరుకోనివ్వదు. ఇప్పుడు విఘ్నవినాశక్ అయ్యి విశ్వం యొక్క విఘ్నాల మధ్యలో ఉన్న దు:ఖీ ఆత్మలకి సుఖం శాంతి యొక్క అనుభవం చేయించే సమయం. చాలా సమయం నుండి నిర్విఘ్నంగా ఉన్నవారే విఘ్న వినాశక్ కార్యం చేయగలరు. ఇప్పటి వరకు మీ జీవితంలో వచ్చే విఘ్నాలను తొలగించుకోవటంలో బిజీగా ఉండి దానిలోనే శక్తి ఉపయోగిస్తే ఇతరులకు శక్తినివ్వటానికి నిమిత్తంగా ఎలా అవుతారు? నిర్విఘ్నంగా అయ్యి శక్తులను జమ చేసుకోండి. అప్పుడే శక్తిరూపంగా అయ్యి విఘ్నవినాశక్

Created by Universal Document Converter

కార్యం చేయగలరు. విశేషంగా ఈ రెండు విషయాలు చూసారు. అజ్ఞానీ పిల్లలు భారత దేశంలోనే సీటు ఇవ్వటంలో నిమగ్నం అయ్యి ఉన్నారు. రాత్రి పగలు కలలో కూడా సీటే కనిపిస్తుంది. మరియు బ్రాహ్మణ పిల్లలు సెట్ అవ్వటంలో నిమగ్నం అయ్యి ఉన్నారు. విదేశంలో తామే తయారుచేసుకున్న వినాశకారి శక్తితో రక్షించుకునే సాధనం వెతకటంలో నిమగ్నం అయ్యి ఉన్నారు. ఎక్కువ మంది జీవితం, జీవితంగా కాదు ప్రశ్నార్థంగా తయారయ్యింది. అజ్ఞానీలు రక్షణలో నిమగ్నం అయ్యి ఉన్నారు మరియు జ్ఞానీ ఆత్మలు ప్రత్యక్షత జెండా ఎగర వేయటంలో నిమగ్నం అయ్యి ఉన్నారు. ఇది విశ్వం యొక్క పరిస్థితి. ఇప్పుడు అలజడుల నుండి రక్షించుకోండి. రకరకాల అలజడుల్లో భ్రమించే ఆత్మలకు శాంతి యొక్క గమ్యం చూపించాలి.

సదా సంపన్న స్థితి యొక్క సీటుపై సెట్ అయ్యేవారికి, స్వ మరియు విశ్వం యొక్క విఘ్నవినాశకులకు, బీజరూపీ బాబా యొక్క సంబంధం ద్వారా ప్రతి శ్రేష్ఠ సంకల్పరూపీ బీజాన్ని ఫలీభూతం చేసుకుని ప్రత్యక్షఫలం తినేవారికి, సదా సంతుష్టంగా ఉండే సంతుష్టమణి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సర్వశక్తివంతుని, శిక్షకుని యొక్క శ్రేష్ఠ శిక్షణధారి అవ్వండి ..... 3-12-84

అవ్యక్త బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈరోజు సర్వశక్తివాన్ బాబా తన యొక్క నలువైపుల ఉన్న శక్తిసేనను చూస్తున్నారు. ఎవరెవరు సదా సర్వశక్తుల యొక్క శస్త్రధారి, మహావీర్, విజయీ విశేషాత్మలు అని. ఎవరెవరు సదా కాదు కానీ సమయానికి సమయం అనుసరించి శస్త్రధారి అవుతున్నారు అని. ఎవరెవరు సమయానికి శస్త్రధారి అయ్యే ప్రయత్నం చేస్తున్నారు? అందువల్లనే అప్పుడప్పుడు యుద్ధం చేస్తున్నారు. అప్పుడప్పుడు ఓడిపోతున్నారు. అప్పుడప్పుడు ఓటమి, అప్పుడప్పుడు యుద్ధం, ఈ చక్రంలో నడుస్తున్నారు. ఈవిధంగా మూడురకాల సేన యొక్క అధికారి పిల్లలను చూసారు. కానీ విజయీ శ్రేష్టాత్మలు సదా మొదటి నుండే ఎవరెడీగా ఉంటారు. సమయప్రకారం శాస్త్రధారి అవ్వటంలో సమయం శిక్షకునిగా అవుతుంది. సమయరూపీ శిక్షకుని ఆధారంగా నడిచేవారు, సర్వశక్తివాన్ శిక్షకుని యొక్క శిక్షణనుండి ఎవరెడీ అవ్వని కారణంగా అప్పుడప్పుడు సమయానికి మోసపోతున్నారు. మోసపోవటం ద్వారా స్మృతి యొక్క తెలివిలోకి వస్తారు. అందువలన సర్వశక్తివాన్ శిక్షకుని యొక్క శ్రేష్ఠ శిక్షణధారి అవ్వండి. సమయరూపీ శిక్షకుని శిక్షణధారిగా కాదు.

కొంతమంది పిల్లలు బాబాతో ఆత్మిక సంభాషణ చేస్తున్నారు లేక పరస్పరం కూడా ఆత్మిక సంభాషణ చేసుకుంటున్నారు. సాధారణ రూపంతో ఇది మాట్లాడుతున్నారు. సమయం వచ్చినప్పుడు అన్నీ మంచిగా అయిపోతాయి. సమయానికి చూపిస్తాము లేక సమయానికి చేస్తాము అని. కానీ విశ్వపరివర్తక పిల్లలకు సంపన్న శ్రేష్ఠ సమయం యొక్క ఆహ్వానం చేసే కార్యం లభించింది. మీరు స్వర్ణిమ ఉదయం తీసుకురావటానికి నిమిత్తం అయ్యారు. మీరు సమయరూపీ రచనకి మాస్టర్ రచయిత. సమయం అంటే యుగపరివర్తకులు. డబల్ కాలంపైన విజయీలు. ఒక కాలం అంటే

Created by Universal Document Converter

సమయం. రెండవ కాలం అంటే మృత్యువుకి వశీభూతం కారు. అమరభవ యొక్క వరదానీ స్వరూపులు. అందువలన సమయం ప్రకారం చేసేవారు కాదు. కానీ బాబా ఆజ్ఞ ప్రకారం నడిచేవారు. సమయం అజ్ఞానీ ఆత్మలకు శిక్షకునిగా అవుతుంది. మనకి శిక్షకుడు సమర్థుడైన బాబా. ఏదైనా సమయానికి ముందే తయారవుతుంది. ఆ సమయంలో కాదు. మీరు ఎవరెడీ సర్వశస్త్రశక్తిధారి సేన. కనుక సర్వశక్తుల యొక్క శస్త్రాలు ధారణచేసానా అని పరిశీలించుకోండి. ఏ శక్తి అయినా అంటే ఒక శస్త్రం యొక్క లోపం ఉన్నా మాయ ఆ బలహీనత విధి ద్వారానే యుద్ధం చేస్తుంది. అందువలన దీనిలో సోమరిగా ఉండకూడదు మరియు అన్ని విషయాలు మంచిగా ఉన్నాయి. కొద్దిగా బలహీనంగా ఉన్నా కానీ ఆ ఒక బలహీనత మాయ యొక్క యుద్ధానికి మార్గంగా అవుతుంది. ఎలా అయితే బాబా "ఎక్కడయితే బాబా స్మృతి ఉంటుందో అక్కడ నేను తోడు ఉంటాను" అని ప్రతిజ్ఞ చేస్తున్నారో అలాగే 'ఎక్కడ బలహీనత ఉంటుందో అక్కడ వ్యాపించి ఉంటాను' అని మాయ ప్రతిజ్ఞ చేస్తుంది. అందువలన బలహీనత అంశమాత్రంగా కూడా మాయ యొక్క వంశాన్ని ఆహ్వానం చేస్తుంది. సర్వశక్తివాన్ పిల్లలు కనుక అన్నింటిలో సంపన్నం అవ్వాలి. బాబా పిల్లలకు ఏదైతే అధికారం ఇస్తున్నారో లేక శిక్షకుని రూపంలో ఈశ్వరీయ చదువు యొక్క ప్రాప్తి లేక డిగ్రీ ఇస్తున్నారో అది వర్ణనచేస్తున్నారా? సర్వగుణ సంపన్నం అంటున్నారా లేక సంపన్నం అంటున్నారా? సంపూర్ణ నిర్వికారులు, 16 కళా సంపన్నులు అంటున్నారు. 14 కళలు అనటం లేదు కదా! 100% సంపూర్ణ సుఖ, శాంతి వారసత్వం అంటున్నారు. కనుక అలాగే అవ్వాలా లేక ఒకటి సగం బలహీనత ఉన్నా పోతుంది అని భావిస్తున్నారా? కర్మల ఖాతా కూడా లోతైనది. బాబా అమాయకుడు కూడా కానీ కర్మలగతి యొక్క జ్ఞాత కూడా.

ఒకవేళ ఒక సగం బలహీనత ఉండిపోతే ప్రాప్తిలో కూడా సగం జన్మలు ఒక జన్మ వెనుక రావలసి ఉంటుంది. శ్రీకృష్ణునితో పాటూ విశ్వ మహారాజు మొదటి లక్ష్మినారాయణుల యొక్క ఉన్నత కుటుంబంలోకి లేక సమీప సంబంధం లోకిరారు. ఎలా అయితే సంవత్సరం ఒకటి - ఒకటితో ప్రారంభమవుతుందో, అలా క్రొత్త సంబంధం, క్రొత్త ప్రకృతి, నెంబర్ వన్ క్రొత్త ఆత్మలు. క్రొత్తది అంటే పై నుండి దిగిన క్రొత్మాత్మలు. క్రొత్త రాజ్యం, క్రొత్తదనం యొక్క సమయం యొక్క సుఖం, సత్వప్రధాన మొదటి నెంబర్ యొక్క ప్రకృతి యొక్క సుఖం, మొదటి నెంబర్ ఆత్మలే పొందుతారు. మొదటి నెంబర్ అంటే సమయానికి విజయం పొందేవారు. కనుక ఖాతా పూర్తి అయిపోతుంది. బాబాతో వరదానం లేక వారసత్వం పొందటానికి ప్రతిజ్ఞ ఇదే చేసారు - వెంట ఉంటాను, వెంట వెళ్తాను, మరియు మరలా తిరిగి బ్రహ్మాబాబా వెనుక రాజ్యంలోకి వస్తాను. వెనుక వస్తాం అని ప్రతిజ్ఞ చేయలేదు. సమానంగా అవ్వాలి. వెంట ఉండాలి. సంపన్నత, సమానత సదా ఉంటే ప్రాప్తికి అధికారి అవుతారు. అందువలన సంపన్న మరియు సమానంగా అయ్యే సమయం సోమరితనంలో పోగొట్టుకుని అంతిమంలో తెలివిలోకి వస్తే ఏమి పొందుతారు? కనుక ఈ రోజు సర్వశక్తులను, శస్త్రాలను పరిశీలిస్తున్నాను. ఫలితం వినిపించాను. మూడు రకాల పిల్లలను చూసాను. మీరు ఆలోచిస్తారు. ముందు ముందు సోమరితనం యొక్క నడవడిక కొద్దిగా ఉంటే ఫరవాలేదు, బాబా సహాయం చేస్తారు అని. కానీ అది సమయానికి మోసం చేయకూడదు. మరియు నాజూకుగా ఇలా ఆలోచించలేదు అని నిందించకండి. అందువలన నాజూకు సమయం రావటానికి గుర్తులు ఇది తీవ్రతతో సంపన్నంగా అవటానికి గుర్తులు. అర్థమైందా? అన్నివైపుల

Created by Universal Document Converter

నుండి వచ్చిన శక్తిశాలి పిల్లలకు, సదా అలర్ట్‌గా ఉండే వారికి, సదా సర్వశక్తుల యొక్క శస్త్రధారులకు, సర్వాత్మలను సంపూర్ణ సంపన్నం చేసి శక్తుల సహయోగం ఇచ్చేవారికి, శ్రేష్ఠ కాలం, శ్రేష్ఠయుగం తీసుకువచ్చేవారికి, యుగపరివర్తక మొదటి నెంబర్, మొదటి సంపన్న రాజ్య భాగ్యాధికారులకు, ఈ విధమైన సర్వశ్రేష్ఠ పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సంపూర్ణకామజీత్ అంటే హద్దు యొక్క కామనలకు తీతం.....5-12-84

సర్వుల యొక్క మనోకామనలను పూర్తి చేసే శివబాబా మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా తన యొక్క సర్వశ్రేష్ఠ భుజాలనుచూస్తున్నారు. భుజాలందరు స్నేహము మరియు శక్తి ద్వారా విశ్వపరివర్తనా కార్యంలో నిమగ్నమై ఉన్నారు. అందరు ఒకనికే భుజాలు. అందువలనే అందరిలో ఒకే సంలగ్నత ఉంది -తమ ఈశ్వరీయ పరివారం యొక్క తమ సోదరి, సోదరులు తమ తండ్రిని మరియు తమ యొక్క అసలైన పరివారాన్ని తెలుసుకోని కారణంగా, పిల్లలుగా ఉన్నప్పటికీ బాబా నుండి భాగ్యం పొందడం నుండి వంచితంగా ఉన్నారు - ఇలా భాగ్యం నుండి వంచితం అయిన ఆత్మలను బ్రతికించాలి అని. ఏదోక అధికారం యొక్క బిందువు ద్వారా వారిని కూడా బాబా యొక్క పరిచయంతో పరిచయం చేయాలి. ఎందుకంటే మీరందరు మొత్తం వంశావళికి పెద్దవారు. పెద్ద పిల్లలు తండ్రి సమానంగా మహిమ చేయబడతారు. అందువలనే పెద్దవారికి చిన్న అజ్ఞాని సోదరి, సోదరులపైదయ మరియు ప్రేమ స్వతహాగానే వస్తుంది. ఎలా అయితే హద్దు పరివారంలో పెద్దవారికి పరావారం పట్ల సదా ధ్యాస ఉంటుందో అలాగే మీరు బేహద్ పరివారం యొక్క పెద్దవారు కనుక ధ్యాస ఉంటుంది కదా! ఎంత పెద్ద పరివారం! మొత్తం బేహద్‌పరివారం ఎదురుగా ఉంటుందా? అందరి పట్ల దయాకిరణాలు, ఆత్మిక ఆశీర్వాదం యొక్క కిరణాలు, వరదానం యొక్క కిరణాలు వ్యాపింపచేసే మాస్టర్ సూర్యులు కదా! ఎలా అయితే సూర్యుడు స్వయం ఎంతో ఉన్నతంగా ఉండి నలువైపుల కిరణాలను వ్యాపింపచేస్తాడు. క్రింద ఉండటం ద్వారా నలువైపుల కిరణాలను వ్యాపింపచేయలేడు. అలాగే మీరు కూడా ఉన్నతోన్నతమైన బాబా సమానంగా ఉన్నత స్థితిలోస్థితులైనప్పుడే బేహద్ కిరణాలు వ్యాపింప చేయగలరు అంటే బేహద్‌సేవాధారిగా అవ్వగలరు. అందరు ఈవిధమైన బేహద్ సేవాధారులు కదా! సర్వాత్మల మనోకామనలను పూర్తి చేసే కామధేనువులు కదా!సర్వుల మనోకామనలు పూర్తి చేసేవారు స్వయం మనస్సు యొక్క కామనలను పూర్తి చేసుకోవటంలో బిజీగా లేరు కదా? మీ మనస్సు యొక్క కామనలే పూర్తి కాకపోతే ఇతరుల మనస్సుయొక్క కామనలను ఎలా పూర్తి చేయగలరు? అన్నింటికంటే ఉన్నతోన్నతమైన మనోకామన బాబాని పొందాలి అని ఉండేది. ఎప్పుడైతే ఆ శ్రేష్ఠకామన పూర్తి అయిపోయిందోఆశ్రేష్ఠ కామనలోఅన్ని చిన్న,చిన్నహద్దు యొక్క కోరికలు ఇమిడి ఉన్నాయి. శ్రేష్ఠ బేహద్ కామనల ముందు ఏ హద్దు యొక్క కామనలైనా ఉండిపోతాయా ఏమిటి? ఈ హద్దు యొక్క కామనలు కూడా మాయతో ఎదుర్కోనివ్వవు. ఈ హద్దు యొక్క కోరిక బేహద్ స్థితి ద్వారా బేహద్‌సేవ చేయనివ్వదు. హద్దు యొక్క కోరికలనుకూడాసూక్ష్మరూపంలో పరిశీలన చేసుకోండి - ముఖ్యంగా కామ వికారంయొక్క అంశం లేదా వంశం. అందువలనే కామనకు


Created by Universal Document Converter

వశం అయ్యి ఎదుర్కోలేకపోతున్నారు. బేహద్ మనోకామనలను పూర్తి చేసేవారిగా అవ్వటంలేదు. కామజీత్ అంట హద్దు కామనలను జయించటం. ఇలా మనోకామనలనుపూర్తి చేసే విశేషాత్మలు. మన్మనాభవ యొక్క స్థితి ద్వారా మనస్సు యొక్క హద్దు కోరికలను పూర్తి చేసుకుని అంటే సమాప్తి చేసుకుని ఇతరుల మనోకామనలను పూర్తి చేసే సమయం. తృప్తి ఆత్మలే ఇతరుల కోరికలను పూర్తి చేయగలరు. ఇప్పుడు వాణీకి అతీతమైనస్థితిలో ఉండే వానప్రస్థస్థితిలో కామనాజీత్ అంటే సంపూర్ణకామజీత్ యొక్క ఉదాహరణగా విశ్వం ముందు అవ్వండి. మీ చిన్న, చిన్న సోదరీ, సోదరులు ఈ కోరికతో పెద్దవారైనా మీవైపు చూస్తున్నారు. మా మనోకామనలనుపూర్తి చేయండి అని పిలుస్తున్నారు. మా సుఖం, శాంతి యొక్క కోరికలను పూర్తి చేయండి అని. కనుక మీరు ఏం చేస్తారు?అందరి మనస్సు నుండి, చెప్పటం ద్వారా కాదు, వాయుమండలం యొక్క సంగటన యొక్క మర్యాదా ప్రమాణంగా కాదు, మనస్సుతో ఇదే శ్రేష్ఠ ధ్వనిరావాలి -ఇచ్ఛా మాత్రం అవిద్యా అని.

కొంతమంది పిల్లలు చాలా చతురమైనవారు. చతురుడైన బాబా కంటే కూడా చతురత చేస్తున్నారు. హద్దు యొక్క కోరకలు ఉంటున్నాయి, ఇలా, ఇలా అని కానీ మరలా వాటిని శుభ కోరికలు, సేవా కొరకు అంటున్నారు. స్వయానికి కోరిక ఉంటుంది కానీ బయటికి సేవారూపంగా తయారుచేసేస్తున్నారు. అందువలనే బాప్‌దాదా నవ్వుకుంటూ, తెలిసినప్పటికీ, చూస్తున్నప్పటికీ, చతురత అని తెలిసినప్పటికీ కొంతమంది పిల్లలకు బయటికి సైగ చేయటంలేదు. కానీ డ్రామానుసారం తప్పకుండా సైగ లభిస్తుంది. అది ఎలా? హద్దు యొక్క కోరికలు పూర్తి అవుతూ ఆ రూపం ప్రాప్తి యొక్క రూపంగా ఉంటుంది కానీ లోపల ఒక కోరిక ఇతర కోరికలను పుట్టిస్తూ ఉంటుంది. అందువలనే మానసిక అలజడి రూపంలో సైగ లభిస్తూ ఉంటుంది. బయటికి ఎంతగా హద్దు యొక్క ప్రాప్తులతో తింటూ, త్రాగుతూ, పాడుతూ ఉన్నా కానీ ఈ మనస్సు యొక్క అలజడిని దాచుకునే సాధన చేస్తారు. లోపల మనస్సుతృప్తిగా ఉండదు. అల్పకాలికంగా ఉంటుంది కానీ సదాకాలిక తృప్తిస్థితి మరియు బాబా లభించారు అంటే ప్రపంచం లభించినట్లే అనే ఈ మనస్సు యొక్క పాటను పాడలేరు. వారు బాబాకి కూడా చెప్తారు - నువ్వు లభించావు కానీ ఇది కూడా తప్పకుండా కావాలి అని. ఇలా కావాలి, కావాలి అనే కోరికతో తృప్తిగా ఉండలేరు. సమయానుసారం ఇప్పుడు అందరి నుండి ఒకే ఇచ్ఛా మాత్రం అవిద్యా యొక్క ధ్వని రావాలి అప్పుడే ఇతరుల కోరికలను పూర్తి చేయగలరు. ఇప్పుడు కొద్ది సమయంలో ఒక్కొక్క శ్రేష్ఠాత్మ విశ్వం యొక్క చైతన్య బండారాగా అనుభవం చేసుకుంటారు. బికారి అయ్యి వస్తారు. మీరే నిండు బండారా అనే ధ్వని వస్తుంది.ఇప్పటివరకు ఎవరో ఉన్నారు అని వెతుకుతున్నారు కానీ వారు ఎక్కడ ఉన్నారు, ఎవరు అనేది స్పష్టంగా అర్థం చేసుకోవటంలేదు. కానీ ఇప్పుడు సమయం యొక్క గుర్తు పడుతుంది. ఎలా అయితే మార్గం యొక్క గుర్తు ఉంటుంది కదా! ఇటు వెళ్ళండి అని యారో మార్క్ చూపిస్తారు కదా! అలాగే అందరికీ ఇక్కడికి వెళ్ళండి అనే అనుభూతి అవుతుంది. ఇలా నిండు బండారీగా అయ్యారా? సమయం కూడా మీకు సహయోగిగా అవుతుంది. శిక్షకునిగా కాదు, సహయోగిగా అవుతుంది.బాప్‌దాదా సమయానికి ముందుగానే పిల్లలందరినీ సంపన్న స్వరూపంలో నిండు బండారీ రూపంలో, ఇచ్ఛా మాత్రం అవిద్యాగా, తృప్తి ఆత్మ రూపంలో చూడాలనుకుంటున్నారు. ఎందుకంటే ఇప్పటినుండి సంస్కారాన్ని నింపుకోకపోతే అంతిమంలో సంస్కారాన్ని నింపుకునేవారు

Created by Universal Document Converter

చాలా కాలంయొక్క ప్రాప్తికి అధికారిగా అవ్వలేరు. అందువలన విశ్వం కొరకు విశ్వ ఆధారమూర్తులు. విశ్వం ముందు ప్రపంచానికి వెలుగు. ప్రపంచానికి కులదీపాలు. ఏదైతే శ్రేష్ఠమహిమ ఉందో ఆ సర్వ శ్రేష్ఠ మహిమకు అధికారి ఆత్మలు. ఇప్పుడు విశ్వం ముందు మీ సంపన్న స్వరూపంలో ప్రత్యక్షం అయ్యి చూపించండి. అర్థమైందా!

వచ్చినటువంటి విశేష సేవాధారి పిల్లలకు విశేష స్నేహస్వరూపంతో బాప్‌దాదాస్నేహం యొక్క స్వాగతంచేస్తున్నారు. కుడిభుజాలైన పిల్లలకు సమానత యొక్క షేక్‌హ్యాండ్ ఇస్తున్నారు. భలే వచ్చారు. మంచిది.

విశ్వం యొక్క మనోకామనలనుపూర్తి చేసేవారికి, సదా సంపన్న తృప్తి ఆత్మలకు, విశ్వానికి ఆధారమూర్తులకు, ప్రతిసమయం విశ్వకల్యాణం యొక్క శ్రేష్ఠకామనలో స్థితులై ఉండేవారికి, విశ్వం ముందు మాస్టర్ విశ్వ రక్షకులుగా అయ్యి సర్వులను రక్షించేవారికి, సర్వ శ్రేష్ఠ మహానాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## పాత ఖాతా సమాప్తి అయిన దానికి గుర్తు..... 10-12-84

కమలపుష్ప సమానంగా చేసేటటువంటి బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈ రోజు బాప్‌దాదా సాకార తనువు యొక్క ఆధారం తీసుకుని సాకారి ప్రపంచంలో సాకార రూపధారి పిల్లలను కలుసుకోవటానికి వచ్చారు. వర్తమాన సమయం యొక్క అలజడి ప్రపంచం అంటే దు:ఖ వాతావరణ ప్రపంచంలో బాప్‌దాదా తన యొక్క అచంచలమైన సిర్థమైన పిల్లలను చూస్తున్నారు. అలజడిలో ఉంటూ అతీతంగా మరియు బాబాకి ప్రియంగా ఉండే కమలపుష్పాలను చూస్తున్నారు. భయ వాతావరణంలో ఉంటూ నిర్భయశక్తి స్వరూప పిల్లలను చూస్తున్నారు. ఈ విశ్వపరివర్తక నిశ్చింత చక్రవర్తులను చూస్తున్నారు. నలువైపుల ఉన్న చింత, వాయుమండలం యొక్క ప్రభావం అంశమాత్రం కూడా పడనటువంటి నిశ్చింత చక్రవర్తులుగా ఉండాలి. వర్తమాన సమయంలో విశ్వంలో ఎక్కువ మంది ఆత్మలలో భయం మరియు చింత ఈ రెండే విశేషంగా అందరిలో ప్రవేశించి ఉన్నాయి. వారు ఎంత చింతలో ఉన్నారో మీరు అంత శుభచింతకులు చింతకి బదులు శుభచింతన భావనా స్వరూపంగా అయ్యారు. భయానికి బదులు సుఖం యొక్క పాట పాడుతున్నారు. ఇంత పరివర్తన అనుభవం చేసుకుంటున్నారు కదా! సదా శుభచింతకులు అయ్యి సదా శుభభావన, శుభ కామన యొక్క మానసిక సేవ ద్వారా అందరికి సుఖం, శాంతి ఇచ్చేవారు కదా! అకాలమృత్యు ఆత్మలకు, అకాలమూర్తి అయ్యి శాంతి మరియు శక్తి యొక్క సహయోగం ఇచ్చేవారు కదా! ఎందుకంటే వర్తమాన సమయం అకాల మృత్యువుల యొక్క సీజన్, ఎలా అయితే గాలి, తుఫానులు, సముద్ర తుఫానులు అకస్మాత్తుగా వస్తాయో అలాగే ఈ అకాలమృత్యువుల తుఫాను కూడా అకస్మాత్తుగా మరియు వేగంతో వచ్చి ఒకేసారి అనేక మందిని తీసుకు వెళ్ళిపోతుంది. ఈ అకాలమృత్యువుల తుఫాను ఇప్పుడు ప్రారంభమయ్యింది. విశేషంగా భారతదేశంలో మత కలహాలు, గృహకలహాలు మరియు ప్రకృతి ఆపదలే ప్రతి కల్పం పరివర్తనకు నిమిత్తం అవుతాయి. విదేశం యొక్క రూపురేఖ వేరుగా ఉంటుంది. కానీ భారతదేశంలో


Created by Universal Document Converter

ఈ రెండు విషయాలు విశేషంగా నిమిత్తమవుతాయి. ఈ రెండింటి రిహార్సల్స్ చూస్తున్నారు. రెండూ వెనువెంట పాత్రను అభినయిస్తున్నాయి.

పిల్లలు ఒకే సమయంలో మృత్యువులు ఏ విధంగా మరియు ఎందుకు వస్తున్నాయి అని అడుగుతున్నారు. ఇప్పుడు సంపన్నంగా అయ్యే సమయం సమీపంగా వస్తుంది. ఇదైతే తెలుసుకున్నారు కదా! అనుభవం చేసుకుంటున్నారు కూడా. అందరి ఆత్మలకి ద్వాపరయుగం లేక కలియుగంలో చేసిన వికర్మలు లేక పాపాల ఖాతా ఏదైతే ఉందో అది ఇప్పుడు సమాప్తి చేసుకోవాలి. ఎందుకంటే ఇప్పుడు ఇంటికి తిరిగి వెళ్ళాలి. ద్వాపరం నుండి చేసిన కర్మ లేక వికర్మల యొక్క రెండింటి ఫలం ఒకవేళ ఈ జన్మలో సమాప్తి చేసుకోకపోతే రెండవ జన్మలో కూడా ఖాతా లేక ప్రాప్తి యొక్క లెక్క నడుస్తుంది. ఇప్పుడు అంతిమ సమయం మరియు పాపాల ఖాతా ఎక్కువగా ఉంది. అందువలన ఇప్పుడు తొందర తొందరగా జన్మ మరియు తొందరగా మృత్యువు. ఈ శిక్ష ద్వారా అనేకాత్మల పాతఖాతా సమాప్తి అవుతుంది. కనుక వర్తమాన సమయంలో మృత్యువు కూడా భయంగా మరియు జన్మ కూడా చాలా ఎక్కువ దు:ఖంతో లభిస్తుంది. సహజ మృత్యువు లేదు. సహజ జన్మ లేదు. కనుక భయంకర మృత్యువు మరియు దు:ఖమయ జన్మ ఇది తొందరగా కర్మల ఖాతా పూర్తి చేసుకునే సాధనం. ఎలాగైతే ఈ రోజుల్లో పాత ప్రపంచంలో చీమలను, దోమలను చంపటానికి సాధనాలను తయారుచేస్తున్నారు కదా! ఆ సాధనాల ద్వారా ఒకేసారి చీమలు, దోమలు లేక అనేక రకాల పురుగులు వినాశనమైపోతున్నాయి. అలాగే ఈరోజుల్లో మానవులు కూడా దోమలు, చీమల మాదిరిగా అకాలమృత్యువులకు వశం అవుతున్నారు. మానవులకు మరియు చీమలకు తేడాయే లేదు. ఈ అన్ని కర్మల ఖాతాలు సదాకాలికంగా సమాప్తి అవ్వటానికే సమయం అనుసరించి ఈ అకాలమృత్యువుల తుఫానులు వస్తున్నాయి. అలాగే ధర్మరాజపురిలో కూడా అంతిమంలో శిక్షల పాత్ర నిర్ణయించబడి ఉంది. కానీ ఆ శిక్షణ కేవలం ఆత్మ తనకు తాను అనుభవిస్తుంది మరియు కర్మల ఖాతా పూర్తి చేసుకుంటుంది. కర్మలఖాతా అనేక రకాలలో కూడా విశేషంగా మూడు రకాలుగా ఉంటుంది. 1. ఆత్మ తనకు తాను అనుభవించే ఖాతా. రోగాల ద్వారా అనుభవించటం, తనకు తానే ఆత్మ అనుభవించటం, తనకు తానే ఆత్మ తనువు రోగం ద్వారా కర్మల ఖాతా పూర్తి చేసుకుంటుంది. అలాగే బుద్ధి బలహీనం అవ్వటం లేదా ఏదో ఒక భూతం ప్రవేశించటం. ఇలా రకరకాల శిక్షల ద్వారా ఆత్మ స్వయం కర్మల ఖాతా అనుభవిస్తుంది. 2. సంబంధ సంపర్కం ద్వారా దు:ఖం యొక్క పాత్ర. ఇదైతే ఎలాగో తెలుసు కదా! 3. ప్రకృతి ఆపదల ద్వారా కర్మలఖాతా పూర్తి అవ్వటం. ఈ మూడింటి ఆధారంగా కర్మల ఖాతా పూర్తవుతుంది. ధర్మరాజపురిలో సంబంధ సంపర్కాల ద్వారా లేక ప్రకృతి ఆపదల ద్వారా కర్మల ఖాతా పూర్తి అవ్వదు. అది ఇక్కడ సాకార సృష్టిలోనే పూర్తి అవుతుంది. మొత్తం పాత ఖాతాలన్నీ సమాప్తి అవ్వవలసిందే. అందువలన ఈ కర్మలఖాతా సమాప్తి యొక్క మిషనరీ ఇప్పుడు తీవ్రవేగంతో నడవాలి. విశ్వంలో ఇవన్నీ జరగవలసిందే. అర్థమయ్యిందా? ఈ కర్మల లెక్కలఖాతా గుహ్యమైనది. ఇప్పుడు మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి - ఆత్మనైనా నా తీవ్ర పురుషార్థం ద్వారా అన్ని పాత ఖాతాలు సమాప్తి అవుతున్నాయా లేక ఏదైనా బరువు ఉందా? పాత ఖాతా కొద్దిగా ఉందా లేక సమాప్తి అయిపోయిందా? దీని విశేష గుర్తు తెలుసా? శ్రేష్ఠ పరివర్తనలో లేక శ్రేష్ఠకర్మ చేయటంలో ఏదైనా మీ స్వభావ సంస్కారాలు విఘ్నం వేస్తున్నాయి లేక ఎంత చేయాలో

Created by Universal Document Converter

ఎంత ఆలోచిస్తున్నారో అంత చేయటం లేదు. ఇదే మాట మరియు సంకల్పం నడుస్తుంది ఎందుకు అయిపోతుందో తెలియటం లేదు అని.స్వయం కోరిక శ్రేష్టంగా ఉన్నా ధైర్యం, ఉల్లాసం ఉన్నా కూడా పరవశం అనుభవం చేసుకుంటున్నారు. ఇలా చేయకూడదు, ఆలోచించకూడదు, కానీ అయిపోతుంది అంటున్నారు. దీనినే పాత స్వభావ సంస్కారాలకు స్వయం పరవశం అవ్వటం అంటారు. లేక ఏదో ఒక సాంగత్య దోషానికి, ఏదో ఒక వాయుమండలం యొక్క వైబ్రేషన్స్‌కి పరవశం అవ్వటం. ఈ మూడు రకాల పరవశం యొక్క స్థితులు అవసరం లేనప్పటికీ ఉండటం, ఆలోచించనప్పటికీ అవ్వటం లేక పరవశం అయ్యి సఫలత పొందకపోవటం. ఇవన్నీ వెనుకటి పాతఖాతా బరువుకి గుర్తు. ఈ గుర్తు ద్వారా ఏ రకమైన బరువు ఎగిరే కళ యొక్క బరువు నుండి క్రిందకి తీసుకురావటం లేదు కదా అని మీకు మీరు పరిశీలించుకోండి. ఖాతా సమాప్తి అంటే ప్రతి ప్రాప్తి యొక్క అనుభవంలో ఎగిరేకళ ఉంటుంది. దు:ఖమయ ప్రపంచంలో దు:ఖఘటనల ప్రపంచం పడిపోనున్నది. అటువంటి సమయంలో బాబా యొక్క ఛత్రఛాయయే రక్షణకి సాధనం. ఛత్రఛాయ ఉంది కదా! అందరూ కలుసుకోవటానికి వచ్చారు. ఈ కలయిక ఎంత భయానక దృశ్యాన్నైనా కానీ ఆటలా అనుభవం చేయిస్తుంది. భయం ఉండదు. కలయిక యొక్క పాట పాడుతూ ఉంటారు. సంతోషంలో నాట్యం చేస్తారు. ఇతరులకు కూడా ధైర్యం యొక్క సహయోగం ఇస్తారు. స్థూలంగా నాట్యం చేయటం కాదు, ఇది సంతోషంతో నాట్యం చేయటం. కలయిక సదా జరుపుకుంటున్నారు కదా! కలయిక మేళాలోనే ఉంటున్నారు. మరలా మధువనం మేళాలోకి వచ్చారు. బాప్‌దాదా కూడా ఇటువంటి మేళా జరుపుకునే పిల్లలను చూసి సంతోషిస్తారు. మధువనం శృంగారం, మధువనం చేరుకున్నారు.

ఈ విధంగా స్వయం సర్వ కర్మల ఖాతా సమాప్తి చేసుకుని ఇతరుల కర్మల ఖాతా పూర్తి చేసే శక్తి స్వరూప ఆత్మలకు, సదా దు:ఖం, భయానక వాతావరణంలో ఉంటూ అతీతంగా మరియు బాబాకు ప్రియంగా ఉండే కమల పుష్పాలకు, సర్వాత్మల పట్ల శుభచింతకులుగా ఉండే శ్రేష్టాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## విశేషాత్మల కర్తవ్యం....12-12-84

సదా దాత, వరదాత శివబాబా తన పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు మనోభిరాముడైన బాబా తన యొక్క మనస్సుతో సంతోషంగా ఉండే పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. మొత్తం విశ్వంలో సదా మనస్సుతో సంతోషంగా ఉండే పిల్లలు మీరే. మిగిలినవారందరు ఎప్పుడో అప్పుడు ఏదోక మనస్సు యొక్క బాధతో దు:ఖీగా అవుతారు. ఇలా మనస్సు యొక్క బాధను హరించే దు:ఖహర్త, సుఖదాత బాబా యొక్క సుఖస్వరూప పిల్లలు మీరు. మిగిలినవారందరు మనస్సు యొక్క బాధ యొక్క అయ్యో, అయ్యో అనే మాట వస్తుంది. మరియు మనస్సుతోసంతోషంగా ఉండే పిల్లలైన మీ మనస్సునుండి ఓహో, ఓహో అనే మాట వస్తుంది. ఎలా అయితే స్థూల శరీరం యొక్క బాధ రకరకాలుగా ఉంటుందో అలాగే ఈరోజుల్లో మనుష్యాత్మల యొక్క మనస్సు యొక్క బాధ కూడా అనేక రకాలుగా ఉంది. అప్పుడప్పుడు


Created by Universal Document Converter

తనువు యొక్క కర్మభోగం యొక్క బాధ, అప్పుడప్పుడు సంబంధ,సంపర్కాల ద్వారా దు:ఖీగా అయ్యే బాధ, అప్పుడప్పుడు ధనం ఎక్కువగా రావటం లేదా తక్కువ అయిపోవటం రెండింటి చింత యొక్క బాధ, అప్పుడప్పుడు ప్రకృతి ఆపదల ద్వారా దు:ఖం యొక్క బాధ, అప్పుడప్పుడు అల్పకాలిక కోరికల అప్రాప్తి యొక్క దు:ఖం యొక్క బాధ. ఇలా ఒక బాధ ద్వారా అనేక బాధలు పుడుతూ ఉంటాయి.విశ్వమంతా దు:ఖంతో,బాధతో పిలిచేవారిగా అయిపోయారు.అటువంటి సమయంలో సుఖదాయి, సుఖస్వరూప పిల్లల కర్తవ్యం ఏమిటి? జన్మ జన్మల దు:ఖం బాధ యొక్క అప్పు నుండి అందరినీ విడిపించండి.ఈ పాత అప్పుదు:ఖం,బాధ రూపంగా అయిపోయింది. అటువంటి సమయంలో మీ అందరి కర్తవ్యం ఏమిటంటే - దాతగా అయ్యి ఏ ఆత్మకి ఏవిధమైన అప్పు యొక్క ఋణం ఉందో వారిని ఆ ప్రాప్తితో నిండుగా చేయండి. తనువు యొక్క కర్మభోగం యొక్క దు:ఖం యొక్క బాధతో ఉన్న ఆత్మకి కర్మయోగం ద్వారా కర్మభోగం సమాప్తి చేయాలి. ఇలా కర్మయోగిగా అయ్యే శక్తి యొక్క ప్రాప్తి మహాదానం రూపంలో ఇవ్వండి.వరదాన రూపంలో ఇవ్వండి. స్వయం అప్పుతో ఉన్నారు, శక్తిహీనంగా ఉన్నారు, ఖాళీగా ఉన్నారు కనుక అటువంటి వారికి మీ కర్మయోగం యొక్క శక్తిని ఇవ్వండి. ఎంతో కొంత మీ ఖాతా నుండి వారి ఖాతాలో జమ చేయండి అప్పుడు వారు ఆ అప్పు యొక్క ఋణం నుండి ముక్తి అయిపోతారు. ఇంత సమయం డైరెక్ట్ బాబా యొక్క వారసులు అయ్యి సర్వశక్తుల యొక్క వారసత్వాన్ని జమచేసుకున్నారు కనుక ఆ జమ చేసుకున్న ఖాతానుండి విశాలహృదయంతో దానం చేయండి, అప్పుడు మనస్సు యొక్క బాధను సమాప్తి చేయగలరు.ఎలా అయితే అంతిమ సమయం సమీపంగా వస్తుందో అలాగే సర్వాత్మల భక్తి యొక్క శక్తి కూడా సమాప్తి అయిపోతుంది.ద్వాపరయుగం నుండి రజోగుణి ఆత్మలలో కూడా దాన,పుణ్యాలు శక్తి ఉంది, ఆ భక్తి శక్తి కూడా మీ ఖాతాలో జమ అయ్యి ఉంది. అందువలనే తమ ఆత్మ నిర్వహణ కొరకు ఏదోక శాంతి యొక్క సాధనాలను పొందారు. కానీ ఇప్పుడు తమోగుణి ఆత్మలు ఈ కొద్ది సమయం యొక్క సుఖం యొక్క ఆత్మ నిర్వహణ సాధనాల నుండి కూడా ఖాళీఅయిపోయారు.అంటే భక్తి యొక్క ఫలాన్ని కూడా తినేసి ఖాళీ అయిపోయారు. ఇప్పుడు పేరుకి భక్తి అంతే. ఫలస్వరూప భక్తి కాదు. భక్తి యొక్క వృక్షం విస్తారాన్ని పొందింది. వృక్షం యొక్క రంగు రంగుల కొమ్మల యొక్క వెలుగు తప్పకుండా ఉంది. కానీ శక్తిహీనంగా ఉన్న కారణంగా ఫలం లభించడంలేదు. ఎలా అయితే స్థూలవృక్షం కూడా పూర్తి విస్తారం అవుతుందో, జడీభూత స్థితికి చేరుకుంటుందో అప్పుడు ఫలదాయకంగా అవ్వదు.కానీ నీడ నిచ్చేదిగా ఉంటుంది. అలాగే భక్తి యొక్క వృక్షం కూడా మనస్సుని సంతోషం చేసే నీడను తప్పకుండా ఇస్తుంది.గురువుని చేసుకుంటే ముక్తి లభించేస్తుంది, తీర్థయాత్రలు,దాన,పుణ్యాలు చేస్తే ప్రాప్తి వచ్చేస్తుంది. ఇలా మనస్సుని సంతోషం చేసే నమ్మకం యొక్క నీడ ఇప్పుడు ఉండి పోయింది. ఇప్పుడు కాకపోయినా ఎప్పుడైనా లభిస్తుంది అనే ఈనీడలో భ్రమించే అమాయక భక్తులు విశ్రాంతి తీసుకుంటున్నారు కానీ ఫలంలేదు.అందువలనే అందరు ఆత్మ నిర్వహణ యొక్క ఖాతాతో ఖాళీగా ఉన్నారు. అటువంటి సమయంలో నిండుగా ఉన్న ఆత్మలైన మీ కర్తవ్యం - మీ జమ చేసుకున్న ఖాతా యొక్క లెక్క నుండి అటువంటి ఆత్మలకుధైర్యం, ఉల్లాసం ఇప్పించాలి. మీకు జమ అయ్యి ఉందా లేదా మీ పట్లే సంపాదించుకుని మరలా తినేసారా! సంపాదించుకోవటం మరియు తినేయటం ఇటువంటి వారిని రాజయోగి అని అనరు.స్వరాజ్యాధికారి అని అనరు. రాజా బండారా సదా


Created by Universal Document Converter

నిండుగా ఉంటుంది. ప్రజాపాలనా బాధ్యత రాజుపై ఉంటుంది. స్వరాజ్యాధికారి అంటే సర్వ ఖజానాలతో నిండుగా ఉంటారు. ఒకవేళ ఖజానాలు నిండుగా లేకపోతే కనుక ఇప్పుడు కూడా ప్రజాయోగులే. రాజయోగులు కాదు. ప్రజలు సంపాదించుకుంటూ ఉంటారు మరియు తినేస్తూ ఉంటారు. షావుకారు ప్రజలు కొద్దిగా జమ చేసుకుని ఉంచుకుంటారు.కానీ రాజు అంటే ఖజానాలకు యజమాని. కనుక రాజయోగి అంటే స్వరాజ్యాధికారి ఆత్మలు.ఏ ఖజానాలో జమాఖాతా ఖాళీ అవ్వదు.కనుక మిమ్మల్ని మీరు చూసుకోండి -ఖజానాలు నిండుగా ఉన్నాయా? అని.దాత పిల్లలైన మీకు సర్వులకు ఇచ్చే భావనుందా లేదా స్వయంలోనే నిమగ్నమై ఉన్నారా! స్వయం యొక్క పాలనలోనే సమయం గడిచిపోతుందా లేదా ఇతరులను పాలన చేసేసమయం మరియు ఖజానా నిండుగా ఉందా! ఇక్కడ సంగమయుగం నుండి ఆత్మిక పాలన యొక్క సంస్కారం కలిగినవారే భవిష్యత్తులో ప్రజలను పాలించే విశ్వమహారాజుగా అవుతారు. రాజు లేదా ప్రజలు అనే స్టాంప్ ఇక్కడే వేస్తారు.పదవి అక్కడ లభిస్తుంది. ఒకవేళ ఇక్కడి స్టాంప్ లేకపోతే అక్కడ పదవి కూడా లభించదు.సంగమయుగం అనేది స్టాంప్ ఆఫీస్. బాబా ద్వారా మరియు బ్రాహ్మణ పరివారం ద్వారా స్టాంప్‌పడుతుంది. కనుక మిమ్మల్నిమీరు బాగా చూసుకోండి.స్టాక్‌నిపరిశీలన చేసుకోండి. సమయానికి ఏ ఒక అప్రాప్తి కూడా సంపన్నంగా, సంపూర్ణంగా అవ్వటంలో మోసం చేసేదిగా ఉండకూడదు. ఎలా అయితే స్థూలమైన స్టాక్‌ని కూడా జమ చేస్తారు కదా, పెద్ద రాశిని జమ చేసారు కానీ దానిలో చిన్న ఎలుకుంటే మొత్తం రాశిని ఏం చేస్తుంది! అలాగే అనేక ప్రాప్తులున్నప్పటికీ ఒక అప్రాప్తి అనేది మోసం చేసేస్తుంది. అలాగే ఒక అప్రాప్తి కూడా సంపన్నత యొక్క స్టాంప్ వేసే అధికారి అవ్వటంలో మోసం చేసేస్తుంది. స్మృతిశక్తి అయితే ఉంది కదా, ఏదో ఒక గుణం లోపంగా ఉన్నా పర్వాలేదు అని ఆలోచించకండి. స్మృతిశక్తి అనేది మహాన్, నెంబర్‌వన్, మంచిదే కానీ ఏదోక గుణం యొక్క లోపం ఉన్నా కూడా సమయానికి పూర్తి పాస్ అవ్వటంలో ఫెయిల్‌చేసేస్తుంది. దీనిని చిన్న విషయంగా భావించకండి.ఒక్కొక్క గుణం యొక్క మహత్వం మరియు సంబంధంఏమిటి ఇది కూడా లోతైన లెక్క.దాని గురించి మరొకసారి చెప్తాను. విశేషాత్మలైన మీ కర్తవ్యం ఏమిటి అనేదిఈరోజు విశేషంగా స్మృతిఇప్పించాను.అర్థమైందా! ఈ సమయంలో ఢిల్లీ రాజధాని వారు వచ్చారు కదా! కనుక రాజ్యాధికారం యొక్క విషయాలు చెప్పాను.అలాగే రాజధానిలో మహల్‌లభించదు, పాలనచేసి ప్రజలను తయారుచేసుకోవాలి. ఢిల్లీ వారు చాలా ఎక్కువగా తయారీలు చేస్తున్నారుకదా! రాజధానిలో ఉండాలి కదా, దూరంగా వెళ్ళటం కాదు కదా! గుజరాత్ వారు అయితే ఇప్పుడు కూడావెంట ఉన్నారు. సంగమయుగంలో మధువనంలో వెంట ఉన్నారంటే రాజ్యంలో కూడా వెంటుంటారు కదా! వెంట ఉంటే ధృఢసంకల్పం చేసారు కదా! మూడవవారు ఇండోర్. ఇన్‌డోర్ అంటే ఇంటిలోనే ఉండేవారు.ఇండోర్ వారు రాజ్యమనే ఇంటిలో ఉంటారు కదా! ఇప్పుడు బాబా హృదయమనే ఇంటిలోఉండేవారు. ముగ్గురికి సమీపత యొక్క రాశి లభిస్తుంది. సదా ఇలాగే ఈ భాగ్యరేఖను స్పష్టంగా మరియు విస్తారం చేసుకుంటూ ఉండాలి. మంచిది.

ఇలా సదా సంపన్నస్థితి యొక్క కర్తవ్యం పాలన చేసేవారికి, తమ దాత స్థితి యొక్క శ్రేష్ఠ సంస్కారాలతో సర్వుల బాధను తొలగించేవారికి, సదాస్వరాజ్యాధికారి అయ్యి ఆత్మిక పాలన చేసేవారికి, సర్వ ఖజానాలతో నిండుగా ఉండేవారికి, మాస్టర్ దాత, వరదాత ఇలా రాజయోగి శ్రేష్ఠాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter

# వ్యర్థాన్ని సమాప్తి చేసుకునే సాధనం - సమర్థ సంకల్పాల ఖజానా - జ్ఞానమురళి.....17-12-84

సర్వసమర్థుడైన బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా సంగమయుగీ ఆత్మిక సభలో కలుసుకునేటందుకు వచ్చారు. ఈ ఆత్మిక సభ, ఆత్మిక కలయిక మొత్తం కల్పంలో ఇప్పుడే చేసుకోగలరు. ఆత్మలతో పరమాత్మ కలయిక అనే ఈ శ్రేష్ఠ కలయిక సత్యయుగీ సృష్టిలో కూడా ఉండదు. అందువలనే ఈ యుగాన్ని మహాన్ యుగం, మహాన్ కలయిక యొక్క యుగం, సర్వప్రాప్తుల యుగం, అసంభవాన్ని సంభవం చేసే యుగం, సహజంగా మరియు శ్రేష్ఠ అనుభూతుల యుగం, విశ్వపరివర్తనా యుగం, విశ్వకళ్యాణ యుగం, సహజ వరదానాల యుగం అని అంటారు. అటువంటి యుగంలో మీరు మహాన్ పాత్రధారి ఆత్మలు. ఈవిధమైన మహాన్ నషా సదా ఉంటుందా? మొత్తం విశ్వం ఏ తండ్రి యొక్క ఒక సెకను మెరుపు చూడటం కోసం ఛాత్రకులుగా ఉందో ఆ తండ్రికి సెకనులో అధికారిగా అయ్యే శ్రేష్ఠఆత్మలం మేము అనే ఈ స్మృతి సదా ఉంటుందా? ఈ స్మృతి స్వతహాగానే సమర్థంగా తయారుచేస్తుంది. ఇటువంటి సమర్థ ఆత్మలుగా అయ్యారా? సమర్థం అంటే వ్యర్థాన్ని సమాప్తి చేసేది. వ్యర్థం ఉంటే సమర్థత ఉండదు. ఒకవేళ మనస్సులో వ్యర్థ సంకల్పాలు ఉంటే సమర్థ సంకల్పాలు నిలబడలేవు. వ్యర్థం మాటిమాటికి క్రిందికి తీసుకువచ్చేస్తుంది. సమర్థం బాబా యొక్క కలయికను కూడా అనుభవం చేయిస్తుంది. మాయాజీత్‌గా కూడా చేస్తుంది. సఫలతా స్వరూపసేవాధారిగా కూడా చేస్తుంది. వ్యర్థ సంకల్పం సదా ఉత్సాహ, ఉల్లాసాలను సమాప్తి చేస్తుంది. వారు సదా ఎందుకు, ఏమిటి అనే అలజడిలో ఉంటారు. అందువలనే చిన్న,చిన్న విషయాలలో స్వయంతో బలహీనంగా ఉంటారు. వ్యర్థ సంకల్పం సదా సర్వప్రాప్తుల ఖజానాను అనుభవం చేసుకోవటం నుండి వంచితం చేస్తుంది. వ్యర్థ సంకల్పాలు ఉన్నవారికి మనస్సు యొక్క కోరికలు చాలా ఉన్నతంగా ఉంటాయి, ఇది చేస్తాను,అది చేస్తాను అని ప్లాన్స్ చాలా వేగంగా అంటే తీవ్రగతితో తయారుచేస్తారు. ఎందుకంటే వ్యర్థసంకల్పాల వేగం చాలా వేగంగా ఉంటుంది. అందువలనే చాలా ఉన్నతోన్నతమైన విషయాలు ఆలోచిస్తారు కానీ సమర్థత లేని కారణంగా ప్లాన్ మరియు ప్రాక్టికల్‌లో మహాన్ తేడా వచ్చేస్తుంది. అందువలనే బలహీనంగా అయిపోతారు. సమర్థ సంకల్పాలు ఉన్నవారు ఏది ఆలోచిస్తారో అది చేస్తారు. ఆలోచించటం మరియు చేయటం రెండు సమానంగా ఉంటాయి. సదా ధైర్యంతో సంకల్పం మరియు కర్మలో సఫలం అవుతారు. వ్యర్థసంకల్పాలవేగం తుఫాను వలె అలజడిలోకి తీసుకువస్తుంది. సమర్థ సంకల్పం సదా వసంతంలా పచ్చగా తయారుచేస్తుంది. వ్యర్థసంకల్పం శక్తిని అంటే ఆత్మికశక్తిని సమయం పోగొట్టుకోవడానికి నిమిత్తం అవుతుంది. సమర్థ సంకల్పం సదా ఆత్మికశక్తి అంటే శక్తిని జమ చేయిస్తుంది. సమయాన్ని సఫలంచేస్తుంది. వ్యర్థసంకల్పం రచన అయినప్పటికీ వ్యర్థ రచన అనేది ఆత్మ రచయితను కూడా అలజడిచేస్తాయి అంటే మాస్టర్‌సర్వశక్తివాన్ సమర్థ ఆత్మ యొక్క గౌరవం నుండి వేరు చేసేస్తుంది. సమర్థ సంకల్పం ద్వారా సదా శ్రేష్ఠగౌరవం యొక్క స్మృతిస్వరూపంగా ఉంటారు. ఈ తేడాను తెలుసుకుంటున్నప్పటికీ కొంతమంది పిల్లలు ఇప్పుడు కూడా వ్యర్థసంకల్పాల ఫిర్యాదు చేస్తున్నారు. ఇప్పటివరకు వ్యర్థసంకల్పాలు ఎందుకు నడుస్తున్నాయి దానికి కారణం ఏమిటి?



Created by Universal Document Converter

బాప్‌దాదా ఏదైతే సమర్ధ సంకల్పాల ఖజానా ఇచ్చారో అది - జ్ఞానమురళి. మురళి యొక్క ఒక్కొక్క మహావాక్యం సమర్ధ ఖజానా. ఈ సమర్ధ సంకల్పాల ఖజానా యొక్క గొప్పతనం తక్కువగా ఉన్న కారణంగా సమర్ధసంకల్పాలు ధారణ అవ్వటంలేదు కనుక వ్యర్ధానికి అవకాశం దొరుకుతుంది. ప్రతి సమయం ఒక్కొక్క మహావాక్యాన్ని మననం చేస్తూఉంటే సమర్ధబుద్ధిలో వ్యర్ధం అనేది రాదు. సమర్ధ సంకల్పాలతో బుద్ధిని సంపన్నంగా ఉంచుకోవాలి, ఈ పద్ధతి రావటంలేదు. ఖాళీ బుద్ధిగా ఉండిపోతుంది. అందువలనే ఖాళీ స్థానంఉన్న కారణంగానే వ్యర్ధం వచ్చేస్తుంది. ఒకవేళ దానికి వచ్చే అవకాశమే లేకపోతే వ్యర్ధం ఎలా వస్తుంది! సమర్ధ సంకల్పాలతో బుద్ధిని బిజీగా ఉంచుకునే సాధనం రావటంలేదు అంటే వ్యర్ధసంకల్పాలను ఆహ్వానిస్తున్నట్లు.

బిజీగా ఉండే వ్యాపారదారి అవ్వండి. రాత్రి, పగలు ఈ జ్ఞానరత్నాల వ్యాపారదారి అవ్వండి. ఖాళీగా లేకపోతే వ్యర్ధసంకల్పాలకు అవకాశమే ఉండదు. కనుక విశేష విషయం -బుద్ధిని సమర్ధసంకల్పాలతో సదా నిండుగా ఉంచుకోండి. దానికి ఆధారం - రోజూమురళి వినటం, నింపుకోవటం మరియు స్వరూపంగా అవ్వటం. ఇవి మూడు స్థితులు.వినటం చాలామంచిగా అనిపిస్తుంది. వినకుండా ఉండలేకపోతున్నారు ఇది కూడా స్థితి. ఇటువంటి స్థితిలో ఉన్నవారు వినే కోరిక, వినే రసం ఉన్న కారణంగా ఆ సమయం వరకు ఆ రసం యొక్క ఆనందంలో ఉంటారు. వినటంలో లీనమైపోతారు కూడా! చాలా బావుంది అని సంతోషంతో పాట కూడా పాడతారు. కానీ వినటం సమాప్తి అయిపోగానే ఆ రసం కూడా సమాప్తి అయిపోతుంది. ఎందుకంటే దానిని నింపుకోలేదు. నింపుకునేశక్తి ద్వారా బుద్ధిని సమర్ధ సంకల్పాలతో సంపన్నం చేసుకోకపోతే వ్యర్ధం వస్తూ ఉంటుంది. నింపుకునేవారు సదా నిండుగా ఉంటారు.అందువలనే వ్యర్ధసంకల్పాలకు దూరంగా ఉంటారు. కానీ స్వరూపంగా అయ్యేవారు శక్తిశాలిగా అయ్యి ఇతరులను కూడా శక్తిశాలిగా తయారుచేస్తారు.ఆ లోపం ఉండిపోతుంది.

వ్యర్ధం నుండి రక్షించుకుంటున్నారు, శుద్ధ సంకల్పాలలో ఉంటున్నారు కానీ శక్తిస్వరూపంగా అవ్వటంలేదు. స్వరూపంగా అయ్యేవారు సదా సంపన్నంగా, సదా సమర్ధంగా, సదా శక్తిశాలి కిరణాల ద్వారా ఇతరుల వ్యర్ధాన్ని కూడా సమాప్తి చేసేవారిగా ఉంటారు.కనుక మిమ్మల్ని మీరు అడగండి - నేనెవరు? అని. వినేవారా, నింపుకునేవారా లేదా స్వరూపంగా అయ్యేవారా? శక్తిశాలి ఆత్మ సెకనులో వ్యర్ధాన్ని సమర్ధంలోకి పరివర్తన చేసుకుంటుంది. కనుక శక్తిశాలి ఆత్మలు కదా? కనుక వ్యర్ధాన్ని పరివర్తన చేసుకోండి. ఇప్పటివరకు వ్యర్ధంలో శక్తి మరియు సమయాన్ని పోగొట్టుకుంటూ ఉంటే సమర్ధంగా ఎప్పుడు అవుతారు? చాలా కాలం యొక్క సమర్ధతయే చాలా కాలం యొక్క సంపన్న రాజ్యం చేసేలా చేస్తుంది. అర్ధమైందా!

ఇప్పుడు మీ యొక్క సమర్ధ స్వరూపం ద్వారా ఇతరులను కూడా సమర్ధంగా తయారుచేసే సమయం. స్వయం యొక్క వ్యర్ధాన్ని సమాప్తి చేసుకోండి. ధైర్యం ఉంది కదా? మహారాష్ట్రవారు వచ్చారు కనుక మీకు ధైర్యం కూడా మహాన్‌గాఉంది కదా? ఎలా అయితే మహారాష్ట్రయో అలాగే మీరు కూడా మహాన్ కదా! మహా సంకల్పం చేసేవారు కదా! బలహీన సంకల్పం చేసేవారు కాదు. సంకల్పం చేసారు మరియు అయ్యింది. దీనినే మహాన్ సంకల్పం అంటారు. ఇటువంటి మహాన్ ఆత్మలు కదా? మరియు పంజాబ్ వారు ఏమి ఆలోచిస్తున్నారు? పంజాబ్ వారు బలవంతులు కదా! మాయాశక్తి ఉన్నవారు గవర్నమెంట్‌ని ప్రసిద్ధం చేస్తున్నారు. ఈశ్వరీయశక్తి ఉన్నవారు


Created by Universal Document Converter

మాయను ప్రసిద్ధం చేస్తున్నారు. మాయను ప్రసిద్ధం చేసేవారుకదా! భయపడేవారు కాదు కదా! ఎలా అయితే వారు మా రాజ్యం అని చెప్తున్నారో అలాగే మీరు మాయకు ప్రతిజ్ఞచేస్తున్నారు, ఇప్పుడు మా రాజ్యం అని గర్జించి చెప్తున్నారు. ఇటువంటి బలవంతులు కదా! పంజాబ్ వారు కూడా బలవంతులు కదా! మహారాష్ట్ర వారు మహాన్ మరియు కర్ణాటక వారి విశేషత - మహాన్‌భావన. భావనకారణంగా భావనకు ఫలం సహజంగా లభిస్తూ ఉంటుంది. కర్ణాటక వారు భావనద్వారా మహాన్ ఫలం తినేవారు. అందువలనే సదా సంతోషంలో నాట్యం చేస్తూ ఉంటున్నారు. సంతోషం యొక్క ఫలం తినే అదృష్టవంతమైన ఆత్మలు! వారు (మహారాష్ట్ర వారు) మహాన్ సంకల్పధారులు. మరియు పంజాబ్ వారు మహాన్‌గా ప్రసిద్ధి చేసే మహాన్ రాజ్యాధికారులు. మరియు కర్ణాటక వారు మహాన్‌ఫలం తినేవారు. ముగ్గురు మహాన్ అయ్యారు కదా!

మహారాష్ట్ర అంటే అన్నింటిలో మహాన్. ప్రతి సంకల్పంలో మహాన్, స్వరూపంలో మహాన్. కర్మలో మహాన్. సేవ మహాన్. అన్నింటిలో మహాన్. ఈరోజు మూడు మహాన్ నదులు కలిసాయి. మహాన్‌నదులు కలిసాయి కదా! మహాన్ నదులకు మహాన్‌సాగరునితో కలయిక. అందువలనే కలయిక సభలోకి వచ్చారు. ఈరోజు సభ కూడా జరుపుకోవాలి కదా! మంచిది.

ఇలా సదా సమర్థంగా, సదా ప్రతి మహావాక్యం యొక్క స్వరూపంగా అయ్యేవారికి, చాలా కాలం సమర్థంగా, ఆత్మలను సమర్థంగా తయారుచేసేవారికి బాప్‌దాదా యొక్క సర్వ సమర్థతల యొక్క సంపన్న ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సర్వశ్రేష్ఠ, సహజమైన మరియు స్పష్టమైన మార్గం.......19-12-84

సర్వశ్రేష్ఠ సహయోగి, సహజమైన,సరళమైన మార్గ ప్రదర్శక శివబాబా తన భాగ్యవాన్ పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా విశేష స్నేహి, సదా తోడుని నిలుపుకునే తన యొక్క సహయోగులను చూస్తున్నారు. సాతీ అంటే సదా తోడుని నిలుపుకునేవారు. ప్రతి కర్మలో, సంకల్పంలో తోడుని నిలుపుకునేవారు.ప్రతి అడుగుపై అడుగు వేసి ముందుకు వెళ్ళేవారు.ఒక అడుగు కూడా మన్మతం, పరమతంపై వేసేవారు కాదు.ఇలా సదా సాతీ యొక్క తోడుని నిలుపుకునేవారు సదా సహజమార్గం యొక్క అనుభవం చేసుకుంటున్నారు.ఎందుకంటే బాబా మరియు శ్రేష్ఠ సహయోగులు ప్రతి అడుగు వేసి మార్గాన్ని స్పష్టంగా మరియు స్వచ్ఛంగా చేస్తున్నారు.మీరందరు కేవలం అడుగుపై అడుగు వేసి నడవాలి. మార్గం సరైనదా, సహజమైనదా, స్పష్టమైనదా - అని ఇలా ఆలోచించవలసిన అవసరం లేదు. ఎక్కడ బాబా యొక్క అడుగు ఉంటుందో అక్కడ శ్రేష్ఠమార్గమే. కేవలం అడుగు వేయండి మరియు ప్రతి అడుగులో కోట్లు తీసుకోండి. ఎంత సహజమైనది! బాబా సహయోగి అయ్యి తోడు నిలుపుకునేటందుకు సాకారమాధ్యమం ద్వారా ప్రతి అడుగురూపీ కర్మ చేసి చూపించడానికి సాకారసృష్టిపై అవతరిస్తున్నారు.ఇది కూడా సహజం చేయటానికి సాకార మాధ్యమాన్ని తయారుచేసారు.సాకారంలో అనుసరించటం, మరియు అడుగుపై అడుగు వేయటం ఇదైతే సహజమే కదా! శ్రేష్ఠ సహయోగి సహయోగుల కొరకు ఇంత సహజమైన మార్గం చెప్పారు


Created by Universal Document Converter

ఎందుకంటే సహయోగి అయిన బాబాకి తెలుసు, ఏ సహయోగులనైతే సహయోగులుగా చేసుకున్నారో వారు చాలా భ్రమించి ఉన్న కారణంగా అలసిపోయి ఉన్నారు. నిరాశగా, నిర్బలంగా ఉన్నారు. కష్టంగా భావించి బలహీనం అయిపోయారు అందువలనే సహజాతి సహజంగా కేవలం అడుగుపై అడుగు వేయండి అని ఇదే సహజ సాధనం చెప్తున్నారు. కేవలం అడుగు వేయటం అనేది మీ పని, నడిపించటం, తీరానికి చేర్చటం, అడుగు అడుగులో బలం నింపటం ఇవన్నీ సహయోగి పని. కేవలం అడుగుని తొలగించకండి. కేవలం అడుగు వేయటం అనేది కష్టం కాదు కదా! అడుగు వేయటం అంటే సంకల్పం చేయటం. సహయోగి ఏది చెప్తే, ఎలా నడిపిస్తే అలా నడుస్తాము. స్వయం నడిపించుకోకూడదు. స్వయం నడిపించుకోవటం అంటే అరవటం. ఇలా అడుగు వేయటం వస్తుంది కదా! ఇది కష్టమా? బాధ్యత తీసుకునేవారు బాధ్యత తీసుకుంటుంటే వారిపై బాధ్యత పెట్టటం రావటంలేదా? సాకారమాధ్యమాన్ని మార్గదర్శన స్వరూపంగా తయారుచేసి ఉదాహరణగా కూడా పెట్టారు మరి మార్గంపై నడవటం కష్టం ఎందుకు? సహజసాధనం, సెకను యొక్క సాధనం. సాకారరూపంలో బ్రహ్మాబాబా ఎలా చేసారో, ఏది చేసారో అదే చేయాలి. తండ్రిని అనుసరించాలి.

ప్రతి సంకల్పాన్ని పరిశీలన చేసుకోండి.బాబా సంకల్పమే నా సంకల్పమా! అని. కాపీ చేయటం కూడా రావటంలేదా? ప్రపంచంవారు అయితే కాపీ చేయటం ఆపుతారు మరియు ఇక్కడ చేయాల్సింది కేవలం కాపీయే.సహజం అయ్యిందా లేదా కష్టం అయ్యిందా? ఎప్పుడైతే సహజమైన, సరళమైన, స్పష్టమైన మార్గం లభించింది కనుక అనుసరించండి. ఇతర మార్గాల వైపు ఎందుకు వెళ్తున్నారు?ఇతర మార్గం అంటే వ్యర్థసంకల్పరూపీ మార్గం. బలహీన సంకల్పరూపీ మార్గం. కలియుగీ ఆకర్షణ యొక్క రకరకాల సంకల్పాల యొక్క మార్గం. కలియుగీ పాతతెలివి ద్వారా దేహ అహంకారానికి వశం అయిన సంకల్పాల మార్గం. ఈ మార్గాల ద్వారా అలజడి యొక్క అడవిలో చిక్కుకుపోతున్నారు. అక్కడి నుండి ఎంతగా తొలగించుకోవాలని ప్రయత్నిస్తున్నా అంతగా ముళ్ళు ఉన్న కారణంగా తొలగించుకోలేకపోతున్నారు. ముళ్ళు ఏమి ఉంటాయి? అక్కడ ఏమి ఉంటుంది, ఇక్కడ ఏమిటి అనే ముళ్ళు ఉంటున్నాయి. అక్కడక్కడ ఎందుకు అనే ముళ్ళు, అక్కడక్కడ ఎలా అనే ముళ్ళు ఉంటున్నాయి. అక్కడక్కడ తమ బలహీన సంస్కారాల ముళ్ళే ఉంటున్నాయి. నలువైపుల ముళ్ళే ముళ్ళు కనిపిస్తున్నాయి. మరలా వచ్చి రక్షించు అని సహయోగి గురించి అరుస్తారు. సహయోగి కూడా అంటున్నారు, అడుగుపై అడుగు వేయటానికి బదులు ఇతర మార్గం వైపు ఎందుకు వెళ్ళిపోయారు? అని. సహయోగి తోడు ఇవ్వటానికి స్వయం అవకాశం ఇస్తుంటే మరలా సహయోగిని ఎందుకు వదిలేస్తున్నారు? వేరు చేయటం అంటే తోడు వదిలేయటం. ఒంటరిగా ఎందుకు అవుతున్నారు? హద్దు తోడు యొక్క ఆకర్షణ ఏదోక సంబంధం యొక్క, ఏదోక సాధనం తన వైపు ఆకర్షితం చేసుకుంటుంది. ఈ ఆకర్షణ కారణంగా సాధనాన్ని లేదా వినాశీ సంబంధాన్ని తమ తోడుగా చేసుకుంటున్నారు లేదా సహాయంగా చేసుకుంటున్నారు అప్పుడు అవినాశి సహయోగిని వేరు చేసేస్తున్నారు. మరియు సహాయం కూడా తొలగిపోతుంది. అర్థకల్పం ఈ హద్దు యొక్క తోడుని తోడుగా భావించి అనుభవం చేసుకున్నారు అది తోడా లేదా ఊబియా? చిక్కుకుపోయారా, పడిపోయారా లేదా గమ్యానికి చేరుకున్నారా? చాలా బాగా అనుభవం చేసుకున్నారు కదా! ఒక జన్మ యొక్క అనుభవీ కాదు కదా! 63 జన్మల యొక్క అనుభవీలు.


Created by Universal Document Converter

ఇంకా రెండు మూడు జన్మలు కావాలా? ఒకసారి మోసపోయిన వారు రెండవసారి మోసపోరు. ఒకవేళ మటిమాటికి మోసపోతూ ఉంటే వారిని భాగ్యహీనులు అని అంటారు. ఇప్పుడైతే స్వయం భాగ్యవిధాత బ్రహ్మాబాబా బ్రాహ్మణులందరి జన్మపత్రంలో శ్రేష్ఠభాగ్యం యొక్క రేఖను గీసారు కదా! భాగ్యవిధాత మీ యొక్క భాగ్యాన్ని తయారుచేసారు. భాగ్యవిధాత తండ్రి అయిన కారణంగా ప్రతి బ్రాహ్మణబిడ్డకు భాగ్యం యొక్క నిండు బండారా యొక్క వారసత్వం ఇచ్చారు. ఆలోచించండి, భాగ్యబండారా యొక్క యజమానికి పిల్లలైనవారికి ఏమి లోటు ఉంటుంది!

నా భాగ్యం ఏమిటి అని ఆలోచించవలసిన అవసరం కూడా ఉండదు. ఎందుకంటే భాగ్యవిధాత తండ్రిగా అయితే పిల్లలకు భాగ్యం యొక్క ఆస్తిలో ఏమి లోటు ఉంటుంది! భాగ్యఖజానాకి యజమాని అయిపోయారు కదా! అటువంటి భాగ్యవంతులు ఎప్పుడు మోసపోరు. అందువలనే సహజమైనమార్గం ఏమిటంటే, అడుగుపై అడుగువేయండి. స్వయానికి స్వయమే అలజడిలోకి వచ్చేస్తున్నారు, సహయోగి యొక్క తోడుని వదిలేస్తున్నారు. కేవలం ఒక విషయం యొక్క స్మృతి ఉంచుకోండి -మేము శ్రేష్ఠసహయోగికి సహయోగులం అని.పరిశీలన చేసుకోండి. సదా స్వయంతో సంతుష్టంగా ఉంటారు. సహజమార్గం అర్థమైందా! సహజాన్ని కష్టంగా చేసుకోకండి. సంకల్పంలో కూడా ఎప్పుడూ కష్టం అనుభవం చేసుకోకూడదు. ఇలా ధృఢసంకల్పం చేయటం వస్తుందికదా, మరలా అక్కడికి వెళ్ళి కష్టం అని అంటారా! బాప్‌దాదా చూస్తున్నారు, పేరైతే సహజయోగి అని కష్టంగా అనుభవం చేసుకుంటున్నారు.తమనితాము అధికారిగా అనుకుంటున్నారు కానీ ఆధీనం అయిపోతున్నారు. భాగ్యవిధాతకు పిల్లలు మరలా నాకు భాగ్యం ఉందో, లేదో అనిఆలోచిస్తున్నారు. నాభాగ్యం ఇంతేనా అనుకుంటున్నారు. అందువలనే స్వయానికి స్వయం తెలుసుకోండి మరియు సదా స్వయాన్ని ప్రతి సమయం సహయోగిగా భావించి నడవండి. మంచిది.

ఇలా సదా ప్రతి అడుగుపై అడుగు వేసేవారికి, తండ్రిని అనుసరించేవారికి, సదా ప్రతి సంకల్పంలో సహయోగి యొక్క తోడుని అనుభవం చేసుకునేవారికి, సదా ఒక సహయోగి తప్ప మరెవ్వరు లేరు ఇలా ప్రీతిని నిలుపుకునేవారికి, సదా సహజయోగి, శ్రేష్ఠ భాగ్యవాన్ విశేషాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## ఈశ్వరీయ స్నేహం యొక్క గొప్పతనం......24-12-84

దాత మరియు విదాత బాప్‌దాదా తన యొక్క స్నేహి పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు స్నేహ సాగరుడు తన యొక్క స్నేహి చాత్రకులైన పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. అనేక జన్మల నుండి ఈ సత్యమైన అవినాశి ఈశ్వరీయ స్నేహం యొక్క దాహంతో ఉన్నారు. జన్మజన్మల నుండి దాహంతో చాత్రకులుగా ఉన్న ఆత్మలకు ఇప్పుడు సత్యమైన స్నేహం, అవినాశి స్నేహం అనుభవం అవుతుంది. భక్తి ఆత్మలుగా ఉన్న కారణంగా పిల్లలైన మీరందరు స్నేహం యొక్క బికారీగా అయిపోయారు. ఇప్పుడు బాబా బికారి నుండి స్నేహ సాగరుని వారసత్వానికి అధికారిగా తయారుచేస్తున్నారు.అనుభవం ఆధారంగా అందరి మనస్సు నుండి ఇప్పుడు ఈ మాట స్వతహాగానే వస్తుంది -ఈశ్వరీయస్నేహం మా యొక్క జన్మసిద్ధ అధికారం


Created by Universal Document Converter

అని. బికారి నుండి అధికారిగా అయిపోయారు. విశ్వంలో ప్రతి ఒక ఆత్మకి జీవితంలో అవసరమైన వస్తువు స్నేహమే. జీవితంలో స్నేహం లేకపోతే జీవితం నీరసంగా అనుభవం చేసుకుంటారు. స్నేహం ఎంత ఉన్నతమైనదంటే ఈరోజుల్లో సాధారణ ప్రజలు కూడా స్నేహాన్నే భగవంతునిగా అంగీకరిస్తారు. ప్రేమే పరమాత్మ లేదా పరమాత్మయే ప్రేమ అని అంటారు. స్నేహం ఎంత ఉన్నతమైనదంటే భగవంతుడిని ఎంత ఉన్నతంగా భావిస్తారో అంత ఉన్నతమైనది. అందువలనే భగవంతుడిని స్నేహం లేదా ప్రేమ అని అంటారు. ఇలా ఎందుకు అంటారు అనే అనుభవం లేదు అయినప్పటికీ పరమాత్మ తండ్రి ఎప్పుడైతే ఈ సృష్టి పైకి వచ్చారో అప్పుడు పిల్లలందరికీ ప్రత్యక్ష జీవితంలో సాకారస్వరూపంతో స్నేహం ఇచ్చారు మరియు ఇస్తున్నారు. అప్పుడు అది అనుభవం అవ్వనప్పటికీ కూడా స్నేహమే పరమాత్మ అనిభావిస్తున్నారు. పరమాత్మ తండ్రి ఇచ్చిన మొదటి కానుక స్నేహమే. స్నేహమే మీ అందరికీ బ్రాహ్మణజన్మనిచ్చింది. స్నేహం యొక్క పాలనయే మీ అందరినీ ఈశ్వరీయ సేవకు యోగ్యంగా తయారుచేసింది. స్నేహమే సహజయోగిగా, కర్మయోగిగా, స్వతహాయోగిగా తయారుచేసింది. స్నేహమే హద్దు త్యాగం యొక్క భాగ్యాన్ని అనుభవం చేయించింది. త్యాగం కాదు,భాగ్యం. ఈ అనుభవం సత్యమైన స్నేహమే చేయించింది కదా! ఈ స్నేహం ఆధారంగా ఏ రకమైన తుఫాను అయినా ఈశ్వరీయ కానుకగా అనుభవం చేసుకుంటారు. స్నేహం ఆధారంగా కష్టాన్ని చాలా సహజంగా అనుభవం చేసుకుంటారు. ఈ ఈశ్వరీయ స్నేహమే అనేక సంబంధాలలో తగుల్కున్న మనస్సుని, అనేక ముక్కలు అయిపోయిన మనస్సుని ఒకనితో జోడింపచేసింది. ఇప్పుడు ఒకే మనసు, ఒకే మనోభిరాముడు. మనస్సు యొక్క ముక్కలు లేవు. స్నేహమే బాబా సమానంగా చేసింది. స్నేహమే సదా సదా తోడు యొక్క అనుభవం కారణంగా సదా సమర్ధంగా తయారుచేసింది. స్నేహమే యుగాన్ని పరివర్తనచేసింది. కలియుగం నుండి సంగమయుగీగా చేసింది. స్నేహమే దు:ఖం, బాధ యొక్క ప్రపంచం నుండి సుఖం,సంతోషం యొక్క ప్రపంచంలోకి పరివర్తన చేసింది. ఇంత గొప్పతనం ఈశ్వరీయ స్నేహానికి ఉంది. ఎవరైతే మహత్వాన్ని తెలుసుకుంటారో వారే మహాన్‌గా అవుతారు. ఇలా మహాన్‌గా అయ్యారు కదా! అన్నింటికంటే సహజ పురుషార్ధం కూడా ఇదే.స్నేహంలో సదా లీనమై ఉండండి. లవలీన ఆత్మకి ఎప్పుడు స్వప్న మాత్రంగా కూడా మాయా ప్రభావం పడదు.ఎందుకంటే లవలీన స్థితి అంటే మాయాప్రూఫ్ స్థితి. కనుక స్నేహంలో ఉండటం సహజమే కదా! ఇక ఏ శ్రమ ఇవ్వటంలేదు.కేవలం స్నేహిగా చేస్తున్నారు. స్నేహమే అందరినీ మధువనం నివాసీగా చేసింది. స్నేహం కారణంగానే చేరుకున్నారు కదా! బాప్‌దాదాకూడా పిల్లలందరికీ ఇదే వరదానం ఇస్తున్నారు - సదా స్నేహీభవ. స్నేహం ఎలాంటి గారడీ అంటే దీని ద్వారా ఏది అడిగితే అది పొందవచ్చు. సత్యమైన స్నేహంతో, మనస్పూర్వకమైన స్నేహంతో,స్వార్ధస్నేహంతో కాదు.సమయానికి స్నేహి అయ్యేవారిగా ఉండకూడదు. ఏదైనా అవసర సమయం వచ్చినప్పుడు ఆ సమయంలో మధురమైన బాబా, ప్రియమైన బాబా అంటూ నిలుపుకునేవారిగా కాదు. సదా ఈ స్నేహంలో లీనమై ఉండాలి. అటువంటి వారికి బాప్‌దాదా సదా ఛత్రఛాయగా ఉంటారు. సమయానికి స్మృతి చేసేవారికి లేదా అవసరార్ధం స్మృతి చేసేవారికి కూడా శక్తిననుసరించి,స్నేహాన్ని అనుసరించి ఫలితంలో సహయోగం లభిస్తుంది కానీ శక్తిననుసరించి లభిస్తుంది, సంపన్న,సంపూర్ణ సఫలత లభించదు. సదా స్నేహం ద్వారా సర్వప్రాప్తి స్వరూపాన్ని అనుభవం చేసుకునేటందుకు సత్యమైన మనస్సు యొక్క స్నేహిగా అవ్వండి.అర్ధమైందా!

Created by Universal Document Converter

బాప్‌దాదా మధువనం ఇంటికి శృంగారమైన పిల్లలకు విశేషంగా స్నేహం యొక్క శుభాకాంక్షలు ఇస్తున్నారు. ప్రతి ఒక్క బిడ్డ బాబా ఇంటికి విశేష శృంగారం. మధువన బేహద్ ఇంటికి పిల్లలే వెలుగు. ఇలా మిమ్మల్ని మీరు భావిస్తున్నారు కదా! ప్రపంచంవారు క్రిస్‌మస్ జరుపుకునేటందుకు ఎక్కడెక్కడికి వెళ్తారు! మరియు ఇక్కడికి విశేషంగావిదేశీమరియు దేశవాసీ పిల్లలు మధురమైన ఇంటికి చేరుకున్నారు.ఉన్నతోన్నతమైన రోజున, ఉన్నతోన్నతమైన తండ్రితో ఉన్నతోన్నతమైన రోజు జరుపుకునేటందుకు వచ్చారు.

ఈ ఉన్నతోన్నతమైన రోజు విశేషంగా బాబా మరియు దాదా ఇద్దరి స్మృతిచిహ్నాం యొక్క రోజు. ఒకటి, దాత రూపం శివబాబాకు గుర్తు మరియు ముసలి రూపం బ్రహ్మాబాబాకి గుర్తు. ఎప్పుడు కూడా యువరూపం చూపించరు. క్రిస్‌మస్ ఫాదర్ అంటే ముసలివారినే చూపిస్తారు. మరియు రెండు రంగులను కూడా తప్పకుండా చూపిస్తారు. తెలుపు మరియు ఎరుపు. ఇవి కూడా బాబా మరియు దాదాకు గుర్తు. బాప్‌దాదా చిన్న పిల్లలకు వారికి ఏదైతే కోరిక ఉందో దాని ద్వారా నింపుతారు. చిన్న చిన్న పిల్లలు చాలా స్నేహంతో ఈ విశేషమైన రోజున తమ మనస్సుకి ఇష్టమైన వస్తువులు క్రిస్‌మస్ ఫాదర్‌ని అడుగుతారు. లేదా సంకల్పంపెట్టుకుంటారు. మరియు అది తప్పకుండా పూర్తి చేస్తారు అనే నిశ్చయం పెట్టుకుంటారు. ఇది కూడా పిల్లలైన మీ స్మృతిచిహ్నామే. పాత శూద్రజీవితంలో ఎంత ముసలివారైనా కానీ బ్రాహ్మణ జీవితంలో చిన్నపిల్లలే. చిన్న పిల్లలందరు ఏదైతే శ్రేష్ఠ కోరిక పెట్టుకుంటారో అదిపూర్తి చేస్తారు కదా! అందువలనే ఈస్మృతిచిహ్నాం చివరి ధర్మం వారిలో కూడా నడుస్తూ వచ్చింది. మీ అందరికీ ఈ సంగమయుగం యొక్క ఉన్నతోన్నతమైన రోజు యొక్క చాలా, చాలా బహుమతులు బాప్‌దాదా ద్వారా లభించాయి కదా! విశేషంగా ఈ ఉన్నతోన్నతమైన రోజు బహుమతుల రోజు. బాప్‌దాదా అన్నింటికంటే పెద్ద బహుమతి స్వరాజ్యం మరియు స్వర్గరాజ్యాన్ని ఇస్తున్నారు. దీనిలో అప్రాప్తి వస్తువు అనేది ఏదీ ఉండదు. సర్వప్రాప్తి స్వరూపంగా అవుతారు. ఉన్నతోన్నతమైన రోజు జరుపుకునే ఉన్నతోన్నత మనస్సు కలిగినవారు. విశ్వానికి ఇచ్చేవారు అంటే విశాలహృదయం కలిగినవారు కదా! అందరికీ సంగమయుగం యొక్క ఉన్నతోన్నతమైనరోజు యొక్క ఉన్నతోన్నతమైనమనస్సుతో ఉన్నతోన్నతమైన బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు. వారు 12గంటల తర్వాత జరుపుకుంటారు, మీరు అందరికంటే ముందు నెంబర్ కదా! కనుక మీరు ముందే జరుపుకుంటున్నారు. తర్వాత ప్రపంచంవారు జరుపుకుంటున్నారు. విశేష రూపంలో డబల్‌విదేశీయులు ఈ రోజు చాలా ఉత్సాహ,ఉల్లాసాలతో స్మృతి యొక్క బహుమతిని స్థూల, సూక్ష్మ రూపంలో ఇస్తున్నారు. విదేశంలో ఉంటూ కూడా ఉన్నతోన్నతమైన బాబాతో ఉన్నతోన్నతమైన రోజుని జరుపుకుంటున్నారు. బాప్‌దాదా కూడా డబల్‌విదేశీ పిల్లలందరికీ స్నేహం యొక్క బహుమతికి బదులుగా కోటానుకోట్ల రెట్లు, సదాస్నేహి సహయోగిగా ఉంటారు, సదాస్నేహసాగరంలో లీనమై ఉంటే లవలీనస్థితిని అనుభవం చేసుకుంటారు ఇలా వరదానంతో నిండిన స్మృతి మరియు అమరప్రేమను బదులుగా బహుమతి రూపంలో ఇస్తున్నారు.సదా పాడుతూ మరియు సంతోషంలో నాట్యం చేస్తూ ఉండండి., సదా నోరు మధురంగా ఉంటుంది ఇలా స్నేహి భారతవాసీ పిల్లలకు కూడా విశేషంగా సహజయోగి, స్వతహాయోగి యొక్క వరదానం యొక్క ప్రియస్మృతులు ఇస్తున్నారు. పిల్లలందరికీ దాత మరియు విదాత బాప్‌దాదా అవినాశి స్నేహసంపన్న సదాసమర్థ స్వరూపంతో సదా అనుభవం చేసుకునేప్రియస్మృతులు ఇస్తున్నారు. అందరికీ ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter

# సత్యత యొక్క శక్తి.....26-12-84

సత్యమైన తండ్రి, టీచర్ మరియు సద్గురువు తన సత్యమైన పిల్లలతో మాట్లాడుతున్నారు:-

సర్వశక్తివంతుడైన బాబా ఈరోజు విశేషంగా రెండు శక్తులను చూస్తున్నారు. 1.రాజ్యశక్తి. 2.ఈశ్వరీయ శక్తి. రెండు శక్తులకు ఇప్పుడు సంగమయుగంలో విశేష పాత్ర నడుస్తుంది. రాజ్యశక్తి అలజడిలో ఉంది. ఈశ్వరీయ శక్తిని సత్యతాశక్తి అంటారు. ఎందుకంటే ఇచ్చేటటువంటి వాడు సత్యమైన తండ్రి, శిక్షకుడు, సద్గురువు. అందువలన సత్యతాశక్తి సదా శ్రేష్టమైనది. సత్యతాశక్తి ద్వారా సత్యయుగం, సత్య ఖండం స్థాపన చేస్తున్నారు. సత్యం అంటే అవినాశీ మరియు సత్యాన్ని కూడా సత్యం అంటారు. సత్యం అవినాశీ కూడా. కనుక సత్యత శక్తి ద్వారా అవినాశీ వారసత్వం, అవినాశీ పదవి పొందే చదువు. అవినాశీ వరదానం పొందారు. ఈ ప్రాప్తి నుండి ఎవరు వైదొలగలేరు. సత్యతాశక్తి ద్వారా మొత్తం విశ్వం మీ సత్యతాశక్తి ఆత్మలకు భక్తి మార్గం ఆది నుండి అంతిమం వరకు మహిమ మరియు పూజ చేస్తుంది. అంటే మహిమ, పూజ కూడా అవినాశీ సత్యం అవుతుంది. సత్ అంటే సత్యం. అన్నింటికంటే మొదట ఏమి తెలుసుకున్నారు? మిమ్మల్ని మీరు ఆత్మగా తెలుసుకున్నారు. సత్య బాబా యొక్క సత్య పరిచయం తెలుసుకున్నారు. ఈ సత్య గ్రహింపు ద్వారా, సత్య జ్ఞానం ద్వారా సత్యతాశక్తి స్వతహాగానే వచ్చింది. ఇచ్చేవారు కూడా సత్యం, సత్యం గ్రహించారు. ప్రాప్తి స్వతహాగానే సత్యంగా లభించింది. సత్యతాశక్తి ద్వారా అసత్యరూపీ అంధకారం, అజ్ఞానం రూపీ అంధకారం స్వతహాగానే సమాప్తి అయిపోతుంది. అజ్ఞానం సదా అసత్యంగా ఉంటుంది. జ్ఞానం సత్యమైనది. అందువలనే భక్తులు బాబా మహిమలో కూడా " సత్యం, శివం, సందరం" అంటారు. సత్యతాశక్తి సహజంగానే ప్రకృతి, మాయపై విజయం పొందేలా చేస్తుంది. సత్య బాబా పిల్లలం కనుక సత్యతాశక్తి ఎంత ధారణ చేసాము అని మిమ్మల్ని మీరు అడగండి.

సత్యతాశక్తికి గుర్తు వారు సదా నిర్భయంగా ఉంటారు. మురళీలో విన్నారు కదా? అంటే సత్యతాశక్తివారు సదా నిశ్చింతా చక్రవర్తులుగా ఉన్న కారణంగా, నిర్భయంగా అయిన కారణంగా సంతోషంలో నాట్యం చేస్తూ ఉంటారు. ఎక్కడ భయం, చింత ఉంటుందో అక్కడ సంతోషంలో నాట్యం చేయలేరు. మీ బలహీనతల చింత కూడా ఉంటుంది. మీ సంస్కారాలు లేక సంకల్పం బలహీనంగా ఉంటే సత్యమార్గమయిన కారణంగా మీ బలహీనత చింత తప్పకుండా నడుస్తుంది. బలహీనత మనస్సు స్థితిని అలజడిలోకి తీసుకువస్తుంది. ఎంత దాచినా లేక కృత్రిమంగా, అల్పకాలిక సమయప్రమాణంగా, పరిస్థితి ప్రమాణంగా బయటకు నవ్వుతూ కనిపించినా కానీ సత్యతాశక్తి స్వయం తప్పకుండా అనుభవం చేసుకుంటుంది. బాబా దగ్గర మరియు తమకి తాము దాచుకోలేరు. ఇతరుల దగ్గర దాస్తారు. సోమరితనంతో తమకి తాము అర్థం చేసుకుంటూ కూడా అలా నడుస్తూంటే " సత్యతాశక్తి ద్వారా మనస్సుతో అలజడి రూపంలో ఉదాశీనరూపంలో, వ్యర్థ సంకల్పాల రూపంలో తప్పకుండా వస్తుంది. ఎందుకంటే సత్యత ముందు అసత్యత నిలువ లేదు. ఎలా అయితే భక్తి మార్గంలో సాగరం మధ్యలో సర్పం మరియు సర్పంపై నాట్యం చేస్తున్నట్లుగా చూపిస్తారు కదా! అది సర్పమే కానీ, సత్యతాశక్తి ద్వారా సర్పం కూడా నాట్యం చేసే వేదిక అయ్యింది. ఎటువంటి భయానక పరిస్థితి అయినా మాయ విరాటరూపం అయినా, సంబంధ సంపర్కాలలో అలజడి చేసేవారైనా, వాయుమండలం ఎంత కఠినంగా ఉన్నా కానీ సత్యతాశక్తి ఆత్మలు వీటన్నింటినీ


Created by Universal Document Converter

సంతోషంతో నాట్యం చేసే వేదికగా చేసుకుంటారు. ఈ చిత్రం ఎవరిది? మీ అందరిదీ కదా? అందరూ కృష్ణుడు అయ్యేవారు కదా! దీనిలో చేతులు ఎత్తుతారు కదా? రాముని చరిత్రలో ఇలాంటి విషయాలు ఉండవు. వారికి ఇప్పుడిప్పుడే వియోగం, ఇప్పుడిప్పుడే సంతోషం. కనుక కృష్ణునిగా అయ్యే ఆత్మలు అలా స్థితిరూపీ వేదికపై సదా నాట్యం చేస్తుంటారు. ఏ ప్రకృతి లేక మాయ లేక వ్యక్తి, వైభవం వారిని చలింపచేయదు. మాయనే తమ వేదికగా లేక శయ్యగా చేసుకుంటారు. ఇది కూడా చిత్రం చూసారు కదా! సర్పాన్ని శయ్యగా చేసుకున్నాడు అంటే విజయీ అయ్యాడు. సత్యతాశక్తివారు ఎప్పుడూ మునిగిపోరు. సత్యతానౌక అలజడి ఆట ఆడిస్తుంది. కానీ మునిగిపోదు. అలజడి కూడా ఆటలా అనుభవం చేయిస్తుంది. ఈ రోజుల్లో ఆట కూడా పైకి క్రిందకి చలించేలా తయారు చేస్తున్నారు కదా? అది పడిపోవటమే కానీ ఆట కారణంగా విజయం అనుభవం చేసుకుంటారు. ఎంత అలజడి ఉన్నా కానీ ఆట ఆడేవారు నేను విజయం పొందాను అని అనుభవం చేసుకుంటారు. ఇలా సత్యతాశక్తి అంటే విజయీ వరదానిగా మిమ్మల్ని మీరు భావిస్తున్నారా? మీ విజయీస్వరూపం సదా అనుభవం చేసుకుంటున్నారా? ఒకవేళ ఇప్పటి వరకూ ఏదైనా అలజడి లేదా భయం ఉండే సత్యతతో పాటూ ఇప్పుడు అసత్యత కూడా మిగిలి ఉంది. అందువలన అలజడిలోకి తీసుకువస్తుంది. సంకల్పం, దృష్టి, వృత్తి, మాట మరియు సంబంధం, సంపర్కంలో సత్యతా శక్తితో అచంచలంగా ఉన్నానా అని పరిశీలించుకోండి. ఈ రోజు కలుసుకునేవారు చాలామంది ఉన్నారు. అందువలన ఈ సత్యతాశక్తిపై బ్రాహ్మణ జీవితంలో ఎలా విశేష సంపన్నంగా నడుస్తారు? దాని విస్తారం ఇంకోసారి వినిపిస్తాను.

డబల్ విదేశీయులకు క్రిస్‌మస్? బ్రాహ్మణ పిల్లలకు సంగమయుగం అంతా జరుపుకునే యుగం. కనుక రోజూ నాట్యం చేయండి. పాడండి. సంతోషంతో జరుపుకోండి. కల్పం లెక్కలో సంగమయుగం కొద్దిరోజుల లెక్క కదా! అందువలన సంగమయుగం ప్రతి రోజు ఉన్నతమైనది.

సత్యతాశక్తి స్వరూపాత్మలకు, సత్యబాబా ద్వారా వరదానం లేదా వారసత్వం తీసుకునేవారికి, సదా సత్యతాశక్తి ద్వారా విజయీ ఆత్మలకు, సదా ప్రకృతిజీత్, మాయాజీత్, సంతోషంలో నాట్యం చేసేవారికి, ఈ విధమైన సత్యమైన పిల్లలకు, సత్య తండ్రి, శిక్షకుడు మరియు సద్గురువు యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## క్రొత్త సంవత్సరంలో అవ్యక్త బాప్‌దాదా యొక్క మహావాక్యాలు.....31-12-84

నవయుగ పరివర్తకుడు, సదా కళ్యాణకారి శివబాబా మాట్లాడుతున్నారు :-

ఈరోజు నలువైపుల ఉన్న పిల్లలు సాకారరూపంలో లేదా ఆకారరూపంలో క్రొత్తయుగం, క్రొత్త జ్ఞానం, క్రొత్త జీవితాన్ని ఇచ్చే బాప్‌దాదాతో క్రొత్త సంవత్సరం జరుపుకునేటందుకు ఈ ఆత్మిక ఉన్నతమైన మరియు పవిత్రమైన క్రొత్త సభలో ఉపస్థితులై ఉన్నారు. బాప్‌దాదా దగ్గరికి పిల్లలందరి మనస్సు యొక్క ఉత్సాహ, ఉల్లాసాలు మరియు పరివర్తన చేసే ప్రతిజ్ఞల యొక్క శుభసంకల్పం, శుభభావనలు, శుభకామనలు చేరుకున్నాయి. బాప్‌దాదా కూడా సర్వ క్రొత్త


Created by Universal Document Converter

విశ్వం యొక్క నిర్మాతలకు, విశ్వపరివర్తక విశేషాత్మలకు సదా పాత ప్రపంచం యొక్క పాత సంస్కారాలు, పాతస్మృతులు, పాత వృత్తులు, పాత దేహం యొక్క స్మృతి యొక్క అభిమానం నుండి అతీతంగా ఉండే సర్వ పాతవిషయాలకు వీడ్కోలు ఇచ్చేవారికి సదాకాలికంగా శుభాకాంక్షలు ఇస్తున్నారు. జరిగిపోయినదానికి బిందువుపెట్టి, స్వరాజ్యం యొక్క బిందువు పెట్టేవారికి స్వరాజ్యతిలకం యొక్క అభినందనలు ఇస్తున్నారు. పిల్లలందరికీ ఈ వీడ్కోలు యొక్క అభినందనలతో పాటు క్రొత్త సంవత్సరం యొక్క విశేషబహుమతి -

సదా వెంట ఉండండి, సదా సమానంగా ఉండండి. సదా హృదయసింహాసనాధికారి యొక్క శ్రేష్ట ఆత్మిక నషాలో ఉండండి. ఇదే వరదానం యొక్క బహుమతి ఇస్తున్నారు.

ఈ మొత్తం సంవత్సరం ఇదే సమర్ధ స్మృతి ఉండాలి - వెంట ఉండి, బాబా సమానంగా ఉంటే స్వతహాగానే ప్రతి సంకల్పంలో వీడ్కోలు యొక్క అభినందనలను అనుభవం చేసుకుంటూ ఉంటారు.పాతవాటికి వీడ్కోలు ఇవ్వకపోతే నవీనత యొక్క అభినందనలను అనుభవం చేసుకోలేరు.అందువలనే ఎలా అయితే ఈరోజు పాత సంవత్సరానికి వీడ్కోలు ఇస్తున్నారో అదేవిధంగా సంవత్సరంతో పాటు పాతవిషయాలు ఏవైతే చెప్పానో ఆ పాతవాటికి సదాకాలికంగా వీడ్కోలు ఇవ్వండి. క్రొత్త యుగం, క్రొత్త బ్రాహ్మణుల సుందర ప్రపంచం, క్రొత్త సంబంధం, క్రొత్త పరివారం, క్రొత్త ప్రాప్తులు. అన్నీ క్రొత్తవే క్రొత్తవి. చూస్తున్నా కూడా ఆత్మిక దృష్టితో ఆత్మను చూస్తున్నారు. ఆత్మిక విషయాలనే ఆలోచిస్తున్నారు.కనుక అన్నీ క్రొత్తవి అయిపోయాయి కదా! రీతి క్రొత్తది,ప్రీతిక్రొత్తది అన్నీ క్రొత్తవే. కనుక సదా నవీనత యొక్క అభినందనలలో ఉండండి. దీనినే ఆత్మిక అభినందన అని అంటారు. కేవలం ఒక రోజు కొరకు కాదు కానీ సదా ఆత్మిక అభినందనలతో వృద్ధిని పొందుతూ ఉండండి. బాప్‌దాదా మరియు సర్వ బ్రాహ్మణ పరివారం యొక్క అభినందనలు లేదా ఆత్మిక ఆశీర్వాదాలతో పాలింపబడుతున్నారు, నడుస్తున్నారు - ఇటువంటి క్రొత్త సంవత్సరం విశ్వంలో ఎవరూ జరుపుకోలేరు. వారు అల్పకాలికంగా జరుపుకుంటారు. మీరు అవినాశిగా, సదా జరుపుకుంటారు. మనుష్యాత్మలు మనుష్యలతోనే జరుపుకుంటారు, శ్రేష్టాత్మలైన మీరు పరమాత్మ తండ్రితో జరుపుకుంటున్నారు. విదాత మరియు వరదాతతో జరుపుకుంటున్నారు. అందువలనే జరుపుకోవటం అంటే ఖజానాలతో, వరదానాలతో సదాకాలికంగా జోలెను నింపుకోవటం. అందువలనే బాప్‌దాదాతోనే జరుపుకుంటున్నారు కదా! వారు హ్యాపీ న్యూ ఇయర్ అంటారు కానీ మీరు ఎవర్ హ్యాపీ న్యూ ఇయర్ అని అంటారు. ఈరోజు సంతోషంగా మరియు రేపు దు:ఖం యొక్క ఘటనలు దు:ఖీగా చేయటంలేదు. ఎటువంటి దు:ఖం యొక్క ఘటన అయినా కానీ అటువంటి సమయంలో కూడా సుఖీ, శాంతి స్వరూప స్థితి ద్వారా సర్వులకు సుఖ,శాంతి యొక్క కిరణాలు ఇచ్చే మాస్టర్ సుఖ సాగరులుగా అయ్యి దాత యొక్క పాత్రను అభినయిస్తున్నారు. అందువలనే ఘటన ప్రభావం నుండి అతీతం అయిపోతున్నారు. మరియు సదా సంతోషాన్ని సదా అనుభవం చేసుకుంటున్నారు. ఈ సంవత్సరంలో నవీనత ఏమి చేస్తారు? కాన్‌ఫ్రెన్స్ చేస్తారు, మేళా చేస్తారు. ఇప్పుడు అందరు పాత ఆచారాలతో, పాత నడవడికలతో అలసిపోయారు.అందరు ఏదో క్రొత్తది కావాలి అనుకుంటున్నారు. ఏమి క్రొత్తదనం కావాలి, ఎలా ఉండాలి అనేది అర్ధం కావటంలేదు. ఇలా నవీనత యొక్క కోరిక పెట్టుకునే వారికి క్రొత్త జ్ఞానం ద్వారా క్రొత్త జీవితం ద్వారా నవీనత యొక్క మెరుపు అనుభవం చేయించండి. ఇది


Created by Universal Document Converter

మంచిది, అనేంత వరకు అర్ధం చేసుకుంటున్నారు కానీ క్రొత్తది, ఈ క్రొత్త జ్ఞానమే క్రొత్త యుగాన్ని తీసుకువస్తుంది అనే ఈ అనుభవం ఇప్పుడు గుప్తంగా ఉంది. అవ్వాలి అంటున్నారు వారి కోరికను పూర్తి చేయడానికి క్రొత్త జీవితం యొక్క ప్రత్యక్ష ఉదాహరణ వారి ఎదురుగా ప్రత్యక్ష రూపంలో తీసుకురండి. దీని ద్వారా వారికి క్రొత్త మెరుపు అనుభవం అవ్వాలి. కనుక క్రొత్త జ్ఞానాన్ని ప్రత్యక్షం చేయండి. ప్రతి ఒక్కరికి బ్రాహ్మణ జీవితంద్వారా క్రొత్తదనం అనుభవం అవ్వాలి అప్పుడే క్రొత్త ప్రపంచం యొక్క మెరుపు వారికి కనిపిస్తుంది. ఏ ప్రోగ్రామ్ చేస్తున్నా దానిలో లక్ష్యం పెట్టుకోండి – అందరికీ నవీనత యొక్క అనుభవం అవ్వాలి. ఇక్కడ కూడా మంచి కార్యం జరుగుతుంది అనే రిమార్క్‌కి బదులు ఈ క్రొత్త జ్ఞానమే క్రొత్త ప్రపంచాన్ని తీసుకువచ్చేది అని అనుభవం చేసుకోవాలి. అర్ధమైందా! క్రొత్త సృష్టి యొక్క స్థాపన యొక్క అనుభవం చేయించే అల వ్యాపింపచేయండి. క్రొత్త సృష్టి వచ్చేసింది. అంటే మనందరి శుభభావనలకు ఫలం లభించే సమయం వచ్చేసింది, ఇటువంటి ఉత్సాహ, ఉల్లాసాలు వారి మనస్సులో ఉత్పన్నం అవ్వాలి. అందరి మనస్సులో నిరాశకు బదులు శుభ ఆశలదీపాన్ని వెలిగించండి. ఏదైనా ఉన్నతమైన రోజు జరుపుతున్నప్పుడు దీపాన్ని కూడా వెలిగిస్తారు. ఈరోజుల్లో అయితే రాయల్‌గా క్రొవ్వొత్తులు వచ్చేసాయి. అందరి మనస్సులో ఈ దీపాన్ని వెలిగించండి. ఇటువంటి క్రొత్త సంవత్సరం జరుపుకోండి. శ్రేష్టభావనలకు ఫలం అందరికీ ఇవ్వండి. మంచిది.

సదా సర్వులకు క్రొత్త జీవితం, క్రొత్తయుగం యొక్క మెరుపు చూపించేవారికి, క్రొత్త ఉత్సాహ ఉల్లాసాల యొక్క అభినందనలు ఇచ్చేవారికి, సర్వులను సదా సంతోషంగా తయారుచేసేవారికి, విశ్వానికి క్రొత్త రచన యొక్క అనుభవం చేయించేవారికి, ఇలా సర్వ శ్రేష్ట క్రొత్తయుగ పరివర్తకులకు, విశ్వ కళ్యాణకారి, సదా బాబా వెంట అనుభవం చేసుకునేవారికి, బాప్‌దాదాకి సదా సహయోగి పిల్లలకుబాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter